# V సకర్మకక్రియలు (Transitive) అకర్మకక్రియలు (Intransitive)

(1) కర్మను అపేక్షించు క్రియ సకర్మకము*.

ఉదా:- రామః పఠతి = రాముడు చదువుచున్నాడు. ఇచట దేనిని? అను ప్రశ్న కలుగును. అపుడు "పాఠమ్ = పాఠమును" అను కర్మవాచకపదమును ప్రయోగింతుము. కావున 'పఠతి' అనునది సకర్మకక్రియ.

(2) కర్మను అపేక్షింపని క్రియ అకర్మకము♦.

ఉదా:- బాలః హసతి = బాలుడు నవ్వుచున్నాడు. ఇచట దేనిని? అని కర్మను గురించిన ప్రశ్న కలుగదు. కావున "హసతి" అనునది అకర్మకక్రియ.

A. సాధారణముగా ఈ క్రింది అర్థములు గల ధాతువులు అకర్మకములు.

1. వృద్ధి- వర్ధతే = పెరుగుచున్నది.
2. క్షయము-క్షీయతే = క్షీణించుచున్నది.

---

*శ్లో॥ ఫలవ్యాపారయోరేకనిష్ఠతాయామకర్మకః ।
ధాతుస్తయోరర్థభేదే సకర్మక ఉదాహృతః ॥

♦శ్లో॥ ధాతోరర్థాంతరే వృత్తేర్ధాత్వర్థేనోపసంగ్రహాత్ ।
ప్రసిద్ధేరవివక్షాతః కర్మణోఽకర్మికా క్రియా ॥

3. భయము-బిభ్యతి = భయపడుచున్నది.
4. జీవితము-జీవతి = బ్రతికియున్నది.
5. మరణము-మ్రియతే = మరణించుచున్నది.
6. లజ్జ-లజ్జతే = సిగ్గుచెందుచున్నది.
7. సత్త-అస్తి = ఉన్నది.
8. స్థితి-తిష్ఠతి = ఉన్నది.
9. జాగరణము-జాగర్తి = మేల్కొనియున్నది.
10. శయనము-శేతే = పండుకొనియున్నాడు.
11. క్రీడ-క్రీడతి= ఆడుకొనుచున్నాడు.
12. రుచి-రోచతే = ఇష్టమగుచున్నది.
13. దీప్తి-దీప్యతే = ప్రకాశించుచున్నది.
14. శమనము-శామ్యతి = శమించుచున్నది.
15. ధ్వననము-ధ్వనతి = ధ్వనించుచున్నది.
16. మజ్జనము-మజ్జతి = స్నానమాడుచున్నాడు.
17. వికలము-శీర్యతి = విడిపోవుచున్నది.
18. జృంభణము-జృంభతే = ఆవలించుచున్నది.
19. దంభనము-దంభతే = గర్వించుచున్నాడు
20. రోదనము-రోదితి = ఏడ్చుచున్నాడు.

---

శ్లో॥ వృద్ధిక్షయభయ జీవితమరణం లజ్జాసత్తా స్థితిజాగరణమ్ ।
శయనక్రీడారుచిదీప్త్యర్థం ధాతుగణం తమకర్మకమాహుః ॥

శ్లో॥ శమనం ధ్వననం మజ్జనవికలం జృంభణదంభనరోదనహాసనమ్ ।
కుటిలోత్సుకతే భ్రమణం యతనం క్షరణం శకనం జరణం గ్లానిః ॥

21. హసనము-హసతి = నవ్వుచున్నాడు.

22. కుటిలత-

23. ఉత్సుకత-ఉత్కంఠతే = మిక్కిలి ఆశపడుచున్నాడు

24. భ్రమణము-భ్రమతి = తిరుగుచున్నది.

25. యతనము-యతతే = యత్నించుచున్నాడు.

26. క్షరణము-క్షరతి = స్రవించుచున్నది.

27. శకనము-శక్నోతి = శక్తుడగుచున్నాడు.

28. గ్లాని-గ్లాయతి = వాడుచున్నది.

29. జరణము-జీర్యతి = జీర్ణమగుచున్నది.

B. కొన్ని ధాతువులు ఒక అర్థమున అకర్మకములుగను మఱియొక అర్థమున సకర్మకములుగను ఉండును.

ఉదా:- (1) దేవదత్తః 'చరతి' = దేవదత్తుడు తిరుగుచున్నాడు. (అకర్మకము)

(2) వృషభః ఘాసం 'చరతి' = ఎద్దు గడ్డి మేయుచున్నది. (సకర్మకము)

C. ఉపసర్గ వశమున కొన్ని అకర్మకధాతువులు సకర్మకములుగా మారును.

ఉదా:- (1) ఫలం 'భవతి' = ఫలము కలుగును. (అకర్మకము)

(2) ఫలం 'అనుభవతి' = ఫలమును అనుభవించుచున్నాడు. (సకర్మకము)

# VI కర్త్రర్థకాదిక్రియలు

## A. కర్త్రర్థకక్రియలు (Active voice)

పఠతి = చదువుచున్నాడు. ఇది కర్త్రర్థక క్రియ. కర్త్రర్థక వాక్యమున కర్త ప్రథమావిభక్తి యందును కర్మ ద్వితీయావిభక్తియందును ఉండును. కర్తయొక్క వచనమునుబట్టి క్రియయొక్క వచనము మారును.

ఉదా:- విద్యార్థీ పాఠం పఠతి = విద్యార్థి పాఠమును చదువుచున్నాడు. ఇందు "విద్యార్థీ" అను కర్తృవాచక పదము ప్రథమావిభక్తియందును, కర్మవాచకమగు "పాఠమ్" అను శబ్దము ద్వితీయావిభక్తియందును కలవు.

## B. కర్మార్థకక్రియలు (Passive voice)

పఠ్యతే = చదువబడుచున్నది. ఇది కర్మార్థక క్రియ. సకర్మకధాతువుల మీద ఈ కర్మార్థకక్రియ యేర్పడును. కర్మార్థక వాక్యమున కర్త తృతీయా విభక్తి యందును కర్మ ప్రథమావిభక్తి యందును ఉండును.

కర్మయొక్క వచనమును బట్టియే క్రియయొక్క వచనము మారును.

ఉదా:-

| కర్త | కర్మ | క్రియ |
| --- | --- | --- |
| బాలేన | పాఠః | పఠ్యతే |

('పాఠః, పఠ్యతే'—ఏకవచనము)

= బాలునిచే పాఠము చదువబడుచున్నది.

| కర్త | కర్మ | క్రియ |
| --- | --- | --- |
| బాలేన | పాఠాః | పఠ్యంతే |

(పాఠాః, పఠ్యంతే'—బహువచనము)

= బాలునిచే పాఠములు చదువబడుచున్నవి.

## C. భావార్థకక్రియలు (Impersonal voice)

హస్యతే = నవ్వబడుచున్నది. ఇది భావార్థక క్రియ. అకర్మక ధాతువులమీాద ఈ భావార్థకక్రియ యేర్పడును. భావార్థక వాక్యమున కర్త తృతీయా విభక్తియందుండును.

భావార్థక క్రియలకు ప్రథమపురుష ఏకవచన రూపము మాత్రమే ఉండును. తక్కిన పురుషములుగాని వచనములుగాని ఉండవు.

ఉదా:-

(1) బాలేన హస్యతే = బాలునిచే నవ్వబడుచున్నది.

(2) బాలైః హస్యతే = బాలురచే నవ్వబడుచున్నది.

(3) త్వయా హస్యతే = నీచే నవ్వబడుచున్నది.

(4) యుష్మాభిః హస్యతే = మీచే నవ్వబడుచున్నది.

(5) మయా హస్యతే = నాచే నవ్వబడుచున్నది.

(6) అస్మాభిః హస్యతే = మాచే నవ్వబడుచున్నది.

పై అన్నివాక్యములయందును 'హస్యతే' అను భావార్థకక్రియ ఒకేవిధముగ నున్నది.

D. ప్రేరణార్థకక్రియలు (Cansative voice)

పాఠయతి = చదివించుచున్నాడు. ఇది ప్రేరణార్థకక్రియ. ప్రేరణార్థక వాక్యమున 'ప్రేరేపించువాడు' 'ప్రేరేపింపబడువాడు' అను ఇద్దరిని బోధించు పదము లుండును. అందు ప్రేరేపించు వానిని తెలుపు పదము ప్రథమావిభక్తియందే ఉండును. ప్రేరేపింపబడువానిని తెలుపు పదము మాత్రము ద్వితీయావిభక్తియందుగాని, తృతీయావిభక్తియందుగాని ఉండును.

ఉదా:-

(1) గురుః 'శిష్యం' పాఠం పాఠయతి = గురువు శిష్యుని పాఠమును చదివించుచున్నాడు.

(2) మాతా 'బాలకేన' అన్నం ఖాదయతి = తల్లి పిల్లవానిచే అన్నమును తినిపించుచున్నది.

E. ప్రేరణకర్మార్థకక్రియలు (Cas Passive voice)

పాఠ్యతే = చదివింపబడుచున్నది. ఇది ప్రేరణకర్మార్థకక్రియ. ప్రేరణకర్మార్థక వాక్యమున కర్మార్థక

వాక్యమునందువలె కర్తృవాచకపదము తృతీయావిభక్తి యందును, కర్మవాచకపదము ప్రథమావిభక్తియందును ఉండును. కర్మయొక్క వచనమునుబట్టియే క్రియయొక్క వచనము మారును.

ఉదా:- (1) గురుణా 'పాఠః పాఠ్యతే' = గురువుచే పాఠము చదివింపబడుచున్నది. (ఏకవచనము)

(2) గురుణా 'పాఠాః పాఠ్యన్తే' = గురువుచే పాఠములు చదివింపబడుచున్నవి. (బహువచనము)

## ప్రశ్నములు

1. సంస్కృతమున పదము లెన్నివిధములు ?
2. ధాతుగణముల పేర్లను వ్రాయుము.
3. B వర్గములోని ధాతుగణములను పేర్కొనుము.
4. లకారము లెన్ని ? అవి యేవి ?
5. ఈక్రింది లకారము లే యర్థములను బోధించును ?
   I లఙ్, II లృట్, III లృఙ్.
6. ఈక్రింది యర్థములను బోధించు లకారములను దెల్పుము.
   I తదర్థార్థము II భూతకాలము III విధి, ఆశీస్సు.
7. సార్వధాతుక లకారములెవ్వి ?
8. సంస్కృతమున పురుషము లెన్ని? వానిపేర్లను దెల్పుము.
9. అస్మచ్ఛబ్దమును యుష్మచ్ఛబ్దమును కర్తగా నుపయోగించు నపుడు ఏ పురుషములు వచ్చును ?

10. ప్రథమపురుష మెప్పుడు వచ్చును ?
11. 'రామః పఠతి'_'సీతా పఠతి', అను రెండు వాక్యములయందు క్రియలలో మార్పు లేకుండుటకు కారణ మేమి ?
12. ఆత్మనేపదులు, పరస్మైపదులు అనగా నర్థమేమి ?
13. కేవల మాత్మనేపదముననుండు క్రియ లెవ్వి ?
14. ప్రేరణార్థమున క్రియ లే పదమున నుండును ?
15. ఆత్మనేపదక్రియలు పరస్మైపదులుగను, పరస్మైపదక్రియలు ఆత్మనేపదులుగను మారుటకు కారణ మేమి ?
16. సకర్మకక్రియలు అకర్మకక్రియలు అనగా నేమి ? ఉదాహరణముల నిచ్చి వివరించునది.
17. "వృద్ధిక్షయ" అను శ్లోకమును వివరించునది.
18. కొన్ని అకర్మకధాతువులు సకర్మకములుగ మారుటకు కారణ మేమి ?
19. కర్మార్థకక్రియకును, భావార్థకక్రియకును గల భేద మేమి ?
20. ప్రేరణార్థక వాక్యమును వ్రాసి వివరించునది.
21. "గురుణాపాఠః పాఠ్యతే" ఇది ఎట్టి వాక్యము? తెల్పి వివరింపుము.

10. ప్రథమపురుష మెప్పుడు వచ్చును ?
11. 'రామః పఠతి'—'సీతా పఠతి', అను రెండు వాక్యములయందు క్రియలలో మార్పు లేకుండుటకు కారణ మేమి ?
12. ఆత్మనేపదులు, పరస్మైపదులు అనగా నర్థమేమి ?
13. కేవల మాత్మనేపదముననుండు క్రియ లెవ్వి ?
14. ప్రేరణార్థమున క్రియ లే పదమున నుండును ?
15. ఆత్మనేపదక్రియలు పరస్మైపదులుగను, పరస్మైపదక్రియలు ఆత్మనేపదులుగను మారుటకు కారణ మేమి ?
16. సకర్మకక్రియలు అకర్మకక్రియలు అనగా నేమి ? ఉదాహరణముల నిచ్చి వివరించునది.
17. "వృద్ధిక్షయ" అను శ్లోకమును వివరించునది.
18. కొన్ని అకర్మక ధాతువులు సకర్మకములుగ మారుటకు కారణ మేమి ?
19. కర్మార్థకక్రియకును, భావార్థకక్రియకును గల భేద మేమి ?
20. ప్రేరణార్థక వాక్యమును వ్రాసి వివరించునది.
21. "గురుణాపాఠః పాఠ్యతే" ఇది ఎట్టి వాక్యము? తెల్పి వివరింపుము.

---

# రెండవ ప్రకరణము

## I లట్ రూపములు (Present Tense)

(వర్తమానకాల తద్ధర్మార్థబోధకము)

(కంఠస్థ మొనర్పవలెను)

### A. పరస్మైపది

1. కర్త్రర్థమున—

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| ప్ర.పు. | పఠతి | పఠతః | పఠన్తి |
| మ.పు. | పఠసి | పఠథః | పఠథ |
| ఉ.పు. | పఠామి | పఠావః | పఠామః |

2. ప్రేరణార్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర.పు. | పాఠయతి | పాఠయతః | పాఠయన్తి |
| మ.పు. | పాఠయసి | పాఠయథః | పాఠయథ |
| ఉ.పు. | పాఠయామి | పాఠయావః | పాఠయామః |

### B. ఆత్మనేపది

1. కర్త్రర్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర.పు. | పచతే | పచేతే | పచన్తే |
| మ.పు. | పచసే | పచేథే | పచధ్వే |
| ఉ.పు. | పచే | పచావహే | పచామహే |

2. కర్మార్థమున—

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| ప్ర.పు. | పఠ్యతే | పఠ్యేతే | పఠ్యన్తే |
| మ.పు. | పఠ్యసే | పఠ్యేథే | పఠ్యధ్వే |
| ఉ.పు. | పఠ్యే | పఠ్యావహే | పఠ్యామహే |

3. ప్రేరణకర్మార్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర.పు. | పాఠ్యతే | పాఠ్యేతే | పాఠ్యన్తే |
| మ.పు. | పాఠ్యసే | పాఠ్యేథే | పాఠ్యధ్వే |
| ఉ.పు. | పాఠ్యే | పాఠ్యావహే | పాఠ్యామహే |

N. B. A వర్గములోని ధాతువుల లట్ రూపముల నిట్లే అన్ని యర్థములయందును వ్రాయుము.
A వర్గములోని ధాతువులను పట్టికలో చూడుము.

## ప్రయోగములు

### A. కర్త్రర్థమున—లట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పఠతి = వాడు చదువుచున్నాడు

(ద్వి) తౌ పఠతః = వారిద్దరు చదువుచున్నారు

(బ) తే పఠన్తి = వారు చదువుచున్నారు

### 2. మధ్యమ పురుషము

(ఏ) త్వం పఠసి = నీవు చదువుచున్నావు

(ద్వి) యువాం పఠథః = మీరిద్దరు చదువుచున్నారు
(బ) యూయం పఠథ = మీరు చదువుచున్నారు

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం పఠామి = నేను చదువుచున్నాను
(ద్వి) ఆవాం పఠావః = మేమిద్దఱము చదువుచున్నాము
(బ) వయం పఠామః = మేము లేక మనము చదువుచున్నాము

B. ప్రేరణార్థమున—లట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పాఠయతి = వాడు చదివించుచున్నాడు
(ద్వి) తౌ పాఠయతః = వారిద్దరు చదివించుచున్నారు
(బ) తే పాఠయన్తి = వారు చదివించుచున్నారు.

2. మధ్యమ పురుషము -

(ఏ) త్వం పాఠయసి = నీవు చదివించుచున్నావు
(ద్వి) యువాం పాఠయథః = మీరిద్దరు చదివించుచున్నారు
(బ) యూయం పాఠయథ = మీరు చదివించుచున్నారు

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం పాఠయామి = నేను చదివించుచున్నాను
(ద్వి) ఆవాం పాఠయావః = మేమిద్దరము చదివించుచున్నాము
(బ) వయం పాఠయామః = మేము చదివించుచున్నాము

C. కర్మార్థమున — లట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పఠ్యతే = అది చదువబడుచున్నది
(ద్వి) తౌ పఠ్యేతే = అవి రెండును చదువబడుచున్నవి
(బ) తే పఠ్యంతే = అవి చదువబడుచున్నవి

2. మధ్యమ పురుషము

(ఏ) త్వం పఠ్యసే = నీవు చదువబడుచున్నావు
(ద్వి) యువాం పఠ్యేథే = మీరిద్దరు చదువబడు చున్నారు
(బ) యూయం పఠ్యధ్వే = మీరు చదువబడుచున్నారు

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం పఠ్యే = నేను చదువబడుచున్నాను
(ద్వి) ఆవాం పఠ్యావహే = మేమిద్దరము చదువబడు చున్నాము
(బ) వయం పఠ్యామహే = మేము చదువబడుచున్నాము

D. ప్రేరణకర్మార్థమున — లట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పాఠ్యతే = అది చదివింపబడుచున్నది
(ద్వి) తౌ పాఠ్యేతే = అవి రెండును చదివింపబడుచున్నవి
(బ) తే పాఠ్యన్తే = అవి చదివింపబడుచున్నవి

2. మధ్యమ పురుషము

(ఏ) త్వం పాఠ్యసే = నీవు చదివింపబడుచున్నావు

(ద్వి) యువాం పాఠ్యేథే = మీరిద్దరు చదివింపబడు
చున్నారు

(బ) యూయం పాఠ్యధ్వే = మీరు చదివింపబడు
చున్నారు

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం పాఠ్యే = నేను చదివింపబడుచున్నాను

(ద్వి) ఆవాం పాఠ్యావహే = మేమిద్దరము చదివింపబడు
చున్నాము

(బ) వయం పాఠ్యామహే = మేము చదివింపబడు
చున్నాము.

N. B. పైవిధముగ A వర్గములోని ధాతువుల లట్ రూప ములకు అన్ని యర్థములయందును ప్రయోగములను అర్థములను వ్రాయుడు.

## II లోట్ (Imperative Mood)

(ఆజ్ఞను, ఆశీస్సును, ప్రార్థనను తెల్పును)

(1) A వర్గములోని పరస్మైపద ధాతువుల లట్ ప్రథమపురుష ఏకవచన రూపమునందలి చివరి ఇకారమును తొలగించి దాని స్థానమున ఉకారమును చేర్చిన కర్త్రర్థమునను, ప్రేరణార్థమునను పరస్మైపద లోట్ ప్రథమపురుష ఏకవచన రూపము లేర్పడును.

| ఉదా:- లట్-ప్ర-పు-ఏ-వ* | లోట్-ప్ర-పు-ఏ-వ |
|---|---|
| 1. కర్త్రర్థమున— | |
| (భవత్ + ఇ) భవతి | (భవత్ + ఉ) భవతు |
| పఠతి | పఠతు |
| వదతి | వదతు |
| 2. ప్రేరణార్థమున— | |
| పాఠయతి | పాఠయతు |
| పాతయతి | పాతయతు |
| వాదయతి | వాదయతు |

(2) A వర్గములోని ఆత్మనేపదధాతువుల లట్ ప్రథమ పురుష ఏకవచనమునందలి చివరి 'తే' అను నక్షరమును తొలగించి దాని స్థానమున 'తామ్' అను నక్షరమును చేర్చిన కర్త్రర్థమునను, కర్మార్థమునను ప్రేరణకర్మార్థమునను ఆత్మనేపద లోట్ ప్ర.పు.ఏ.వ రూపము లేర్పడును.

| ఉదా:- లట్-ప్ర-పు-ఏ-వ | లోట్-ప్ర-పు-ఏ-వ |
|---|---|
| 1. కర్త్రర్థమున— | |
| పచతే | పచతామ్ |
| సేవతే | సేవతామ్ |
| బాధతే | బాధతామ్ |

*ప్ర-పు-ఏ-వ = ప్రథమ పురుష ఏకవచనము

2. కర్మార్థమున—

| | |
|---|---|
| సేవ్యతే | సేవ్యతామ్ |
| బాధ్యతే | బాధ్యతామ్ |
| తాడ్యతే | తాడ్యతామ్ |

3. ప్రేరణకర్మార్థమున—

| లట్-ప్ర-పు-ఏ-వ | లోట్-ప్ర-పు-ఏ-వ |
|---|---|
| పాచ్యతే | పాచ్యతామ్ |
| పార్యతే | పార్యతామ్ |

## లోట్ రూపములు

(కంఠస్థమొనర్పవలెను)

### A. పరస్మైపదమున

1. కర్త్రర్థమున—

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| ప్ర.పు. | భవతు / భవతాత్ | భవతామ్ | భవన్తు |
| మ.పు. | భవ / భవతాత్ | భవతమ్ | భవత |
| ఉ.పు. | భవాని | భవావ | భవామ |

2. ప్రేరణార్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర. పు. | పారయతు<br>పారయతాత్ | పారయతామ్ | పారయన్తు |
| మ. పు. | పారయ<br>పారయతాత్ | పారయతమ్ | పారయత |
| ఉ. పు. | పారయాణి | పారయావ | పారయామ |

B. ఆత్మనేపదమున

1. కర్త్రర్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర. పు. | పచతామ్ | పచేతామ్ | పచన్తామ్ |
| మ. పు. | పచస్వ | పచేథామ్ | పచధ్వమ్ |
| ఉ. పు. | పచై | పచావహై | పచామహై |

2. కర్మార్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర. పు. | పచ్యతామ్ | పచ్యేతామ్ | పచ్యన్తామ్ |
| మ. పు. | పచ్యస్వ | పచ్యేథామ్ | పచ్యధ్వమ్ |
| ఉ. పు. | పచ్యై | పచ్యావహై | పచ్యామహై |

3. ప్రేరణకర్మార్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర. పు. | పాచ్యతామ్ | పాచ్యేతామ్ | పాచ్యన్తామ్ |
| మ. పు. | పాచ్యస్వ | పాచ్యేథామ్ | పాచ్యధ్వమ్ |
| ఉ. పు. | పాచ్యై | పాచ్యావహై | పాచ్యామహై |

N. B. A వర్గములోని ధాతువుల లోట్ రూపముల నిట్లే అన్ని యర్థములయందును వ్రాయుము.

# ప్రయోగములు

## పరస్మైపదమున

### A. కర్త్రర్థమున—లోట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పఠతు = వాడు చదువుగాక లేక చదువవలెను లేక చదువవచ్చును

(ద్వి) తౌ పఠతామ్ - వారిద్దరు చదువుదురుగాక

(బ) తే పఠన్తు = వారు చదువుదురుగాక

### 2. మధ్యమపురుషము

(ఏ) త్వం పఠ = నీవు చదువుము

(ద్వి) యువాం పఠతమ్ = మీరిద్దరు చదువుడు

(బ) యూయం పఠత = మీరు చదువుడు

### 3. ఉత్తమపురుషము

(ఏ) అహం పఠాని = నేను చదువుదును(గాక)

(ద్వి) ఆవాం పఠావ = మనమిద్దరము చదువుదుము(గాక)

(బ) వయం పఠామ = మనము (మేము) చదువుదుము (గాక)

### B. ప్రేరణార్థమున—లోట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పాఠయతు = వాడు చదివించుగాక లేక చదివింపవలెను

(ద్వి) తౌ పాఠయతామ్ = వారిద్దరు చదివింతురుగాక
(బ) తే పాఠయన్తు = వారు చదివింతురుగాక

2. మధ్యమపురుషము

(ఏ) త్వం పాఠయ = నీవు చదివింపుము
(ద్వి) యువాం పాఠయతమ్ = మీరిద్దరు చదివింపుడు
(బ) యూయం పాఠయత = మీరు చదివింపుడు

3. ఉత్తమపురుషము

(ఏ) అహం పాఠయాని = నేను చదివింతును (గాక)
(ద్వి) ఆవాం పాఠయావ = మేమిద్దరము చదివింతుము (గాక)
(బ) వయం పాఠయామ = మేము చదివింతుము (గాక)

ఆత్మనేపదమున

A. కర్త్రర్థమున—లోట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పచతామ్ = వాడు వండుగాక
(ద్వి) తౌ పచేతాం = వారిద్దరు వండుదురుగాక
(బ) తే పచన్తామ్ = వారు వండుదురుగాక

2. మధ్యమ పురుషము

(ఏ) త్వం పచస్వ = నీవు వండుము
(ద్వి) యువాం పచేథామ్ = మీరిద్దరు వండుడు
(బ) యూయం పచధ్వమ్ = మీరు వండుడు

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం పచై = నేను వండుదును (గాక)
(ద్వి) ఆవాం పచావహై = మేమిద్దరము వండుదుము (గాక)
(బ) వయం పచామహై = మేము (మనము) వండుదుము (గాక)

B. కర్మార్థమున—లోట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పఠ్యతామ్ = అది చదువబడుగాక
(ద్వి) తౌ పఠ్యేతామ్ = అవి రెండును చదువబడుగాక
(బ) తే పఠ్యన్తామ్ = అవి చదువబడుగాక

2. మధ్యమ పురుషము

(ఏ) త్వం పఠ్యస్వ = నీవు చదువబడుదువుగాక
(ద్వి) యువాం పఠ్యేథామ్ = మీరిద్దరు చదువబడుదురు గాక
(బ) యూయం పఠ్యధ్వమ్ = మీరు చదువబడుదురుగాక

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం పఠ్యై = నేను చదువబడుదునుగాక
(ద్వి) ఆవాం పఠ్యావహై = మేమిద్దరము చదువబడుదుము గాక.
(బ) వయం పఠ్యామహై = మనము (మేము) చదువ బడుదుముగాక

C. ప్రేరణకర్మార్థమున—లోట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పాఠ్యతామ్ = అది చదివింపబడుగాక లేక చదివింపబడవలెను

(ద్వి) తౌ పాఠ్యేతామ్ = వారిద్దరు చదివింపబడుదురుగాక

(బ) తే పాఠ్యన్తామ్ = వారు చదివింపబడుదురుగాక

2. మధ్యమ పురుషము

(ఏ) త్వం పాఠ్యస్వ = నీవు చదివింపబడుదువుగాక

(ద్వి) యువాం పాఠ్యేథామ్ = మీరిద్దరు చదివింపబడుదురుగాక

(బ) యూయం పాఠ్యధ్వమ్ = మీరు చదివింపబడుదురుగాక

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం పాఠ్యై = నేను చదివింపబడుదునుగాక

(ద్వి) ఆవాం పాఠ్యావహై = మేమిద్దరము చదివింపబడుదుముగాక

(బ) వయం పాఠ్యామహై = మేము (మనము) చదివింపబడుదుముగాక

N. B. పై విధముగనే A వర్గములోని ధాతువుల లోట్ రూపములకు అన్ని యర్థములయందును ప్రయోగములను వ్రాయుడు.

## III విధిలిజ్ (Potential Mood)

(ఆజ్ఞను ఊహను తెల్పును)

(1) A వర్గములోని పరస్మైపద ధాతువుల లట్ ప్రథమపురుష ఏకవచన రూపమునందలి చివరి "అతి" అను నక్షరములను తొలగించి వాని స్థానమున "ఏత్" అను నక్షరములను చేర్చిన కర్త్రర్థమునను, ప్రేరణార్థమునను పరస్మైపద విధిలిజ్ ప్ర. పు. ఏ. వ రూపము లేర్పడును.

ఉదా:—

1. కర్త్రర్థమున—

| లట్-ప్ర. పు. ఏ. వ | విధిలిజ్-ప్ర. పు. ఏ. వ |
|---|---|
| (భవ్ + అతి) భవతి | (భవ్ + ఏత్) భవేత్ |
| పఠతి | పఠేత్ |
| పతతి | పతేత్ |

2. ప్రేరణార్థమున—

| | |
|---|---|
| పారయతి | పారయేత్ |
| పాతయతి | పాతయేత్ |
| మాపయతి | మాపయేత్ |

(2) A వర్గములోని ఆత్మనేపద ధాతువుల లట్ ప్రథమ పురుష ఏకవచన రూపమునందలి చివరి "అతే" అను

నక్షరములను తొలగించి వానిస్థానమున "ఏత" అను నక్షరములను చేర్చిన కర్త్రర్థమునను, కర్మార్థమునను, ప్రేరణకర్మార్థమునను ఆత్మనేపద విధిలిజ్ ప్ర.పు.ఏ.వ రూపము లేర్పడును.

ఉదా:—

1. కర్త్రర్థమున—

| లట్-ప్ర.పు.ఏ.వ | విధిలిజ్-ప్ర.పు.ఏ.వ |
| --- | --- |
| (పచ్ + అతే) పచతే | (పచ్ + ఏత) పచేత |
| సేవతే | సేవేత |
| బాధతే | బాధేత |

2. కర్మార్థమున—

| | |
| --- | --- |
| సేవ్యతే | సేవ్యేత |
| బాధ్యతే | బాధ్యేత |
| తాడ్యతే | తాడ్యేత |

3. ప్రేరణకర్మార్థమున—

| | |
| --- | --- |
| పాచ్యతే | పాచ్యేత |
| పార్యతే | పార్యేత |

# విధిలిజ్ రూపములు

(కంఠస్థమొనర్పవలెను)

## A. పరస్మైపది

### 1. కర్త్రర్థమున—

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| ప్ర.పు. | భవేత్ | భవేతామ్ | భవేయుః |
| మ.పు. | భవేః | భవేతమ్ | భవేత |
| ఉ.పు. | భవేయమ్ | భవేవ | భవేమ |

### 2. ప్రేరణార్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర.పు. | పాఠయేత్ | పాఠయేతామ్ | పాఠయేయుః |
| మ.పు. | పాఠయేః | పాఠయేతమ్ | పాఠయేత |
| ఉ.పు. | పాఠయేయమ్ | పాఠయేవ | పాఠయేమ |

## B. ఆత్మనేపది

### 1. కర్త్రర్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర.పు. | పచేత | పచేయాతామ్ | పచేరన్ |
| మ.పు. | పచేథాః | పచేయాథామ్ | పచేధ్వమ్ |
| ఉ.పు. | పచేయ | పచేవహి | పచేమహి |

### 2. కర్మార్థమున —

| | | | |
|---|---|---|---|
| ప్ర.పు. | పచ్యేత | పచ్యేయాతామ్ | పచ్యేరన్ |
| మ.పు. | పచ్యేథాః | పచ్యేయాథామ్ | పచ్యేధ్వమ్ |
| ఉ.పు. | పచ్యేయ | పచ్యేవహి | పచ్యేమహి |

3. ప్రేరణకర్మార్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర.పు. | పాచ్యేత | పాచ్యేయాతామ్ | పాచ్యేరన్ |
| మ.పు. | పాచ్యేథాః | పాచ్యేయాథామ్ | పాచ్యేధ్వమ్ |
| ఉ.పు. | పాచ్యేయ | పాచ్యేవహి | పాచ్యేమహి |

N. B. A వర్గములోని ధాతువుల విధిలిఙ్ రూపముల నిట్లే అన్ని యర్థములయందును వ్రాయుము.

## ప్రయోగములు

### పరస్మైపదమున

A. కర్త్రర్థమున—విధిలిఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పఠేత్ = వాడు చదువవలెను లేక చదువవచ్చును

(ద్వి) తౌ పఠేతామ్ = వారిద్దరు చదువవలెను

(బ) తే పఠేయుః = వారు చదువవలెను

2. మధ్యమపురుషము

(ఏ) త్వం పఠేః = నీవు చదువుము

(ద్వి) యువాం పఠేతమ్ = మీరిద్దరు చదువుడు

(బ) యూయం పఠేత = మీరు చదువుడు

3. ఉత్తమపురుషము

(ఏ) అహం పఠేయమ్ = నేను చదువుదును (వలెను)

(ద్వి) ఆవాం పఠేవ = మేమిద్దరము చదువుదుము
(బ) వయం పఠేమ = మేము చదువుదుము

B. ప్రేరణార్థమున—విధిలిజ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పాఠయేత్ = వాడు చదివింపవలెను
(ద్వి) తౌ పాఠయేతామ్ = వారిద్దరు చదివింపవలెను
(బ) తే పాఠయేయుః = వారు చదివింపవలెను

2. మధ్యమపురుషము

(ఏ) త్వమ్ పాఠయేః = నీవు చదివింపుము (వలెను)
(ద్వి) యువాం పాఠయేతమ్ = మీరిద్దరు చదివింపుడు
(బ) యూయం పాఠయేత = మీరు చదివింపుడు

3. ఉత్తమపురుషము

(ఏ) అహం పాఠయేయమ్ = నేను చదివింతును
(ద్వి) ఆవాం పాఠయేవ = మనమిద్దరము చదివింతుము
(బ) వయం పాఠయేమ = మనము చదివింతుము

ఆత్మనేపదమున

A. కర్త్రర్థమున— విధిలిజ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పచేత = వాడు వండవలెను
(ద్వి) తౌ పచేయాతామ్ = వారిద్దరు వండవలెను
(బ) తే పచేరన్ = వారు వండవలెను

2. మధ్యమపురుషము

(ఏ) త్వం పచేథాః = నీవు వండవలెను (వండుము)
(ద్వి) యువాం పచేయాథామ్ = మీరిద్దరు వండవలెను
(బ) యూయం పచేధ్వమ్ = మీరు వండవలెను

3. ఉత్తమపురుషము

(ఏ) అహం పచేయ = నేను వండవలెను
(ద్వి) ఆవాం పచేవహి = మేమిద్దరము వండవలెను
(బ) వయం పచేమహి = మేము వండవలెను

B. కర్మార్థమున—విధిలిఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పఠ్యేత = అది చదువబడుగాక
(ద్వి) తౌ పఠ్యేయాతామ్ = అవి రెండును చదువబడుగాక
(బ) తే పఠ్యేరన్ = అవి చదువబడుగాక

2. మధ్యమపురుషము

(ఏ) త్వం పఠ్యేథాః = నీవు చదువబడుము
(ద్వి) యువాం పఠ్యేయాథామ్ = మీరిద్దరు చదువబడుడు
(బ) యూయం పఠ్యేధ్వమ్ = మీరు చదువబడుడు

3. ఉత్తమపురుషము

(ఏ) అహం పఠ్యేయ = నేను చదువబడవలెను
(ద్వి) ఆవాం పఠ్యేవహి = మేమిద్దరము చదువబడవలెను
(బ) వయం పఠ్యేమహి = మేము చదువబడవలెను

C. ప్రేరణకర్మార్థమున—విధిలిఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పాఠ్యేత = వాడు చదివింపబడుగాక

(ద్వి) తౌ పాఠ్యేయాతామ్ = వారిద్దరు చదివింపబడుదురు గాక

(బ) తే పాఠ్యేరన్ = వారు చదివింపబడుదురుగాక

2. మధ్యమపురుషము

(ఏ) త్వం పాఠ్యేథాః = నీవు చదివింపబడుము

(ద్వి) యువాం పాఠ్యేయాథామ్ = మీరిద్దరు చదివింప బడుడు

(బ) యూయం పాఠ్యేధ్వమ్ = మీరు చదివింపబడుడు

3. ఉత్తమపురుషము

(ఏ) అహం పాఠ్యేయ = నేను చదివింపబడుదునుగాక

(ద్వి) ఆవాం పాఠ్యేవహి = మేమిద్దరము చదివింప బడుదుముగాక

(బ) వయం పాఠ్యేమహి = మేము చదివింపబడుదుము గాక

N. B. A వర్గములోని ధాతువుల విధిలిఙ్ రూపములకు ఇట్లే అన్ని యర్థములయందును ప్రయోగములను అర్థములను వ్రాయుము.

# IV లఙ్ (Past Tense)

(భూతకాలమును బోధించును)

(1) A వర్గములోని పరస్మైపద ధాతువుల లట్ ప్రథమపురుష ఏకవచన రూపమునకు ముందు 'అ'కారమును చేర్చి చివరి 'ఇ'కారమును తొలగించిన కర్త్రర్థమునను ప్రేరణార్థమునను పరస్మైపద లఙ్ ప్ర.పు.ఏ.వ రూపము లేర్పడును.

ఉదా:-

| లట్-ప్ర.పు.ఏ.వ | లఙ్-ప్ర.పు.ఏ.వ |
|---|---|
| 1. కర్త్రర్థమున— | |
| పఠతి | అపఠత్ |
| వదతి | అవదత్ |
| గచ్ఛతి | అగచ్ఛత్ |
| 2. ప్రేరణార్థమున— | |
| పాఠయతి | అపాఠయత్ |
| గమయతి | అగమయత్ |
| నాదయతి | అనాదయత్ |

(2) A వర్గములోని ఆత్మనేపద ధాతువుల లట్ ప్రథమ పురుష ఏకవచన రూపమునకు ముందు 'అ'కారమును చేర్చి చివరి 'ఏ'కారము యొక్క స్థానమున 'అ'కార

మును చేర్చిన కర్త్రర్థమునను కర్మార్థమునను ప్రేరణ కర్మార్థమునను ఆత్మనేపద లఙ్ ప్ర.పు.ఏ.వ రూపము లేర్పడును.

ఉదా:-

| లట్-ప్ర.పు.ఏ.వ | లఙ్-ప్ర.పు.ఏ.వ |
| --- | --- |

1. కర్త్రర్థమున—

| | |
| --- | --- |
| పచతే | అపచత |
| సేవతే | అసేవత |
| బాధతే | అబాధత |

2. కర్మార్థమున—

| | |
| --- | --- |
| పచ్యతే | అపచ్యత |
| సేవ్యతే | అసేవ్యత |
| తాడ్యతే | అతాడ్యత |

3. ప్రేరణకర్మార్థమున—

| | |
| --- | --- |
| పాచ్యతే | అపాచ్యత |
| పార్యతే | అపార్యత |
| పాత్యతే | అపాత్యత |

# లఙ్ రూపములు

(కంఠస్థమొనర్పవలెను)

## A. పరస్మైపదమున

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| **1. కర్త్రర్థమున—** | | | |
| ప్ర.పు. | అపఠత్ | అపఠతామ్ | అపఠన్ |
| మ.పు. | అపఠః | అపఠతమ్ | అపఠత |
| ఉ.పు. | అపఠమ్ | అపఠావ | అపఠామ |
| **2. ప్రేరణార్థమున—** | | | |
| ప్ర.పు. | అపాఠయత్ | అపాఠయతామ్ | అపాఠయన్ |
| మ.పు. | అపాఠయః | అపాఠయతమ్ | అపాఠయత |
| ఉ.పు. | అపాఠయమ్ | అపాఠయావ | అపాఠయామ |

## B. ఆత్మనేపదమున

| | | | |
|---|---|---|---|
| **1. కర్త్రర్థమున—** | | | |
| ప్ర.పు. | అపచత | అపచేతామ్ | అపచన్త |
| మ.పు. | అపచథాః | అపచేథామ్ | అపచధ్వమ్ |
| ఉ.పు. | అపచే | అపచావహి | అపచామహి |
| **2. కర్మార్థమున—** | | | |
| ప్ర.పు. | అపచ్యత | అపచ్యేతామ్ | అపచ్యన్త |
| మ.పు. | అపచ్యథాః | అపచ్యేథామ్ | అపచ్యధ్వమ్ |
| ఉ.పు. | అపచ్యే | అపచ్యావహి | అపచ్యామహి |

3. ప్రేరణకర్మార్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర.పు. | అపాచ్యత | అపాచ్యేతామ్ | అపాచ్యన్త |
| మ.పు. | అపాచ్యథాః | అపాచ్యేథామ్ | అపాచ్యధ్వమ్ |
| ఉ.పు. | అపాచ్యే | అపాచ్యావహి | అపాచ్యామహి |

N. B. A వర్గములోని ధాతువుల 'లఙ్' రూపముల నిట్లే అన్ని యర్థముల యందును వ్రాయుము.

## ప్రయోగములు

### పరస్మైపదము

A. కర్త్రర్థమున—లఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః అపఠత్ = వాడు చదివెను
(ద్వి) తౌ అపఠతామ్ = వారిద్దరు చదివిరి
(బ) తే అపఠన్ = వారు చదివిరి

2. మధ్యమపురుషము

(ఏ) త్వం అపఠః = నీవు చదివితివి
(ద్వి) యువాం అపఠతమ్ = మీరిద్దరు చదివితిరి
(బ) యూయం అపఠత = మీరు చదివితిరి

3. ఉత్తమపురుషము

(ఏ) అహం అపఠమ్ = నేను చదివితిని

(ద్వి) ఆవాం అపఠావ = మేమిద్దరము చదివితిమి
(బ) వయం అపఠామ = మేము చదివితిమి

B. ప్రేరణార్థమున—లఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః అపాఠయత్ = వాడు చదివించెను
(ద్వి) తౌ అపాఠయతామ్ = వారిద్దరు చదివించిరి
(బ) తే అపాఠయన్ = వారు చదివించిరి

2. మధ్యమపురుషము

(ఏ) త్వం అపాఠయః = నీవు చదివించితివి
(ద్వి) యువాం అపాఠయతమ్ = మీరిద్దరు చదివించితిరి
(బ) యూయం అపాఠయత = మీరు చదివించితిరి

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం అపాఠయమ్ = నేను చదివించితిని
(ద్వి) ఆవాం అపాఠయావ = మేమిద్దరము చదివించితిమి
(బ) వయం అపాఠయామ = మేము చదివించితిమి

ఆత్మనేపదము

A. కర్త్రర్థమున—లఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః అపచత = వాడు వండెను
(ద్వి) తౌ అపచేతామ్ = వారిద్దరు వండిరి
(బ) తే అపచన్త = వారు వండిరి

2. మధ్యమపురుషము

(ఏ) త్వం అపచథాః = నీవు వండితివి
(ద్వి) యువాం అపచేథామ్ = మీరిద్దరు వండితిరి
(బ) యూయం అపచధ్వమ్ = మీరు వండితిరి

3. ఉత్తమపురుషము

(ఏ) అహం అపచే = నేను వండితిని
(ద్వి) ఆవాం అపచావహి = మేమిద్దరము వండితిమి
(బ) వయం అపచామహి = మేము వండితిమి

B. కర్మార్థమున—లఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః అపఠ్యత = అది చదువబడెను
(ద్వి) తౌ అపఠ్యేతామ్ = అవి రెండు చదువబడెను
(బ) తే అపఠ్యన్త = అవి చదువబడెను

2. మధ్యమ పురుషము

(ఏ) త్వం అపఠ్యథాః = నీవు చదువబడితివి
(ద్వి) యువాం అపఠ్యేథామ్ మీరిద్దరు చదువబడితిరి
(బ) యూయం అపఠ్యధ్వమ్ = మీరు చదువబడితిరి

3. ఉత్తమపురుషము

(ఏ) అహం అపఠ్యే = నేను చదువబడితిని
(ద్వి) ఆవాం అపఠ్యావహి = మేమిద్దరము చదువబడితిమి
(బ) వయం అపఠ్యామహి = మేము చదువబడితిమి

C. ప్రేరణకర్మార్థమున — లఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః అపాఠ్యత = వాడు చదివింపబడెను

(ద్వి) తౌ అపాఠ్యేతామ్ = వారిద్దరు చదివింపబడిరి

(బ) తే అపాఠ్యన్త = వారు చదివంపబడిరి

2. మధ్యమ పురుషము

(ఏ) త్వం అపాఠ్యథాః = నీవు చదివింపబడితివి

(ద్వి) యువాం అపాఠ్యేథామ్ = మీరిద్దరు చదివింపబడితిరి

(బ) యూయం అపాఠ్యధ్వమ్ = మీరు చదివింపబడితిరి

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం అపాఠ్యే = నేను చదివింపబడితిని

(ద్వి) ఆవాం అపాఠ్యావహి = మేమిద్దరము చదివింప బడితిమి

(బ) వయం అపాఠ్యామహి = మేము చదివింపబడితిమి

N. B. A వర్గములోని ధాతువుల లఙ్ రూపములకు ఇట్లే అన్ని యర్థములయందును ప్రయోగములను అర్థములను వ్రాయుము.

## అజాదిధాతువులు - అడాగమము

హలాది ధాతువుల 'లఙ్' రూపములకు ముందు 'అ' కారమును చేర్చుట వలన ధాతురూపమున నెట్టి మార్పు కలుగదు.

ఉదా॥ అ+హరత్ = అహరత్, అ+కలయత్ = అకలయత్ మొ॥

కాని అటతి, ఇచ్ఛతి, ఉక్షతి, ఋచ్ఛతి, అయతే, ఈక్షతే, ఊహతే, ఏధతే మొదలగు అజాదిధాతువుల లఙ్ రూపములకు ముందు 'అ'కారమును చేర్చునపుడు సంధిని చేయవలయును. ఆ విధమును దిగువ చూడుడు.

## A. పరస్మైపదమున

| | | |
|---|---|---|
| 1) | అ+అ = ఆ | అ+అటత్ = ఆటత్ |
| 2) | అ+ఇ = ఐ | అ+ఇచ్ఛత్ = ఐచ్ఛత్ |
| 3) | అ+ఉ = ఔ | అ+ఉక్షత్ = ఔక్షత్ |
| 4) | అ+ఋ = ఆర్ | అ+ఋచ్ఛత్ = ఆర్ఛత్ |

N. B. ప్రేరణార్థమునను ఇదేవిధముగ నుండును

## B. ఆత్మనేపదమున

| | | |
|---|---|---|
| 1) | అ+అ = ఆ | అ+అయత = ఆయత |
| 2) | అ+ఈ = ఐ | అ+ఈక్షత = ఐక్షత |
| 3) | అ+ఊ = ఔ | అ+ఊహత = ఔహత |
| 4) | అ+ఏ = ఐ | అ+ఏధత = ఐధత |

N. B. కర్మార్థమునను పైవిధముగనే యుండును.

## ఉపసర్గములు - లఙ్ రూపములు

A. ఉపసర్గములను (Prefix) లఙ్ రూపము
అకారమునకు ముందుగనే చేర్చి సంధి చేయవలయును.

ఉదా:—

ప్ర + అభవత్ = ప్రాభవత్
అప + అనయత్ = అపానయత్
అవ + అగచ్ఛత్ = అవాగచ్ఛత్
ఉప + అనయత్ = ఉపానయత్
పరా + అజయత = పరాజయత
ఆ(ఙ్) + అగచ్ఛత్ = ఆగచ్ఛత్
వి + అజయత = వ్యజయత
అధి + అగచ్ఛత్ = అధ్యగచ్ఛత్
అతి + అదిశత్ = అత్యదిశత్
అభి + అభవత్ = అభ్యభవత్
ప్రతి + అవదత్ = ప్రత్యవదత్
పరి + అహారత్ = పర్యహారత్
ని + అవిశత్ = న్యవిశత్
అను + అగచ్ఛత్ = అన్వగచ్ఛత్
పరి + ఆటత్ = పర్యాటత్
అను + ఐచ్ఛత్ = అన్వైచ్ఛత్
ప్ర + ఐక్షత = ప్రైక్షత

ఉత్ + ఔహాత = ఉదౌహాత

ఉత్ - అగచ్ఛత్ = ఉదగచ్ఛత్

సమ్ + అభవత్ = సమభవత్

నిర్ + అగచ్ఛత్ = నిరగచ్ఛత్

B. గతిసంజ్ఞకములగు 'ఆవిః, ప్రాదుః' మొదలగు వానిని కూడా ఇట్లే చేర్పవలెను.

ఉదా:—

ఆవిః + ఆసీత్ = ఆవిరాసీత్

ప్రాదుః + అభవత్ = ప్రాదురభవత్

## V లృట్ (Futur Tense)

(భవిష్యత్కాలబోధకము)

1. కర్త్రర్థమున పరస్మైపది, ఆత్మనేపది ధాతువుల లృట్ ప్ర.పు.ఏ.వ రూపములను క్రియలపట్టికలో చూడుడు.

2. ప్రేరణార్థమునందలి లట్ ప్ర.పు.ఏ.వ రూపము యొక్క చివరి 'యతి' అను నక్షరములను తొలగించి వాని స్థానమున 'యిష్యతి' అను నక్షరములను చేర్చిన ప్రేరణార్థక లృట్ ప్ర.పు.ఏ.వ రూపము లేర్పడును.

ఉదా:-

| లట్-ప్ర.పు.ఏ.వ | లృట్-ప్ర.పు.ఏ.వ |
| --- | --- |
| పారయతి | పారయిష్యతి |
| ఘాతయతి | ఘాతయిష్యతి |

3. A. కర్మార్థమున ఆత్మనేపది లృట్ రూపములు కర్త్రర్థమునందువలెనే ఉండును.

ఉదా:-

| కర్త్రర్థమున | కర్మార్థమున |
| --- | --- |
| ఏధిష్యతే | ఏధిష్యతే |
| వర్ధిష్యతే | వర్ధిష్యతే |

B. ధాతువు పరస్మైపదమున కర్త్రర్థముననున్నను కర్మార్థమున నాత్మనేపదముననే ఉండును.

ఉదా:-

| కర్త్రర్థమున | కర్మార్థమున |
| --- | --- |
| పఠిష్యతి | పఠిష్యతే |
| కరిష్యతి | కరిష్యతే |

4. ప్రేరణ కర్మార్థమునందలి లట్ ప్ర.పు.ఏ.వ రూపముయొక్క చివరి 'యతే' అను నక్షరములను తొలగించి వాని స్థానమున 'అయిష్యతే' అను నక్షరములను

చేర్చిన ప్రేరణకర్మార్థక లృట్ ప్ర.పు.ఏ.వ రూపము లేర్పడును.

ఉదా:-

| లట్-ప్ర.పు.ఏ.వ | లృట్-ప్ర.పు.ఏ.వ |
|---|---|
| (పాఠ్+యతే) పాఠ్యతే | (పాఠ్+అయిష్యతే) పాఠయిష్యతే |
| పాచ్యతే | పాచయిష్యతే |

N. B. ప్రేరణార్థ ప్రేరణకర్మార్థములయందు A వర్గ ధాతువుల లృట్ ప్ర. పు. ఏ. వ రూపములను పై విధముగ వ్రాయుము.

## లృట్ రూపములు

(కంఠస్థమొనర్పవలెను)

### A. పరస్మైపదమున

1. కర్త్రర్థమున—

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| ప్ర.పు. | పఠిష్యతి | పఠిష్యతః | పఠిష్యన్తి |
| మ.పు. | పఠిష్యసి | పఠిష్యథః | పఠిష్యథ |
| ఉ.పు. | పఠిష్యామి | పఠిష్యావః | పఠిష్యామః |

2. ప్రేరణార్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర.పు. | పాఠయిష్యతి | పాఠయిష్యతః | పాఠయిష్యన్తి |
| మ.పు. | పాఠయిష్యసి | పాఠయిష్యథః | పాఠయిష్యథ |
| ఉ.పు. | పాఠయిష్యామి | పాఠయిష్యావః | పాఠయిష్యామః |

## B. ఆత్మనేపదమున

1. కర్త్రర్థమున—

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| ప్ర.పు. | ఏధిష్యతే | ఏధిష్యేతే | ఏధిష్యన్తే |
| మ.పు. | ఏధిష్యసే | ఏధిష్యేథే | ఏధిష్యధ్వే |
| ఉ.పు. | ఏధిష్యే | ఏధిష్యావహే | ఏధిష్యామహే |

N. B. కర్మార్థమునను ఇట్లే యుండును.

2. ప్రేరణకర్మార్థమున—

| | | | |
|---|---|---|---|
| ప్ర.పు. | పారయిష్యతే | పారయిష్యేతే | పారయిష్యన్తే |
| మ.పు. | పారయిష్యసే | పారయిష్యేథే | పారయిష్యధ్వే |
| ఉ.పు, | పారయిష్యే | పారయిష్యావహే | పారయిష్యామహే |

## ప్రయోగములు

### పరస్మైపదమున

A. కర్త్రర్థమున—లృట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పఠిష్యతి = వాడు చదువబోవుచున్నాడు

(ద్వి) తౌ పఠిష్యతః = వారిద్దరు చదువబోవుచున్నారు

(బ) తే పఠిష్యన్తి = వారు చదువబోవుచున్నారు

2. మధ్యమపురుషము

(ఏ) త్వం పఠిష్యసి = నీవు చదువబోవుచున్నావు

(ద్వి) యువాం పఠిష్యథః = మీరిద్దరు చదువబోవు
చున్నారు

(బ) యూయం పఠిష్యథ = మీరు చదువబోవుచున్నారు

3. ఉత్తమపురుషము

(ఏ) అహం పఠిష్యామి = నేను చదువబోవుచున్నాను

(ద్వి) ఆవాం పఠిష్యావః = మేమిద్దరము చదువబోవు
చున్నాము

(బ) వయం పఠిష్యామః = మేము చదువబోవుచున్నాము

B. ప్రేరణార్థమున— లృట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పాఠయిష్యతి = వాడు చదివింపబోవుచున్నాడు

(ద్వి) తౌ పాఠయిష్యతః = వారిద్దరు చదివింపబోవు
చున్నారు

(బ) తే పాఠయిష్యన్తి = వారు చదివింపబోవుచున్నారు

2. మధ్యమపురుషము

(ఏ) త్వం పాఠయిష్యసి = నీవు చదివింపబోవుచున్నావు

(ద్వి) యువాం పాఠయిష్యథః = మీరిద్దరు చదివింప
బోవుచున్నారు

(బ) యూయం పాఠయిష్యథ = మీరు చదివింపబోవు
చున్నారు

3. ఉత్తమపురుషము

(ఏ) అహం పాఠయిష్యామి = నేను చదివింపబోవు
చున్నాను

(ద్వి) ఆవాం పాఠయిష్యావః = మేమిద్దరము చదివింప
బోవుచున్నాము

(బ) వయం పాఠయిష్యామః = మేము చదివింపబోవు
చున్నాము

ఆత్మనేపదమున

A. కర్త్రర్థమున—లృట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః వర్ధిష్యతే – వాడు వర్ధిల్లబోవుచున్నాడు

(ద్వి) తౌ వర్ధిష్యేతే = వారిద్దరు వర్ధిల్లబోవుచున్నారు

(బ) తే వర్ధిష్యన్తే = వారు వర్ధిల్లబోవుచున్నారు

2. మధ్యమపురుషము

(ఏ) త్వం వర్ధిష్యసే = నీవు వర్ధిల్లబోవుచున్నావు

(ద్వి) యువాం వర్ధిష్యేథే = మీరిద్దరు వర్ధిల్లబోవు
చున్నారు

(బ) యూయం వర్ధిష్యధ్వే = మీరు వర్ధిల్లబోవు
చున్నారు

3. ఉత్తమపురుషము

(ఏ) అహం వర్ధిష్యే = నేను వర్ధిల్లబోవుచున్నాను

CamScanner

(ద్వి) ఆవాం వర్ధిష్యావహే = మేమిద్దరము వర్ధిల్లబోవుచున్నాము

(బ) వయం వర్ధిష్యామహే = మేము వర్ధిల్లబోవుచున్నాము

B. కర్మార్థమున—ల్నట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పఠిష్యతే = అది చదువబడబోవుచున్నది

(ద్వి) తౌ పఠిష్యేతే = అవి రెండును చదువబడబోవుచున్నవి

(బ) తే పఠిష్యన్తే = అవి చదువబడబోవుచున్నవి

2. మధ్యమపురుషము

(ఏ) త్వం పఠిష్యసే = నీవు చదువబడబోవుచున్నావు

(ద్వి) యువాం పఠిష్యేథే = మీరిద్దరు చదువబడబోవుచున్నారు

(బ) యూయం పఠిష్యధ్వే = మీరు చదువబడబోవుచున్నారు

3. ఉత్తమపురుషము

(ఏ) అహం పఠిష్యే = నేను చదువబడబోవుచున్నాను

(ద్వి) ఆవాం పఠిష్యావహే = మేమిద్దరము చదువబడబోవుచున్నాము

(బ) వయం పఠిష్యామహే = మేము చదువబడబోవు
చున్నాము

C. ప్రేరణకర్మార్థమున—లృట్ 1. ప్రథమపురుషము

(ఏ) సః పాఠయిష్యతే = అది చదివింపబడబోవుచున్నది

(ద్వి) తౌ పాఠయిష్యేతే = అవి రెండును చదివింపబడ
బోవుచున్నవి

(బ) తే పాఠయిష్యన్తే = అవి చదివింపబడబోవుచున్నవి

2. మధ్యమపురుషము

(ఏ) త్వం పాఠయిష్యసే = నీవు చదివింపబడబోవు
చున్నావు

(ద్వి) యువాం పాఠయిష్యేథే = మీరిద్దరు చదివింపబడ
బోవుచున్నారు

(బ) యూయం పాఠయిష్యధ్వే = మీరు చదివింపబడ
బోవుచున్నారు

3. ఉత్తమపురుషము

(ఏ) అహం పాఠయిష్యే = నేను చదివింపబడబోవు
చున్నాను

(ద్వి) ఆవాం పాఠయిష్యావహే = మేమిద్దరము చదివింప
బడబోవుచున్నారము

(బ) వయం పాఠయిష్యామహే = మేము చదివింపబడ
బోవుచున్నాము

N. B. పైవిధముగ A వర్గములోని ధాతువుల లృట్ రూపములకు అన్ని యర్థములయందును ప్రయోగములను అర్థములను వ్రాయుడు.

## VI లృఙ్ (Conditional Mood)

(ఆపని జరిగియుండిన ఈపని జరిగియుండును అను నర్థమును బోధించును)

1. లృట్ ప్రథమపురుష ఏకవచనమునందలి చివరి 'ఇ'కారమును తొలగించి పదమునకు ముందు 'అ'కారమును చేర్చిన కర్త్రర్థమునను, ప్రేరణార్థమునను, పరస్మైపద లృఙ్ ప్ర.పు.ఏ.వ రూపము లేర్పడును.

ఉదా:-

1. కర్త్రర్థమున—

| లృట్-ప్ర.పు.ఏ.వ | లృఙ్-ప్ర.పు.ఏ.వ |
|---|---|
| పఠిష్యతి | అపఠిష్యత్ |
| గమిష్యతి | అగమిష్యత్ |
| పాస్యతి | అపాస్యత్ |
| ఘ్రాస్యతి | అఘ్రాస్యత్ |

2. ప్రేరణార్థమున—

| | |
|---|---|
| పాఠయిష్యతి | అపాఠయిష్యత్ |

| | |
|---|---|
| పాతయిష్యతి | అపాతయిష్యత్ |
| ఘ్రాపయిష్యతి | అఘ్రాపయిష్యత్ |

2. లృట్ ప్రథమపురుష ఏకవచన రూపమునకుముందు 'అ'కారమును చేర్చి చివరి 'ఏ'కారముయొక్క స్థానమునను 'అ'కారమును చేర్చిన కర్త్రర్థమునను, కర్మార్థమునను, ప్రేరణకర్మార్థమునను ఆత్మనేపద లృఙ్ ప్ర.పు.ఏ.వ రూపము లేర్పడును.

ఉదా:-

1. కర్త్రర్థమున—

| లృట్-ప్ర.పు.ఏ.వ | లృఙ్-ప్ర.పు.ఏ.వ |
|---|---|
| వర్ధిష్యతే | అవర్ధిష్యత |
| సేవిష్యతే | అసేవిష్యత |
| భజిష్యతే | అభజిష్యత |

N. B. కర్మార్థమునను లృఙ్ రూపములు పైవిధముగనే ఉండును.

2. ప్రేరణకర్మార్థమున—

| లృట్-ప్ర.పు.ఏ.వ | లృఙ్-ప్ర.పు.ఏ.వ |
|---|---|
| పారయిష్యతే | అపారయిష్యత |
| పాచయిష్యతే | అపాచయిష్యత |
| ఘ్రాపయిష్యతే | అఘ్రాపయిష్యత |

# లృఙ్ రూపములు

(కంఠస్థమొనర్పవలెను)

## A. పరస్మైపదమున

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| **1. కర్త్రర్థమున—** | | | |
| ప్ర.పు. | అపఠిష్యత్ | అపఠిష్యతామ్ | అపఠిష్యన్ |
| మ.పు. | అపఠిష్యః | అపఠిష్యతమ్ | అపఠిష్యత |
| ఉ.పు. | అపఠిష్యమ్ | అపఠిష్యావ | అపఠిష్యామ |
| **2. ప్రేరణార్థమున—** | | | |
| ప్ర.పు. | అపాఠయిష్యత్ | అపాఠయిష్యతామ్ | అపాఠయిష్యన్ |
| మ.పు. | అపాఠయిష్యః | అపాఠయిష్యతమ్ | అపాఠయిష్యత |
| ఉ.పు. | అపాఠయిష్యమ్ | అపాఠయిష్యావ | అపాఠయిష్యామ |

## B. ఆత్మనేపదమున

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| **1. కర్త్రర్థమున—** | | | |
| ప్ర.పు. | అవర్ధిష్యత | అవర్ధిష్యేతామ్ | అవర్ధిష్యన్త |
| మ.పు. | అవర్ధిష్యథాః | అవర్ధిష్యేథామ్ | అవర్ధిష్యధ్వమ్ |
| ఉ.పు. | అవర్ధిష్యే | అవర్ధిష్యావహి | అవర్ధిష్యామహి |

N. B. కర్మార్థమునను లృఙ్ రూపములు పైవిధముగనే ఉండును.

2. ప్రేరణకర్మార్థమున—

ప్ర. పు.

అపారయిష్యత అపారయిష్యేతామ్ అపారయిష్యన్త

మ. పు.

అపారయిష్యథాః అపారయిష్యేథామ్ అపారయిష్యధ్వమ్

ఉ. పు.

అపారయిష్యే అపారయిష్యావహి అపారయిష్యామహి

N. B. పైవిధముగనే A వర్గములోని ధాతువుల లృఙ్ రూపములను అన్నియర్థములయందును వ్రాయుము.

## ప్రయోగములు

### పరస్మైపదమున

### A. కర్త్రర్థమున—లృఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః అపఠిష్యత్ = వాడు చదివియుండెడివాడు

(ద్వి) తౌ అపఠిష్యతామ్ = వారిద్దరు చదివియుండెడివారు

(బ) తే అపఠిష్యన్ = వారు చదివియుండెడివారు

### 2. మధ్యమపురుషము

(ఏ) త్వం అపఠిష్యః = నీవు చదివియుండెడివాడవు

(ద్వి) యువాం అపఠిష్యతమ్ = మీరిద్దరు చదివియుండెడి వారు

(బ) యూయం అపఠిష్యత = మీరు చదివియుండెడివారు

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం అపఠిష్యమ్ = నేను చదివియుండెడివాడను

(ద్వి) ఆవాం అపఠిష్యావ = మేమిద్దరము చదివియుండెడి వారము

(బ) వయం అపఠిష్యామ = మేము చదివియుండెడి వారము

B. ప్రేరణార్థమున—లృఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః అపాఠయిష్యత్ = వాడు చదివించియుండెడి వాడు

(ద్వి) తౌ అపాఠయిష్యతామ్ = వారిద్దరు చదివించి యుండెడివారు

(బ) తే అపాఠయిష్యన్ = వారు చదివించియుండెడివారు

2. మధ్యమ పురుషము

(ఏ) త్వం అపాఠయిష్యః = నీవు చదివించియుండెడి వాడవు

(ద్వి) యువాం అపాఠయిష్యతమ్ = మీరిద్దరు చదివించి యుండెడివారు

(బ) యూయం అపాఠయిష్యత = మీరు చదివించి యుండెడివారు.

3. ఉత్తమపురుషము

(ఏ) అహం అపాఠయిష్యమ్ = నేను చదివించియుండెడి వాడను

(ద్వి) ఆవాం అపాఠయిష్యావ = మేమిద్దరము చదివించి యుండెడివారము

(బ) వయం అపాఠయిష్యామ = మేము చదివించి యుండెడివారము

ఆత్మనేపదమున

A. కర్త్రర్థమున—లృఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః అవర్ధిష్యత = వాడు వర్ధిల్లియుండెడివాడు

(ద్వి) తౌ అవర్ధిష్యేతామ్ = వారిద్దరు వర్ధిల్లియుండెడి వారు

(బ) తే అవర్ధిష్యన్త = వారు వర్ధిల్లియుండెడివారు

2. మధ్యమపురుషము

(ఏ) త్వం అవర్ధిష్యథాః = నీవు వర్ధిల్లియుండెడివాడవు

(ద్వి) యువాం అవర్ధిష్యేథామ్ = మీరిద్దరు వర్ధిల్లి యుండెడివారు

(బ) యూయం అవర్ధిష్యధ్వమ్ = మీరు వర్ధిల్లియుండెడి వారు

3. ఉత్తమపురుషము

(ఏ) అహం అవర్ధిష్యే — నేను వర్ధిల్లియుండెడివాడను

(ద్వి) ఆవాం అవర్థిష్యావహి = మేమిద్దరము వర్ధిల్లి యుండెడివారము

(బ) వయం అవర్థిష్యామహి = మేము వర్ధిల్లియుండెడి వారము

B. కర్మార్థమున—ఌఙ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః అపఠిష్యత = అది చదువబడియుండెడిది

(ద్వి) తౌ అపఠిష్యేతామ్ = అవి రెండును చదువబడి యుండెడివి

(బ) తే అపఠిష్యన్త = అవి చదువబడియుండెడివి

2. మధ్యమపురుషము

(ఏ) త్వం అపఠిష్యథాః = నీవు చదువబడియుందువు

(ద్వి) యువాం అపఠిష్యేథామ్ = మీరిద్దరు చదువబడి యుండెడివారు

(బ) యూయం అపఠిష్యధ్వమ్ = మీరు చదువబడి యుండెడివారు

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం అపఠిష్యే = నేను చదువబడియుందును

(ద్వి) ఆవాం అపఠిష్యావహి = మేమిద్దరము చదువబడి యుండెడివారము

(బ) వయం అపఠిష్యామహి = మేము చదువబడియుండెడి వారము

C. ప్రేరణకర్మార్థమున—ళృజ్ 1. ప్రథమపురుషము

(ఏ) సః అపాఠయిష్యత = అది చదివింపబడియుండెడిది

(ద్వి) తౌ అపాఠయిష్యేతామ్ = అవి రెండు చదివింపబడి యుండెడివి

(బ) తే అపాఠయిష్యన్త = అవి చదివింపబడియుండెడివి

2. మధ్యమ పురుషము

(ఏ) త్వం అపాఠయిష్యథాః = నీవు చదువింపబడి యుందువు

(ద్వి) యువాం అపాఠయిష్యేథామ్ = మీరిద్దరు చదివింప బడియుండెడివారు

(బ) యూయం అపాఠయిష్యధ్వమ్ = మీరు చదివింప బడియుండెడివారు

3. ఉత్తమ పురుషము

(ఏ) అహం అపాఠయిష్యే = నేను చదివింపబడి యుండెడివాడను

(ద్వి) ఆవాం అపాఠయిష్యావహి = మేమిద్దరము చదివింప బడియుండెడివారము

(బ) వయం అపాఠయిష్యామహి = మేము చదివింపబడి యుండెడివారము

N. B. పై విధముగనే A వర్గములోని ధాతువుల ళృజ్ రూపములకు అన్ని యర్థములయందును ప్రయోగ ములను అర్థములను వ్రాయుము.

## అజాదిధాతువులు - అడాగమము

అజాదిధాతువుల లజ్ రూపములకు వలెనే లృజ్ రూపములకును ముందు అకారమును జేర్చి సంధి జేయవల యును. ఈ విషయమును 42 పేజీలో చూడుడు.

## ఉపసర్గములు - లృజ్ రూపములు

లజ్ రూపములయందు వలెనే లృజ్ రూపముల యందును అకారమునకు ముందుగనే ఉపసర్గములను చేర్చి సంధి చేయపలెను. ఈ విషయమును 44 పేజీలో చూడుడు.

## సింహావలోకనము

ఈ ప్రకరణమున (1) కర్త్రర్థ (2) ప్రేరణార్థ (3) కర్మార్థ (4) ప్రేరణకర్మార్థములయందు లట్, లోట్, లిజ్, లజ్, లృట్, లృజ్ అను ఆఱు లకారములు వివరింప బడినవి. ప్రతి ధాతువునకు పై నాలు గర్థముల యందును పై ఆఱు లకారములు నుండును. మిగిలిన లకారములను గూర్చి ముందు తెలిసికొనవచ్చును.

ఇపుడీ క్రింది విషయములను గుర్తుంచుకొనుడు.

1. ధాతువు కర్త్రర్థమున కేవల పరస్మైపది మైనను, కేవలాత్మనేపదియైనను ప్రేరణార్థమున సాధార

ణముగ ప్రతి ధాతువు 'ఉభయపది' యగును. అనగా పరస్మైపదియు, ఆత్మనేపదియు నగును. కాని ఇచట ప్రేరణార్థమున పరస్మైపద రూపములు మాత్రమే చూపబడినవి.

2. ధాతువు కర్త్రర్థమున కేవల పరస్మైపదియైనను కర్మార్థమునను ప్రేరణకర్మార్థమునను 'ఆత్మనేపదము'ననే యుండును.

3. అకర్మక ధాతువులమీద కర్మార్థక రూపములకు బదులు భావార్థక రూపము లేర్పడును. భావార్థక రూపములకు అన్ని లకారములయందును ప్రథమపురుషైకవచన రూపములు మాత్రమే యుండును. ఆ రూపములు అన్ని లకారములయందును కర్మార్థక రూపములను పోలి యుండును.

పాఠకులు A వర్గములోని ప్రతి ధాతువునకును పై నాలుగర్థముల యందలి పై యారు లకారముల ప్ర.పు.ఏ.వ రూపములను ఈ క్రింది విధముగ వ్రాయవలెను.

N. B. A వర్గ ధాతుపట్టికలో కర్త్రర్థమున లట్, ల్రుట్ ల ప్ర.పు.ఏ.వ రూపములును మిగిలిన అర్థములయందు లట్–ప్ర.పు.ఏ.వ రూపములును ఈయబడియున్నవి. వాటినిబట్టి మిగిలిన లకారముల ప్ర.పు.ఏ.వ రూపముల నూహించుకొనవలెను.

## A. పరస్మైపదధాతువు—1. కర్త్రర్థమున

| లట్ | లోట్ | లిఙ్ | లఙ్ | లృట్ | లృఙ్ |
|---|---|---|---|---|---|
| భవతి | భవతు | భవేత్ | అభవత్ | భవిష్యతి | అభవిష్యత్ |

ఇట్లే ప్రతి ధాతువునకును కర్త్రర్థక లకారముల ప్ర.పు.ఏ.వ రూపములను వ్రాయుము.

## 2. కర్మార్థము—లేక భావార్థము

భూయతే భూయతామ్ భూయేత అభూయత భవిష్యతే అభవిష్యత

ఇట్లే ప్రతి ధాతువునకును కర్మార్థక (భావార్థక) లకారముల ప్ర.పు.ఏ.వ రూపములను వ్రాయుము.

## 3. ప్రేరణార్థమున

భావయతి భావయతు భావయేత్ అభావయత్ భావయిష్యతి అభావయిష్యత్

ఇట్లే ప్రతిధాతువునకును ప్రేరణార్థక లకారముల ప్ర.పు.ఏ.వ రూపములను వ్రాయుము.

## 4. ప్రేరణకర్మార్థమున

భావ్యతే భావ్యతామ్ భావ్యేత అభావ్యత భావయిష్యతే అభావయిష్యత

ఇట్లే ప్రతి ధాతువునకును ప్రేరణకర్మార్థక లకారముల ప్ర.పు.ఏ.వ రూపములను వ్రాయుము.

CamScanner

## B. ఆత్మనేపదధాతువు—1. కర్త్రర్థమున

| లట్ | లోట్ | లిఙ్ | లఙ్ | లృట్ | లృఙ్ |
|---|---|---|---|---|---|
| డయతే | డయతామ్ | డయేత | అడయత | డయిష్యతే | అడయిష్యత |

ఇట్లే ప్రతి ధాతువునకును కర్త్రర్థక లకారముల ప్ర.పు.ఏ.వ రూపములను వ్రాయుము.

### 2. కర్మార్థము లేక భావార్థము

డీయతే డీయతామ్ డీయేత అడీయత డయిష్యతే అడయిష్యత

ఇట్లే ప్రతి ధాతువునకును కర్మార్థక (భావార్థక) లకారముల ప్ర.పు.ఏ.వ రూపములను వ్రాయుము.

### 3. ప్రేరణార్థమున

డాయయతి డాయయతు డాయయేత్ అడాయయత్ డాయయిష్యతి అడాయయిష్యత్

ఇట్లే ప్రతి ధాతువునకును ప్రేరణార్థక లకారముల ప్ర.పు.ఏ.వ రూపములను వ్రాయుము.

### 4. ప్రేరణకర్మార్థమున

డాయ్యతే డాయ్యతామ్ డాయ్యేత అడాయ్యత డాయయిష్యతే అడాయయిష్యత

ఇట్లే ప్రతి ధాతువునకును ప్రేరణకర్మార్థక లకారముల ప్ర.పు.ఏ.వ రూపములను వ్రాయుము.

CamScanner

## ప్రశ్నములు

1. పరస్మైపదధాతువుల లట్ ప్ర.పు.ఏ.వ రూపములను లోట్-ప్ర.పు.ఏ.వ లోనికి మార్చుట కేమి చేయుదువు?

2. (ఎ) పచతే (బి) సేవ్యతే (సి) తాడ్యతే. వీని లోట్ రూపములను వ్రాసి అవి యేర్పడు విధమును దెలుపుము.

3. (ఎ) భవేత్ (బి) పారయేత్ (సి) వదేత్. ఇవి యే లకారమునకు జెందినవి? ఇవి యేర్పడు విధ మెట్టిది?

4. ఆత్మనేపదధాతువుల లట్-ప్ర.పు.ఏ.వ రూపములను విధిలిజ్ ప్ర.పు.ఏ.వ లోనికి మార్చుట యెట్లు?

5. కొన్ని పరస్మైపదధాతువుల లజ్ ప్ర.పు.ఏ.వ రూపములను వ్రాసి అవి యేర్పడిన విధమును వ్రాయుము.

6. (ఎ) అపచత (బి) అసేవ్యత (సి) అతాడ్యత. ఇవి యే లకారమునకు జెందినవి? ఇవి యెట్లేర్పడినవి?

7. అజాదిధాతువుల లజ్, లృజ్ రూపములకు ముందు అకారమును చేర్చుటవలన కలుగు మార్పులను దెలుపుము.

8, లజ్, లృజ్ రూపములకు ఉపసర్గములను చేర్చునపుడు గుర్తుంచుకొనవలసిన విషయము లెవ్వి?

9. (ఎ) పాఠయతి (బి) పాచయతి. ప్రేరణార్థమునను, ప్రేరణ కర్మార్థమునను వీని లృట్-ప్ర.పు.ఏ.వ రూపములను వ్రాసి వాటి రెంటికిని గల భేదమును తెల్పుము.

10. (ఎ) పఠిష్యతి (బి) ఏధిష్యతే (సి) కరిష్యతి (డి) వర్ధిష్యతే కర్మార్థమున వీని లృట్-ప్ర,పు.ఏ.వ రూపములను వ్రాసి అచటి విశేషములను తెలుపుము.

11. లట్-ప్ర.పు.ఏ.వ రూపములను మార్చుటవలన నేయే లకార ముల ప్ర.పు.ఏ.వ రూపము లేర్పడును?

12. లృట్ ప్ర.పు.ఏ.వ రూపము ఏ లకారముయొక్క ప్ర.పు.ఏ.వ రూపమును మార్చుటవలన కలుగును?

13. ఈ క్రింది రూపములు ఏ లకారములకు జెందినవో తెల్పుడు.

(ఎ) గమిష్యతి (బి) అవదత్ (సి) ఏధేత

(డి) అభవిష్యత్ (ఇ) వర్ధతామ్ (ఎఫ్) పాఠయతి

14. ఈ క్రింది రూపముల పురుషములను వచనములను తెల్పుడు.

(ఎ) అపతిష్యః (బి) అపాఠయమ్ (సి) వదేయుః

(డి) ఏధిష్యన్తే (ఇ) వర్ధధ్వమ్ (ఎఫ్) గమిష్యామః

———

# మూడవ ప్రకరణము

## I ధాతు రూప పట్టిక

### A. వర్గధాతువులు

ఈ ప్రకరణమున మొదట ధాతురూపక పట్టిక ప్రకటింపబడుచున్నది. ఈ పట్టికలో ఒకవైపున ధాతువుల సంక్షిప్త మూలరూపములు; కర్త్రర్థక లట్, లృట్‌ల ప్ర.పు.ఏ.వ. రూపములు, కర్మార్థక, ప్రేరణార్థక, ప్రేరణ కర్మార్థక లట్ ప్ర.పు.ఏ.వ రూపములు నీయబడియున్నవి.

రెండవవైపున ఈ ధాతువులమీాద నేర్పడు కృత్ప్రత్యయములలో తృచ్, క్త, ల్యుట్, క్త్వా, ల్యప్, అను ప్రత్యయములతో గూడిన రూపములును సన్నంతక్రియల కర్త్రర్థక లట్ ప్ర.పు.ఏ.వ. రూపములు నీయబడియున్నవి. అధస్సూచిక (Foot note) లో నీ ధాతువుల సంపూర్ణ మూలరూపములు వానికి తెలుగున నర్థములు నీయబడియున్నవి. కృత్ప్రత్యయములను గూర్చియు సన్నన్త క్రియలను గూర్చియు 4-5 ప్రకరణములలో తెలుపబడును.

వీని యర్థము లీ క్రింది విధముగ నుండుడు.

తృచ్-పఠితా = చదువువాడు. క్త-పఠితమ్ = చదువబడినది. ల్యుట్-పఠనమ్ = చదువుట. క్త్వా-పఠిత్వా = చదివి. ల్యప్-సంపఠ్య – చదివి. సన్నన్తము-పిపఠిషతి = చదువగోరుచున్నాడు. ఇట్లే పట్టికలోని మిగిలిన వాని యర్థముల నూహింపుడు.

| నెం. | ధాతుః | కర్త్రర్థే లట్ | లృట్ | కర్మార్థే లట్ | ప్రేరణార్థే లట్ | ప్రే.కర్మార్థే లట్ |
|---|---|---|---|---|---|---|
| 1. | భూ | భవతి | భవిష్యతి | భూయతే | భావయతి | భావ్యతే |
| 2. | ఘ్రా | జిఘ్రతి | ఘ్రాస్యతి | ఘ్రాయతే | ఘ్రాపయతి | ఘ్రాప్యతే |
| 3. | దా | యచ్ఛతి | దాస్యతి | దీయతే | దాపయతి | దాప్యతే |
| 4. | ధ్మా | ధమతి | ధ్మాస్యతి | ధ్మాయతే | ధ్మాపయతి | ధ్మాప్యతే |
| 5. | పా | పిబతి | పాస్యతి | పీయతే | పాయయతి | పాయ్యతే |
| 6. | స్థా | తిష్ఠతి | స్థాస్యతి | స్థీయతే | స్థాపయతి | స్థాప్యతే |
| 7. | జి | జయతి | జేష్యతి | జీయతే | జాపయతి | జాప్యతే |
| 8. | క్షి | క్షయతి | క్షేష్యతి | క్షీయతే | క్షాయయతి | క్షాయ్యతే |
| 9. | సృ | సరతి | సరిష్యతి | స్రియతే | సారయతి | సార్యతే |
| 10. | స్మృ | స్మరతి | స్మరిష్యతి | స్మర్యతే | స్మారయతి | స్మార్యతే |
| 11. | తౄ | తరతి | తరిష్యతి | తీర్యతే | తారయతి | తార్యతే |
| 12. | గై | గాయతి | గాస్యతి | గీయతే | గాపయతి | గాప్యతే |
| 13. | ధ్యై | ధ్యాయతి | ధ్యాస్యతి | ధ్యాయతే | ధ్యాపయతి | ధ్యాప్యతే |
| 14. | మ్లై | మ్లాయతి | మ్లాస్యతి | మ్లాయతే | మ్లాపయతి | మ్లాప్యతే |
| 15. | అర్చ | అర్చతి | అర్చిష్యతి | అర్చ్యతే | అర్చయతి | అర్చ్యతే |
| 16. | అట్ | అటతి | అటిష్యతి | అట్యతే | ఆటయతి | ఆట్యతే |
| 17. | ఈర్ష్ | ఈర్ష్యతి | ఈర్షిష్యతి | ఈర్ష్యతే | ఈర్షయతి | ఈర్ష్యతే |
| 18. | క్వణ్ | క్వణతి | క్వణిష్యతి | క్వణ్యతే | క్వణయతి | క్వణ్యతే |

---

1. భూ—సత్తాయామ్ = అగు. 2. ఘ్రా—గన్ధోపాదానే=వాసన జూచు. 3. దాణ్—దానే ఇచ్చు. 4. ధ్మా—శబ్దాగ్నిసంయోగయోః = ఊదు. 5. పా—పానే = త్రాగు. 6. ష్ఠా—గతినివృత్తౌ = నిలుచు. 7. జి—జయే=జయించు. 8. క్షి—క్షయే=క్షీణించు 9. సృ—గతౌ=పోవు. 10. స్మృ—చిన్తాయామ్=స్మరించు. 11. తౄ—ప్లవన

| సం. ధాతు | కర్త్రర్థ లట్ | —ల్యట్ | కర్మార్థ లట్ | ప్రేరణార్థ లట్ | ప్రే. కర్మార్థ లట్ |
|---|---|---|---|---|---|
| 19. క్వథ్ | క్వథతి | క్వథిష్యతి | క్వథ్యతే | క్వథయతి | క్వథ్యతే |
| 20. క్రద్ | క్రందతి | క్రందిష్యతి | క్రంద్యతే | క్రందయతి | క్రన్ద్యతే |
| 21. క్రమ్ | క్రామతి | క్రమిష్యతి | క్రమ్యతే | క్రమయతి | క్రమ్యతే |
| 22. కాంక్ష్ | కాంక్షతి | కాంక్షిష్యతి | కాంక్ష్యతే | కాంక్షయతి | కాంక్ష్యతే |
| 23. కిత్ | చికిత్సతి | చికిత్సిష్యతి | చికిత్స్యతే | చికిత్సయతి | చికిత్స్యతే |
| 24. క్రీడ్ | క్రీడతి | క్రీడిష్యతి | క్రీడ్యతే | క్రీడయతి | క్రీడ్యతే |
| 25. కీల్ | కీలతి | కీలిష్యతి | కీల్యతే | కీలయతి | కీల్యతే |
| 26. కుంచ్ | కుంచతి | కుంచిష్యతి | కుచ్యతే | కుంచయతి | కుంచ్యతే |
| 27. గుంజ్ | గుంజతి | గుంజిష్యతి | గుజ్యతే | గుంజయతి | గుంజ్యతే |
| 28. క్రుశ్ | క్రోశతి | క్రోక్ష్యతి | క్రుశ్యతే | క్రోశయతి | క్రోశ్యతే |
| 29. కూజ్ | కూజతి | కూజిష్యతి | కూజ్యతే | కూజయతి | కూజ్యతే |
| 30. కృష్ | కర్షతి | కర్క్ష్యతి | కృష్యతే | కర్షయతి | కర్ష్యతే |
| 31. ఖంజ్ | ఖంజతి | ఖంజిష్యతి | ఖంజ్యతే | ఖంజయతి | ఖంజ్యతే |
| 32. ఖాద్ | ఖాదతి | ఖాదిష్యతి | ఖాద్యతే | ఖాదయతి | ఖాద్యతే |
| 33. గర్జ్ | గర్జతి | గర్జిష్యతి | గర్జ్యతే | గర్జయతి | గర్జ్యతే |
| 34. గద్ | గదతి | గదిష్యతి | గద్యతే | గాదయతి | గాద్యతే |
| 35. గమ్ | గచ్ఛతి | గమిష్యతి | గమ్యతే | గమయతి | గమ్యతే |
| 36. గళ్ | గళతి | గళిష్యతి | గళ్యతే | గళయతి | గళ్యతే |

---

19. క్వథే–నిష్పాకే = ఉడుకు. 20. క్రది–ఆక్రందనే = ఏడ్చు. 21. క్రము–పాదవిక్షేపే = అడుగువేయు. 22. కాక్షి–కాంక్షాయామ్=కోరు. 23. కిత–రోగాపనయనే = చికిత్సచేయు. 24. క్రీడృ–విహారే = ఆడుకొను. 25. కీల–బన్ధనే = బిగించు. 26. కుంచ–కౌటిల్యాల్పీభావయోః = ముడుచు. 27. గుంజ–అవ్యక్తేశబ్దే = మసుర

| నెం. | తృచ్ | క్త | ల్యుట్ | క్త్వా | ల్యప్ | సన్నన్తమ్ |
|---|---|---|---|---|---|---|
| 19. | క్వథితా | క్వథితం | క్వథనం | క్వథిత్వా | నిక్వథ్య | చిక్వథిషతి |
| 20. | క్రందితా | క్రందితం | క్రందనం | క్రందిత్వా | ఆక్రంద్య | చిక్రందిషతి |
| 21. | క్రమితా | క్రాన్తం | క్రమణం | క్రాన్త్వా | ఆక్రమ్య | చిక్రమిషతి |
| 22. | కాంక్షితా | కాంక్షితం | కాంక్షణం | కాంక్షిత్వా | ఆకాంక్ష్య | చికాంక్షిషతి |
| 23. | చికిత్సితా | చికిత్సితం | చికిత్సనం | చికిత్సిత్వా | విచికిత్స్య | చికిత్సిషతి |
| 24. | క్రీడితా | క్రీడితం | క్రీడనం | క్రీడిత్వా | సంక్రీడ్య | చిక్రీడిషతి |
| 25. | కీలితా | కీలితం | కీలనం | కీలిత్వా | సంకీల్య | చికీలిషతి |
| 26. | కుంచితా | కుంచనం | కుంచితం | కుంచిత్వా | ఆకుంచ్య | చుకుంచిషతి |
| 27. | గుంజితా | గుంజనం | గుంజితం | గుంజిత్వా | ఆగుంజ్య | జుగుంజిషతి |
| 28. | క్రోష్టా | క్రోశనం | క్రుష్టం | క్రుష్ట్వా | ఆక్రుశ్య | చుక్రుక్షతి |
| 29. | కూజితా | కూజనం | కూజితం | కూజిత్వా | ఉత్కూజ్య | చుకూజిషతి |
| 30. | కృష్టా | కర్షణం | కృష్టం | కృష్ట్వా | ఆకృష్య | చికృక్షతి |
| 31. | ఖంజితా | ఖంజనం | ఖంజితం | ఖంజిత్వా | సంఖంజ్య | చిఖంజిషతి |
| 32. | ఖాదితా | ఖాదనం | ఖాదితం | ఖాదిత్వా | ఆఖాద్య | చిఖాదిషతి |
| 33. | గర్జితా | గర్జనం | గర్జితం | గర్జిత్వా | ప్రగర్జ్య | జిగర్జిషతి |
| 34. | గదితా | గదనం | గదితం | గదిత్వా | నిగద్య | జిగదిషతి |
| 35. | గన్తా | గమనం | గతం | గత్వా | ఆగత్య | జిగమిషతి |
| 36. | గళితా | గళనం | గళితం | గళిత్వా | నిర్గళ్య | జిగళిషతి |

---

ముగ శబ్దించు. 28. క్రుశ_ఆహ్వానే, రోదనేచ = ఆక్రోశించు. 29. కూజ_అవ్యక్తే శబ్దే = కూయు. 30. కృష_విలేఖనే = దున్ను, లాగు. 31. ఖజి_గతివైకల్యే = కుంటు. 32. ఖాదృ_భక్షణే_తిను. 33. గర్జ_శబ్దే=గర్జించు. 34. గద_వ్యక్తాయాంవాచి = మాటలాడు. 35. గమ్లృ_గతౌ = పోవు. 36. గళ_స్రవణే = స్రవించు.

| నెం. | ధాతుః | కర్త్రర్థే లట్ | ఌట్ | కర్మార్థే లట్ | ప్రేరణార్థే లట్ | ప్రే.కర్మార్థే లట్ |
|---|---|---|---|---|---|---|
| 37. | చమ్ | ఆచామతి | చమిష్యతి | చమ్యతే | చమయతి | చామ్యతే |
| 38. | చర్ | చరతి | చరిష్యతి | చర్యతే | చారయతి | చార్యతే |
| 39. | చల్ | చలతి | చలిష్యతి | చల్యతే | చలయతి | చాల్యతే |
| 40. | చర్వ్ | చర్వతి | చర్విష్యతి | చర్వ్యతే | చర్వయతి | చర్వ్యతే |
| 41. | చుంబ్ | చుంబతి | చుంబిష్యతి | చుంబ్యతే | చుంబయతి | చుంబ్యతే |
| 42. | చూష్ | చూషతి | చూషిష్యతి | చూష్యతే | చూషయతి | చూష్యతే |
| 43. | ఛర్ద్ | ఛర్దతి | ఛర్దిష్యతి | ఛర్ద్యతే | ఛర్దయతి | ఛర్ద్యతే |
| 44. | జప్ | జపతి | జపిష్యతి | జప్యతే | జాపయతి | జాప్యతే |
| 45. | జల్ప్ | జల్పతి | జల్పిష్యతి | జల్ప్యతే | జల్పయతి | జల్ప్యతే |
| 46. | జ్వల్ | జ్వలతి | జ్వలిష్యతి | జ్వల్యతే | జ్వలయతి | జ్వాల్యతే |
| 47. | జీవ్ | జీవతి | జీవిష్యతి | జీవ్యతే | జీవయతి | జీవ్యతే |
| 48. | నట్ | నటతి | నటిష్యతి | నట్యతే | నటయతి | నట్యతే |
| 49. | నద్ | నదతి | నదిష్యతి | నద్యతే | నాదయతి | నాద్యతే |
| 50. | నమ్ | నమతి | నంస్యతి | నమ్యతే | నమయతి | నమ్యతే |
| 51. | త్యజ్ | త్యజతి | త్యక్ష్యతి | త్యజ్యతే | త్యాజయతి | త్యాజ్యతే |
| 52. | తప్ | తపతి | తప్స్యతి | తప్యతే | తాపయతి | తాప్యతే |
| 53. | తక్ష్ | తక్షతి | తక్షిష్యతి | తక్ష్యతే | తక్షయతి | తక్ష్యతే |
| 54. | దళ్ | దళతి | దళిష్యతి | దళ్యతే | దళయతి | దళ్యతే |

---

37. చము—భక్షణే = ఆచమించు. 38. చర—గతి, భక్షణయోః = మేయు, తిరుగు. 39. చల—కమ్పనే=కదలు. 40. చర్వ—అదనే=నమలు. 41. చుబి—వక్త్రసంయోగే = ముద్దిడుకొను. 42. చూష—పానే=జుఱ్ఱు. 43. ఛర్ద—వమనే = క్రక్కు. 44. జప—వ్యక్తాయాంవాచి = జపించు. 45. జల్ప—వ్యక్తాయాంవాచి = వదరు. 46. జ్వల—దీప్తౌ = వెలుగు,

| నెం. తృచ్ | ల్యుట్ | క్త | క్త్వా | ల్యప్ | సన్నన్తమ్ |
|---|---|---|---|---|---|
| 37. చమితా | చమనం | చమితం | చాంత్వా | ఆచమ్య | చిచమిషతి |
| 38. చరితా | చరణం | చరితం | చరిత్వా | ప్రచర్య | చిచరిషతి |
| 39. చలితా | చలనం | చలితం | చలిత్వా | ప్రచల్య | చిచలిషతి |
| 40. చర్వితా | చర్వణం | చర్వితం | చర్విత్వా | ప్రచర్వ్య | చిచర్విషతి |
| 41. చుంబితా | చుంబనం | చుంబితం | చుంబిత్వా | సంచుమ్బ్య | చుచుమ్బిషతి |
| 42. చూషితా | చూషణం | చూషితం | చూషిత్వా | సంచూష్య | చుచూషిషతి |
| 43. ఛర్దితా | ఛర్దనం | ఛర్దితం | ఛర్దిత్వా | సంఛర్ద్య | చిచ్ఛర్దిషతి |
| 44. జపితా | జపనం | జపితం | జపిత్వా | ఉపజప్య | జిజపిషతి |
| 45. జల్పితా | జల్పనం | జల్పితం | జల్పిత్వా | ప్రజల్ప్య | జిజల్పిషతి |
| 46. జ్వలితా | జ్వలనం | జ్వలితం | జ్వలిత్వా | ప్రజ్వల్య | జిజ్వలిషతి |
| 47. జీవితా | జీవనం | జీవితం | జీవిత్వా | ఉపజీవ్య | జిజీవిషతి |
| 48. నటితా | నటనం | నటితం | నటిత్వా | ప్రనట్య | నినటిషతి |
| 49. నదితా | నదనం | నదితం | నదిత్వా | వినద్య | నినదిషతి |
| 50. నన్తా | నమనం | నతం | నత్వా | ప్రణమ్య | నినంసతి |
| 51. త్యక్తా | త్యజనం | త్యక్తం | త్యక్త్వా | పరిత్యజ్య | తిత్యక్షతి |
| 52. తప్తా | తపనం | తప్తం | తప్త్వా | ప్రతప్య | తితప్సతి |
| 53. తక్షితా | తక్షణం | తష్టం | తక్షిత్వా | నిస్తక్ష్య | తితక్షిషతి |
| 54. దళితా | దళనం | దళితం | దళిత్వా | విదళ్య | దిదళిషతి |

---

మందు. 47. జీవ–ప్రాణధారణే = జీవించు. 48. ణట–నృత్తౌ = నటించు. 49. ణద–అవ్యక్తే శబ్దే = ధ్వనించు. 50. ణము–ప్రహ్వాత్వే శబ్దే = వంగు, నమస్కరించు. 51. త్యజ–హానౌ = విడుచు. 52. తప–సంతాపే = తపించు. 53. తక్షూ–తనూకరణే = చెక్కు. 54. దళ–విశరణే = బ్రద్దలగు.

| నెం. ధాతుః | కర్త్రర్థే లట్ | ల్ఌట్ | కర్మార్థే లట్ | ప్రేరణార్థే లట్ | ప్రే.కర్మార్థే లట్ |
|---|---|---|---|---|---|
| 55. దశ్ | దశతి | దంక్ష్యతి | దశ్యతే | దంశయతి | దంశ్యతే |
| 56. దృశ్ | పశ్యతి | ద్రక్ష్యతి | దృశ్యతే | దర్శయతి | దర్శ్యతే |
| 57. దహ్ | దహతి | ధక్ష్యతి | దహ్యతే | దాహయతి | దాహ్యతే |
| 58. ధ్వన్ | ధ్వనతి | ధ్వనిష్యతి | ధ్వన్యతే | ధ్వనయతి | ధ్వన్యతే |
| 59. నర్ద్ | నర్దతి | నర్దిష్యతి | నర్ద్యతే | నర్దయతి | నర్ద్యతే |
| 60. నన్ద్ | నన్దతి | నన్దిష్యతి | నన్ద్యతే | నన్దయతి | నన్ద్యతే |
| 61. పఠ్ | పఠతి | పఠిష్యతి | పఠ్యతే | పాఠయతి | పాఠ్యతే |
| 62. పత్ | పతతి | పతిష్యతి | పత్యతే | పాతయతి | పాత్యతే |
| 63. ఫల్ | ఫలతి | ఫలిష్యతి | ఫల్యతే | ఫాలయతి | ఫాల్యతే |
| 64. రట్ | రటతి | రటిష్యతి | రట్యతే | రటయతి | రట్యతే |
| 65. రక్ష్ | రక్షతి | రక్షిష్యతి | రక్ష్యతే | రక్షయతి | రక్ష్యతే |
| 66. రుహ్ | రోహతి | రోక్ష్యతి | రుహ్యతే | రోపయతి | రోప్యతే |
| 67. లగ్ | లగతి | లగిష్యతి | లగ్యతే | లగయతి | లగ్యతే |
| 68. లప్ | లపతి | లపిష్యతి | లప్యతే | లపయతి | లప్యతే |
| 69. లస్ | లసతి | లసిష్యతి | లస్యతే | లసయతి | లస్యతే |
| 70. లిగ్ | (ఆ)లింగతి | లిఙ్గిష్యతి | లిఙ్గ్యతే | లిఙ్గయతి | లిఙ్గ్యతే |
| 71. లుంఛ్ | లుంఛతి | లుంఛిష్యతి | లుఛ్యతే | లుంఛయతి | లుంఛ్యతే |
| 72. వద్ | వదతి | వదిష్యతి | ఉద్యతే | వాదయతే | వాద్యతే |

---

55. దంశ—దశనే=కుట్టు, కొఱుకు, కాటు వేయు. 56. దృశిర్—ప్రేక్షణే = చూచు. 57. దహ—భస్మీకరణే=కాల్చు. 58. ధ్వన—శబ్దే=ధ్వనించు. 59. నర్ద—శబ్దే=నర్దించు. 60. టు. నది—సమృద్ధౌ= ఆనన్దించు. 61. పఠ—వ్యక్తాయాంవాచి=చదువు. 62. పత్—గతౌ=

| నెం. | తృచ్ | ల్యుట్ | క్త | క్త్వా | ల్యప్ | సన్నన్తమ్ |
|---|---|---|---|---|---|---|
| 55. | దంష్టా | దశనమ్ | దష్టమ్ | దష్ట్వా | సందశ్య | దిదంక్షతి |
| 56. | ద్రష్టా | దర్శనమ్ | దృష్టమ్ | దృష్ట్వా | సందృశ్య | దిదృక్షతి |
| 57. | దగ్ధా | దహనమ్ | దగ్ధమ్ | దగ్ధ్వా | విదహ్య | దిధక్షతి |
| 58. | ధ్వనితా | ధ్వననమ్ | ధ్వనితమ్ | ధ్వనిత్వా | సంధ్వన్య | దిధ్వనిషతి |
| 59. | నర్దితా | నర్దనమ్ | నర్దితమ్ | నర్దిత్వా | వినర్ద్య | నినర్దిషతి |
| 60. | నన్దితా | నన్దనమ్ | నన్దితమ్ | నన్దిత్వా | ఆనన్ద్య | నినన్దిషతి |
| 61. | పఠితా | పఠనమ్ | పఠితమ్ | పఠిత్వా | సంపఠ్య | పిపఠిషతి |
| 62. | పతితా | పతనమ్ | పతితమ్ | పతిత్వా | సంపత్య | పిపతిషతి |
| 63. | ఫలితా | ఫలనమ్ | ఫలితమ్ | ఫలిత్వా | సంఫల్య | పిఫలిషతి |
| 64. | రటితా | రటనమ్ | రటితమ్ | రటిత్వా | విరట్య | రిరటిషతి |
| 65. | రక్షితా | రక్షణమ్ | రక్షితమ్ | రక్షిత్వా | సంరక్ష్య | రిరక్షిషతి |
విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| రుద్యాత్ | రుద్యాతామ్ | రుద్యుః |
| రుద్యాః | రుద్యాతమ్ | రుద్యాత |
| రుద్యామ్ | రుద్యావ | రుద్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అరోదీత్, అరోదత్ | అరుదితామ్ | అరుదన్ |
| అరోదీః, అరోదః | అరుదితమ్ | అరుదిత |
| అరోదమ్ | అరుదివ | అరుదిమ |

జాగృ — నిద్రాక్షయే = మేల్కొను.

లట్ —

| | | |
|---|---|---|
| జాగర్తి | జాగృతః | జాగ్రతి |
| జాగర్షి | జాగృథః | జాగృథ |
| జాగర్మి | జాగృవః | జాగృమః |

లోట్ —

| | | |
|---|---|---|
| జాగర్తు, జాగృతాత్ | జాగృతామ్ | జాగ్రతు |
| జాగృహి, జాగృతాత్ | జాగృతమ్ | జాగృత |
| జాగరాణి | జాగరావ | జాగరామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| జాగృయాత్ | జాగృయాతామ్ | జాగృయుః |
| జాగృయాః | జాగృయాతమ్ | జాగృయాత |
| జాగృయామ్ | జాగృయావ | జాగృయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అజాగః | అజాగృతామ్ | అజాగరుః |
| అజాగః | అజాగృతమ్ | అజాగృత |
| అజాగరమ్ | అజాగృవ | అజాగృమ |

మృజూష్ — శుద్ధా = తుడుచు.

లట్ —

| | | |
|---|---|---|
| మార్ష్టి | మృష్టః | మృజన్తి, మార్జన్తి |
| మార్క్షి | మృష్ఠః | మృష్ఠ |
| మార్జ్మి | మృజ్వః | మృజ్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| మార్ష్టు, మృష్టాత్ | మృష్టామ్ | మృజన్తు, మార్జన్తు |
| మృడ్ఢి, మృష్టాత్ | మృష్టమ్ | మృష్ట |
| మార్జాని | మార్జావ | మార్జామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| మృజ్యాత్ | మృజ్యాతామ్ | మృజ్యుః |
| మృజ్యాః | మృజ్యాతమ్ | మృజ్యాత |
| మృజ్యామ్ | మృజ్యావ | మృజ్యామ |

లజ్ —

| | | |
|---|---|---|
| అమార్ట్ | అమృష్టామ్ | అమృజన్, అమార్జన్ |
| అమార్ట్ | అమృష్టమ్ | అమృష్ట |
| అమార్జమ్ | అమృజ్వ | అమృజ్మ |

శాసు — అనుశిష్టౌ = శాసించు.

లట్ —

| | | |
|---|---|---|
| శాస్తి | శిష్టః | శాసతి |
| శాస్సి | శిష్ఠః | శిష్ఠ |
| శాస్మి | శిష్వః | శిష్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| శాస్తు, శిష్టాత్ | శిష్టామ్ | శాసతు |
| శాధి, శిష్టాత్ | శిష్టమ్ | శిష్ట |
| శాసాని | శాసావ | శాసామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| శిష్యాత్ | శిష్యాతామ్ | శిష్యుః |
| శిష్యాః | శిష్యాతమ్ | శిష్యాత |
| శిష్యామ్ | శిష్యావ | శిష్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అశాత్ | అశిష్టామ్ | అశాసుః |
| అశాత్, అశాః | అశిష్టమ్ | అశిష్ట |
| అశాసమ్ | అశిష్వ | అశిష్మ |

## హన — హింసాగత్యోః = చంపు.

లట్ —

| | | |
|---|---|---|
| హన్తి | హతః | ఘ్నంతి |
| హంసి | హథః | హథ |
| హన్మి | హన్వః | హన్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| హన్తు, హతాత్ | హతామ్ | ఘ్నంతు |
| జహి, హతాత్ | హతమ్ | హత |
| హనాని | హనావ | హనామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| హన్యాత్ | హన్యాతామ్ | హన్యుః |
| హన్యాః | హన్యాతమ్ | హన్యాత |
| హన్యామ్ | హన్యావ | హన్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అహన్ | అహతామ్ | అఘ్నన్ |
| అహన్ | అహతమ్ | అహత |
| అహనమ్ | అహన్వ | అహన్మ |

ఆస — ఉపవేశనే = ఉండు, కూర్చొను.

లట్ —

| | | |
|---|---|---|
| ఆస్తే | ఆసాతే | ఆసతే |
| ఆస్సే | ఆసాథే | ఆధ్వే |
| ఆసే | ఆస్వహే | ఆస్మహే |

లోట్ —

| | | |
|---|---|---|
| ఆస్తామ్ | ఆసాతామ్ | ఆసతామ్ |
| ఆస్వ | ఆసాథామ్ | ఆధ్వమ్ |
| ఆసై | ఆసావహై | ఆసామహై |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| ఆసీత | ఆసీయాతామ్ | ఆసీరన్ |
| ఆసీథాః | ఆసీయాథామ్ | ఆసీధ్వమ్ |
| ఆసీయ | ఆసీవహి | ఆసీమహి |

లఙ్ —

| | | |
|---|---|---|
| ఆస్త | ఆసాతామ్ | ఆసత |
| ఆస్థాః | ఆసాథామ్ | ఆధ్వమ్ |
| ఆసి | ఆస్వహి | ఆస్మహి |

శీఙ్ — స్వప్నే = పండుకొను

లట్ —

| | | |
|---|---|---|
| శేతే | శయాతే | శేరతే |
| శేషే | శయాథే | శేధ్వే |
| శయే | శేవహే | శేమహే |

లోట్ —

| | | |
|---|---|---|
| శేతామ్ | శయాతామ్ | శేరతామ్ |
| శేష్వ | శయాథామ్ | శేధ్వమ్ |
| శయై | శయావహై | శయామహై |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| శయీత | శయీయాతామ్ | శయీరన్ |
| శయీథాః | శయీయాథామ్ | శయీధ్వమ్ |
| శయీయ | శయీవహి | శయీమహి |

లజ్ —

| | | |
|---|---|---|
| అశేత | అశయాతామ్, | అశేరత |
| అశేథాః | అశయాథామ్ | అశేధ్వం |
| అశయి | అశేవహి | అశేమహి |

షూఙ్ — ప్రాణిగర్భవిమోచనే = ప్రసవించు

లట్ —

| | | |
|---|---|---|
| సూతే | సువాతే | సువతే |
| సూషే | సువాథే | సూధ్వే |
| సువే | సూవహే | సూమహే |

లోట్ —

| | | |
|---|---|---|
| సూతామ్ | సువాతామ్ | సువతామ్ |
| సూష్వ | సువాథామ్ | సూధ్వమ్ |
| సువై | సువావహై | సువామహై |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| సువీత | సువీయాతామ్ | సువీరన్ |
| సువీథాః | సువీయాథామ్ | సువీధ్వమ్ |
| సువీయ | సువీవహి | సువీమహి |

లఙ్ —

| | | |
|---|---|---|
| అసూత | అసువాతామ్ | అసువత |
| అసూథాః | అసువాథామ్ | అసూధ్వమ్ |
| అసువి | అసూవహి | అసూమహి |

హ్నుఙ్ — అపనయనే = కప్పిపుచ్చు.

లట్ —

| | | |
|---|---|---|
| నిహ్నుతే | నిహ్నువాతే | నిహ్నువతే |
| నిహ్నుషే | నిహ్నువాథే | నిహ్నుధ్వే |
| నిహ్నువే | నిహ్నువహే | నిహ్నుమహే |

లోట్ —

| | | |
|---|---|---|
| నిహ్నుతామ్ | నిహ్నువాతామ్ | నిహ్నువతామ్ |
| నిహ్నుష్వ | నిహ్నువాథామ్ | నిహ్నుధ్వమ్ |
| నిహ్నవై | నిహ్నవావహై | నిహ్నవామహై |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| నిహ్నువీత | నిహ్నువీయాతామ్ | నిహ్నువీరన్ |
| నిహ్నువీథాః | నిహ్నువీయాథామ్ | నిహ్నువీధ్వమ్ |
| నిహ్నువీయ | నిహ్నువీవహి | నిహ్నువీమహి |

లజ్ —

| | | |
|---|---|---|
| న్యహ్నుత | న్యహ్నువాతామ్ | న్యహ్నువత |
| న్యహ్నుథాః | న్యహ్నువాథామ్ | న్యహ్నుధ్వమ్ |
| న్యహ్నువి | న్యహ్నువహి | న్యహ్నుమహి |

దుహ — ప్రపూరణే = పితుకు.

లట్ —

| | | |
|---|---|---|
| దోగ్ధి | దుగ్ధః | దుహన్తి |
| ధోక్షి | దుగ్ధః | దుగ్ధ |
| దోహ్మి | దుహ్వః | దుహ్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| దోగ్ధు, దుగ్ధాత్ | దుగ్ధామ్ | దుహన్తు |
| దుగ్ధి, దుగ్ధాత్ | దుగ్ధమ్ | దుగ్ధ |
| దోహాని | దోహావ | దోహామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| దుహ్యాత్ | దుహ్యాతామ్ | దుహ్యుః |
| దుహ్యాః | దుహ్యాతమ్ | దుహ్యాత |
| దుహ్యామ్ | దుహ్యావ | దుహ్యామ |

లజ్ —

| | | |
|---|---|---|
| అధోక్ | అదుగ్ధామ్ | అదుహన్ |
| అధోక్ | అదుగ్ధమ్ | అదుగ్ధ |
| అదోహమ్ | అదుహ్వ | అదుహ్మ |

ద్విష — అప్రీతౌ = ద్వేషించు.

లట్ —

| | | |
|---|---|---|
| ద్వేష్టి | ద్విష్టః | ద్విషన్తి |
| ద్వేక్షి | ద్విష్ఠః | ద్విష్ఠ |
| ద్వేష్మి | ద్విష్వః | ద్విష్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| ద్వేష్టు, ద్విష్టాత్ | ద్విష్టామ్ | ద్విషన్తు |
| ద్విడ్ఢి, ద్విష్టాత్ | ద్విష్టమ్ | ద్విష్ట |
| ద్వేషాణి | ద్వేషావ | ద్వేషామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| ద్విష్యాత్ | ద్విష్యాతామ్ | ద్విష్యుః |
| ద్విష్యాః | ద్విష్యాతమ్ | ద్విష్యాత |
| ద్విష్యామ్ | ద్విష్యావ | ద్విష్యామ |

లజ్ —

| | | |
|---|---|---|
| అద్వేట్ | అద్విష్టామ్ | అద్విషుః, అద్విషన్ |
| అద్వేట్ | అద్విష్టమ్ | అద్విష్ట |
| అద్వేషమ్ | అద్విష్వ | అద్విష్మ |

లిహ — ఆస్వాదనే = నాకు.

లట్ —

| | | |
|---|---|---|
| లేఢి | లీఢః | లిహన్తి |
| లేక్షి | లీఢః | లీఢ |
| లేహ్మి | లిహ్వః | లిహ్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| లేఢు, లీఢాత్ | లీఢామ్ | లిహన్తు |
| లీఢి, లీఢాత్ | లీఢమ్ | లీఢ |
| లేహాని | లేహావ | లేహామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| లిహ్యాత్ | లిహ్యాతామ్ | లిహ్యుః |
| లిహ్యాః | లిహ్యాతమ్ | లిహ్యాత |
| లిహ్యామ్ | లిహ్యావ | లిహ్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అలేట్ | అలీఢామ్ | అలిహన్ |
| అలేట్ | అలీఢమ్ | అలీఢ |
| అలేహమ్ | అలిహ్వ | అలిహ్మ |

## జుహోత్యాదులు

హు — దానాదనయోః = హోమము జేయు.

లట్ —

| | | |
|---|---|---|
| జుహోతి | జుహుతః | జుహ్వతి |
| జుహోషి | జుహుథః | జుహుథ |
| జుహోమి | జుహువః | జుహుమః |

లోట్ —

| | | |
|---|---|---|
| జుహోతు, జుహుతాత్ | జుహుతామ్ | జుహ్వతు |
| జుహుధి, జుహుతాత్ | జుహుతమ్ | జుహుత |
| జుహవాని | జుహవావ | జుహవామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| జుహుయాత్ | జుహుయాతామ్ | జుహుయుః |
| జుహుయాః | జుహుయాతమ్ | జుహుయాత |
| జుహుయామ్ | జుహుయావ | జుహుయామ |

లజ్ —

| | | |
|---|---|---|
| అజుహోత్ | అజుహుతామ్ | అజుహవుః |
| అజుహోః | అజుహుతమ్ | అజుహుత |
| అజుహవమ్ | అజుహువ | అజుహుమ |

౩. భీ — భయే = భయపడు.

లట్ —

| | | |
|---|---|---|
| బిభేతి | బిభితః, బిభీతః | బిభ్యతి |
| బిభేషి | బిభిథః, బిభీథః | బిభిథ, బిభీథ |
| బిభేమి | బిభివః, బిభీవః | బిభిమః, బిభీమః |

లోట్ —

| | | |
|---|---|---|
| బిభేతు, బిభితాత్ బిభీతాత్ | బిభితామ్ బిభీతామ్ | బిభ్యతు |
| బిభిహి, బిభీహి, బిభితాత్, బిభీతాత్ | బిభితమ్, బిభీతమ్ | బిభిత, బిభీత |
| బిభయాని | బిభయావ | బిభయామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| బిభియాత్ | బిభియాతామ్ | బిభియుః |

| | | |
|---|---|---|
| బిభియాః | బిభియాతమ్ | బిభియాత |
| బిభియామ్ | బిభియావ | బిభియామ |

లేక

| | | |
|---|---|---|
| బిభీయాత్ | బిభీయాతామ్ | బిభీయుః |
| బిభీయాః | బిభీయాతమ్ | బిభీయాత |
| బిభీయాం | బిభీయావ | బిభీయామ |

లజ్ —

| | | |
|---|---|---|
| అబిభేత్ | అబిభితామ్, అబిభీతామ్ | అబిభయుః |
| అబిభేః | అబిభితమ్, అబిభీతమ్ | అబిభిత, అబిభీత |
| అబిభయమ్ | అబిభివ, అబిభీవ | అబిభిమ, అబిభీమ |

మాజ్ — మానే = కొలుచు.

లట్ —

| | | |
|---|---|---|
| మిమీతే | మిమాతే | మిమతే |
| మిమీషే | మిమాథే | మిమీధ్వే |
| మిమే | మిమీవహే | మిమీమహే |

లోట్ —

| | | |
|---|---|---|
| మిమీతామ్ | మిమాతామ్ | మిమతామ్ |
| మిమీష్వ | మిమాథామ్ | మిమీధ్వం |
| మిమై | మిమావహై | మిమామహై |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| మిమీత | మిమీయాతామ్ | మిమీరన్ |

| | | |
|---|---|---|
| మిమీథాః | మిమీయాథామ్ | మిమీధ్వం |
| మిమీయ | మిమీవహి | మిమీమహి |

లఙ్ —

| | | |
|---|---|---|
| అమిమీత | అమిమాతామ్ | అమిమత |
| అమిమీథాః | అమిమాథామ్ | అమిమీధ్వం |
| అమిమి | అమిమీవహి | అమిమీమహి |

డుదాఞ్ — దానే = ఇచ్చు.

లట్ —

| | | |
|---|---|---|
| దదాతి | దత్తః | దదతి |
| దదాసి | దత్థః | దత్థ |
| దదామి | దద్వః | దద్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| దదాతు, దత్తాత్ | దత్తామ్ | దదతు |
| దేహి, దత్తాత్ | దత్తమ్ | దత్త |
| దదాని | దదావ | దదామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| దద్యాత్ | దద్యాతామ్ | దద్యుః |
| దద్యాః | దద్యాతమ్ | దద్యాత |
| దద్యామ్ | దద్యావ | దద్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అదదాత్ | అదత్తామ్ | అదదుః |

| | | |
|---|---|---|
| అదదాః | అదత్తమ్ | అదత్త |
| అదదామ్ | అదద్వ | అదద్మ |

డు. ధాఞ్ — ధారణపోషణయోః = ధరించు.

లట్ —

| | | |
|---|---|---|
| దధాతి | ధత్తః | దధతి |
| దధాసి | ధత్థః | ధత్థ |
| దధామి | దధ్వః | దధ్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| దధాతు, ధత్తాత్ | ధత్తామ్ | దధతు |
| ధేహి, ధత్తాత్ | ధత్తమ్ | ధత్త |
| దధాని | దధావ | దధామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| దధ్యాత్ | దధ్యాతామ్ | దధ్యుః |
| దధ్యాః | దధ్యాతమ్ | దధ్యాత |
| దధ్యామ్ | దధ్యావ | దధ్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అదధాత్ | అధత్తామ్ | అదధుః |
| అదధాః | అధత్తమ్ | అధత్త |
| అదధామ్ | అదధ్వ | అదధ్మ |

౫. భృఞ్ — ధారణపోషణయోః = భరించు.

లట్ —

| | | |
|---|---|---|
| బిభర్తి | బిభృతః | బిభ్రతి |
| బిభర్షి | బిభృథః | బిభృథ |
| బిభర్మి | బిభృవః | బిభృమః |

లోట్ —

| | | |
|---|---|---|
| బిభర్తు, బిభృతాత్ | బిభృతామ్ | బిభ్రతు |
| బిభృహి, బిభృతాత్ | బిభృతమ్ | బిభృత |
| బిభరాణి | బిభరావ | బిభరామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| బిభృయాత్ | బిభృయాతామ్ | బిభృయుః |
| బిభృయాః | బిభృయాతమ్ | బిభృయాత |
| బిభృయామ్ | బిభృయావ | బిభృయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అబిభః | అబిభృతామ్ | అబిభరుః |
| అబిభః | అబిభృతమ్ | అబిభృత |
| అబిభరం | అబిభృవ | అబిభృమ |

## స్వాదులు

శక్ఌ — శక్తౌ = శక్తుడగు.

లట్ —

| | | |
|---|---|---|
| శక్నోతి | శక్నుతః | శక్నువన్తి |

| | | |
|---|---|---|
| శక్నోషి | శక్నుథః | శక్నుథ |
| శక్నోమి | శక్నువః | శక్నుమః |

లోట్ —

| | | |
|---|---|---|
| శక్నోతు, శక్నుతాత్ | శక్నుతామ్ | శక్నువన్తు |
| శక్నుహి, శక్నుతాత్ | శక్నుతమ్ | శక్నుత |
| శక్నవాని | శక్నవావ | శక్నవామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| శక్నుయాత్ | శక్నుయాతామ్ | శక్నుయుః |
| శక్నుయాః | శక్నుయాతమ్ | శక్నుయాత |
| శక్నుయామ్ | శక్నుయావ | శక్నుయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అశక్నోత్ | అశక్నుతామ్ | అశక్నువన్ |
| అశక్నోః | అశక్నుతమ్ | అశక్నుత |
| అశక్నవమ్ | అశక్నువ | అశక్నుమ |

ఆప్ఌ — వ్యాప్తౌ = పొందు.

లట్ —

| | | |
|---|---|---|
| ఆప్నోతి | ఆప్నుతః | ఆప్నువన్తి |
| ఆప్నోషి | ఆప్నుథః | ఆప్నుథ |
| ఆప్నోమి | ఆప్నువః | ఆప్నుమః |

లోట్ —

| | | |
|---|---|---|
| ఆప్నోతు, ఆప్నుతాత్ | ఆప్నుతామ్ | ఆప్నువన్తు |

| | | |
|---|---|---|
| ఆప్నుహి, ఆప్నుతాత్ | ఆప్నుతమ్ | ఆప్నుత |
| ఆప్నవాని | ఆప్నవావ | ఆప్నవామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| ఆప్నుయాత్ | ఆప్నుయాతామ్ | ఆప్నుయుః |
| ఆప్నుయాః | ఆప్నుయాతమ్ | ఆప్నుయాత |
| ఆప్నుయామ్ | ఆప్నుయావ | ఆప్నుయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| ఆప్నోత్ | ఆప్నుతామ్ | ఆప్నువన్ |
| ఆప్నోః | ఆప్నుతమ్ | ఆప్నుత |
| ఆప్నవమ్ | ఆప్నువ | ఆప్నుమ |

చిఞ్ — చయనే = ఏరు.

లట్ —

| | | |
|---|---|---|
| చినోతి | చినుతః | చిన్వన్తి |
| చినోషి | చినుథః | చినుథ |
| చినోమి | చినువః, చిన్వః | చినుమః, చిన్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| చినోతు, చినుతాత్ | చినుతామ్ | చిన్వన్తు |
| చిను, చినుతాత్ | చినుతమ్ | చినుత |
| చినవాని | చినవావ | చినవామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| చినుయాత్ | చినుయాతామ్ | చినుయుః |

స్వాదులు

చినుయాతమ్ చినుయాత

చినుయాః చినుయావ చినుయామ

చినుయామ్

లఙ్ —

అచినోత్ అచినుతామ్ అచిన్వన్

అచినోః అచినుతమ్ అచినుత

అచినవమ్ అచినువ, అచిన్వ అచినుమ, అచిన్మ

వృఞ్ — వరణే = వరించు.

లట్ —

వృణోతి వృణుతః వృణ్వన్తి

వృణోషి వృణుథః వృణుథ

వృణోమి వృణువః, వృణ్వః వృణుమః, వృణ్మః

లోట్ —

వృణోతు, వృణుతాత్ వృణుతామ్ వృణ్వన్తు

వృణు, వృణుతాత్ వృణుతమ్ వృణుత

వృణవాని వృణవావ వృణవామ

విధిలిఙ్ —

వృణుయాత్ వృణుయాతామ్ వృణుయుః

వృణుయాః వృణుయాతమ్ వృణుయాత

వృణుయామ్ వృణుయావ వృణుయామ

లఙ్ —

అవృణోత్ అవృణుతామ్ అవృణ్వన్

అవృణోః అవృణుతమ్ అవృణుత
అవృణవమ్ అవృణువ, అవృణ్వ అవృణుమ, అవృణ్మ

స్తృఞ్ — ఆచ్ఛాదనే = కప్పు.

లట్ —

| | | |
|---|---|---|
| స్తృణోతి | స్తృణుతః | స్తృణ్వన్తి |
| స్తృణోషి | స్తృణుథః | స్తృణుథ |
| స్తృణోమి | స్తృణువః | స్తృణుమః |

లోట్ —

| | | |
|---|---|---|
| స్తృణోతు, స్తృణుతాత్ | స్తృణుతామ్ | స్తృణ్వన్తు |
| స్తృణు, స్తృణుతాత్ | స్తృణుతమ్ | స్తృణుత |
| స్తృణవాని | స్తృణవావ | స్తృణవామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| స్తృణుయాత్ | స్తృణుయాతామ్ | స్తృణుయుః |
| స్తృణుయాః | స్తృణుయాతమ్ | స్తృణుయాత |
| స్తృణుయామ్ | స్తృణుయావ | స్తృణుయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అస్తృణోత్ | అస్తృణుతామ్ | అస్తృణ్వన్ |
| అస్తృణోః | అస్తృణుతమ్ | అస్తృణుత |

అస్తృణవమ్ అస్తృణువ, అస్తృణ్వ అస్తృణుమ, అస్తృణ్మ

# రుధాదులు

## రుధిర్ — ఆవరణే = అడ్డగించు.

**లట్ —**

| | | |
|---|---|---|
| రుణద్ధి | రున్ధః | రున్ధన్తి |
| రుణత్సి | రున్ధః | రున్ధ |
| రుణధ్మి | రున్ధ్వః | రున్ధ్మః |

**లోట్ —**

| | | |
|---|---|---|
| రుణద్ధు, రున్ధాత్ | రున్ధామ్ | రున్ధన్తు |
| రున్ధి, రున్ధాత్ | రున్ధమ్ | రున్ధ |
| రుణధాని | రుణధావ | రుణధామ |

**విధిలిజ్ —**

| | | |
|---|---|---|
| రున్ధ్యాత్ | రున్ధ్యాతామ్ | రున్ధ్యుః |
| రున్ధ్యాః | రున్ధ్యాతమ్ | రున్ధ్యాత |
| రున్ధ్యామ్ | రున్ధ్యావ | రున్ధ్యామ |

**లజ్ —**

| | | |
|---|---|---|
| అరుణత్ | అరున్ధామ్ | అరున్ధన్ |
| అరుణః, అరుణత్ | అరున్ధమ్ | అరున్ధ |
| అరుణధమ్ | అరున్ధ్వ | అరున్ధ్మ |

## పిషౢ — సంచూర్ణనే = రుబ్బు, నూరు.

**లట్ —**

| | | |
|---|---|---|
| పినష్టి | పింష్టః | పింషన్తి |

| | | |
|---|---|---|
| పినక్షి | పింష్ఠః | పింష్ఠ |
| పినష్మి | పింష్వః | పింష్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| పినష్టు, పింష్టాత్ | పింష్టామ్ | పింషన్తు |
| పిణ్ఢి, పింష్టాత్ | పింష్టమ్ | పింష్ట |
| పినషాణి | పినషావ | పినషామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| పింష్యాత్ | పింష్యాతామ్ | పింష్యుః |
| పింష్యాః | పింష్యాతమ్ | పింష్యాత |
| పింష్యామ్ | పింష్యావ | పింష్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అపినట్ | అపింష్టామ్ | అపింషన్ |
| అపినట్ | అపింష్టమ్ | అపింష్ట |
| అపినషమ్ | అపింష్వ | అపింష్మ |

ఛిర్ — ద్వైధీకరణే = ఛేదించు

లట్ —

| | | |
|---|---|---|
| ఛినత్తి | ఛిన్తః | ఛిన్దన్తి |
| ఛినత్సి | ఛిన్థః | ఛిన్థ |
| ఛినద్మి | ఛిన్ద్వః | ఛిన్ద్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| ఛినత్తు, ఛిన్తాత్ | ఛిన్తామ్ | ఛిన్దన్తు |

| | | |
|---|---|---|
| | ఛిన్తమ్ | ఛిన్త |
| ఛిన్ధి, ఛిన్తాత్ | ఛినదావ | ఛినదామ |
| ఛినదాని | | |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| ఛిన్ద్యాత్ | ఛిన్ద్యాతామ్ | ఛిన్ద్యుః |
| ఛిన్ద్యాః | ఛిన్ద్యాతమ్ | ఛిన్ద్యాత |
| ఛిన్ద్యామ్ | ఛిన్ద్యావ | ఛిన్ద్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అచ్ఛినత్ | అచ్ఛిన్తామ్ | అచ్ఛిన్దన్ |
| అచ్ఛినః, అచ్ఛినత్ | అచ్ఛిన్తమ్ | అచ్ఛిన్త |
| అచ్ఛినదమ్ | అచ్ఛిన్ద్వ | అచ్ఛిన్ద్మ |

భిదిర్ — విదారణే = భేదించు.

లట్ —

| | | |
|---|---|---|
| భినత్తి | భిన్తః | భిన్దన్తి |
| భినత్సి | భిన్థః | భిన్థ |
| భినద్మి | భిన్ద్వః | భిన్ద్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| భినత్తు, భిన్తాత్ | భిన్తామ్ | భిన్దన్తు |
| భిన్ధి, భిన్తాత్ | భిన్తమ్ | భిన్త |
| భినదాని | భినదావ | భినదామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| భిన్ద్యాత్ | భిన్ద్యాతామ్ | భిన్ద్యుః |

| | | |
|---|---|---|
| భిన్ద్యాః | భిన్ద్యాతమ్ | భిన్ద్యాత |
| భిన్ద్యామ్ | భిన్ద్యావ | భిన్ద్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అభినత్ | అభిన్త్తామ్ | అభిన్దన్ |
| అభినః, అభినత్ | అభిన్త్తమ్ | అభిన్త్త |
| అభినదమ్ | అభిన్ద్వ | అభిన్ద్మ |

యుజిర్ — యోగే = కలుపు.

లట్ —

| | | |
|---|---|---|
| యునక్తి | యుఙ్క్తః | యుఞ్జన్తి |
| యునక్షి | యుఙ్క్థః | యుఙ్క్థ |
| యునజ్మి | యుఞ్జ్వః | యుఞ్జ్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| యునక్తు, యుఙ్క్తాత్ | యుఙ్క్తామ్ | యుఞ్జన్తు |
| యుఙ్గ్ధి, యుఙ్క్తాత్ | యుఙ్క్తమ్ | యుఙ్క్త |
| యునజాని | యునజావ | యునజామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| యుఞ్జ్యాత్ | యుఞ్జ్యాతామ్ | యుఞ్జ్యుః |
| యుఞ్జ్యాః | యుఞ్జ్యాతమ్ | యుఞ్జ్యాత |
| యుఞ్జ్యామ్ | యుఞ్జ్యావ | యుఞ్జ్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అయునక్ | అయుఙ్క్తామ్ | అయుఞ్జన్ |

| | | |
|---|---|---|
| అయునక్ | అయుజ్ఞ్తమ్ | అయుజ్ఞ్త |
| అయునజమ్ | అయుజ్ఞ్వ | అయుజ్ఞ్మ |

## తనాదులు

మన — అవబోధనే = తలంచు.

లట్ —

| | | |
|---|---|---|
| మనుతే | మన్వాతే | మన్వతే |
| మనుషే | మన్వాథే | మనుధ్వే |
| మన్వే | మనువహే, మన్వహే | మనుమహే, మన్మహే |

లోట్ —

| | | |
|---|---|---|
| మనుతామ్ | మన్వాతామ్ | మన్వతామ్ |
| మనుష్వ | మన్వాథామ్ | మనుధ్వమ్ |
| మనవై | మనవావహై | మనవామహై |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| మన్వీత | మన్వీయాతామ్ | మన్వీరన్ |
| మన్వీథాః | మన్వీయాథామ్ | మన్వీధ్వమ్ |
| మన్వీయ | మన్వీవహి | మన్వీమహి |

లజ్ —

| | | |
|---|---|---|
| అమనుత | అమన్వాతామ్ | అమన్వత |
| అమనుథాః | అమన్వాథామ్ | అమనుధ్వమ్ |
| అమన్వి | అమనువహి } అమన్వహి } | అమనుమహి అమన్మహి |

డు. కృఞ్ — కరణే = చేయు.

లట్ —

| | | |
|---|---|---|
| కరోతి | కురుతః | కుర్వన్తి |
| కరోషి | కురుథః | కురుథ |
| కరోమి | కుర్వః | కుర్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| కరోతు, కురుతాత్ | కురుతామ్ | కుర్వన్తు |
| కురు, కురుతాత్ | కురుతమ్ | కురుత |
| కరవాణి | కరవావ | కరవామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| కుర్యాత్ | కుర్యాతామ్ | కుర్యుః |
| కుర్యాః | కుర్యాతమ్ | కుర్యాత |
| కుర్యామ్ | కుర్యావ | కుర్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అకరోత్ | అకురుతామ్ | అకుర్వన్ |
| అకరోః | అకురుతమ్ | అకురుత |
| అకరవమ్ | అకుర్వ | అకుర్మ |

(ఆత్మనేపదే)

లట్ —

| | | |
|---|---|---|
| కురుతే | కుర్వాతే | కుర్వతే |
| కురుషే | కుర్వాథే | కురుధ్వే |
| కుర్వే | కుర్వహే | కుర్మహే |

లోట్ —

| | | |
|---|---|---|
| కురుతామ్ | కుర్వాతామ్ | కుర్వతామ్ |
| కురుష్వ | కుర్వాథామ్ | కురుధ్వమ్ |
| కరవై | కరవావహై | కరవామహై |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| కుర్వీత | కుర్వీయాతామ్ | కుర్వీరన్ |
| కుర్వీథాః | కుర్వీయాథామ్ | కుర్వీధ్వమ్ |
| కుర్వీయ | కుర్వీవహి | కుర్వీమహి |

లజ్ —

| | | |
|---|---|---|
| అకురుత | అకుర్వాతామ్ | అకుర్వత |
| అకురుథాః | అకుర్వాథామ్ | అకురుధ్వమ్ |
| అకుర్వి | అకుర్వహి | అకుర్మహి |

తను — విస్తారే = విస్తరించు, చేయు.

లట్ —

| | | |
|---|---|---|
| తనోతి | తనుతః | తన్వన్తి |
| తనోషి | తనుథః | తనుథ |
| తనోమి | తనువః, తన్వః | తనుమః, తన్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| తనోతు, తనుతాత్ | తనుతామ్ | తన్వన్తు |
| తను, తనుతాత్ | తనుతమ్ | తనుత |
| తనవాని | తనవావ | తనవామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| తనుయాత్ | తనుయాతామ్ | తనుయుః |
| తనుయాః | తనుయాతమ్ | తనుయాత |
| తనుయామ్ | తనుయావ | తనుయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అతనోత్ | అతనుతామ్ | అతన్వన్ |
| అతనోః | అతనుతమ్ | అతనుత |
| అతనవమ్ | అతనువ, అతన్వ | అతనుమ, అతన్మ |

## క్ర్యాదులు

డు. క్రీఞ్ — ద్రవ్యవినిమయే = కొను.

లట్ —

| | | |
|---|---|---|
| క్రీణాతి | క్రీణీతః | క్రీణన్తి |
| క్రీణాసి | క్రీణీథః | క్రీణీథ |
| క్రీణామి | క్రీణీవః | క్రీణీమః |

లోట్ —

| | | |
|---|---|---|
| క్రీణాతు, క్రీణీతాత్ | క్రీణీతామ్ | క్రీణన్తు |
| క్రీణీహి, క్రీణీతాత్ | క్రీణీతమ్ | క్రీణీత |
| క్రీణాని | క్రీణావ | క్రీణామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| క్రీణీయాత్ | క్రీణీయాతామ్ | క్రీణీయుః |

| | | |
|---|---|---|
| క్రీణీయాః | క్రీణీయాతమ్ | క్రీణీయాత |
| క్రీణీయామ్ | క్రీణీయావ | క్రీణీయావ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అక్రీణాత్ | అక్రీణీతామ్ | అక్రీణన్ |
| అక్రీణాః | అక్రీణీతమ్ | అక్రీణీత |
| అక్రీణామ్ | అక్రీణీవ | అక్రీణీమ |

జ్ఞా — అవబోధనే = ఎఱుగు.

లట్ —

| | | |
|---|---|---|
| జానాతి | జానీతః | జానన్తి |
| జానాసి | జానీథః | జానీథ |
| జానామి | జానీవః | జానీమః |

లోట్ —

| | | |
|---|---|---|
| జానాతు, జానీతాత్ | జానీతామ్ | జానన్తు |
| జానీహి, జానీతాత్ | జానీతమ్ | జానీత |
| జానాని | జానావ | జానామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| జానీయాత్ | జానీయాతామ్ | జానీయుః |
| జానీయాః | జానీయాతమ్ | జానీయాత |
| జానీయామ్ | జానీయావ | జానీయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అజానాత్ | అజానీతామ్ | అజానన్ |

| | | |
|---|---|---|
| అజానాః | అజానీతమ్ | అజానీత |
| అజానామ్ | అజానీవ | అజానీమ |

లూఞ్ — లవనే — ఉభయ.

లట్ —

| | | |
|---|---|---|
| లునాతి | లునీతః | లునన్తి |
| లునాసి | లునీథః | లునీథ |
| లునామి | లునీవః | లునీమః |

లోట్ —

| | | |
|---|---|---|
| లునాతు, లునీతాత్ | లునీతామ్ | లునన్తు |
| లునీహి, లునీతాత్ | లునీతమ్ | లునీత |
| లునాని | లునావ | లునామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| లునీయాత్ | లునీయాతామ్ | లునీయుః |
| లునీయాః | లునీయాతమ్ | లునీయాత |
| లునీయామ్ | లునీయావ | లునీయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అలునాత్ | అలునీతామ్ | అలునన్ |
| అలునాః | అలునీతమ్ | అలునీత |
| అలునామ్ | అలునీవ | అలునీమ |

## పూఞ్. పవనే = శుద్ధిజేయు.

లట్ —

| | | |
|---|---|---|
| పునాతి | పునీతః | పునన్తి |
| పునాసి | పునీథః | పునీథ |
| పునామి | పునీవః | పునీమః |

లోట్ —

| | | |
|---|---|---|
| పునాతు, పునీతాత్ | పునీతామ్ | పునన్తు |
| పునీహి, పునీతాత్ | పునీతమ్ | పునీత |
| పునాని | పునావ | పునామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| పునీయాత్ | పునీయాతామ్ | పునీయుః |
| పునీయాః | పునీయాతమ్ | పునీయాత |
| పునీయామ్ | పునీయావ | పునీయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అపునాత్ | అపునీతామ్ | అపునన్ |
| అపునాః | అపునీతమ్ | అపునీత |
| అపునామ్ | అపునీవ | అపునీమ |

## క్లిశూ — విబాధనే = బాధించు.

లట్ —

| | | |
|---|---|---|
| క్లిశ్నాతి | క్లిశ్నీతః | క్లిశ్నన్తి |

| | | |
|---|---|---|
| క్లిశ్నాసి | క్లిశ్నీథః | క్లిశ్నీథ |
| క్లిశ్నామి | క్లిశ్నీవః | క్లిశ్నీమః |

లోట్ —

| | | |
|---|---|---|
| క్లిశ్నాతు, క్లిశ్నీతాత్ | క్లిశ్నీతామ్ | క్లిశ్నన్తు |
| క్లిశ్నీహి, క్లిశ్నీతాత్ | క్లిశ్నీతమ్ | క్లిశ్నీత |
| క్లిశ్నాని | క్లిశ్నావ | క్లిశ్నామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| క్లిశ్నీయాత్ | క్లిశ్నీయాతామ్ | క్లిశ్నీయుః |
| క్లిశ్నీయాః | క్లిశ్నీయాతమ్ | క్లిశ్నీయాత |
| క్లిశ్నీయామ్ | క్లిశ్నీయావ | క్లిశ్నీయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అక్లిశ్నాత్ | అక్లిశ్నీతామ్ | అక్లిశ్నన్ |
| అక్లిశ్నాః | అక్లిశ్నీతమ్ | అక్లిశ్నీత |
| అక్లిశ్నామ్ | అక్లిశ్నీవ | అక్లిశ్నీమ |

గ్రంథ — సందర్భే = గ్రుచ్చు.

లట్ —

| | | |
|---|---|---|
| గ్రథ్నాతి | గ్రథ్నీతః | గ్రథ్నన్తి |
| గ్రథ్నాసి | గ్రథ్నీథః | గ్రథ్నీథ |
| గ్రథ్నామి | గ్రథ్నీవః | గ్రథ్నీమః |

లోట్ —

| | | |
|---|---|---|
| గ్రథ్నాతు, గ్రథ్నీతాత్ | గ్రథ్నీతామ్ | గ్రథ్నన్తు |
| గ్రథాన, గ్రథ్నీతాత్ | గ్రథ్నీతమ్ | గ్రథ్నీత |
| గ్రథ్నాని | గ్రథ్నావ | గ్రథ్నామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| గ్రథ్నీయాత్ | గ్రథ్నీయాతామ్ | గ్రథ్నీయుః |
| గ్రథ్నీయాః | గ్రథ్నీయాతమ్ | గ్రథ్నీయాత |
| గ్రథ్నీయామ్ | గ్రథ్నీయావ | గ్రథ్నీయామ |

లజ్ —

| | | |
|---|---|---|
| అగ్రథ్నాత్ | అగ్రథ్నీతామ్ | అగ్రథ్నన్ |
| అగ్రథ్నాః | అగ్రథ్నీతమ్ | అగ్రథ్నీత |
| అగ్రథ్నామ్ | అగ్రథ్నీవ | అగ్రథ్నీమ |

మంథ — విలోడనే = చిలుకు.

లట్ —

| | | |
|---|---|---|
| మథ్నాతి | మథ్నీతః | మథ్నన్తి |
| మథ్నాసి | మథ్నీథః | మథ్నీథ |
| మథ్నామి | మథ్నీవః | మథ్నీమః |

లోట్ —

| | | |
|---|---|---|
| మథ్నాతు, మథ్నీతాత్ | మథ్నీతామ్ | మథ్నన్తు |
| మథాన, మథ్నీతాత్ | మథ్నీతమ్ | మథ్నీత |
| మథ్నాని | మథ్నావ | మథ్నామ |

విధిలిజ్ —

| | | |
|---|---|---|
| మథ్నీయాత్ | మథ్నీయాతామ్ | మథ్నీయుః |
| మథ్నీయాః | మథ్నీయాతమ్ | మథ్నీయాత |

| | | |
|---|---|---|
| మథ్నీయామ్ | మథ్నీయావ | మథ్నీయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అమథ్నాత్ | అమథ్నీతామ్ | అమథ్నన్ |
| అమథ్నాః | అమథ్నీతమ్ | అమథ్నీత |
| అమథ్నామ్ | అమథ్నీవ | అమథ్నీమ |

గ్రహ — ఉపాదానే = గ్రహించు.

లట్ —

| | | |
|---|---|---|
| గృహ్ణాతి | గృహ్ణీతః | గృహ్ణన్తి |
| గృహ్ణాసి | గృహ్ణీథః | గృహ్ణీథ |
| గృహ్ణామి | గృహ్ణీవః | గృహ్ణీమః |

లోట్ —

| | | |
|---|---|---|
| గృహ్ణాతు, గృహ్ణీతాత్ | గృహ్ణీతామ్ | గృహ్ణన్తు |
| గృహాణ, గృహ్ణీతాత్ | గృహ్ణీతమ్ | గృహ్ణీత |
| గృహ్ణాని | గృహ్ణావ | గృహ్ణామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| గృహ్ణీయాత్ | గృహ్ణీయాతామ్ | గృహ్ణీయుః |
| గృహ్ణీయాః | గృహ్ణీయాతమ్ | గృహ్ణీయాత |
| గృహ్ణీయామ్ | గృహ్ణీయావ | గృహ్ణీయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అగృహ్ణాత్ | అగృహ్ణీతామ్ | అగృహ్ణన్ |
| అగృహ్ణాః | అగృహ్ణీతమ్ | అగృహ్ణీత |
| అగృహ్ణామ్ | అగృహ్ణీవ | అగృహ్ణీమ |

CamScanner

# III ఉపసర్గములు (Prefix)

A. ఉపసర్గముల చేరికవలన ధాతువులు వివిధములగు నర్థములను బోధించును*.

ఉదా:— హృఞ్ – హరతే = హరించు

హరతి = హరించు. ప్రహరతి = కొట్టు.
ఆహరతి = తెచ్చు. పరిహరతి = పరిహరించు.
విహరతి = విహరించు. సంహరతి = సంహరించు.

ఇట్లే రెండుమూడు ఉపసర్గములను సైతము ఒకే ధాతువునకు చేర్చవచ్చును.

ఉదా:— ఉప + సం + హరతి = ఉపసంహరించు

ప్రతి + ఉత్ + ఆ + హరతి (ప్రత్యుదాహరతి) = విరుద్ధముగ నుదహరించు.

B. ఉపసర్గములు ఇరువదిరెండు—1) ప్ర. 2) పరా. 3) అప. 4) సమ్. 5) అను. 6) అవ. 7) నిస్. 8) నిర్. 9) దుస్. 10) దుర్. 11) వి. 12) ఆఙ్. 13)

---

*శ్లో॥ ధాత్వర్థం బాధతే కశ్చిత్ కశ్చిత్తమనువర్తతే ।
విశినష్టి తమేవార్థముపసర్గగతిస్త్రిధా ॥

శ్లో॥ ఉపసర్గేణ ధాత్వర్థో బలాదన్యత్ర నీయతే ।
ప్రహారాహారసంహారవిహారపరిహారవత్ ॥

ని. 14) అధి. 15) అపి. 16) అతి. 17) సు. 18) ఉత్. 19) అభి. 20) ప్రతి. 21) పరి. 22) ఉప.

C. సాధారణముగ నివి ఈ క్రింది యర్థములను బోధించును.

| | |
|---|---|
| 1. ప్ర = అధికముగ | ప్రచలతి = కదలు |
| 2. పరా = వ్యతిరేకముగ | పరాజయతే = ఓడించు |
| 3. అప = వేరుగ | అపనయతి = తొలగించు |
| 4. సమ్ = పూర్తిగ | సంచలతి = కదలు |
| 5. అను = వెనువెంట | అనుగచ్ఛతి = వెంటపోవు |
| 6. నిస్ / 7. నిర్ } = నిశ్శేషముగ | నిర్గచ్ఛతి = వెడలు |
| 9. దుస్ / 10. దుర్ } = చెడ్డగ లేక కష్టముగ | దురాచరతి = చెడ్డగ ఆచరించు |
| 11. వి = వ్యతిరేకముగ లేక పూర్తిగ | { విక్రీణీతే = అమ్ము / విజయతే = జయించు |
| 12. ఆఙ్ = పూర్తిగ | ఆవహాతి = వహించు |
| 13. ని | |
| 14. అధి = పైగ | అధితిష్ఠతి = అధిష్ఠించు |
| 15. అపి | |
| 16. అతి = ఎక్కువగ | అతిభర్జయతి = మాడ్చు |
| 17. సు = మంచిగ | |

18. ఉత్ = పైగ — ఉద్గచ్ఛతి = పైకిపోవు

19. అభి = ఎదురుగ — అభిగచ్ఛతి = ఎదురుగపోవు

20. ప్రతి = మారుగ — ప్రతివదతి = మారు మాటాడు

21. పరి = చుట్టు — పరిహరతి = పరిహరించు

22. ఉప = సమీపముగ — ఉపహరతి = తెచ్చు.

D. ఈ ఉపసర్గములు శబ్దములతోడను కలియును.

ఉదా:— నిర్మానుష్యమ్, దుర్బుద్ధిః, విమనస్కః, ఉన్మార్గః అనువనమ్, అభిముఖమ్.

E. 1. ఉపసర్గవశమున నీ క్రింది పరస్మైపద ధాతువులు ఈ క్రింది యర్థములయందు ఆత్మనేపదులుగ మారును.

నివిశతే = ప్రవేశించు — ఆహ్వాయతే = (స్పర్థతో) పిలుచు

పరిక్రీణీతే = కొను

విక్రీణీతే = అమ్ము — ఆహ్వాయతి = (ప్రేమతో) పిలుచు

అవక్రీణీతే

విజయతే = జయించు — ఉపకురుతే = సేవించు

పరాజయతే = ఓడించు — ఉపకరోతి = ఉపకరించు

ఆదత్తే = గ్రహించు
వ్యాదదాతి = తెరచు
అనుక్రీడతే = ఆడుకొను
సంక్రీడతే = ఆడుకొను
పరిక్రీడతే = ఆడుకొను
ఆక్రీడతే = ఆడుకొను
అపస్కిరతే = కెలుకు
(కుసుమం)అపకిరతి = వెదజల్లు
ఆపృచ్ఛతే = అడుగు
సంతిష్ఠతే = ఉండు
అవతిష్ఠతే = ఉండు
ప్రతిష్ఠతే = బయలుదేరు
వితిష్ఠతే =
ఆతిష్ఠతే = చెప్పు
ఉపతిష్ఠతే = పూజించు, కలియు, చేరు, సిద్ధపడు
ఉత్తపతే, వితపతే = ప్రకాశించు, కాచుకొను
ఉత్తపతి = కాచు, కరగించు
సంగచ్ఛతే = యుక్తమగు
సంగచ్ఛతి = కలియు

ఉన్నయతే = ఎత్తు
ఉపనయతే = ఉపనయన మొనర్చు
వినయతే = తొలగించుకొను
క్రమతే = ప్రసరించు
ఉపక్రమతే = ప్రారంభించు
ప్రక్రమతే = ప్రారంభించు
పరాక్రమతే = పరాక్రమించు
అపజానీతే = కాదని కప్పిపుచ్చు
ప్రతిజానీతే = ప్రతిజ్ఞజేయు
వివదతే = వివాదపడు
(గథేన) సంచరతే = సంచరించు
సంచరతి = తిరుగు
ప్రయుంక్తే = ప్రయోగించు
ఉపయుంక్తే = ఉపయోగించు
భుంక్తే = తిను
భునక్తి = పాలించు

N. B. పై వానిలో ఒకే రూపము అర్థభేదముచే పరస్మైపది యైనచో అదియు దానిక్రిందనే ఈయబడియున్నది.

2. ఉపసర్గవశమున నీ క్రింది ఆత్మనేపదధాతువులు ఈ క్రింది యర్థములయందు పరస్మైపదులుగ మారును.

అనుకరోతి = అనుకరించు

అభిక్షిపతి = విసరు

అతిక్షిపతి = విసరు

ప్రతిక్షిపతి = విసరు

పరిమృష్యతి = మర్షించు

పరాకరోతి = ఓడించు

ప్రవహతి = ప్రవహించు

విరమతి = విరమించు

F. గతిసంజ్ఞకములు—

ఉపసర్గలవలెనే కొన్ని గతిసంజ్ఞగల శబ్దములను ధాతువులకు ముందు చేర్చుటవలనకూడ ధాతువు లనేకార్థముల నిచ్చును.

సత్, నమః, సాక్షాత్, అంతః, అస్తమ్, ఆవిః, ప్రాదుః, తిరః, పురః మొదలగునవి గతిసంజ్ఞకములు.

ఉదా:—

సత్కరోతి = సన్మానించు

నమస్కరోతి = నమస్కరించు

సాక్షాత్కరోతి = సాక్షాత్కరించు

అంతర్భవతి = ఇముడు

అస్తంగచ్ఛతి = అస్తమించు

ఆవిర్భవతి }
ప్రాదుర్భవతి } = ఆవిర్భవించు

తిరస్కరోతి = తిరస్కరించు

పురస్కరోతి = పురస్కరించు

---

## నాల్గవ ప్రకరణము

### I సన్నన్తక్రియలు

A. ఇచ్ఛారూపార్థమున ధాతువులమీఁద ఈ సన్నన్త రూపము లేర్పడును.

ఉదా:—

పిపఠిషతి = చదువగోరుచున్నాడు

దిదృక్షతే = చూడగోరుచున్నాడు

B. సాధారణముగ పరస్మైపద ధాతువులమీఁద ఏర్పడు సన్నన్తక్రియలు పరస్మైపదమునను, ఆత్మనేపద ధాతువులమీఁద నేర్పడు సన్నన్తక్రియలు ఆత్మనేపదమునను ఉండును.

N. B. "జ్ఞా", "స్మృ", "శ్రు", "దృశ్", ధాతువులు కర్త్రర్థమున పరస్మైపదమున నున్నను సన్నన్తమున ఆత్మనేపదమున నుండును.

C. సన్నన్తక్రియలకు అన్ని లకారములయందును ప్రయోగములు గలవు.

ఉదా:—

| | |
|---|---|
| లట్-పిపఠిషతి | లోట్-పిపఠిషతు |
| విధిలిఙ్-పిపఠిషేత్ | లఙ్-అపిపఠిషత్ |
| లృట్-పిపఠిషిష్యతి | లృఙ్-అపిపఠిషిష్యత్ |

ఇట్లే ఆత్మనేపద ధాతువుల సన్నన్తరూపముల నూహించునది.

N. B. కర్త్రర్థక సన్నన్తరూపముల లట్ ప్ర.పు.ఏ.వ. రూపములను ధాతురూప పట్టికలో చూడుడు.

## II యఙన్త-యఙ్లుగన్తక్రియలు

మాటిమాటికి, లేక అధికముగ అను నర్థముల యందును, మరికొన్ని యర్థములయందును కొన్ని ధాతువులకు ఈ రూపములను వాడుదురు.

ఉదా:—

జేఘ్రీయతే = అధికముగ లేక మాటిమాటికి వాసన చూచుచున్నాడు (యఙన్తము)

జాఘ్రేతి / జాఘ్రాతి = ,, ,, (యఙ్లుగన్తము)

పై యజన్త, యఙ్లుగన్త రూపములకు అన్ని లకారముల యందును ప్రయోగములు గలవు. కాని యజన్త యఙ్లుగన్త రూపములకు అధిక ప్రచారము లేదు. కావున ప్రథమ దశయందు వీటి రూపనిష్పత్తినిగూర్చి తెలిసికొన వలసిన యవసరము లేదు.

## III నామధాతువులు

సంస్కృతమున సుబన్తములను తిఙన్తములనుగ మార్చవచ్చును. ఇట్టి వాటిని నామధాతువులని యందురు. నామధాతువులు కొన్ని ప్రత్యేకార్థములయందు కొన్ని ప్రత్యయముల చేరికచే నేర్పడుచున్నవి.

ఉదా:—

A. క్యచ్ ప్రత్యయము—

1. పుత్రం ఆత్మన ఇచ్ఛతి = పుత్రీయతి =
తనకు పుత్రుని కోరుకొనుచున్నాడు

2. అశ్వం ఆత్మన ఇచ్ఛతి = అశ్వీయతి =
తనకు గుఱ్ఱమును కోరుకొనుచున్నాడు

B. కామ్యచ్ ప్రత్యయము—

1. పుత్రం ఆత్మన ఇచ్ఛతి = పుత్రకామ్యతి =
తనకు పుత్రుని కోరుకొనుచున్నాడు

2. అశ్వం ఆత్మన ఇచ్ఛతి = అశ్వకామ్యతి =
తనకు అశ్వమును కోరుకొనుచున్నాడు

C. క్యఙ్ ప్రత్యయము—

1. కృష్ణ ఇవా చరతి = కృష్ణాయతే =
కృష్ణునివలె ఆచరించుచున్నాడు

2. విద్వా నివా చరతి = విద్వాయతే =
విద్వాంసునివలె ఆచరించుచున్నాడు

D. క్యష్ ప్రత్యయము—

1. లోహిత ఇవాచరతి = లోహితాయతి –
ఎఱ్ఱని దానివలె ఆచరించుచున్నది

E. క్విప్ ప్రత్యయము—

1. కృష్ణ ఇవ ఆచరతి – కృష్ణతి =
కృష్ణునివలె ఆచరించుచున్నాడు

2. మాలేవ ఆచరతి = మాలాతి =
మాలవలె ఆచరించుచున్నది

3. కవిరివ ఆచరతి = కవయతి =
కవివలె ఆచరించుచున్నాడు

F. ణిచ్ ప్రత్యయము—

1. సత్యం ఆచష్టే = సత్యాపయతి =
సత్యమని చెప్పుచున్నాడు

2. లవణం కరోతి = లవణయతి =
ఉప్పుగా చేయుచున్నాడు

G. యక్ ప్రత్యయము—

1. కండూయతి = గీరుకొనుచున్నాడు

H. అభూత తద్భావార్థక క్రియలు—

'అది కానిదానిని దానిగా చేయుట' అను నర్థమున సుబన్తములమీద సకర్మకార్థమున "కృఞ్" ధాతువును, అకర్మక కార్థమున "భూ" ధాతువును ఉపయోగించి ప్రత్యేక క్రియారూపములను ప్రయోగింతురు. ఈ అభూత తద్భావార్థక క్రియలందు సుబన్తముయొక్క చివరి 'అ'కార 'ఇ'కారములు "ఈ"కారముగ మారును.

ఉదా:—

విమలీకరోతి = విమలముగ చేయుచున్నాడు (సకర్మక)

విమలీభవతి = విమలమగుచున్నది (అకర్మక)

అభూత తద్భావార్థక క్రియలు కర్త్రర్థ, కర్మార్థ, ప్రేరణార్థ, ప్రేరణకర్మార్థములయందు అన్ని లకారముల యందును ప్రయోగింపబడును.

ఉదా:— కర్త్రర్థమున—

లట్–విమలీకరోతి    లోట్–విమలీకరోతు

లిఙ్–విమలీకుర్యాత్    లఙ్–విమల్యకరోత్

లృట్–విమలీకరిష్యతి    లృఙ్–విమల్యకరిష్యత్

కర్మార్థమున—    విమలీక్రియతే

ప్రేరణార్థమున— విమలీకారయతి
ప్రేరణకర్మార్థమున— విమలీకార్యతే

## IV ప్రశ్నార్థకక్రియలు

క్రియాపదమువెనుక 'కిమ్' అను ప్రశ్నార్థకావ్యయమును చేర్చిన ప్రశ్నార్థకక్రియ యేర్పడును.

ఉదా:—

పఠతి కిమ్ = చదువుచున్నాడా ?
పఠిష్యతి కిమ్ = చదువబోవుచున్నాడా ?
పఠేత్ కిమ్ = చదువునా ?
అపఠత్ కిమ్ = చదివెనా ?
పఠ్యతే కిమ్ = చదువబడుచున్నదా ?
పాఠయతి కిమ్ = చదివించుచున్నాడా ?
పాఠ్యతే కిమ్ = చదివింపబడుచున్నదా ?

ఇట్లే ఇతర పురుషములయందును వచనములయందును ప్రశ్నార్థక క్రియల నూహించి మరికొన్ని ధాతువులకును వ్రాయునది.

N. B. 'కిమ్' అను ప్రశ్నార్థకావ్యయమును క్రియాపదమునకు ముందుగను ప్రశ్నార్థక వాక్యారంభమునను వాడవచ్చును. కాని ప్రారంభదశయందు పై విధముగనే అభ్యసించుట మంచిది. 'కిమ్' కు

బదులు 'వా' అనియును వాడవచ్చును. కాని 'వా' ను క్రియాపదమునకు వెనుకనే వాడవలెను.

## V వ్యతిరేకార్థకక్రియలు

A క్రియాపదమునకు ముందు 'న'కారమును చేర్చుట వలన వ్యతిరేకార్థకక్రియ లేర్పడును.

ఉదా:—

న పఠతి = చదువుచుండ లేదు
న పఠిష్యతి = చదువబోడు
నాఽ పఠత్ = చదువ లేదు
న పఠేత్ = చదువరాదు
న పఠ్యతే = చదువబడుచుండ లేదు
న పాఠయతి = చదివించుచుండ లేదు
న పాఠ్యతే = చదివింపబడుచుండ లేదు

ఇట్లే ఇతర పురుషములయందును వచనములయందును వ్యతిరేకార్థకక్రియల నూహించి మరికొన్ని ధాతువులకును వ్రాయునది.

B. లోట్ రూపములకు మాత్రము 'న'కారమునకు బదులు 'మా' అను నిషేధార్థకావ్యయమును చేర్చుదురు.

ఉదా:—

మా పఠతు = చదువకూడదు

మాపఠ = చదువకుము

మాపఠత = చదువకుడు

మాపఠ్యతామ్ = చదువబడకూడదు

మాపాఠయతు = చదివింపకూడదు

మాపాఠ్యతామ్ = చదివింపబడకూడదు

## VI వ్యతిరేకప్రశ్నార్థకక్రియలు

క్రియాపదమునకు ముందు 'న'కారమును వెనుక 'కిమ్' అను ప్రశ్నార్థకావ్యయమును చేర్చిన వ్యతిరేక ప్రశ్నార్థకక్రియ లేర్పడును.

ఉదా:—

నపఠతికిమ్ = చదువుచుండ లేదా ?

నపఠిష్యతికిమ్ = చదువబోడా ?

నాపఠత్ కిమ్ = చదువ లేదా?

నపఠేత్ కిమ్ = చదువరాదా ?

నపఠ్యతేకిమ్ = చదువబడుచుండ లేదా?

నపాఠయతికిమ్ = చదివించుచుండ లేదా ?

నపాఠ్యతేకిమ్ = చదివింపబడుచుండ లేదా ?

ఇట్లే ఇతర పురుషములయందును వచనములయందును వ్యతిరేక ప్రశ్నార్థక రూపములను మరికొన్ని ధాతువుల కును వ్రాయునది.

## VII ఉభయవిధప్రశ్నార్థకక్రియలు

వా, నవా = ఆ? లేదా?

పఠతివానవా = చదువుచున్నాడా? లేదా?

పఠిష్యతివానవా = చదువునా? లేదా?

అపఠత్ వానవా = చదివెనా? లేదా?

పఠేద్వానవా = చదువవచ్చునా? రాదా?

లోట్ మధ్యమపురుషమున మాత్రము ప్రశ్నకు బదులు ఉభయవిధానుమతి వ్యక్తమగును. అందు 'న'కు బదులు 'మా' ఉపయోగింపబడును.

పఠ వామావా – చదువుము, చదువకపొమ్ము.

ఇట్లే ఇతర పురుషములయందును వచనములయందును 'వా నవా'ను చేర్చి మరికొన్ని వ్యవహారోపయోగి ధాతువులకు సైతము ప్రయోగములను అర్థములను వ్రాయుడు.

## VIII చేదర్థకక్రియలు

### A. చేత్ = చో

పఠసిచేత్ పఠ = చదువుచున్నచో చదువుము

నపఠసిచేత్ మాపఠ = చదువకున్నచో చదువకుము

అస్తిచేత్ ఆహ్వాయ = ఉన్నచో పిలువుము

నపఠిష్యామిచేత్ గమిష్యామి = చదువనిచో వెళ్ళెదను

## B. లృఙ్ (Conditional Mood)

ఇందు రెండు లృఙ్ రూపము లుండినగాని వాక్యము సంపూర్ణార్థము నీయదు. అందు మొదటి లృఙ్ రూపము నకు 'చేత్' ను చేర్చవలెను.

ఉదా:—

సః అపఠిష్యత్ చేత్ కృతార్థః అభవిష్యత్ = వాడు చదివియుండిన కృతార్థుడయి యుండెడివాడు.

త్వం అగమిష్యః చేత్ కార్యం సఫలం అభవిష్యత్ = నీవు వెళ్ళియుండినచో కార్యము సఫలమయి యుండెడిది

N. B. 'చేత్'కు బదులు 'యది-తర్హి' అనువానినికూడా ఉపయోగింతురు.

ఉదా:—

సః యది అపఠిష్యత్ తర్హి కృతార్థః అభవిష్యత్

త్వం యది అగమిష్యః తర్హి కార్యం సఫలం అభవిష్యత్

## IX కృఞ్-భూ. అస్ ధాతువులు

పాఠకులు పై ధాతువుల రూపములను కంఠస్థ మొనర్పవలెను. ఇతర ధాతువుల కృదన్తపదములతో నీ ధాతువులనుచేర్చి యుపయోగించిన ఆ ధాతువుల యర్థములను బోధించును.

ఉదా:—

| A | | B |
|---|---|---|
| 1. విషీదతి = దుఃఖించుచున్నాడు = విషణ్ణఃభవతి | | |
| 2. బిభేతి = భయపడుచున్నాడు = భీతోభవతి | | |
| 1. స్నాతి = స్నానముచేయుచున్నాడు = స్నానంకరోతి | | |
| 2. భుంక్తే = భోజనముచేయుచున్నాడు = భోజనంకరోతి | | |

పై B వర్గములోని పదములు A వర్గములోని క్రియలతో సమానార్థకములు.

అనుకరణ శబ్దములకు చివర కృఞ్ ధాతువును చేర్చవలెను.

ఉదా:—

| | |
|---|---|
| ఫీంకరోతి = ఫీంకరించు | థూత్ కరోతి = థూ అను |
| హుంకరోతి = హుంకరించు | ఛీత్ కరోతి = ఛీ అను |

# అయిదవ ప్రకరణము

## కృత్ప్రత్యయములు

ధాతువులకు చివర కొన్ని ప్రత్యయములను చేర్చుటచే వానినుండి 'విశేషణములు', 'అవ్యయములు' మున్నగు వివిధ సుబన్తరూపము లేర్పడును. ఇట్టి ప్రత్యయములను కృత్ప్రత్యయము లని యందురు. ఇవి యనేకమ్ములు. అందు— 1. ల్యుట్, 2. తృచ్, 3. తుమున్, 4. తవ్య, 5. అనీయర్, 6. ణ్యత్, 7. యత్, 8. క్త్వా, 9. ల్యప్, 10. క్త, 11. క్తవత్, 12. శతృ, 13. శానచ్, 14. క్తిన్ అనునవి ముఖ్యములు. ఇవి యిచట వివరింపబడుచున్నవి.

### I ల్యుట్ ప్రత్యయము

A. ఇది భావార్థమున వచ్చును. ఇచట భావ మనగా ధాత్వర్థము. ల్యుడన్తపదము చివర 'నమ్' అని వినిపించును. ల్యుడన్తములు నపుంసకలింగములు.

ఉదా:—

పఠనమ్ = చదువుట (కర్త్రర్థమున)

పాఠనమ్ = చదివించుట (ప్రేరణార్థమున)

B. 1. కర్త్రర్థక ల్యుడన్త రూపములను ధాతు రూపపట్టికలో చూడుడు.

2. ప్రేరణార్థమున—

ప్రేరణార్థక లట్—ప్ర.పు.ఏ.వ రూపమున చివరి 'యతి' అను నక్షరములను తొలగించి వాని స్థానమున 'న'కారము నుంచిన ప్రేరణార్థక ల్యుడన్త రూపము లేర్పడును.

| ప్రేర. లట్-ప్ర.పు.ఏ.వ | ల్యుడన్తము |
|---|---|
| పాఠ'యతి' | పాఠ'నమ్' |
| బోధ'యతి' | బోధ'నమ్' |

చురాది ధాతువుల ల్యుడన్త రూపములను ఇట్లే యూహించునది.

N. B. ధాతురూప పట్టికలోని ప్రేరణార్థక రూపములను ల్యుడన్తములనుగ మార్చుము.

C. వ్యతిరేకార్థక ల్యుడన్తము—

ల్యుడన్తపదమునకు ముందు అకారమును చేర్చిన వ్యతిరేకార్థక ల్యుడన్తరూప మేర్పడును.

ఉదా:—

అపఠనమ్ = చదువకుండుట (కర్త్రర్థమున)

అపాఠనమ్ = చదివింపకుండుట (ప్రేరణార్థమున)

N. B. ల్యుడన్త పదముయొక్క మొదటి యక్షరము అచ్చు అయినచో దానికిముందు 'అన్' అని చేర్పవలెను.

ఉదా:—

అన్ + అపహారణమ్ = అనపహారణమ్

అన్ + ఈక్షణమ్ = అనీక్షణమ్

అన్ + ఊహనమ్ = అనూహనమ్

అన్ + ఉల్లంఘనమ్ = అనుల్లంఘనమ్

D. ల్యుడన్తపదముల కర్మవాచకమునకు 'షష్ఠీ' విభక్తి వచ్చును.

ఉదా:—

పుస్తకస్యపఠనమ్ = పుస్తకమును చదువుట

పుస్తకస్య అపఠనమ్ — పుస్తకమును చదువకుండుట

పుస్తకస్య పాఠనమ్ = పుస్తకమును చదివించుట

పుస్తకస్య అపాఠనమ్ = పుస్తకమును చదివింపకుండుట

## II తృచ్ ప్రత్యయము

A. ఈ ప్రత్యయము ఒక పనిని 'చేయువాడు' లేక 'చేయించువాడు' అను నర్థములయందు అనగా కర్తను బోధించునపుడు ధాతువునకు చేర్పబడును.

ఉదా:—

పఠితా = చదువువాడు (కర్త్రర్థము)

పాఠయితా = చదివించువాడు (ప్రేరణార్థము)

B. 1. కర్త్రర్థక తృజన్తరూపములను ధాతురూప పట్టికలో చూడుడు.

2. ప్రేరణార్థమున—

ప్రేరణార్థక లట్-ప్ర.పు.ఏ.వ రూపమునందలి చివరి 'యతి' అను నక్షరములను తొలగించి 'యితా' అను నక్షరములను చేర్చిన పుంలింగమున ప్రేరణార్థక తృజన్త రూపము లేర్పడును.

ఉదా:—

| ప్రేర-లట్-ప్ర.పు.ఏ.వ | తృజన్తము |
|---|---|
| పాత'యతి' | పాత'యితా' |
| నాద'యతి' | నాద'యితా' |

చురాదిధాతువుల తృజన్త రూపములను ఇట్లే ఊహింపవలెను.

N. B. ధాతురూపపట్టికలోని ప్రేరణార్థక లట్-ప్ర.పు.ఏ.వ రూపములను తృజన్తరూపములనుగ మార్చుము.

C. వ్యతిరేకార్థక తృజన్తము—

తృజన్తరూపమునకు ముందు అకారమును చేర్చిన వ్యతిరేకార్థక తృజన్తరూప మేర్పడును.

ఉదా:—

అపఠితా = చదువనివాడు (కర్త్రర్థమున)

అపాఠయితా = చదివింపనివాడు (ప్రేరణార్థమున)

N. B. తృజన్తముయొక్క మొదటి యక్షరము అచ్చు అయినచో దానికి ముందు 'అన్' చేర్పవలెను.

ఉదా:—

అన్ + ఈక్షితా = అనీక్షితా

అన్ + అపహర్తా = అనపహర్తా

D. తృజన్తముల కర్మవాచక పదమునకు 'షష్ఠీ' విభక్తి వచ్చును.

ఉదా:—

పుస్తకస్య పఠితా = పుస్తకమును చదువువాడు

పుస్తకస్య పాఠయితా = పుస్తకమును చదివించువాడు

E. తృజన్తరూపములు పుంలింగమునను నపుంసకలింగమునను 'ఋ'కారాన్తములు. స్త్రీలింగమున 'ఈ' కారాన్తములు.

ఉదా:—

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| పఠితా | పఠిత్రీ | పఠితృ |
| గన్తా | గన్త్రీ | గన్తృ |
| పాఠయితా | పాఠయిత్రీ | పాఠయితృ |

N. B. ఇట్లే కర్త్రర్థక ప్రేరణార్థక పుంలింగ తృజన్త రూపములను స్త్రీలింగ నపుంసకలింగములలోనికి మార్చుము.

## III తుమున్ ప్రత్యయము

A. ఒక పనిని చేయుటకై మరియొక పనిని చేయునపుడు అందు ప్రధానమగు మొదటిపనిని తెలుపు క్రియాపదమునకు ముందు 'తుమున్' ప్రత్యయమును చేర్చెదరు. ఇందు 'తుమ్' అని మాత్రమే మిగులును. తుమున్నన్తములు అవ్యయములు.

ఉదా:—

1. ద్రష్టుం గచ్ఛతి = చూడబోవుచున్నాడు
(కర్త్రర్థమున)

ఇచట 'చూచుట' ప్రధానక్రియ. దానికొఱకు పోవుట జరుగుచున్నది. కాన 'దృశ్' అనుదానికి 'తుమున్' ప్రత్యయమును చేర్చుటచే 'ద్రష్టుమ్' అని యయినది.

2. దర్శయితుం గచ్ఛతి = చూపించుటకు
పోవుచున్నాడు (ప్రేరణార్థమున)

B. 1. కర్త్రర్థమున పుంలింగ తృజన్తరూపముచివరి 'తా'ను తొలగించి దానిస్థానమున 'తుమ్'ను చేర్చిన కర్త్రర్థకతృజన్తరూప మేర్పడును.

ఉదా:—

| తృజన్తము | తుమున్నన్తము |
| --- | --- |
| హర్తా | హర్తుమ్ |
| పఠితా | పఠితుమ్ |
| రోద్ధా | రోద్ధుమ్ |

N. B. ధాతురూప పట్టికలోని కర్త్రర్థక తృజన్తరూపము లను తుమున్నన్తములనుగ మార్చుము.

2. ప్రేరణార్థమున లట్-ప్ర.పు.ఏ.వ రూపమున చివరి 'యతి' అను నక్షరములను తొలగించి 'యితుమ్' అను నక్షరములను చేర్చిన ప్రేరణార్థక తుమున్నన్తరూప మేర్పడును.

ఉదా:—

| ప్రే. లట్-ప్ర.పు.ఏ.వ | తుమున్నన్తము |
|---|---|
| గాద'యతి' | గాద'యితుమ్' |
| వాద'యతి' | వాద'యితుమ్' |

ఇట్లే చురాది ధాతువుల తుమున్నంతరూపముల నూహించునది.

N. B. ధాతురూపపట్టికలోని ప్రేరణార్థక లట్-ప్ర.పు.ఏ.వ రూపములను తుమున్నన్తములనుగ మార్చుము.

C. వ్యతిరేకార్థక తుమున్నంతము—

తుమున్నంత పదమునకుముందు అకారమును చేర్చిన వ్యతిరేకార్థక తుమున్నంతరూప మేర్పడును.

ఉదా:—

అపఠితుమ్ = చదువకుండుటకు (కర్త్రర్థమున)

అపాఠయితుమ్ = చదివింపకుండుటకు

(ప్రేరణార్థమున)

N. B. తుమున్నంత పదముయొక్క మొదటి యక్షరము 'అచ్చు' అయినచో దానికిముందు 'అన్' చేర్చవలెను.

ఉదా:—

అన్ + అపహర్తుమ్ = అనపహర్తుమ్

అన్ + ఈక్షితుమ్ = అనీక్షితుమ్

'తుమన్' ప్రత్యయాంతరూపములను ఈ క్రింది అర్థములు గల ధాతువులను ఉపయోగించునపుడు ప్రయోగింతురు.

1) శక్త్యర్థకధాతుప్రయోగమున—

ఉదా:— భోక్తుం 'శక్నోతి' = తినగలడు

వక్తుం 'ప్రభవతి' = చెప్పగలడు

2) జ్ఞానార్థక ధాతుప్రయోగమున—

ఉదా:— పఠితుం 'జానాతి' = చదువనెరుగును

3) ప్రయత్నార్థక ధాతుప్రయోగమున—

ఉదా:— గన్తుం 'ప్రయతతే' = వెళ్ళుటకు యత్నించుచున్నాడు

4) సహనార్థక ధాతుప్రయోగమున—

ఉదా:— విపత్తిం అవలోకయితుం న 'సహతే' = ఆపదను చూడజాలడు

5) ప్రార్థనార్థక అర్హ ధాతు ప్రయోగమున—

ఉదా:— అద్య పఠితు 'మర్హతి' = ఇపుడు చదువదగును

6) అస్తి, భవతి, విద్యతే అను ధాతువుల ప్రయోగ
మున—

ఉదా:— భోక్తు 'మన్నమస్తి' = తినుట కన్నము కలదు
స్నాతుం జలం 'విద్యతే' = స్నానము
చేయుటకు నీళ్ళు కలవు

7) ఇచ్ఛార్థక ధాతు ప్రయోగమున—

ఉదా:— భోక్తు 'మిచ్ఛతి' = తినగోరుచున్నాడు

8) ఆరంభార్థక ధాతు ప్రయోగమున—

ఉదా:— పఠితు 'మారభతే' = చదువనారంభించు
చున్నాడు

9) కాలవాచక శబ్ద ప్రయోగమున—

ఉదా:— గన్తుం 'సమయః' = పోవుటకు సమయము

10) పర్యాప్తము = చాలిన, సమర్థము = యోగ్యము
అను నర్థముల నిచ్చు శబ్దముల ప్రయోగమున—

ఉదా:— ఆహర్తుం కః 'పర్యాప్తః' = తెచ్చుట కెవడు
చాలినవాడు?
త్యక్తుం కః 'సమర్థః' = విడిచి పెట్టుటకు
సమర్థుడెవడు?
నేతుం కః 'యోగ్యః' = తీసుకొనిపోవుట
కెవడు యోగ్యుడు?

## IV తవ్య, అనీయర్, ణ్యత్, యత్ ప్రత్యయములు

A. అర్హము (తగినది), శక్యము అను నర్థముల యందును విధిని బోధించుటకును 'తవ్య', 'అనీయర్', 'ణ్యత్', 'యత్' అను నీ ప్రత్యయములలో నొకదానిని ధాతువునకు చేర్చెదరు.

ఉదా:—

| | | |
|---|---|---|
| పఠితవ్యమ్ | | చదువబడదగినది |
| పఠనీయమ్ | = | లేక |
| పాఠ్యమ్ | | చదువబడవలెను |

B. ఈ ప్రత్యయములు— 1. భావార్థమునను 2. కర్మార్థమునను 3. ప్రేరణకర్మార్థమునను వచ్చును.

1. ఈ ప్రత్యయములు అకర్మక ధాతువులమీద భావార్థమున వచ్చును. ఇట్టి రూపములు నపుంసకలింగమున ప్రథమైకవచనమున నే యుండును. వీని కర్త తృతీయావిభక్తియందుండును.

ఉదా:—

హసితవ్యమ్ = నవ్వబడవలెను (నవ్వవలెను)

స్థాతవ్యమ్ = ఉండబడవలెను (ఉండవలెను)

2. సకర్మక ధాతువులమీద ఈ ప్రత్యయములు కర్మార్థమున వచ్చును. ఇట్టి రూపములు మూడు లింగ

ములయందును అన్ని వచనములయందును ఉండును. కర్మవాచక పదమునుబట్టి వీని లింగవచనములు మారును. వీని కర్త్రువాచకపదము తృతీయావిభక్తియందుండును.

ఉదా:—

గ్రామః 'దర్శనీయః' - గ్రామము చూడదగినది
లతా 'దర్శనీయా' = తీగె చూడదగినది
నగరం 'దర్శనీయమ్' = నగరము చూడదగినది

పై వాక్యములందు కర్మవాచకములగు 'గ్రామః', 'లతా', 'నగరమ్' అను శబ్దముల లింగములనుబట్టి 'అనీయర్' ప్రత్యయాంతమగు 'దర్శనీయ' శబ్దము 'దర్శనీయః' 'దర్శనీయా' 'దర్శనీయమ్' అని మూడు లింగముల యందును ప్రయోగింపబడినది.

ఈ క్రింది వాక్యములను గమనింపుడు.

| | |
|---|---|
| రామేణ = రామునిచే<br>త్వయా = నీచే<br>మయా(వా) = నాచే(గాని) | పుస్తకం 'పఠితవ్యమ్' = పుస్తకము చదువబడవలెను.<br>పుస్తకే 'పఠితవ్యే' = రెండు పుస్తకములు చదువబడవలెను.<br>పుస్తకాని 'పఠితవ్యాని' = పుస్తకములు చదువబడవలెను. |

పై వాక్యములయందు 'పుస్తకం' 'పుస్తకే' 'పుస్తకాని' అను కర్మవాచకముల వచనములనుబట్టి 'పఠితవ్యం'

'పఠితవ్యే' 'పఠితవ్యాని' అను తవ్యప్రత్యయాంతములు వచనములు మారినవి.

3. ప్రేరణార్థకమును కర్మార్థమునందువలెనే పై నియమములను పాటించునది.

ఉదా:—

గ్రంథః పాఠయితవ్యః = గ్రంథము చదివింపబడదగినది

పుస్తకమ్ పాఠయితవ్యమ్ = పుస్తకము చదివింపబడదగినది

గ్రంథాః పాఠయితవ్యాః = గ్రంథములు చదివింపబడదగినవి

పుస్తకాని పాఠయితవ్యాని = పుస్తకములు చదివింపబడదగినవి

C. తవ్యాది ప్రత్యయాంతములు విశేషణములుగను వాడబడును.

ఉదా:—

పఠితవ్యే పుస్తకే = చదువబడదగిన పుస్తకమునందు

పఠితవ్యేన పుస్తకేన = చదువబడదగిన పుస్తకముచే

D. తవ్యాది ప్రత్యయాంతశబ్దములు పుంలింగమున 'రామ' శబ్దమువలెను, స్త్రీలింగమున 'రమా' శబ్దమువలెను నపుంసకలింగమున 'జ్ఞాన' శబ్దమువలెను ఉండును.

ఉదా:—

| పుం. | స్త్రీ. | నపుం. |
|---|---|---|
| కర్తవ్యః | కర్తవ్యా | కర్తవ్యమ్ |
| కరణీయః | కరణీయా | కరణీయమ్ |
| కార్యః | కార్యా | కార్యమ్ |

N. B. మొదటి దశయందు తవ్యప్రత్యయాంత రూపము లను మాత్రమే వాడుచుండుట మంచిది.

### E. వ్యతిరేకార్థక తవ్యాది ప్రత్యయాంతములు

1) తవ్యాది ప్రత్యయాంతమును 'వ్యతిరేకార్థ విధ్యర్థక' క్రియగ వాడునపుడు ముందు 'న' కారమును చేర్చవలెను.

ఉదా:—

నపఠితవ్యమ్ = చదువబడరాదు

నపాఠయితవ్యమ్ = చదివింపబడరాదు

ఇట్లే నపఠనీయమ్ – నపాఠనీయమ్ – నపాఠ్యమ్.

(2) విశేషణముగ వాడునపుడు హలాది రూపమునకు ముందు 'అ' కారమును, అజాదిరూపమునకు ముందు 'అన్' అనియును చేర్చవలెను.

ఉదా:—

హలాదిరూపము—

అపఠితవ్యమ్ = చదువబడదగని

అపాఠయితవ్యమ్ = చదివింపబడదగని

అజాదిరూపము—

అనీక్షితవ్యమ్ = చూడబడదగని

## A. తవ్యప్రత్యయము

1. కర్త్రర్థక తృచ్ప్రత్యయాంత రూపమునందు చివరి 'తా'ను తొలగించి 'తవ్య' అని చేర్చిన కర్మార్థక తవ్యప్రత్యయాంతరూప మేర్పడును.

ఉదా:—

| తృజన్తము | తవ్యప్రత్యయాన్తము |
|---|---|
| పఠితా | పఠతవ్యమ్ |
| వక్తా | వక్తవ్యమ్ |
| రోఢా | రోఢవ్యమ్ |
| రోద్ధా | రోద్ధవ్యమ్ |

IV. B. A. B. వర్గములలోని ధాతువుల తృజంతరూపములను తవ్యప్రత్యయాంతములనుగ మార్చుము.

కర్త్రర్థక తృజంతరూపములను ధాతురూప పట్టికలో చూడుము.

2. ప్రేరణార్థక తృజంత రూపముయొక్క చివరి 'తా'ను తొలగించి 'తవ్య' అని చేర్చిన ప్రేరణకర్మార్థక తవ్యప్రత్యయాంతరూప మేర్పడును.

| ప్రే. క. తృజన్తము | ప్రే. క. తవ్యప్రత్యయాన్తము |
|---|---|
| గమయితా | గమయితవ్యమ్ |
| వాదయితా | వాదయితవ్యమ్ |

ఇట్లే చురాదిధాతువుల ప్రేరణకర్మార్థక తవ్యప్రత్యయాంతరూపముల నూహించునది.

N. B. ఇట్లే మరికొన్ని ప్రేరణార్థక తృజంతములను ప్రేరణ కర్మార్థక తవ్యప్రత్యయాంతములనుగ మార్చుము.

## B. అనీయర్ ప్రత్యయము

1. ధాతువుల మూలరూపమునకు 'అనీయర్' ప్రత్యయమును చేర్చిన కర్మార్థక అనీయర్ ప్రత్యయాంత రూపము లేర్పడును. ఇందు 'అనీయ' అని మాత్రమే మిగులును. ఈ ప్రత్యయమును చేర్చునపుడు ధాతువుల మూలరూపము లీ క్రిందివిధముగ మార్తును. చూడుడు.

అజంత ధాతువులు

ఇ. చి. (చయ్) చయనీయమ్

జి. (జయ్) జయనీయమ్

ఈ. నీ. (నయ్) నయనీయమ్

క్రీ. (క్రయ్) క్రయణీయమ్

ఉ. హు. (హవ్) హవనీయమ్

శ్రు. (శ్రవ్) శ్రవణీయమ్

ఊ. భూ. (భవ్) భవనీయమ్

పూ. (పవ్) పవనీయమ్

ఋ. హృ. (హర్) హరణీయమ్

కృ. (కర్) కరణీయమ్

ౠ. తౄ. (తర్) తరణీయమ్

జౄ. (జర్) జరణీయమ్

ఐ. గై. (గా) గానీయమ్

ధ్యై. (ధ్యా) ధ్యానీయమ్

N. B, ఆకారాంతములగు దా, పా, స్నా మొదలగు ధాతువులు ఎట్టి మార్పును చెందవు.

ఉదా:— దానీయమ్, పానీయమ్ మొ॥

హలంత ధాతువులు

ఇ—ఏ. లిఖ్ (లేఖ్) లేఖనీయమ్

ఛిద్ (ఛేద్) ఛేదనీయమ్

ఉ—ఓ. పుష్ (పోష్) పోషణీయమ్

శుధ్ (శోధ్) శోధనీయమ్

ఋ-అర్. వృధ్ (వర్ధ్) వర్ధనీయమ్
దృశ్ (దర్శ్) దర్శనీయమ్

N. B. హలంత ధాతువుల ఈ క్రింది యచ్చులు ఎట్టి మార్పును చెందవు.

ఉదా:—

అ. గమ్ — గమనీయమ్
గ్రహ్ — గ్రహణీయమ్
ఆ. శాస్ — శాసనీయమ్
వాంఛ్ — వాంఛనీయమ్
ఈ. జీవ్ — జీవనీయమ్
క్రీడ్ — క్రీడనీయమ్
ఊ. గూహ్ — గూహనీయమ్
మూర్ఛ్ — మూర్ఛనీయమ్
ఏ. సేవ్ — సేవనీయమ్
ఏధ్ — ఏధనీయమ్

2. ప్రేరణార్థమున 'లట్' ప్రథమపురుషైకవచన రూపమునందలి చివరి 'యతి' అను నక్షరములను తొలగించి వాని స్థానమున 'నీయ' అను నక్షరములను చేర్చిన ప్రేరణ కర్మార్థమున అనీయర్ ప్రత్యయాంతరూపము లేర్పడును.

ఉదా:—

| ప్రేరణార్థక లట్ ప్ర.పు.ఏ.వ. | ప్రేరణకర్మార్థక అనీయర్ ప్రత్యయాంతము |
|---|---|
| గాప'యతి' | గాపనీయమ్ |

ప్రాప'యతి' ప్రాప'ణీయమ్'
నివేద'యతి' నివేద'నీయమ్'

## C. ణ్యత్ ప్రత్యయము

1. ఋకారాంత ధాతువులమీదను హలంత ధాతువుల మీదను 'ణ్యత్' ప్రత్యయము వచ్చును. ఇందు యకారము మాత్రమే నిలిపించును. ణ్యత్ ప్రత్యయమును చేర్చునపుడు ఆ ధాతువుయొక్క మొదటియచ్చు లీ క్రింది విధముగ మార్పు జెందును. చూడుడు.

ఋ – ఆర్. కృ – కార్యమ్
ధృ – ధార్యమ్
ౠ – ఆర్. తౄ – తార్యమ్
అ – ఆ. పఠ్ – పాఠ్యమ్
త్యజ్ – త్యాజ్యమ్
ఇ – ఏ. భిద్ – భేద్యమ్
విద్ – వేద్యమ్
ఉ – ఓ. శుష్ – శోష్యమ్
భుజ్ – భోజ్యమ్

N. B. హలంత ధాతువులలోని ఆ, ఈ, ఊ, ఋ, ఏ లు ఎట్టి మార్పును చెందవు.

ఉదా:—

| | |
|---|---|
| ఆ. ఖాద్ – ఖాద్యమ్ | ఈ. క్రీడ్ – క్రీడ్యమ్ |
| శాస్ – శాస్యమ్ | జీవ్ – జీవ్యమ్ |
| ఊ. గూహ్ – గూహ్యమ్ | ఋ. దృశ్ – దృశ్యమ్ |
| మూర్ఛ్ – మూర్ఛ్యమ్ | సృప్ – సృప్యమ్ |

ఏ. సేవ్ – సేవ్యమ్

ఏధ్ – ఏధ్యమ్

2. ప్రేరణార్థమున—

| ప్రే. లట్. ప్ర.పు.ఏ.వ | ణ్యత్ ప్రత్యయాంతము |
|---|---|
| దర్శయతి | దర్శ్యమ్ |
| వర్ధయతి | వర్ధ్యమ్ |

చురాదిధాతువుల ణ్యత్ ప్రత్యయాంతరూపములను ఇట్లే యూహింపుడు.

## D. యత్ ప్రత్యయము

ఋకారేతరములగు అచ్చులు అంతమందుగల ధాతువులకును అప్, అబ్, అమ్ అను నక్షరములు చివర నుండు ధాతువులకును తక్, శస్, శత్, యత్, జన్, శక్, సహ్, ఆచర్, గద్, మద్, చర్, యమ్ ధాతువులకును యత్ ప్రత్యయము వచ్చును. యత్

ప్రత్యయమును చేర్చునపుడు అజంతధాతువులయొక్క మొదటి అచ్చులు కొన్ని క్రిందివిధముగ మార్పు చెందును.

ఆ – ఏ. పా – పేయమ్
దా – దేయమ్
ఇ – ఏ. చి – చేయమ్
జి – జేయమ్
ఈ – ఏ. క్రీ – క్రేయమ్
నీ – నేయమ్
ఉ } అవ్. శ్రు – శ్రవ్యమ్
ఊ } భూ – భవ్యమ్
ఐ – ఏ. ధ్యై – ధ్యేయమ్
గై – గేయమ్

N. B. హలంత ధాతువులు సాధారణముగ మార్పు చెందవు.

ఉదా:— గమ్ – గమ్యమ్
రమ్ – రమ్యమ్

కాని 'ణ్యత్' 'యత్' ప్రత్యయాంతములు తరచు రూపభేదములను అర్థభేదములను కలిగియుండును. కావున పాఠకులు ప్రథమదశయందు వీటిని విడిచి 'తవ్య' ప్రత్యయాంతములనే వాడుట మంచిది.

## V క్త్వా - ల్యప్ ప్రత్యయములు

ఒకపనిని చేసిన వెనుక రెండవపనిని చేసినట్లు చెప్పునపుడు అందు మొదటి పనిని దెలుపు అసమాపక క్రియాపదమునకు 'క్త్వా', లేక 'ల్యప్' ప్రత్యయము చేర్చబడును. 'క్త్వా' ప్రత్యయమున 'త్వా' అనియు 'ల్యప్' ప్రత్యయమున 'య' అనియును మాత్రమే మిగులును. క్త్వాంత ల్యబంతరూపములు అవ్యయములు. కర్త్రర్థక, కర్మార్థక క్త్వాంత ల్యబంతరూపము లొకేవిధముగ నుండును.

ఉదా:—

పఠిత్వా = చదివి, చదువబడి (క్త్వాంతము)

సంరక్ష్య = రక్షించి, రక్షింపబడి (ల్యబంతము)

### A. క్త్వా ప్రత్యయము

1. ఉపసర్గాదులతో చేరని శుద్ధ క్రియాపదముల మీద 'క్త్వా' ప్రత్యయము వచ్చును. కర్త్రర్థక క్త్వాంత రూపములను ధాతురూపపట్టికలో జూడుడు.

2. ప్రేరణార్థక లట్-ప్ర.పు.ఏ.వ రూపమునందలి చివరి 'యతి' అను నక్షరములను తొలగించి వానిస్థానమున 'యిత్వా' అను నక్షరములను చేర్చిన ప్రేరణార్థక క్త్వాంత రూప మేర్పడును. ప్రేరణార్థక ప్రేరణకర్మార్థక క్త్వాంత రూపము లొకే విధముగ నుండును.

ఉదా:—

| ప్రేర-లట్-ప్ర.పు.ఏ.వ | ప్రేర-క్త్వాంతము |
|---|---|
| పాఠ'యతి' | పాఠ'యిత్వా' = చదివించి, చదివింపబడి |
| కార'యతి' | కార'యిత్వా' = చేయించి, చేయింపబడి |

చురాదిధాతువుల క్త్వాంతరూపములను ఇట్లే యూహింపవలెను.

N. B. ఇట్లే మరికొన్ని ప్రేరణార్థక లట్-ప్ర.పు.ఏ.వ రూపములను క్త్వాంతములనుగ మార్చుము.

## B. ల్యబంతము

1. ఉపసర్గాదులతో కూడిన క్రియాపదములమీద 'ల్యప్' ప్రత్యయము వచ్చును. కర్త్రర్థక ల్యబంతరూపములను ధాతురూపపట్టికలో జూడుడు.

2. ప్రేరణార్థక లట్-ప్ర.పు.ఏ.వ రూపమునందలి చివరి 'అయతి' అను నక్షరములను తొలగించి వానిస్థాన మున 'య' అను నక్షరమును చేర్చిన ప్రేరణార్థక ల్యబంత రూప మేర్పడును. ప్రేరణార్థక ప్రేరణకర్మార్థక ల్యబంత రూపము లొకేవిధముగ నుండును.

ఉదా:—

ప్రేర-లట్-ప్ర.పు.ఏ.వ ప్రేర-ల్యబంతము

ఆనాయ్ + అయతి–ఆనాయయతి ఆనాయ్య

= తెప్పించి, తెప్పింపబడి

ప్రజ్వాల్ + అయతి–ప్రజ్వాలయతి ప్రజ్వాల్య

– మండించి, మండింపబడి

N. B. ప్రేరణార్థక లట్-ప్ర.పు.ఏ.వ రూపమున 'అయతి'కి ముందుండు రెండు వర్ణములు లఘువులైనచో 'అయతి' యొక్క స్థానమున 'అయ్య' అని వచ్చును.

ఉదా.—

ప్రేర-లట్-ప్ర.పు.ఏ.వ ప్రేర-ల్యబంతము

విగణ్ + అయతి - విగణయతి విగణయ్య

ప్రణమ్ + అయతి - ప్రణమయతి ప్రణమయ్య

కాని ఆప్ ధాతువునకు మాత్రము 'ప్రాపయ్య' 'ప్రాప్య' = (పొందించి) అని రెండు రూపము లుండును.

## C. వ్యతిరేకార్థక క్త్వాంత, ల్యబంతములు

### క్త్వాంతము

అపఠిత్వా = చదువక, చదువబడక

అపాఠయిత్వా = చదివింపక, చదివింపబడక

ల్యబంతము

అసంరక్ష్య = రక్షింపక, రక్షింపబడక

అవిగణయ్య = లెక్కించక, లెక్కింపబడక

N. B. అజాది రూపములకు ముందు 'అన్' చేర్చవలెను.

అనీక్షిత్వా — చూడక, చూడబడక

అనుల్లంఘ్య = ఉల్లంఘింపక, ఉల్లంఘింపబడక

## VI. క్త ప్రత్యయము

A. భూతార్థమున ధాతువునకు 'క్త' ప్రత్యయము చేర్చబడును. చూడుడు.

1. కర్త్రర్థమున—

(a) గత్యర్థక (పోవు, నడచు అను నర్థమునిచ్చు) ధాతువులమీదను, (b) అకర్మక ధాతువులమీదను, (c) సకర్మకములగు 1) శ్లిష, 2) శీఙ్, 3) స్థా, 4) ఆస, 5) వస, 6) జన, 7) రుహ, 8) జౄ ధాతువులమీదను కర్త్రర్థమున నీ ప్రత్యయము వచ్చును. ఇది 'భూతకాల క్రియ'గను 'విశేషణము'గను వాడబడును.

ఉదా:—

గంగాం 'గతః' = గంగను గూర్చి పోయెను (పోయిన)

పుష్పం 'మ్లానమ్' = పుష్పము వాడిపోయినది (వాడిపోయిన)

లక్ష్మీం 'ఆశ్లిష్టః' = లక్ష్మిని ఆలింగనము చేసికొనెను (చేసికొనిన)

శేషం 'అధిశయితః' = శేషునిమీద శయనించెను (శయనించిన)

వైకుంఠం 'అధిష్ఠితః' = వైకుంఠము నధిష్ఠించెను (అధిష్ఠించిన)

హరిం 'ఉపాసితః' = హరిని ఉపాసించెను (ఉపాసించిన)

హరిదినం 'ఉపోషితః' = ఏకాదశినాడు ఉపవసించెను (ఉపవసించిన)

రామం 'అనుజాతః' = రాముని వెంట జన్మించెను (జన్మించిన)

గరుడం 'ఆరూఢః' = గరుడు నెక్కెను (ఎక్కిన)

విశ్వం 'అనుజీర్ణః' = విశ్వమును వ్యాపించెను (వ్యాపించిన)

N. B. పై క్తప్రత్యయాంతములు కర్మార్థమునను భావార్థమునను ప్రయోగింపబడును.

ఉదా:—

గతమ్ = వెళ్ళబడెను (కర్మార్థము)

గతమ్ = గమనము (భావార్థము)

2. భావార్థమున—

అన్ని ధాతువులమీదను భావార్థమున క్త ప్రత్య

యము వచ్చును. అట్టి శబ్దము నపుంసకలింగముననే యుండును.

ఉదా:—

రుదితమ్ = ఏడ్చుట, ఏడుపు

జ్వలితమ్ = మండుట, మంట

3. కర్మార్థమున—

అన్ని ధాతువులమీదను కర్మార్థమునను ఈ ప్రత్యయము వచ్చును. ఇది భూతకాల క్రియగను విశేషణముగను వాడబడును.

ఉదా:—

పఠితమ్ = చదువబడిన(ది)

కృతమ్ = చేయబడిన(ది)

N. B. కర్త్రర్థ, భావార్థ, కర్మార్థ 'క్త్వా'న్త రూపములొకే విధముగ నుండును. వీటిని ధాతురూపపట్టికలో చూడుడు.

4. ప్రేరణకర్మార్థమున—

ప్రేరణార్థక లట్-ప్ర.పు.ఏ.వ. రూపమునందలి చివరి 'అయతి' అను నక్షరములను తొలగించి 'ఇతమ్' అని చేర్చిన ప్రేరణకర్మార్థక 'క్త' ప్రత్యయాంతరూప మేర్పడును. ఇది భూతకాల క్రియగను విశేషణముగను వాడబడును.

## క్త ప్రత్యయము

ఉదా:—

ప్రేర-లట్-ప్ర.పు.ఏ.వ — ప్రేర-కర్మ-క్తాంత

పాఠ్ + అయతి - పాఠయతి — పాఠితమ్ = చదివింపబడిన

గమ్ + అయతి - గమయతి — గమితమ్ = పొందింపబడిన

N.B. ఇట్లే మరికొన్ని ప్రేరణార్థక లట్-ప్ర.పు. రూపములను క్తాంతములనుగ మార్చుము.

B. క్తాంతము - లింగము—

క్తాన్త శబ్దములు పుంలింగమున 'రామ' శబ్దము వలెను స్త్రీలింగమున 'రమా' శబ్దమువలెను నపుంసకలింగమున 'జ్ఞాన' శబ్దమువలె నుండును.

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| గతః | గతా | గతమ్ |
| రూఢః | రూఢా | రూఢమ్ |
| గమితః | గమితా | గమితమ్ |

N.B. ఇట్లే మరికొన్ని క్తాన్త శబ్దములను మూడు లింగములలోను వ్రాయుము.

C. వ్యతిరేకార్థక క్త ప్రత్యయాంతములు—

1) క్త ప్రత్యయాంతమును భూతకాలిక వంటి...

కార్థక క్రియగా వాడునపుడు ముందు 'న'కారమును చేర్చవలెను.

ఉదా:—

నపఠితమ్ = చదువబడలేదు

నపాఠితమ్ = చదివింపబడలేదు

2) విశేషణముగ వాడునపుడు హలాది రూపమునకు ముందు 'అ'కారమును, అజాదిరూపమునకు ముందు 'అన్' అనియును చేర్చవలెను.

ఉదా:—

హలాదిరూపము—

అపఠితమ్ = చదువబడని

అపాఠితమ్ = చదివింపబడని

అజాదిరూపము—

అనీక్షితమ్ = చూడబడని.

## VII క్తవత్ ప్రత్యయము

A. కర్త్రర్థమునను ప్రేరణార్థమునను ధాతువునకు 'క్తవత్' ప్రత్యయమును చేర్చెదరు. ఇది భూతకాల క్రియగను విశేషణముగను వాడబడును.

ఉదా:—

పఠితవాన్ = చదివెను, చదివినవాడు (కర్త్రర్థమున)

పాఠితవాన్ = చదివించెను, చదివించినవాడు (ప్రేరణార్థమున)

B. 'క్త' ప్రత్యయాంతము చివర 'వాన్' అని చేర్చిన 'క్తవత్' ప్రత్యయాంతరూప మేర్పడును.

ఉదా:—

| | క్త ప్రత్యయాంతము | క్తవత్ ప్రత్యయాంతము |
|---|---|---|
| కర్త్రర్థమున— | | |
| | గతః | గతవాన్ |
| | గ్లానః | గ్లానవాన్ |
| ప్రేరణార్థమున— | | |
| | పాఠితః | పాఠితవాన్ |
| | గమితః | గమితవాన్ |

N. B. ఇట్లే మరికొన్ని 'క్త' ప్రత్యయాంతములను 'క్తవత్' ప్రత్యయాంతములనుగ మార్చుము.

C. క్తవత్ ప్రత్యయాంతము — లింగము—

క్తవత్ ప్రత్యయాంత శబ్దములు పుంలింగమున 'ధీమ' చ్ఛబ్దమువలెను, స్త్రీలింగమున 'గౌరీ' శబ్దమువలెను, నపుంసకలింగమున 'జగత్' శబ్దమువలెను ఉండును.

ఉదా:—

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| గతవాన్ | గతవతీ | గతవత్ |
| కృతవాన్ | కృతవతీ | కృతవత్ |

N. B. ఇట్లే మరికొన్ని 'క్తవత్' ప్రత్యయాంత శబ్దములను మూడు లింగములలోను వ్రాయుడు.

D. వ్యతిరేకార్థక క్తవత్ ప్రత్యయాంతము—

1) క్తవత్ ప్రత్యయాంతమును భూతకాలిక వ్యతిరేకార్థకక్రియగా వాడునపుడు ముందు 'న'కారమును చేర్చవలెను.

ఉదా:—

నపఠితవాన్ = చదువలేదు

నపాఠితవాన్ = చదివింపలేదు

2) విశేషణముగ వాడునపుడు హలాది రూపమునకు ముందు 'అ'కారమును, అజాదిరూపమునకు ముందు 'అన్' అనియును చేర్చవలెను.

ఉదా:—

హలాదిరూపము—

అపఠితవాన్ = చదువని (వాడు)

అపాఠితవాన్ = చదివింపని (వాడు)

అజాదిరూపము—

అనీక్షితవాన్ = చూడని (వాడు)

## VIII శతృ – శానచ్ ప్రత్యయములు

1) 'శతృ', 'శానచ్' ప్రత్యయాంత రూపములు

వర్తమానార్థక, భవిష్యదర్థక అసమాపక క్రియలుగను, విశేషణములుగను వాడబడును.

ఉదా:—

1. శతృ ప్రత్యయము

కర్త్రర్థమున—

పఠన్ = చదువుచు, చదువుచున్న

పఠిష్యన్ = చదువబోవుచు(న్న)

ప్రేరణార్థమున—

పాఠయన్ = చదివించుచు(న్న)

పాఠయిష్యన్ = చదివింపబోవుచు(న్న)

2. శానచ్ ప్రత్యయము

కర్త్రర్థమున—

పచమానః = వండుచు(న్న)

పక్ష్యమాణః = వండబోవుచు(న్న)

కర్మార్థమున—

పఠ్యమానః = చదువబడుచు(న్న)

పఠిష్యమాణః = చదువబడబోవుచు(న్న)

ప్రేరణకర్మార్థమున—

పాఠ్యమానః = చదివింపబడుచు(న్న)

పాఠయిష్యమాణః = చదివింపబడబోవుచు(న్న)

2. వ్యతిరేకార్థక శతృ-శానచ్ ప్రత్యయాంతములు—

శతృ-శానచ్ ప్రత్యయాంతములను వ్యతిరేకార్థమున వాడునపుడు హలాదిరూపములకు ముందు 'అ'కారమును, అజాదిరూపములకు ముందు 'అన్' అనియును చేర్చవలెను.

ఉదా:—

హలాదిరూపము—

అపఠన్ = చదువక (యున్న)

అపాఠయన్ = చదివింపక (యున్న)

అపచమానః = వండక (యున్న) మొ॥

అజాదిరూపము—

అనుత్సృజన్ - అనీక్షమాణః మొ॥

## A. శతృ ప్రత్యయము

1. ధాతువుల పరస్మైపద రూపములమీద 'శతృ' ప్రత్యయము వచ్చును.

A. వర్గములోని పరస్మైపదధాతువుల 'లట్' - 'లృట్' ల ప్ర.పు.ఏ.వ రూపములయొక్క చివరి 'తి' అను నక్షరమును తొలగించి దాని స్థానమున నకారపొల్లును (న్) చేర్చిన కర్త్రర్థమునను ప్రేరణార్థమునను 'వర్తమానార్థక' 'భవిష్యదర్థక' శతృప్రత్యయాంతరూపము లేర్పడును.

CamScanner

| లట్, లృట్-ప్ర.పు.ఏ.వ | శత్రన్తము |
| --- | --- |
| కర్త్రర్థమున— | |
| భవతి | భవన్ |
| పఠతి | పఠన్ |
| భవిష్యతి | భవిష్యన్ |
| పఠిష్యతి | పఠిష్యన్ |
| ప్రేరణార్థమున— | |
| పాఠయతి | పాఠయన్ |
| గమయతి | గమయన్ |
| పాఠయిష్యతి | పాఠయిష్యన్ |
| గమయిష్యతి | గమయిష్యన్ |

N. B. చురాది ధాతువుల శత్రన్తముల నిట్లే యూహించునది.

2. B. వర్గములోని పరస్మైపద ధాతువుల (జుహోత్యాదులను విడిచి) 'లట్' ప్రథమపురుష 'బహువచన' రూపము చివరి 'న్తి' (ంతి) అను నక్షరములను తొలగించి నకారపొల్లును (న్) చేర్చిన 'కర్త్రర్థమున' నర్తమానార్థక శతృప్రత్యయాంతరూప మేర్పడును.

ఉదా:—

| | | లట్-ప్ర.పు.బ.వ | శత్రన్తము |
| --- | --- | --- | --- |
| 1. | అదాది | అదన్తి | అదన్ |

| | | | |
|---|---|---|---|
| 2. | స్వాది | సున్వన్తి | సున్వన్ |
| 3. | రుధాది | రుంధన్తి | రుంధన్ |
| 4. | తనాది | తన్వన్తి | తన్వన్ |
| 5. | క్ర్యాది | క్రీణన్తి | క్రీణన్ |

N. B. ప్రేరణార్థమున వీని వర్తమానార్థక, భవిష్యదర్థక శత్రంతరూపములను A వర్గములో వలె ఊహించునది.

3. B వర్గములోని జుహోత్యాది పరస్మైపద ధాతువుల లట్-ప్రథమపురుష బహువచన రూపముచివరి 'ఇ'కారమును తొలగించిన కర్త్రర్థమున వాని వర్తమానార్థక శతృప్రత్యయాంత రూపము లేర్పడును.

ఉదా:—

| లట్-ప్ర.పు.బ.వ | శత్రన్తము |
|---|---|
| జుహ్వతి | జుహ్వత్ |
| బిభ్యతి | బిభ్యత్ |

4. B వర్గములోని పరస్మైపదధాతువుల 'ల్ృట్' ప్ర.పు.ఏ.వ రూపము చివరి 'తి'ని తొలగించి నకారపొల్లును (న్) చేర్చిన వాని భవిష్యదర్థక శత్రంతరూపము లేర్పడును.

ఉదా:—

| | | ల్ృట్-ప్ర.పు.ఏ.వ | శత్రన్తము |
|---|---|---|---|
| 1. | అదాది | మాస్యతి | మాస్యన్ |

| | | | |
|---|---|---|---|
| 2. | జుహోత్యాది | హోష్యతి | హోష్యన్ |
| 3. | స్వాది | ఆప్స్యతి | ఆప్స్యన్ |
| 4. | రుధాది | భోక్ష్యతి | భోక్ష్యన్ |
| 5. | తనాది | తనిష్యతి | తనిష్యన్ |
| 6. | క్ర్యాది | జ్ఞాస్యతి | జ్ఞాస్యన్ |

N. B. ఇట్లే ప్రేరణార్థమునను వీని భవిష్యదర్థక శత్రంత రూపముల నూహించునది.

4. శత్రన్తము – లింగము

శతృప్రత్యయాంతములు పుంలింగమున 'పచ' చ్ఛబ్దము స్త్రీలింగమున 'గౌరీ' శబ్దమును పోలియుండును. నపుంసకలింగమున ఈ క్రిందివిధముగ నుండును.

1. స్వాదులు, తనాదులు, రుధాదులు, అదాదులలో 'ఆ'కారాంతములుగాని ధాతువులు, వీని శత్రంతరూపములు 'జగత్' శబ్దమును పోలియుండును.

2. జుహోత్యాదులు, యఙ్లుగన్తములు, అభ్యస్థధాతువులు, వీని శత్రన్త రూపములు 'దదత్' శబ్దమును పోలియుండును.

3. తుదాదులు, అదాదులలో ఆకారాన్తధాతువులు వీని శత్రన్తరూపములు 'తుదత్' శబ్దమును పోలియుండును.

4. భ్వాది, దివాది, చురాది ధాతువులు సన్నంత ములు నామధాతువులు వీని శత్రన్తములు 'పచత్' శబ్ద మును పోలియుండును.

N. B. పై శబ్దములు సుబంతభాగమున వివరింపబడగలవు.

| | పుం. | స్త్రీ. | న. |
|---|---|---|---|
| 1. | పఠన్ | పఠన్తీ | పఠత్ |
| | పాఠయన్ | పాఠయన్తీ | పాఠయత్ |
| 2. | జుహ్వత్ | జుహ్వతీ | జుహ్వత్ |
| 3. | తుదన్ | తుదన్తీ<br>తుదతీ | తుదత్ |

N. B. తుదాదుల వర్తమానార్థక శత్రన్తరూపములు స్త్రీ లింగమున రెండురూపముల నందును.

| | | | |
|---|---|---|---|
| 3. | పఠిష్యన్ | పఠిష్యన్తీ<br>పఠిష్యతీ | పఠిష్యత్ |
| | పాఠయిష్యన్ | పాఠయిష్యన్తీ<br>పాఠయిష్యతీ | పాఠయిష్యత్ |

N. B. భవిష్యదర్థక శత్రన్తరూపములు స్త్రీలింగమున రెండురూపముల నందును.

## B. శానచ్ ప్రత్యయము

1. ధాతువుల యాత్మనేపద రూపముల మీఁద 'శానచ్' ప్రత్యయము వచ్చును.

A వర్గములోని ఆత్మనేపద ధాతువుల లట్, లృట్, ల ప్ర.పు.ఏ.వ రూపముచివరి 'తే' అను వర్ణమును తొలగించి దాని స్థానమున 'మాన' అను వర్ణములను చేర్చిన కర్త్రర్థమున, కర్మార్థమున, ప్రేరణకర్మార్థమునను వర్తమానార్థక, భవిష్యదర్థక శానచ్ ప్రత్యయాంతరూపము లేర్పడును.

| లట్ లేక లృట్-ప్ర.పు.ఏ.వ | శానజన్తము |
|---|---|
| 1. కర్త్రర్థమున— | |
| పచతే | పచమానః |
| పక్ష్యతే | పక్ష్యమాణః |
| 2. కర్మార్థమున— | |
| పచ్యతే | పచ్యమానః |
| 3. ప్రేరణకర్మార్థమున— | |
| పాచ్యతే | పాచ్యమానః |
| పాచయిష్యతే | పాచయిష్యమాణః |

N. B. సాధారణముగ కర్త్రర్థక, కర్మార్థక 'లృట్' రూపములు ఆత్మనేపదమున ఒకేవిధముగ నుండును.

ధాతువు కర్త్రర్థమున పరస్మైపదమున నున్నను కర్మార్థమున ఆత్మనేపదముననే యుండును. కావున కర్మార్థమున 'భవిష్యదర్థక' శానచ్ ప్రత్యయాంత రూపములు ఆత్మనేపదమున కర్త్రర్థమునందువలె నుండును.

ఉదా:—

| | కర్తరి | కర్మణి | కర్మార్థకశానజన్తము |
|---|---|---|---|
| 1. | పఠిష్యతి | పఠిష్యతే | పఠిష్యమాణః |
| 2. | పక్ష్యతే | పక్ష్యతే | పక్ష్యమాణః |

2. B వర్గములోని యాత్మనేపద ధాతువుల లట్-ప్ర.పు.ద్వివచనరూపము చివరి 'తే'ను తొలగించి 'న'కారమును చేర్చిన కర్త్రర్థమున శానజన్తరూపము లేర్పడును.

| | | లట్-ప్ర.పు.ద్వి.వ | శానజన్తము |
|---|---|---|---|
| 1. | అదాది | చక్షాతే | చక్షాణః |
| 2. | జుహోత్యాది | దదాతే | దదానః |
| 3. | స్వాది | సున్వాతే | సున్వానః |
| 4. | రుధాది | రుంధాతే | రుంధానః |
| 5. | తనాది | తన్వాతే | తన్వానః |
| 6. | క్ర్యాది | క్రీణాతే | క్రీణానః |

3. B వర్గములోని యాత్మనేపద ధాతువుల 'లృట్' ప్ర.పు.ఏ.వ రూపము చివరి 'తే'ను తొలగించి 'మాన' అని చేర్చిన కర్త్రర్థ, కర్మార్థ, ప్రేరణకర్మార్థముల యందు భవిష్యదర్థక శానజంతరూప మేర్పడును.

ఉదా:—

| | | లృట్-ప్ర.పు.ఏ.వ | శానజంతము |
|---|---|---|---|
| 1. | అదాది | శయిష్యతే | శయిష్యమాణః |
| 2. | జుహోత్యాది | హోష్యతే | హోష్యమాణః |
| 3. | స్వాది | ఆప్స్యతే | ఆప్స్యమానః |
| 4. | రుధాది | భోక్ష్యతే | భోక్ష్యమాణః |
| 5. | తనాది | తనిష్యతే | తనిష్యమాణః |
| 6. | క్ర్యాది | వరిష్యతే | వరిష్యమాణః |

4. 'శానచ్' ప్రత్యయాంతము - లింగము—

'శానచ్' ప్రత్యయాంతరూపములు పుంలింగమున 'రామ'శబ్దమువలెను, స్త్రీలింగమున 'రమా' శబ్దమువలెను, నపుంసకలింగమున 'జ్ఞాన'శబ్దమువలెను ఉండును.

ఉదా:—

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| కుర్వాణః | కుర్వాణా | కుర్వాణమ్ |
| క్రియమాణః | క్రియమాణా | క్రియమాణమ్ |

| | | |
|---|---|---|
| కార్యమాణః | కార్యమాణా | కార్యమాణమ్ |
| కరిష్యమాణః | కరిష్యమాణా | కరిష్యమాణమ్ |
| కారయిష్యమాణః | కారయిష్యమాణా | కారయిష్యమాణమ్ |

## IX క్తిన్ ప్రత్యయము

ఇది భావార్థమున వచ్చును. భావమన ధాత్వర్థము.

భుక్తిః = భోజనము

నతిః = నమస్కారము

'క్త' ప్రత్యయాంతము చివరి 'అ'కారమును 'ఇ'కారముగ మార్చిన 'క్తిన్' ప్రత్యయాంతరూప మేర్పడును. క్తిన్నంతములు స్త్రీలింగములు.

| క్తాన్తము | క్తిన్నన్తము |
|---|---|
| కృతమ్ | కృతిః |
| నుతమ్ | నుతిః |

N. B. ఇట్లే ధాతురూపపట్టికలోని 'క్తాన్తము'లను క్తిన్నన్తములనుగ మార్చుము.

## X మరికొన్ని కృదంతములు

1. సన్నంత లట్-ప్ర.పు.ఏ.వ రూపముచివరి 'తే' 'తి' లను తొలగించి 'ఆ'కారమును చేర్చిన భావవాచక

సన్నంతరూప మేర్పడును. ఇవి స్త్రీలింగములు. 'రమా' శబ్దమును పోలియుండును.

| సన్-లట్-ప్ర.పు.ఏ.వ | సన్-భావవాచకము |
|---|---|
| జిజ్ఞాస'తే' | జిజ్ఞాసా = తెలిసికొనగోరిక |
| జిజీవిష'తి' | జిజీవిషా = బ్రతుకగోరిక |

2. సన్నంత లట్-ప్ర.పు.ఏ.వ రూపము చివరి 'తే' 'తి' లను తొలగించి 'ఉ'కారమును చేర్చిన కర్తృవాచక సన్నంతరూప మేర్పడును.

| సన్-లట్-ప్ర.పు.ఏ.వ | సన్-కర్తృవాచకము |
|---|---|
| జిజ్ఞాస'తే' | జిజ్ఞాసుః = తెలిసికొనగోరువాడు |
| జిజీవిష'తి' | జిజీవిషుః = బ్రతుకగోరువాడు |

ఈ శబ్దములు పుంలింగమున 'శంభు' శబ్దమును, స్త్రీలింగమున 'ధేను' శబ్దమును. నపుంసక లింగమున 'మృదు' శబ్దమును పోలియుండును.

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| జిజ్ఞాసుః | జిజ్ఞాసుః | జిజ్ఞాసు |
| జిజీవిషుః | జిజీవిషుః | జిజీవిషు |

N. B. ఇంకను అనేకములైన కృత్ప్రత్యయములు గలవు. కాని వాటినిగూర్చి మున్ముందు తెలిసికొనవచ్చును.

# సింహావలోకనము

A. ల్యుట్

పఠనమ్ = చదువుట

పాఠనమ్ = చదివించుట

అపఠనమ్ = చదువకుండుట

అపాఠనమ్ = చదివింపకుండుట

B. తృచ్

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| పఠితా = చదువువాడు | పఠిత్రీ = చదువునది | పఠితృ = చదువునది |
| పాఠయితా = చదివించువాడు | పాఠయిత్రీ = చదివించునది | పాఠయితృ = చదివించునది |
| అపాఠయితా = చదివింపనివాడు | అపాఠయిత్రీ = చదివింపనిది | అపాఠయితృ = చదివింపనిది |

C. I తవ్య.

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| పఠితవ్యః = చదువబడదగిన | పఠితవ్యా = చదువబడదగిన(ది) | పఠితవ్యమ్ = చదువబడదగిన(ది) |
| పాఠయితవ్యః = చదివింపబడదగిన | పాఠయితవ్యా = చదివింపబడదగిన(ది) | పాఠయితవ్యమ్ = చదివింపబడదగిన(ది) |
| అపఠితవ్యః = చదువబడదగని | అపఠితవ్యా = చదువబడధగని | అపఠితవ్యమ్ = చదువబడదగని |

| | | |
|---|---|---|
| అపారయితవ్యః | అపారయితవ్యా | అపారయితవ్యమ్ |
| = చదివింపబడదగని | = చదివింపబడదగని | = చదివింపబడదగని |
| నపఠితవ్యః | నపఠితవ్యా | నపఠితవ్యమ్ |
| = చదువబడరాదు | = చదువబడరాదు | = చదువబడరాదు |
| నపారయితవ్యః | నపారయితవ్యా | నపారయితవ్యమ్ |
| = చదివింపబడరాదు | = చదివింపబడరాదు | = చదివింపబడరాదు |
| II అనీయర్. పు. | స్త్రీ. | న. |
| పఠనీయః | పఠనీయా | పఠనీయమ్ |
| = చదువబడదగిన | = చదువబడదగిన(ది) | = చదువబడదగిన(ది) |
| పారనీయః | పారనీయా | పారనీయమ్ |
| = చదివింపబడదగిన(ది) | = చదివింపబడదగిన(ది) | = చదివింపబడదగిన(ది) |
| అపఠనీయః | అపఠనీయా | అపఠనీయమ్ |
| = చదువబడదగని | = చదువబడదగని | = చదువబడదగని |
| అపారనీయః | అపారనీయా | అపారనీయమ్ |
| = చదివింపబడదగని | = చదివింపబడదగని | = చదివింపబడదగని |
| నపఠనీయః | నపఠనీయా | నపఠనీయమ్ |
| = చదువబడరాదు | = చదువబడరాదు | = చదువబడరాదు |

| | | |
|---|---|---|
| నపాఠనీయః | నపాఠనీయా | నపాఠనీయమ్ |
| = చదివింపబడ రాదు | = చదివింపబడ రాదు | = చదివింపబడ రాదు |

III ణ్యదాది. పుం. స్త్రీ. న.

| | | |
|---|---|---|
| పాఠ్యః | పాఠ్యా | పాఠ్యమ్ |
| = చదువబడదగిన | = చదువబడ దగిన(ది) | = చదువబడ దగిన(ది) |
| అపాఠ్యః | అపాఠ్యా | అపాఠ్యమ్ |
| = చదువబడదగని | = చదువబడదగని | = చదువబడదగని |
| నపాఠ్యః | నపాఠ్యా | నపాఠ్యమ్ |
| = చదువబడరాదు | = చదువబడరాదు | = చదువబడరాదు |

D I క్త్వా.

పఠిత్వా = చదివి  అపఠిత్వా = చదువక

పాఠయిత్వా = చదివించి  అపాఠయిత్వా = చదివించక

II ల్యప్. సంపఠ్య = చదివి  అసంపఠ్య = చదువక

సంపాఠ్య = చదివించి  అసంపాఠ్య = చదివింపక

E క్త.

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| పఠితః | పఠితా | పఠితమ్ |
| = చదువబడిన(ది) | = చదువబడిన(ది) | = చదువబడినది |
| పాఠితః | పాఠితా | పాఠితమ్ |
| = చదివింపబడిన(ది) | = చదివింపబడిన(ది) | = చదివింపబడిన(ది) |

| | | |
|---|---|---|
| అపఠితః | అపఠితా | అపఠితమ్ |
| = చదువబడని | = చదువబడని | = చదువబడని |
| అపాఠితః | అపాఠితా | అపాఠితమ్ |
| = చదివింపబడని | = చదివింపబడని | = చదివింపబడని |
| నపఠితః | నపఠితా | నపఠితమ్ |
| = చదువబడ లేదు | = చదువబడ లేదు | = చదువబడ లేదు |
| నపాఠితః | నపాఠితా | నపాఠితమ్ |
| = చదివింపబడ లేదు | = చదివింపబడ లేదు | = చదివింపబడ లేదు |

| F. క్తవత్. పుం. | స్త్రీ | న |
|---|---|---|
| పఠితవాన్ | పఠితవతీ | పఠితవత్ |
| = చదివిన(వాడు) | = చదివిన(ది) | = చదివిన(ది) |
| పాఠితవాన్ | పాఠితవతీ | పాఠితవత్ |
| = చదివించిన(వాడు) | = చదివించిన(ది) | = చదివించిన(ది) |
| అపఠితవాన్ | అపఠితవతీ | అపఠితవత్ |
| = చదువని | = చదువని | = చదువని |
| అపాఠితవాన్ | అపాఠితవతీ | అపాఠితవత్ |
| = చదివింపని | = చదివింపని | = చదివింపని |
| నపఠితవాన్ | నపఠితవతీ | నపఠితవత్ |
| = చదువ లేదు | = చదువ లేదు | = చదువ లేదు |
| నపాఠితవాన్ | నపాఠితవతీ | నపాఠితవత్ |
| = చదివింప లేదు | = చదివింప లేదు | చదివింప లేదు |

| G. శతృ. పుం. | స్త్రీ | న |
|---|---|---|
| పఠన్ | పఠన్తీ | పఠత్ |
| = చదువుచు(న్న) | = చదువుచు(న్న) | = చదువుచు(న్న) |
| అపఠన్ | అపఠన్తీ | అపఠత్ |
| = చదువక(ని) | = చదువక(ని) | = చదువక(ని) |
| పఠిష్యన్ | పఠిష్యన్తీ<br>పఠిష్యతీ } | పఠిష్యత్ |
| = చదువబోవు<br>చు(న్న) | = చదువబోవు<br>చు(న్న) | = చదువబోవు<br>చు(న్న) |
| అపఠిష్యన్ | అపఠిష్యన్తీ<br>అపఠిష్యతీ } | అపఠిష్యత్ |
| = చదువబోక | = చదువబోక | = చదువబోక |
| పాఠయన్ | పాఠయన్తీ | పాఠయత్ |
| = చదివించు<br>చు(న్న) | = చదివించు<br>చు(న్న) | = చదివించు<br>చు(న్న) |
| అపాఠయన్ | అపాఠయన్తీ | అపాఠయత్ |
| = చదివింపక(ని) | = చదివింపక(ని) | = చదివింపక(ని) |
| పాఠయిష్యన్ | పాఠయిష్యన్తీ<br>పాఠయిష్యతీ } | పాఠయిష్యత్ |
| = చదివింపబోవు<br>చు(న్న) | = చడివింపబోవు<br>చు(న్న) | = చదివింపబోవు<br>చు(న్న) |

| | | |
|---|---|---|
| అపాఠయిష్యన్ | అపాఠయిష్యన్తీ / అపాఠయిష్యతీ | అపాఠయిష్యత్ |
| = చదివింప బోవక(ని) | = చదివింప బోవక(ని) | = చదివింప బోవక(ని) |

H. శానచ్. పుం.

| | | |
|---|---|---|
| పుం. | స్త్రీ | న |
| పఠ్యమానః | పఠ్యమానా | పఠ్యమానమ్ |
| = చదువబడు చు(న్న) | = చదువబడు చు(న్న) | = చదువబడు చు(న్న) |
| అపఠ్యమానః | అపఠ్యమానా | అపఠ్యమానమ్ |
| = చదువబడక(ని) | = చదువబడక(ని) | = చదువబడక(ని) |
| పఠిష్యమాణః | పఠిష్యమాణా | పఠిష్యమాణమ్ |
| = చదువబడబోవు చు(న్న) | = చదువబడబోవు చు(న్న) | = చదువబడబోవు చు(న్న) |
| అపఠిష్యమాణః | అపఠిష్యమాణా | అపఠిష్యమాణమ్ |
| = చదువబడ బోవక(ని) | = చదువబడ బోవక(ని) | = చదువబడ బోవక(ని) |
| పాఠ్యమానః | పాఠ్యమానా | పాఠ్యమానమ్ |
| = చదివింపబడు చు(న్న) | = చదివింపబడు చు(న్న) | = చదివింపబడు చు(న్న) |
| అపాఠ్యమానః | అపాఠ్యమానా | అపాఠ్యమానమ్ |
| = చదివింప బడక(ని) | = చదివింప బడక(ని) | = చదివింప బడక(ని) |

| | | |
|---|---|---|
| పాఠయిష్యమాణః = చదివింపబడబోవుచు(న్న) | పాఠయిష్యమాణా = చదివింపబడబోవుచు(న్న) | పాఠయిష్యమాణమ్ = చదివింపబడబోవుచు(న్న) |
| అపాఠయిష్యమాణః = చదివింపబడబోవక(ని) | అపాఠయిష్యమాణా = చదివింపబడబోవక(ని) | అపాఠయిష్యమాణమ్ = చదివింపబడబోవక(ని) |

క్తిన్. పఠితిః = చదువుట

పిపఠిషా = చదువగోరిక

ఉ. పిపఠిషుః = చదువగోరువాడు

N.B. పై విధముగ మరికొన్ని ఉపయుక్త ధాతువులకు, కృత్ప్రత్యయాన్త రూపములను, జాగరూకతతో వ్రాయుడు.

# ఆఱవ ప్రకరణము

## ముఖ్య క్రియా సంగ్రహము

### 1 భావవికార వర్గము

భవతి = అగు, ఉండు
విద్యతే = ఉండు
ఉద్భవతి = పుట్టు
జాయతే = పుట్టు
ప్రరోహతి = మొలచు
నిర్వర్తతే = పూర్తియగు
సంభవతి = సంభవించు
సిధ్యతి = సిద్ధించు
నిష్పద్యతే = ఏర్పడు
ఫలతి = పండు
వర్తతే = ఉండు
వసతి = నివసించు
తిష్ఠతి = ఉండు, నిలుచుకొను
*శ్వసితి = శ్వాసించు
జీవతి = జీవించు

పరిణమతి = పరిణమించు
వివర్తతే = మారు
సంపద్యతే = ఏర్పడు
కల్పతే = ,,
వర్ధతే = పెరుగు
స్ఫుటతి = బ్రద్దలగు
ఉన్మీలతి = (కండ్లు) తెరచు
పుష్యతి = పుష్టించు
విజృంభతే = విజృంభించు
వికసతి = వికసించు
నిమీలతి = (కండ్లు) మూసికొను
జీర్యతి = జీర్ణమగు
దళతి = చీలు
సీదతి = దుఃఖించు
కృశ్యతి = కృశించు

---

N. B. పై క్రియలలో చుక్కలు (*) గలవి B వర్గమునకు జెందినవి. మిగిలినవి A వర్గమునకు జెందినవి. ఇచట ప్రతి క్రియయొక్కయు లట్ ప్ర. పు. ఏ. వ రూపము తీయబడుచున్నవి. మిగిలిన ఆకారముల నూహించుకొనునది.

హ్రసతి = తగ్గిపోవు
అపక్షీయతే = క్షీణించు
వినశ్యతి = నశించు
విలీయతే = దాగు, కరగు
విపద్యతే = చచ్చు
మ్రియతే = చచ్చు
*ఆప్నోతి = పొందు
లభతే = పొందు
విరమతి = విరమించు
శామ్యతి = శమించు

## 2 అంతఃకరణ వృత్తివర్గము

*ఆశాస్తే = కోరు
ఈప్సతి = పొందగోరు
అభిలషతి = అభిలషించు
ఉత్సహతి = ఉత్సాహపడు
ప్రయతతే = ప్రయత్నించు
*ద్వేష్టి = ద్వేషించు
స్పర్ధతే = పోటీపడు
అసూయతి = అసూయపడు
ఆనందతి = ఆనందించు
తుష్యతి = సంతోషించు
లజ్జతే = సిగ్గుపడు
త్రస్యతి = భయపడు
సహతి = సహించు
మృష్యతి = మర్షించు
క్షామ్యతి = క్షమించు
అవధీరయతి = తిరస్కరించు
*అవజానాతి=అవమానపరచు
పరిభవతి = పరిభవించు
ప్రలోభయతి = ఆశజూపు
ప్రతారయతి = మోసగించు
వంచయతి = వంచించు
జిఘాంసతి = చంపజూచు(గోరు)
ద్రుహ్యతి = ద్రోహమొనర్చు
అపరాధ్యతి = అపరాధము గావించు
కుప్యతి = కోపపడు
క్రుధ్యతి = క్రోధమునొందు
అభినివిశతే = పట్టుదల వహించు
అనుకంపతే = దయఁదలచు
దయతే = దయదలచు
శోచతే = దుఃఖించు
అనుతపతి = పశ్చాత్తాపపడు

క్రందతి = ఏడ్చు, అరచు
*రోదితి = ఏడ్చు
విలపతి = విలపించు
అనురజ్యతి = అనురాగము వహించు
స్నిహ్యతి = స్నేహము వహించు
దృప్యతి = గర్వించు
*అహంకరోతి = అహంకరించు
శ్రామ్యతి = కష్టపడు
ఖిద్యతే = ఖేదమునందు

పరిమ్లాయతి = వాడిపోవు
దూయతే = పరితపించు
దుఃఖ్యతి = దుఃఖించు
సుఖ్యతి = సుఖించు
జుగుప్సతే = ఏవగించుకొను
జృంభతే = ఆవులించు
*శేతే = పండుకొను
*నిద్రాతి = నిద్రించు
*స్వపితి – నిద్రించు
పరివర్తతే = పొర్లు
ప్రబుధ్యతే = మేల్కొను
*జాగర్తి = మేల్కొను

## 3 బుద్ధి వర్గము

ఆవిర్భవతి = ఆవిర్భవించు
ప్రాదుర్భవతి = ప్రాదుర్భవించు
*జానాతి = ఎఱుగు
మన్యతే = తలచు
ప్రతిపద్యతే = పొందు
ప్రేక్షతే = చూచు
అవగచ్ఛతే = తెలిసికొను
భ్రామ్యతి = భ్రమించు
వివదతే = వాదించు

విప్రతిపద్యతే = విప్రతిపత్తినందు
విచికిత్సతి = సందేహించు
*సంశేతే = సందేహించు
వితర్కయతి = వితర్కించు
ఊహతే = ఊహించు
మీమాంసతే = చర్చించు
విమృశతి = విమర్శించు
ఆలోచయతి = ఆలోచించు
పరామృశతి=పరామర్శించు

ఉత్ప్రేక్షతే = ఉత్ప్రేక్షించు

పర్యాలోచతే = ఆలోచించు

విచారయతి = విచారించు

పృచ్ఛతి = అడుగు

సంప్రధారయతి=నిశ్చయించు

సమర్థయతి = సమర్థించు

శంకతే = శంకించు

*విశ్వసితి = విశ్వసించు, నమ్ము

నిర్ణయతి = నిర్ణయించు

అధ్యవస్యతి=నిర్ధారణ జేయు

నిర్ధారయతి = ,,

సంకల్పయతి = సంకల్పించు

ఉద్దిశతి = ఉద్దేశించు

సాక్షాత్కరోతి = సాక్షాత్తుగ జూచు

*అనుమాతి – అనుమానించు

*ఉపమాతి = పోల్చు

చింతయతి = ఆలోచించు

ధ్యాయతి = ధ్యానించు

భావయతి = భావించు

విస్మరతి = మరచు

విముహ్యతి= మోహము జెందు

మూర్ఛతి = మూర్ఛిల్లు

ప్రమాద్యతి = ప్రమాదపడు

విమనీభవతి = కలత జెందు

*సమాదధాతి = సమాధానమునిచ్చు

*ప్రతిశృణోతి = ఒప్పుకొను (మాటనిచ్చు)

*ప్రతిజానీతే = ప్రతిజ్ఞ జేయు

అభ్యుపగచ్ఛతి ఒప్పుకొను

*అంగీకరోతి = అంగీకరించు

అనుమన్యతే = అనుమతించు

పశ్యతి = చూచు

*శృణోతి = విను

ఆకర్ణయతి = విను

జిఘ్రతి = వాసనజూచు

స్పృశతి = తాకు

ఆమృశతి = తడుము

రసయతి = ఆస్వాదించు

## 4 ధ్వని క్రియా వర్గము

నదతి = ధ్వనించు, అరచు

గర్జతి = గర్జించు

గుంజతి = అవ్యక్త మధురముగ ధ్వనించు

కూజతి = కూయు
శింజతి = మ్రోగు (ఆభరణములు)
క్వణతి = శబ్దించు (వీణ)
భషతే = మొఱుగు
హేషతే = సకిలించు

బృంహతి = ఘీంకరించు
హిక్కతి = ఎక్కిలించు
*క్షౌతి = తుమ్ము
కాసతే = దగ్గు
గాయతి = పాడు

## 5 వాక్క్రియావర్గము

వదతి=చెప్పు
భాషతే=సంభాషించు
జల్పతి=వదరు
కథయతి=చెప్పు
కీర్తయతి=కీర్తించు
ఆలపతి=ఆలపించు
శంసతి=చెప్పు
పఠతి=చదువు
చర్చయతి=చర్చించు
అధ్యాపయతి=చదివించు
శిక్షయతి=శిక్షించు
అభ్యస్యతి=అభ్యసించు
గుణయతి=హెంచు (హెచ్చవేయు)
ఆమ్రేడయతి=రెండుమూడు సార్లు పలుకు

అపభాషతే=చెడ్డగ మాటాడు
స్ఖలతి=తొట్రుపాటుజెందు
అన్యథయతి=మార్చు
శపతి=శపించు
అభిశంసతి=అభిశంసించు
వాచయతి=చదివించు
గర్హతే=గర్హించు
నిందతే=నిందించు
తర్జయతి=బెదరించు
ప్రశంసతి=ప్రశంసించు
కత్థతే=డంబములుపలుకు
శ్లాఘతే=పొగడు
వర్ణయతి=వర్ణించు
కవయతి=కవిత వ్రాయు
గుంఘతి=కూర్చు
సంక్షిపతి=సంక్షేపించు

*విస్తృణోతి=విస్తరించు
వ్యాఖ్యాతి=వ్యాఖ్యాన మొనర్చు
స్పష్టయతి=స్పష్ట మొనర్చు
వ్యంజయతి=వ్యక్తీకరించు
*ఆవిష్కరోతి=ఆవిష్కరించు
*వివృణోతి=వివరించు
[illegible]యతి=చూపు
ఘోషయతి=ఘోషించు
ఆహ్వాయతి=పిలుచు
హ్వాయతే=(స్పర్థతో)పిలుచు
పృచ్ఛతి=అడుగు

ఉత్తరయతి=సమాధాన మిచ్చు
అపలపతి=కప్పిపుచ్చు
నిరస్యతి=నిరసించు
అపనయతి=తొలగించు
*అపాకరోతి= ,,
దూషయతి=దూషించు
సాంత్వయతి=ఓదార్చు
అనునయతి=అనునయించు
సూచయతి=సూచించు
ప్రతిపాదయతి=ప్రతిపాదించు
ఆక్షిపతి=ఆక్షేపించు

## 6 మనుష్యచేష్టావర్గము

ప్రారంభయతి=ప్రారంభింప జేయు
ఉపక్రమతే=ఉపక్రమించు
*కరోతి=చేయు
సృజతి=సృజించు
ఉత్పాదయతి=పుట్టించు
నిర్మాతి=నిర్మించు
రచయతి=రచించు
నిష్పాదయతి=తయారు జేయు
నిర్వర్తయతి=నిర్వర్తించు

సాధయతి=సాధించు
అనుతిష్ఠతి=అనుష్ఠించు
ఆచరతి=ఆచరించు
ఘటతే=ఘటిల్లు
చేష్టతే=కదలు
ప్రవర్తతే=ప్రవర్తించు
హదతే=మలమును విసర్జించు
మూత్రయతి=మూత్రించు
అభ్యంజతి=తలంటుకొను

ఉద్వర్తయతి=నలుగుపెట్టు
*వస్తే=కట్టుకొను
*పరిధత్తే= ,,
*పరిదధాతి= ,,
*చేలతి= ,,
అనులింపతి=పూసికొను
భూషయతి=అలంకరించు
(కొను)
మండయతి= ,, ,,
అలంకరోతి= ,, ,,
అవతంసతి=తలదాల్చు
ఆముంచతి=వ్రేలాడవేయు
భాసతే=ప్రకాశించు
రాజతి= ,,
ప్రకాశతే=ప్రకాశించు
జ్వలతి=మండు - వెలుగు
దీప్యతే=వెలుగు
నటతి=నటించు
నృత్యతి=నృత్యమొనర్చు
హసతి=నవ్వు
స్మయతే=మందహాసమొనర్చు
క్రీడతి=ఆడుకొను
ఖేలతి= ,,
విహరతి=విహరించు

విడంబయతి=పోలు
*అనుకరోతి=అనుకరించు
రింగతి=దోగాడు
స్ఖలతి=తొట్రుపాటుజెందు
పరిహసతి=పరిహసించు
తృప్యతి=దప్పిగొను
పిపాసతి=త్రాగగోరు
పిబతి=త్రాగు
ఆచామతి=ఆచమించు
చూషతి=జుఱ్ఱు
క్షుధ్యతి=ఆకలిగొను
జిఘత్సతి=తినగోరు
భక్షయతి=తిను
ఖాదతి=తిను
గచ్ఛతి=పోవు
చరతి=తిరుగు, మేయు
చర్వతి=నమలు
గ్రసతే=మ్రింగు
*లేఢి=నాకు
దశతి=కొఱుకు, కుట్టు,
కాటువేయు
వమతి=క్రక్కు
నిష్ఠీవ్యతి=ఉమ్ము
శేషయతి=మిగుల్చు

తృప్యతి=తృప్తిజెందు
విశ్రామ్యతి=విశ్రమించు
విశ్రమతే= ,,
*ఆస్తే=ఉండు
ఉపవిశతి=కూర్చొను
నిషీదతి= ,,
తిష్ఠతి=నిలుచుకొను - ఉండు
ఉత్తిష్ఠతి=లేచు
ఉత్థాపయతి=లేపు,
*గృహ్ణాతి=గ్రహించు
*స్వీకరోతి=స్వీకరించు
త్యజతి=విడుచు
విసృజతి=విసర్జించు
ముంచతి=విడుచు
మోచయతి=విడిపించు
వర్జయతి=వర్జించు
నిషేధతి=నిషేధించు
పరిహరతి=పరిహరించు

వరతి=వరించు
*వృణోతి=వరించు
వారయతి=వారించు
ఉద్వహతి=వివాహమాడు
పరిణయతి=వివాహమాడు
ఆలింగతి=కౌగిలించుకొను
పరిష్వజతే=కౌగిలించుకొను
క్రోడీకరోతి=క్రోడీకరించు
కామయతే=ప్రేమించు
చుంబతి=ముద్దిడుకొను
అనుభవతి=అనుభవించు
రుజతి=రోగియగు
*ప్రసూతే=ప్రసవించు
జనయతి=పుట్టించు
భిషజ్యతి=చికిత్సచేయు
చికిత్సతి=చికిత్సచేయు
ఉపరమతి=చచ్చు

## 7 బ్రహ్మచేష్టావర్గము

ప్రక్షాలయతి=కడుగు
శోధయతి=శోధించు
మార్జయతి=తుడుచు

మజ్జతి=స్నానముచేయు
మునుగు
*స్నాతి=స్నానముచేయు

శుధ్యతి=శుద్ధియగు
ఆచామతి=ఆచమించు
అభివాదయతే=అభివాదన మొనర్చు
నమతి=నమస్కరించు, వంగు
*నమస్కరోతి=నమస్కరించు
అర్చతి=పూజించు
భజతి=సేవించు
సభాజయతి=గౌరవించు
పూజయతి=పూజించు
ఆరాధయతి=ఆరాధించు
మానయతి=సన్మానించు
ఆద్రియతే=ఆదరించు
*సత్కరోతి=సత్కరించు
వరివస్యతి=సేవజేయు
శుశ్రూషతే=శుశ్రూషజేయు
పరిచరతి=పరిచర్యమొనర్చు
*ఉపాస్తే=ఉపాసించు
యజతి=యజ్ఞముజేయు
దదాతి=ఇచ్చు
యచ్ఛతి= ,,
దిశతి= ,,
వితరతి= [illegible]

అర్పయతి=అర్పించు
వికిరతి=వెదజల్లు
ప్రక్షిపతి=వేయు
ప్రతిక్షిపతి=వేయు
*జుహోతి=హోమముజేయు
పరివేషయతి=వడ్డించు
పూరయతి=పూరించు, నింపు
తోషయతి=సంతోషపెట్టు
దీక్షతే=దీక్షబూను
జపతి=జపించు
ఉపవసతి=ఉపవసించు
తపస్యతి=తపస్సుజేయు
వాపయతి=గొరిగించుకొను
ముండయతి= ,,
ఉపేక్షతే=ఉపేక్షించు
విరమతి=విరమించు
ఉపశామ్యతి=ఉపశమించు
ముముక్షతే=మోక్షమునందగోరు
పరివ్రజతి=సన్న్యసించు
బ్రహ్మీభవతి=బ్రహ్మీభావమును పొందు

## 8 క్షత్రియచేష్టావర్గము

*పాతి=రక్షించు
రక్షతి= ,,
పాలయతి=పాలించు
గోపాయతే=కాపాడు
త్రాయతే= ,,
శిక్షయతి=శిక్షించు
దండయతి=దండించు
ఆవర్జయతి=వశీకరించు
*గృహ్ణాతి=గ్రహించు
వశీభవతి=వశమగు
స్థాపయతి=స్థాపించు
ద్రఢయతి=దృఢపరచు
భరతి=భరించు
ధరతి=ధరించు
ధారయతి=ధరింపజేయు
పోషయతి=పోషించు
ఆజ్ఞాపయతి=ఆజ్ఞాపించు
ఆదిశతి=ఆదేశించు
నిర్దిశతి=నిర్దేశించు
ప్రస్థాపయతి=బయలు దేరదీయు
ప్రేషయతి=పంపు

సేవతే=సేవించు
సందిశతి=చెప్పిపంపు
ప్రేరయతి=ప్రేరేపించు
శ్రయతి=ఆశ్రయించు
అనుసరతి=అనుసరించు
*వృణీతే=వరించు
వహతి=వహించు, మోయు
నయతి=కొనిపోవు
ప్రాపయతి=పొందించు
మందాయతే=మందగించు
ప్రతీక్షతే=ఎదురుచూచు
ప్రతిపాలయతి= ,,
సంభ్రమతి=తొందరపడు
త్వరతే=త్వరపడు
మంత్రయతే=ఆలోచించు
సన్నహ్యతి=సంసిద్ధమగు
*అధ్యాస్తే=అధిష్ఠించు
*అధిశేతే=పైనపరుండు
అధితిష్ఠతి=అధిష్ఠించు
అధివసతి=వసించు, ఉండు
అధిరోహతి=ఎక్కు
స్పందతే=కదలు

చలతి=కదలు
వేల్లతి=చుట్టుకొను
క్షుభ్యతి=కలతజెందు
ప్రతిష్ఠతే=బయలుదేరు
గచ్ఛతి=పోవు
అటతి=తిరుగు
యాతి=పోవు
స్రవతి=కారు
సరతి=ప్రాకు
సర్పతి= ,,
లంఘతే=దాటు
ద్రవతి=పరుగెత్తు
ఆక్రామతి=ఆక్రమించు
ధావతి=పరుగెత్తు
డయతే=ఎగురు
ప్లవతే=తేలు, దూకు
ఖంజతి=కుంటు
వాతి=వీచు
ప్రవహతి=ప్రవహించు
భ్రమతి=తిరుగు
ఉద్గచ్ఛతి=పైకివచ్చు
ఉన్నమయతి=పైకెత్తు
*ఉదయతే=ఉదయించు

సంచరతి=సంచరించు
పతతి=పడు
భ్రశ్యతి=జారు
గళతి= ,,
స్రంసతే= ,,
చ్యవతే= ,,
అస్తమయతే=అస్తమించు
నశ్యతి=నశించు
పలాయతే=పారిపోవు
అతిక్రామతి=అతిక్రమించు
ఆసీదతి=సమీపించు
సన్నికర్షతి= ,,
*ప్రాప్నోతి=పొందు
*వ్యాప్నోతి=వ్యాపించు
*శక్నోతి=శక్తుడగు
క్షమతే=క్షమించు, సమర్థుడగు
*పర్యాప్నోతి=చాలియుండు
ప్రభవతి=సమర్థుడగు
పారయతి= ,,
వేష్టయతి=చుట్టు
ఆకర్షతి=లాగు, ఆకర్షించు
ధర్షయతి=బెదరించు

జయతి = జయించు
విజయతే = విజయమునందు
అభిభవతి = తిరస్కరించు
*స్పర్ధతి = ,,
*అతిశేతే = అతిశయించు
చిత్రీయతే = చిత్రమువలెనగు
విస్మాపయతి = ఆశ్చర్యపరచు
కంపయతి = వణికించు
దోలయతి = ఊచు
విలోడయతి = లోడబెట్టు
మథ్నాతి = చిలుకు
మంథతి = ,,
భాయయతి = భయపెట్టు
భీషయతే = ,,
కంపతే = వణకు
వేపతే = ,,
తాడయతే = కొట్టు
విధ్యతి = ,,
*హన్తి = చంపు
ప్రహరతి = ప్రహరించు
ఆస్ఫాలయతి = తట్టు
ఆఘట్టయతి = ఒరయు
యుధ్యతే = యుద్ధము చేయు

సంమర్దయతి = సంమర్దించు
కలహాయతే = కలహించు
పరాక్రమతే = పరాక్రమించు
ప్రగల్భతే = ప్రగల్భమాడు
వ్రణయతి = గాయపరచు
నిర్వాపయతి = చల్లార్చు, తొలగించు
మారయతి = చంపు
వ్యథయతి = బాధపెట్టు
దుఃఖయతి = దుఃఖింపజేయు
పీడయతి = పీడించు
ఖేదయతి = దుఃఖింపజేయు
బాధతే = బాధించు
భంజయతి = విరుగగొట్టు
*పినష్టి = నూరు, రుబ్బు
సంచూర్ణయతి = చూర్ణము చేయు
పాశయతి = కట్టు
నాశయతి = నశింపజేయు
ఉన్మూలయతి = పెరికివేయు
ఉత్పాటయతి = [illegible]
ఉత్ఖనతి = త్రవ్వు

# 9 వైశ్యచేష్టావర్గము

కృషతి=దున్ను
కర్షతి=దున్ను, లాగు
ఖనతి=త్రవ్వు, పూడ్చు
*బీజాకరోతి=నాటు
వపతి=నాటు,
ప్రకిరతి=జల్లు
సంరోపయతి=మొలపించు
శుష్యతి=ఎండు
వర్షతి=వర్షించు
సించతి=తడుపు
ఆర్ద్రీకరోతి=తడుపు
వర్ధయతి=పెంచు
సంభరతి=చేర్చు
*సంచినోతి=కూడబెట్టు
*రాశీకరోతి=రాశిగా చేయు
*ఉచ్చినోతి=ఏరు
*అవహన్తి=దంచు
*వితుషీకరోతి=పొట్టు లేకుండ జేయు
ప్రస్ఫోటయతి=బద్దలు జేయు
*మిమీతే=కొలుచు
శుల్బయతి= ,,

*సంమాతి=కొలుచు
పణతే=పందెమొడ్డు
దీవ్యతి=ఆడు
వ్యవహరతి=వ్యవహరించు
పరివర్తతే=పొరలు, మారు
*విక్రీణీతే=అమ్ము
*క్రీణీతే=కొను
అర్జయతి=సంపాదించు
*సంఖ్యాతి=లెక్కబెట్టు
గణయతి= ,,
గుణయతి=పెంచు(గుణించు)
*ఆహన్తి=కూడు
సంకలయతి=కూడు
వ్యపకలయతి=తీసివేయు
ప్రోంఛతి=తుడిచివేయు
ఉత్సారయతి=తొలగించు
విభజతి=విభజించు
న్యస్యతి=ఉంచు
నిక్షిపతి=ఉంచు
*తిరోదధాతి=దాచు
*పిదధాతి=మూయు
ఉద్ఘాటయతి=తెరచు

*తిరస్కరోతి=తిరస్కరించు
*ఆవృణోతి=ఆవరించు
అపవారయతి=మఱుగుపరచు
ఆచ్ఛాదయతి=కప్పు
*వివృణోతి=వివరించు
అపేక్షతే=అపేక్షించు
అభ్యర్థయతే=అభ్యర్థించు
భిక్షతి=భిక్షించు
యాచతి=యాచించు
మార్జయతి=తుడుచు, ఊడ్చు
గవేషతే=వెదుకు
అన్వేషతే=వెదకు
మృగయతే= ,,
నిర్యాతయతి=తీర్చివేయు, మరల నప్పగించు
వ్యయయతి=ఖర్చుజేయు
సంపాదయతి=సంపాదించు
దోగ్ధి=పితుకు
ప్రపూరయతి=నింపు
శ్చ్యోతతి=స్రవించు
క్షరతి= ,,
స్రవతి=కారు
విశ్లేషయతి=విడదీయు

మిశ్రయతి=కలుపు (మిశ్రమొనర్చు)
సంసృజతి= ,,
మిళతి=కలియు
ఆతంచతి=తోడివేయు
ఉత్క్షిపతి=ఎత్తు
ఆనయతి=తెచ్చు
నయతి=కొనిపోవు
సంమార్జయతి=ఊడ్చు
పరిసమూహతి=ఒకచోటికి కుప్పగాచేర్చు
ఉపలింపతి=అలుకు, పూయు
గోమయతి=పేడతో నలుకు
సంధుక్షయతి=ఎగదోసి మండించు
సందీపయతి=వెలిగించు
జ్వాలయతి= ,,
పచతి=వండు
శ్రపయతి=వండు
క్వాథయతి=ఉడికించు
క్వథతి=ఉడుకు
భర్జతే=వేగించు
లీనయతి=కరగించు

| | |
|---|---|
| ద్రావయతి=కరగించు | సందధాతి=సంధించుకలుపు |
| లాపయతి= ,, | సంస్కరోతి=సంస్కరించు |

## 10 కార్మికచేష్టావర్గము

| | |
|---|---|
| వయతి=నేయు | ఛిద్రయతి=రంధ్రముజేయు |
| సీవ్యతి=కుట్టు | దహతి=కాల్చు |
| తక్షతి=చెక్కు | తాపయతి=తపింపజేయు |
| *తనూకరోతి=పన్నగాజేయు | చోరయతి=దొంగిలించు |
| ఉత్తేజయతి=పదునుగజేయు | అపహరతి=అపహరించు |
| లుమ్పతి=తుంపు | సందానయతి=కట్టు |
| *ఛినత్తి=ఛేదించు | *బధ్నాతి=కట్టు |
| వృశ్చతి=నఱుకు | కీలతి=బిగించు |
| కృన్తతి=గిల్లు | టంకయతి=బిగించు |
| ఛేదయతి=ఛేదించు | యోజయతి=కలుపు |
| త్రుట్యతి=తెగు | విఘ్నయతి=విఘ్నమొనర్చు |
| త్రోటయతి=తేంపు | నిర్వహతి=నిర్వహించు |
| ఛిద్యతే=ఛేదింపబడు | ధావతి=ఉతుకు |
| విదారయతి=చీల్చు | నిక్షిపతి=ఉంచు |
| ఖండయతి=ఖండించు | వపతి = గొరుగు |

# 11 ప్రకీర్ణవర్గము

శ్వాయతి = ఉబ్బు
గాలయతి = ఒడకట్టు, గాలించు
నిష్కులాకరోతి = ఒలుచు
పూయతే = కుళ్లు
రేఖతి = గీయు
మథతి = గిలకరించు
నఖతి = గిల్లు, గోకు
ఆలిఖతి = గీకు, గీయు
అనుకూలతి = అనుకూలించు
కిసలాయతే = చిగుర్చు
అత్యుల్లిద్యతి = చిముడు
ధయతి = చీకు, త్రాగు
నిశ్శింఘతి = చీదు

స్విద్యతి = చెమటపట్టు, చెమర్చు
మర్దయతి = బాదు
వేష్టయతి = చుట్టు
ఉద్గిరతి = త్రేచు
క్లిద్యతే = నాను
క్లేదయతి = నానబెట్టు
నీరాజయతి = ఆరతియిచ్చు
మండీభవతి = పులియు
శిష్యతే = మిగులు
కుంథతి = మూలుగు
ఆవర్తయతి = వల్లెవేయు
వీజయతి = వీచు
కర్తయతి = కత్తిరించు

శ్రీరస్తు.

శ్రీ వేంకటరమణాయ నమః

శ్రీ హయగ్రీవాయ నమః

# సుబన్తములు

## మొదటి ప్రకరణము

1) నామవాచకములు (Nouns), 2) సర్వనామములు (Pronouns), 3) భావవాచకములు (Abstract Nouns), 4) విశేషణములు (Adjectives), 5) అవ్యయములు (Adverbs etc.,) అని సుబంతములు అయిదు విధములు. ఇందు అవ్యయములు మాత్రము 'లింగ' విభక్తి 'వచన' శూన్యములు. తక్కినవాటికి లింగము విభక్తి వచనము ఉండును.

### I లింగము (Gender)

ఇది మూడు విధములు— 1) పుంలింగము 2) స్త్రీలింగము 3) నపుంసకలింగము.

(A) 1 సాధారణముగ సంస్కృతమున చేతనములలో పురుషులను తెల్పు పదములు పుంలింగములు. స్త్రీలను తెల్పు పదములు స్త్రీలింగములు.

ఉదా.—

| పుంలింగములు | స్త్రీలింగములు |
| --- | --- |
| రామః | సీతా |
| శివః | గౌరీ |
| సింహః | సింహీ |
| జంబుకః | జంబుకీ |

2. కాని అచేతనములను తెల్పుపదములు మాత్రము కొన్ని పుంలింగములు, కొన్ని స్త్రీలింగములు, కొన్ని నపుంసకలింగములు.

ఉదా.—

| పుంలింగములు | స్త్రీలింగములు | నపుంసకలింగములు |
| --- | --- | --- |
| వృక్షః | లతా | వనమ్ |
| ఘటః | భూమిః | పుష్పమ్ |
| పర్వతః | కేతకీ | భవనమ్ |

3. ఈ క్రింది సంస్కృత పదములను పరిశీలింపుడు.

మిత్రమ్ = మిత్రుడు (నపుంసకలింగము)

కళత్రమ్ – భార్య (నపుంసకలింగము)

దారాః = భార్య (పుంలింగము, నిత్యబహువచనము)

పై శబ్దములను చూచునపుడు సంస్కృతమున లింగము తక్కిన భాషలయందువలె అర్థమునుబట్టి గాక శబ్దమునుబట్టియే యుండునని తెలియుచున్నది.

B. 1 తెలుగున ఈ క్రింది వాక్యములను పరీక్షింపుడు.

1) బాలుడు 'చదువుచున్నాడు'

2) బాలురు 'చదువుచున్నారు'

3) బాలిక 'చదువుచున్నది'

4) బాలికలు 'చదువుచున్నారు'

5) పండు 'పడుచున్నది'

6) పండ్లు 'పడుచున్నవి'

పై వాక్యములను పరిశీలింపగా తెలుగుభాషలో కర్తనుబట్టి క్రియల యందును లింగభేదము కలదని తెలియుచున్నది.

కాని సంస్కృతమున క్రియాపదముల యందు ఇట్లు లింగభేదము లేదు. చూడుడు.

ఏకవచనము

1) బాలః 'పతతి' = బాలుడు పడుచున్నాడు

2) బాలికా 'పతతి' = బాలిక పడుచున్నది

3) ఫలం 'పతతి' = పండు పడుచున్నది

బహువచనము

4) బాలాః 'పతంతి' = బాలురు పడుచున్నారు

5) బాలికాః 'పతంతి' = బాలికలు పడుచున్నారు

6) ఫలాని 'పతంతి' = పండ్లు పడుచున్నవి

పై వాక్యములయందు 'పతతి', 'పతంతి' అను క్రియలు కర్తయొక్క లింగమునుబట్టి మార్పు చెందలేదు. వచనభేదము మాత్రము కలదు.

C. 1 సాధారణముగ ఒకే శబ్దము ఒకేలింగమున ఉండును.

ఉదా:—

వృక్షః (పుంలింగము)

లతా (స్త్రీలింగము)

భవనమ్ (నపుంసకలింగము)

2. కొన్ని ఒకే అర్థమున రెండు లింగములయం దుండును.

ఉదా:—

విమానః (పుంలింగము)

విమానమ్ (నపుంసకలింగము)

3. కొన్ని ఒకే అర్థమున మూడు లింగముల యందును ఉండును.

ఉదా:—

తటః (పుం) తటీ (స్త్రీ) తటమ్ (న)

4. కొన్ని శబ్దములు ఒక అర్థమున ఒక లింగమునను, మఱియొక అర్థమున మఱియొక లింగమునను ఉండును.

ఉదా:—

మిత్రః = సూర్యుడు (పుం.)

మిత్రమ్ — స్నేహితుడు (న.)

మధుః = వసంతఋతువు (పుం.)

మధు = తేనె (న.)

D. 1 విశేష్యములనుబట్టి విశేషణముల లింగములు మారును.

ఉదా:—

1) శుక్లః పటః = తెల్లని గుడ్డ

2) శుక్లా శాటీ = తెల్లని తుండుగుడ్డ

3) శుక్లం వస్త్రమ్ = తెల్లని వస్త్రము

పై మూడువాక్యములందును విశేష్యములగు పటః, శాటీ, వస్త్రమ్ అను పదములయొక్క లింగముల ననుసరించి వాని విశేషణమగు 'శుక్ల' శబ్దము క్రమముగ 'శుక్లః' 'శుక్లా', 'శుక్లమ్' అని మూడు లింగములయందును వాడబడినది. ఇట్టి విశేషణ శబ్దములను 'అనియతలింగము'లు, లేక 'విశేష్యనిఘ్నము'లు అని యందురు. విశేష్యలింగమునుబట్టి లింగ భేదమును పొందునవని అర్థము.

2. నియతలింగములు విశేషణములైనపుడు విశేష్య లింగమునుబట్టి మార్పు చెందవు.

ఉదా:—

సుగ్రీవః రామస్య 'మిత్రమ్' = సుగ్రీవుడు రాముని మిత్రుడు
సీతా రామస్య 'కళత్రమ్' = సీత రాముని భార్య
ఊర్మిళా లక్ష్మణస్య 'దారాః' = ఊర్మిళ లక్ష్మణుని భార్య
వేదాః 'ప్రమాణమ్' = వేదములు ప్రమాణము

పై వాక్యములయందు కొటేషన్ గుర్తునగల పదములు విశేషణములు. అవి తమ విశేష్యములనుబట్టి లింగభేదమునుగాని, వచనభేదమునుగాని పొందలేదు.

3. బహువ్రీహి సమాసమునను, మఱికొన్ని సమాసముల యందును శబ్దముల సహజలింగములు మారును.

ఉదా:—

1) కృష్ణః పీతాంబరః = కృష్ణుడు పచ్చని వస్త్రము గలవాడు (బహువ్రీహి సమాసము)

అంబర శబ్దము సహజముగ నపుంసకలింగము. కాని ఇచట విశేష్యమగు కృష్ణ శబ్దమునుబట్టి బహువ్రీహి సమాసమున పుంలింగమైనది.

2) పాణి పాదమ్ — సమాహార ద్వంద్వము. ఇచట ద్వంద్వసమాసమువలన పాద శబ్దము నపుంసకలింగమైనది.

N. B. సంస్కృతమున శబ్దముల లింగములను గుర్తించుటకు సులభోపాయము లేదు. అనుభవముచేతను, నిఘంటువుల సాయమునను పాఠకులు సావధానముగ శబ్దముల లింగములను గుర్తింపవలయును.

## II వచనము (Number)

తెనుగున ఏకవచనము, బహువచనము అని రెండే వచనములు. కాని సంస్కృతమున ఏకవచన బహువచనములేకాక ద్వివచనముకూడ కలదు.

ఉదా:—

ఏకవచనము — వృక్షః = చెట్టు
ద్వివచనము — వృక్షౌ = రెండు చెట్లు
బహువచనము — వృక్షాః = చెట్లు

2. ఈ వచనములు క్రియలయందును కలవు.

ఉదా:—

ఏకవచనము — చలతి
ద్వివచనము — చలతః
బహువచనము — చలన్తి

3. సంస్కృత శబ్దములలో కొన్ని నిత్యైకవచనములు.

ఉదా:— ఏకః, ఏకా, ఏకమ్ మొ॥

కొన్ని నిత్య ద్వివచనములు.

ఉదా:— ఉభౌ, ఉభే, ద్వౌ, ద్వే మొ॥

కొన్ని నిత్య బహువచనములు.

ఉదా:— దారాః, ఆపః, లాజాః, అక్షతాః మొ॥

## III విభక్తిః (Case)

1. సంస్కృతమున విభక్తు లేడువిధములు. తెలుగున వాని అర్థములను పరిశీలింపుడు.

డు, ము, వు, లు — ప్రథమావిభక్తి
నిన్, నున్, లన్, గూర్చి, గురించి — ద్వితీయావిభక్తి
చేతన్, చేన్, తోడన్, తోన్ — తృతీయావిభక్తి
కొఱకున్, కై — చతుర్థీవిభక్తి
వలనన్, కంటెన్, పట్టి, నుండి — పంచమీవిభక్తి
కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్ — షష్ఠీవిభక్తి
అందున్, నన్ — సప్తమీవిభక్తి

N. B. సంబోధన ప్రథమావిభక్తి ప్రథమావిభక్తిలో నొక భేదము. సంస్కృతమున విభక్తిప్రత్యయములు శబ్దముననే కలిసియుండును.

విభక్తులతో కూడిన సంస్కృతశబ్దముల రూపములు మున్ముందు పాఠములయందు క్రమముగ చూపబడును.

2. విభక్తులు కారకవిభక్తులు, ఉపపదవిభక్తులు అని రెండు విధములు.

CamScanner

(a) కారకవిభక్తులు—

క్రియతో అన్వయించు విభక్తులు కారకవిభక్తులు. ఇవి 1) కర్తృకారకము 2) కర్మకారకము 3) కరణకారకము 4) సంప్రదానకారకము 5) అపాదానకారకము 6) అధికరణకారకము అని ఆరు విధములు. షష్ఠీవిభక్తి కారకము కాదు.

ఉదా:—

వాసంతీ ప్రాతఃకాలే స్నానాయ కూపాత్ జలం పాత్రేణ ఆహరతి = వాసంతి ప్రాతఃకాలమున స్నానము కొఱకు బావినుండి జలమును పాత్రతో తెచ్చుచున్నది. ఈ వాక్యమున ఆహరతి = తెచ్చుచున్నది అనునది క్రియ. దీనితో వాక్యములోని ప్రతిపదము అన్వయించును. చూడుడు.

కా ఆహరతి? = ఎవతె తెచ్చుచున్నది?
వాసంతీ ఆహరతి = వాసంతి తెచ్చుచున్నది
(కర్తృకారకము)
కిం ఆహరతి? = దేనిని తెచ్చుచున్నది?
జలం ఆహరతి = నీటిని తెచ్చుచున్నది (కర్మకారకము)
కేన ఆహరతి? = దేనితో తెచ్చుచున్నది?
పాత్రేణ ఆహరతి = పాత్రతో తెచ్చుచున్నది
(కరణకారకము)
కస్మై ఆహరతి? = దేనికొఱకు తెచ్చుచున్నది?

స్నానాయ ఆహరతి = స్నానము కొఱకు తెచ్చుచున్నది
(సంప్రదానకారకము)
కస్మాత్ ఆహరతి? = ఎచటినుండి తెచ్చుచున్నది?
కూపాత్ ఆహరతి = బావినుండి తెచ్చుచున్నది
(అపాదానకారకము)
కస్మిన్ సమయే ఆహరతి? = ఏ సమయమునందు
తెచ్చుచున్నది?
ప్రాతఃకాలే ఆహరతి = ప్రాతఃకాలమునందు తెచ్చు
చున్నది (అధికరణకారకము)

షష్ఠీవిభక్తి యిట్లు క్రియతో అన్వయింపదు.

ఉదా:—

దేవదత్తః రామస్య పుస్తకం పఠతి = దేవదత్తుడు రామునియొక్క పుస్తకమును చదువుచున్నాడు.

ఇచట పఠతి = చదువుచున్నాడు అనునది క్రియ.

కః పఠతి? = ఎవడు చదువుచున్నాడు?
దేవదత్తః పఠతి = దేవదత్తుడు చదువుచున్నాడు
కిం పఠతి? = దేనిని చదువుచున్నాడు?
పుస్తకం పఠతి = పుస్తకమును చదువుచున్నాడు
కస్య పుస్తకమ్? = ఎవనియొక్క పుస్తకమును?
రామస్య పుస్తకం = రామునియొక్క పుస్తకమును

ఇచట రామస్య = రామునియొక్క అను షష్ఠీవిభక్తి "పుస్తకమ్" అను శబ్దముతో అన్వయించి దానిద్వారా క్రియతో అన్వయించునుగాని నేరుగా అన్వయింపజాలదు.

(b) ఉపపదవిభక్తులు:— కొన్ని పదముల సంబంధముచే వచ్చు ద్వితీయాదివిభక్తులు ఉపపదవిభక్తులు.

ఉదా:—

1) రామం 'వినా' = రాముని విడిచి

2) రామేణ 'సహ' = రామునితో కూడా

3) హరయే 'నమః' = హరికొఱకు నమస్సు

4) గ్రామాత్ 'బహిః' = గ్రామము బయట

పై వాక్యములయందు కొటేషన్ గుర్తుగల పదముల సంబంధముచే రామ, హరి, గ్రామ శబ్దములకు ద్వితీయా, తృతీయా, చతుర్థీ, పంచమీ విభక్తులు వచ్చినవి. కావున అవి ఉపపదవిభక్తులు.

## IV అంతము

సంస్కృతమున శబ్దములన్నియు అజంతములు, హలంతములని రెండు విధములు—

1) అజంతము:— పదముచివఱ అచ్చు ఉండిన అజంతము.

ఉదా:—

1) వృక్షః — అకారాంతము

2) లతా — ఆకారాంతము

3) జ్ఞానమ్ — అకారాంతము

4) మతిః — ఇకారాంతము

5) గౌరీ — ఈకారాంతము

6) ధేనుః — ఉకారాంతము

7) వధూః — ఊకారాంతము

N. B. అజంత శబ్దములు ఏ అజంతములైనదియు చూచునపుడు పదముచివఱ వచ్చు విసర్గలను, అనుస్వారమును, లేక మకారపొల్లు (మ్) ను లెక్కకు తీసికొనరాదు.

8) గంతా — ఋకారాంతము

N. B. తృజంతము లన్నియును ఋకారాంతములు. కావున ఇట్టి శబ్దములచివఱ ఆకారము వినిపించినంత మాత్రమున ఆకారాంతములని భ్రమింపరాదు.

9) గౌః — ఓకారాంతము

10) గ్లౌః — ఔకారాంతము

11) రైః — ఐకారాంతము

2) హలంతములు :— పదముచివఱ హల్లు ఉండిన హలంతము. హలంతశబ్దములు ఏ హలంతములో గుర్తించుటకు వాని ప్రథమావిభక్తి ద్వివచనరూపమున చివఱి

హల్లును గమనించి దానినిబట్టి ఆ శబ్దము ఆ అంతమని గుర్తింపవలెను. ఈ క్రింది శబ్దములను చూడుడు.

| ఏ. | ద్వి. | |
|---|---|---|
| పయోముక్ | పయోముచౌ | చకారాంతము |
| భిషక్ | భిషజౌ | జకారాంతము |
| [illegible] | మరుతౌ | తకారాంతము |
| దివిషత్ | దివిషదౌ | దకారాంతము |
| రాజా | రాజానౌ | నకారాంతము |
| యశస్వీ | యశస్వినౌ | నకారాంతము |
| విట్ | విశౌ | శకారాంతము |
| ముట్ | ముషౌ | షకారాంతము |
| వేధాః | వేధసౌ | సకారాంతము |
| విద్వాన్ | విద్వాంసౌ | సకారాంతము |
| రుట్ | రుహౌ | హకారాంతము |
| ధుక్ | దుహౌ | హకారాంతము |

# రెండవ ప్రకరణము

## A. అజంతసాధారణ శబ్దములు

### ప్రథమా విభక్తి

(డు, ము, వు, లు)

| | | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|---|
| అకారాంత. | పుం. | రామః | రామౌ | రామాః |
| ఆకారాంత. | స్త్రీ. | రమా | రమే | రమాః |

N. B. అకారాంత పుంలింగ ఆకారాంత స్త్రీలింగ శబ్దముల బహువచన రూపములు ఒకేవిధముగ నుండును.

| | | | | |
|---|---|---|---|---|
| అకారాంత. | న. | జ్ఞానమ్ | జ్ఞానే | జ్ఞానాని |
| | | పుష్పమ్ | పుష్పే | పుష్పాణి* |

N. B. ఆకారాంత స్త్రీలింగ అకారాంత నపుంసకలింగ శబ్దముల ద్వివచనరూపములు ఒకేవిధముగ నుండును.

---

*రేఫము లేక షకారము తరువాత వచ్చు నకారము ణకారముగా మారును. కావున 'ఫలాని' వలె పుష్పాని అనికాక 'పుష్పాణి' అని అయినది. ఇట్లే రామేణ, వృక్షేణ మొదలగునవి. కాని కొన్నిచోట్ల ఈ నియమము చెల్లదు.

ఉదా:— రామాన్, హరీన్, వేషాన్ మొ॥

| | | | | |
|---|---|---|---|---|
| ఇకారాంత. పుం. | A | హరిః | హరీ | హరయః |
| | B | పతిః | పతీ | పతయః |

N. B. భూపతిః మొదలగు సమాసముల నుండు పతి శబ్దము హరి శబ్దమువలె నుండును.

| | | | |
|---|---|---|---|
| ఇకారాంత. స్త్రీ. | మతిః | మతీ | మతయః |

N. B. ఇకారాంత పుంలింగ స్త్రీలింగ శబ్దములు ప్రథమా విభక్తియందు మూడు వచనములయందును ఒకేవిధ ముగ నుండును.

| | | | | |
|---|---|---|---|---|
| ఇకారాంత. న. | A | వారి | వారిణీ | వారీణి |
| | B | *శుచి | శుచినీ | శుచీని |
| | C | ♦దధి | దధినీ | దధీని |
| ఈకారాంత. స్త్రీ. | A | గౌరీ | గౌర్యౌ | గౌర్యః |
| | | లక్ష్మీః | లక్ష్మ్యౌ | లక్ష్మ్యః |
| | B | స్త్రీ | స్త్రియౌ | స్త్రియః |

N. B. లక్ష్మీ శబ్దము ప్రథమావిభక్తి ఏకవచనమున మాత్రము మారును. తక్కిన రూపములు గౌరీ శబ్దమువలెనే ఉండును.

---

*ఇకారాంత నపుంసకలింగ విశేషణములు అన్ని విభక్తులయందును 'శుచి' శబ్దమును పోలియుండును.

♦ఇట్లే అక్షి, సక్థి, అస్థి, మొ॥ శబ్దములు.

| | | | | |
|---|---|---|---|---|
| ఉకారాంత. పుం. | | శంభుః | శంభూ | శంభవః |
| ఉకారాంత. స్త్రీ. | | ధేనుః | ధేనూ | ధేనవః |

N. B. ఉకారాంత పుంలింగ స్త్రీలింగ శబ్దములు ప్రథమా విభక్తియందు మూడు వచనములందును ఒకే విధముగ నుండును.

| | | | | |
|---|---|---|---|---|
| ఉకారాంత. న. | A | మధు | మధునీ | మధూని |
| | B | *మృదు | మృదునీ | మృదూని |
| ఊకారాంత. స్త్రీ. | A | వధూః | వధ్వౌ | వధ్వః |
| | B | సుభ్రూః | సుభ్రువౌ | సుభ్రువః |
| ఋకారాంత. పుం. | A | ధాతా | ధాతారౌ | ధాతారః |
| | B | ♦పితా | పితరౌ | పితరః |
| ఋకారాంత. స్త్రీ. | A | *మాతా | మాతరౌ | మాతరః |
| | B | స్వసా | స్వసారౌ | స్వసారః |
| ౠకారాంత. న. | | కర్తృ | కర్తృణీ | కర్తౄణి |

*ఉకారాంత నపుంసకలింగ విశేషణములు అన్ని విభక్తులయందును 'మృదు' శబ్దమును పోలియుండును.

♦ఇట్లే జామాతా, భ్రాతా మొ॥

*ఇట్లే దుహితా, ననాందా, యాతా అను శబ్దములు. ఈ శబ్దములు మాత్రమే స్త్రీలింగమున ఋకారాంతములు.

## సంబోధన ప్రథమావిభక్తి

(ఓ, ఓయి, ఓరి, ఓసి)

| | | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|---|
| అకారాంత. పుం. | | హేరామ | హేరామౌ | హేరామాః |
| ఆకారాంత. స్త్రీ. | | హేరమే | హేరమే | హేరమాః |
| అకారాంత. న. | | హేజ్ఞాన | హేజ్ఞానే | హేజ్ఞానాని |
| ఇకారాంత. పుం. | | హేహరే | హేహరీ | హేహరయః |
| | | హేపతే | హేపతీ | హేపతయః |
| ఇకారాంత. స్త్రీ. | | హేమతే | హేమతీ | హేమతయః |
| ఇకారాంత. న. | A | హేవారే<br>హేవారి | హేవారిణీ | హేవారీణి |
| | B | హేశుచే<br>హేశుచి | హేశుచినీ | హేశుచీని |
| ఈకారాంత. స్త్రీ. | A | హేగౌరి | హేగౌర్యౌ | హేగౌర్యః |
| | B | హేస్త్రి | హేస్త్రియౌ | హేస్త్రియః |
| ఉకారాంత. పుం. | | హేశంభో | హేశంభూ | హేశంభవః |
| ఉకారాంత. స్త్రీ. | | హేధేనో | హేధేనూ | హేధేనవః |
| ఉకారాంత. న. | A | హేమధో<br>హేమధు | హేమధునీ | హేమధూని |
| | B | హేమృదో<br>హేమృదు | హేమృదునీ | హేమృదూని |

ఊకారాంత. స్త్రీ.

A హే వధు హే వధ్వౌ హే వధ్వః

B హే సుభ్రూః హే సుభ్రువౌ హే సుభ్రువః

ఋకారాంత. పుం.

A హే ధాతః హే ధాతారౌ హే ధాతారః

B హే పితః హే పితరౌ హే పితరః

ఋకారాంత. స్త్రీ.

A హే మాతః హే మాతరౌ హే మాతరః

B హే స్వసః హే స్వసారౌ హే స్వసారః

ఋకారాంత. న.

హే కర్తః } హే కర్తృణీ హే కర్తౄణి
హే కర్తృ }

N. B. సంబోధన ప్రథమావిభక్తియందు ఏకవచనరూపము మాత్రమే మారును. మిగిలిన రెండువచనములయందలి రూపములును ప్రథమావిభక్తియందువలెనే ఉండును. హే, హై, భోః, రే, అయి, అయిభోః - మొదలగు శబ్దములను సంబోధనమున పదమునకుముందు ఉపయోగింతురు. ఉదా:- హేరామ, హైమిత్రమ్, భోః, జనాః, రేమూర్ఖ; అయిముగ్ధే, అయిభోః సభాసదః

ఈ శబ్దములను వాడితీరవలయునను నిర్బంధములేదు. ఉదా:- రామ, ఆగచ్ఛ = రాముడా రమ్ము. మొ॥

## ద్వితీయా విభక్తి

(నిన్, నున్, లన్, గూర్చి, గుఱించి)

| | | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|---|
| అకారాంత. పుం. | | రామమ్ | రామౌ | రామాన్ |
| ఆకారాంత. స్త్రీ. | | రమామ్ | రమే | రమాః |
| అకారాంత. న. | | జ్ఞానమ్ | జ్ఞానే | జ్ఞానాని |

N. B. సాధారణముగ నపుంసకలింగమున ద్వితీయావిభక్తి రూపములు ప్రథమావిభక్తియందువలెనే ఉండును.

| | | | | |
|---|---|---|---|---|
| ఇకారాంత. పుం. | A | హరిమ్ | హరీ | హరీన్ |
| | B | పతిమ్ | పతీ | పతీన్ |
| ఇకారాంత. స్త్రీ. | | మతిం | మతీ | మతీః |

N. B. ద్వితీయావిభక్తియందు ఇకారాంత పుంలింగ, స్త్రీలింగ బహువచన రూపములకు గల భేదమును గమనించునది.

| | | | | |
|---|---|---|---|---|
| ఇకారాంత. న. | A | వారి | వారిణీ | వారీణి |
| | B | శుచి | శుచినీ | శుచీని |
| | C | దధి | దధినీ | దధీని |
| ఈకారాంత. స్త్రీ. | | గౌరీం | గౌర్యౌ | గౌరీః |
| | | స్త్రియమ్ } <br> స్త్రీమ్ } | స్త్రియౌ | స్త్రియః } <br> స్త్రీః } |

| | | | | |
|---|---|---|---|---|
| ఉకారాంత. పుం. | | శంభుమ్ | శంభూ | శంభూన్ |
| ఉకారాంత. స్త్రీ. | | ధేనుమ్ | ధేనూ | ధేనూః |

N. B. ద్వితీయావిభక్తియందు ఉకారాంత పుంలింగ, స్త్రీలింగ శబ్దముల బహువచన రూపములకు గల భేదములను గమనించునది.

| | | | | |
|---|---|---|---|---|
| ఉకారాంత. న. | A | మధు | మధునీ | మధూని |
| | B | మృదు | మృదునీ | మృదూని |
| ఊకారాంత. స్త్రీ. | A | వధూం | వధ్వౌ | వధూః |
| | B | సుభ్రువం | సుభ్రువౌ | సుభ్రువః |
| ఋకారాంత. పుం. | A | ధాతారం | ధాతారౌ | ధాతౄన్ |
| | B | పితరం | పితరౌ | పితౄన్ |
| ఋకారాంత. స్త్రీ. | A | మాతరం | మాతరౌ | మాతౄః |
| | B | స్వసారం | స్వసారౌ | స్వసౄః |
| ఋకారాంత. న. | | కర్తృ | కర్తృణీ | కర్తౄణి |

## తృతీయావిభక్తి

(చేతన్, చేన్, తోడన్, తోన్)

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| అకారాంత. పుం. | రామేణ | రామాభ్యామ్ | రామైః |
| అకారాంత. న. | జ్ఞానేనేన | జ్ఞానాభ్యామ్ | జ్ఞానైః |

N. B. అకారాంత నపుంసకలింగ శబ్దములు తృతీయా విభక్తి మొదలు అన్ని విభక్తులయందును అకారాంత పుంలింగ శబ్దములవలె ఉండును.

| | | | | |
|---|---|---|---|---|
| ఆకారాంత. స్త్రీ. | | రమయా | రమాభ్యామ్ | రమాభిః |
| ఇకారాంత. పుం. | A | హరిణా | హరిభ్యామ్ | హరిభిః |
| | B | పత్యా | పతిభ్యామ్ | పతిభిః |
| ఇకారాంత. స్త్రీ. | | మత్యా | మతిభ్యామ్ | మతిభిః |
| ఇకారాంత. న. | A | వారిణా | వారిభ్యామ్ | వారిభిః |
| | B | శుచినా | శుచిభ్యామ్ | శుచిభిః |
| | C | దధ్నా | దధిభ్యామ్ | దధిభిః |
| ఈకారాంత. స్త్రీ. | A | గౌర్యా | గౌరీభ్యామ్ | గౌరీభిః |
| | B | స్త్రియా | స్త్రీభ్యామ్ | స్త్రీభిః |
| ఉకారాంత. పుం. | | శంభునా | శంభుభ్యామ్ | శంభుభిః |
| ఉకారాంత. స్త్రీ. | | ధేన్వా | ధేనుభ్యామ్ | ధేనుభిః |
| ఉకారాంత. న. | A | మధునా | మధుభ్యామ్ | మధుభిః |
| | B | మృదునా | మృదుభ్యామ్ | మృదుభిః |
| ఊకారాంత. స్త్రీ. | A | వధ్వా | వధూభ్యామ్ | వధూభిః |
| | B. | సుభ్రువా | సుభ్రూభ్యామ్ | సుభ్రూభిః |
| ఋకారాంత. పుం. స్త్రీ. న. | | | | |
| | A | ధాత్రా | ధాతృభ్యామ్ | ధాతృభిః |
| | B | మాత్రా | మాతృభ్యాం | మాతృభిః |

N. B. పుంలింగ స్త్రీలింగ నపుంసకలింగ ఋకారాంత శబ్దముల రూపములు తృతీయావిభక్తి మొదలు 'ధాతృ' శబ్దమువలె నుండును.

## చతుర్థీ విభక్తి

(ఙేఙస్, ఙై)

| | | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|---|
| అకారాంత. పుం. న. | | రామాయ | రామాభ్యామ్ | రామేభ్యః |
| ఆకారాంత. స్త్రీ. | | రమాయై | రమాభ్యామ్ | రమాభ్యః |
| ఇకారాంత. పుం. | A | హరయే | హరిభ్యామ్ | హరిభ్యః |
| | B | పత్యే | పతిభ్యామ్ | పతిభిః |
| ఇకారాంత. స్త్రీ. | | మత్యై } మతయే } | మతిభ్యామ్ | మతిభ్యః |
| ఇకారాంత. న. | A | వారిణే | వారిభ్యామ్ | వారిభ్యః |
| | B | శుచినే } శుచయే } | శుచిభ్యామ్ | శుచిభ్యః |
| | C | దధ్నే | దధిభ్యామ్ | దధిభ్యః |
| ఈకారాంత. స్త్రీ. | A | గౌర్యై | గౌరీభ్యామ్ | గౌరీభ్యః |
| | B | స్త్రియై | స్త్రీభ్యామ్ | స్త్రీభ్యః |
| ఉకారాంత. పుం. | | శంభవే | శంభుభ్యామ్ | శంభుభ్యః |

| | | | | |
|---|---|---|---|---|
| ఉకారాంత. స్త్రీ. | | ధేన్వై } ధేనవే } | ధేనుభ్యామ్ | ధేనుభ్యః |
| ఉకారాంత. న. | A | మధునే | మధుభ్యామ్ | మధుభ్యః |
| | B | మృదునే } మృదవే } | మృదుభ్యామ్ | మృదుభ్యః |
| ఊకారాంత. స్త్రీ. | A | వధ్వై | వధూభ్యామ్ | వధూభ్యః |
| | B | సుభ్రువై } సుభ్రువే } | సుభ్రూభ్యామ్ | సుభ్రూభ్యః |
| ఋకారాంత. పుం. స్త్రీ. న. | | ధాత్రే | ధాతృభ్యామ్ | ధాతృభ్యః |

## పంచమీవిభక్తి

(వలనన్, కంటెన్, పట్టి)

| | | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|---|
| అకారాంత. పుం. న. | | రామాత్ | రామాభ్యామ్ | రామేభ్యః |
| ఆకారాంత. స్త్రీ. | | రమాయాః | రమాభ్యామ్ | రమాభ్యః |
| ఇకారాంత. పుం. | A | హరేః | హరిభ్యామ్ | హరిభ్యః |
| | B | పత్యుః | పతిభ్యామ్ | పతిభ్యః |
| ఇకారాంత. స్త్రీ. | | మత్యాః } మతేః } | మతిభ్యామ్ | మతిభ్యః |

| | | | | |
|---|---|---|---|---|
| ఇకారాంత. న. | A | వారిణః | వారిభ్యామ్ | వారిభ్యః |
| | B | శుచినః } శుచేః | శుచిభ్యామ్ | శుచిభ్యః |
| | C | దధ్నః | దధిభ్యామ్ | దధిభ్యః |
| ఈకారాంత. స్త్రీ. | A | గౌర్యాః | గౌరీభ్యామ్ | గౌరీభ్యః |
| | B | స్త్రియాః | స్త్రీభ్యామ్ | స్త్రీభ్యః |
| ఉకారాంత. పుం. | | శంభోః | శంభుభ్యామ్ | శంభుభ్యః |
| ఉకారాంత. స్త్రీ. | | ధేన్వాః } ధేనోః | ధేనుభ్యామ్ | ధేనుభ్యః |
| ఉకారాంత. న. | A | మధునః | మధుభ్యామ్ | మధుభ్యః |
| | B | మృదునః } మృదోః | మృదుభ్యామ్ | మృదుభ్యః |
| ఊకారాంత. స్త్రీ. | A | వధ్వాః | వధూభ్యామ్ | వధూభ్యః |
| | B | సుభ్రువాః } సుభ్రువః | సుభ్రూభ్యామ్ | సుభ్రూభ్యః |
| ఋకారాంత. పుం. స్త్రీ. న. | | ధాతుః | ధాతృభ్యామ్ | ధాతృభ్యః |

## షష్ఠీ విభక్తి

(కిన్, కున్, యొక్క, లోన్, లోపలన్)

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| అకారాంత. పుం. న. | రామస్య | రామయోః | రామాణామ్ |

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆకారాంత. | స్త్రీ. | | రమాయాః | రమయోః | రమాణామ్ |
| ఇకారాంత. | పుం. | A | హరేః | హర్యోః | హరీణామ్ |
| | | B | పత్యుః | పత్యోః | పతీనామ్ |
| ఇకారాంత. | స్త్రీ. | | మత్యాః / మతేః | మత్యోః | మతీనామ్ |
| ఇకారాంత. | న. | A | వారిణః | వారిణోః | వారీణామ్ |
| | | B | శుచినః / శుచేః | శుచినోః / శుచ్యోః | శుచీనామ్ |
| | | C | దధ్నః | దధ్నోః | దధ్నామ్ |
| ఈకారాంత. | స్త్రీ. | A | గౌర్యాః | గౌర్యోః | గౌరీణామ్ |
| | | B | స్త్రియాః | స్త్రియోః | స్త్రీణామ్ |
| ఉకారాంత. | పుం. | | శంభోః | శంభ్వోః | శంభూనామ్ |
| ఉకారాంత. | స్త్రీ. | | ధేన్వాః / ధేనోః | ధేన్వోః | ధేనూనామ్ |
| ఉకారాంత. | న. | A | మధునః | మధునోః | మధూనామ్ |
| | | B | మృదునః / మృదోః | మృదునోః / మృద్వోః | మృదూనామ్ |
| ఊకారాంత. | స్త్రీ. | A | వధ్వాః | వధ్వోః | వధూనామ్ |
| | | B | సుభ్రువాః / సుభ్రువః | సుభ్రువోః | సుభ్రువామ్ / సుభ్రూణామ్ |
| ఋకారాంత. | పుం. స్త్రీ. న. | | ధాతుః | ధాత్రోః | ధాతౄణామ్ |

## సప్తమీ విభక్తి

(అందున్, నన్)

| | | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|---|
| అకారాంత. పుం. న. | | రామే | రామయోః | రామేషు |
| ఆకారాంత. స్త్రీ. | | రమాయామ్ | రమయోః | రమాసు |
| ఇకారాంత. పుం. | A | హరౌ | హర్యోః | హరిషు |
| | B | పత్యౌ | పత్యోః | పతిషు |
| ఇకారాంత. స్త్రీ. | | మత్యామ్<br>మతౌ | మత్యోః | మతిషు |
| ఇకారాంత. న. | A | వారిణి | వారిణోః | వారిషు |
| | B | శుచిని<br>శుచౌ | శుచినోః<br>శుచ్యోః | శుచిషు |
| | C | దధ్ని<br>దధని | దధ్నోః | దధిషు |
| ఈకారాంత. స్త్రీ. | A | గౌర్యామ్ | గౌర్యోః | గౌరీషు |
| | B | స్త్రియామ్ | స్త్రియోః | స్త్రీషు |
| ఉకారాంత. పుం. | | శంభౌ | శంభ్వోః | శంభుషు |
| ఉకారాంత. స్త్రీ. | | ధేన్వామ్<br>ధేనౌ | ధేన్వోః | ధేనుషు |

ఉకారాంత. న. A మధుని మధునోః మధుషు

B మృదుని } మృదునోః } మృదుషు
మృదౌ } మృద్వోః }

ఊకారాంత. స్త్రీ. A వధ్వామ్ వధ్వోః వధూషు

B సుభ్రువామ్ } సుభ్రువోః సుభ్రూషు
సుభ్రువి }

ఋకారాంత. పుం. స్త్రీ. న.

ధాతరి ధాత్రోః ధాతృషు

N. B. ఇంతవరకును అజంత సాధారణ శబ్దముల రూపములు ఏడు విభక్తులయందును చూపబడినవి. అందొక్క శబ్దమును సంపూర్ణముగ నొక్కచోటనే చూడుడు.

అకారాంతః పుంలిఙ్గః రామశబ్దః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| ప్ర.వి. | రామః | రామౌ | రామాః |
| సం.ప్ర.వి. | హే రామ | హే రామౌ | హే రామాః |
| ద్వి.వి. | రామం | రామౌ | రామాన్ |
| తృ.వి. | రామేణ | రామాభ్యామ్ | రామైః |
| చ.వి. | రామాయ | రామాభ్యామ్ | రామేభ్యః |
| పం.వి. | రామాత్ | రామాభ్యామ్ | రామేభ్యః |

| | | | |
|---|---|---|---|
| ష.వి. | రామస్య | రామయోః | రామాణామ్ |
| స.వి. | రామే | రామయోః | రామేషు |

ఇట్లే రమా, జ్ఞాన, హరి, పతి, మతి, వారి, శుచి, దధి, గౌరీ, స్త్రీ, శంభు, ధేను, మధు, మృదు, వధూ, సుభ్రూ, ధాతృ, పితృ, మాతృ, స్వసృ, కర్తృ* శబ్దములను అన్ని విభక్తులయందును వ్రాసి కంఠస్థమొనర్పుడు.

## B. హలంతసాధారణ శబ్దములు

### చకారాంత పుంలిఙ్గః ''జలముచ్'' శబ్దః

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| జలముక్ | జలముచౌ | జలముచః |
| హే జలముక్ | హే జలముచౌ | హే జలముచః |
| జలముచమ్ | జలముచౌ | జలముచః |
| జలముచా | జలముగ్భ్యామ్ | జలముగ్భిః |
| జలముచే | జలముగ్భ్యామ్ | జలముగ్భ్యః |
| జలముచః | జలముగ్భ్యామ్ | జలముగ్భ్యః |
| జలముచః | జలముచోః | జలముచామ్ |
| జలముచి | జలముచోః | జలముక్షు |

*ఋకారాంత నపుంసకలింగ శబ్దములు ఋకారాంత పుంలింగ శబ్దములనే పోలియుండును. కాని కొన్ని విశేషరూపములును కలవు.

# హలంతసాధారణ శబ్దములు

## జకారాంత పుంలిఙ్గః "వణిజ్" శబ్దః

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| వణిక్ | వణిజౌ | వణిజః |
| హే వణిక్ | హే వణిజౌ | హే వణిజః |
| వణిజమ్ | వణిజౌ | వణిజః |
| వణిజా | వణిగ్భ్యామ్ | వణిగ్భిః |
| వణిజే | వణిగ్భ్యామ్ | వణిగ్భ్యః |
| వణిజః | వణిగ్భ్యామ్ | వణిగ్భ్యః |
| వణిజః | వణిజోః | వణిజామ్ |
| వణిజి | వణిజోః | వణిక్షు |

## జకారాంత పుంలిఙ్గః "రాజ్" శబ్దః

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| రాట్ | రాజౌ | రాజః |
| హే రాట్ | హే రాజౌ | హే రాజః |
| రాజమ్ | రాజౌ | రాజః |
| రాజా | రాడ్భ్యామ్ | రాడ్భిః |
| రాజే | రాడ్భ్యామ్ | రాడ్భ్యః |
| రాజః | రాడ్భ్యామ్ | రాడ్భ్యః |
| రాజః | రాజోః | రాజామ్ |
| రాజి | రాజోః | రాట్సు |

## తకారాంత పుంలిఙ్గః "మరుత్" శబ్దః

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| మరుత్ | మరుతౌ | మరుతః |
| హే మరుత్ | హే మరుతౌ | హే మరుతః |
| మరుతమ్ | మరుతౌ | మరుతః |
| మరుతా | మరుద్భ్యామ్ | మరుద్భిః |
| మరుతే | మరుద్భ్యామ్ | మరుద్భ్యః |
| మరుతః | మరుద్భ్యామ్ | మరుద్భ్యః |
| మరుతః | మరుతోః | మరుతామ్ |
| మరుతి | మరుతోః | మరుత్సు |

## తకారాంత పుంలిఙ్గము "పచత్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| పచన్ | పచన్తౌ | పచన్తః |
| హే పచన్ | హే పచన్తౌ | హే పచన్తః |
| పచన్తమ్ | పచన్తౌ | పచతః |

N. B. మిగిలినరూపములు 'మరుత్' శబ్దమువలె నుండును.

## తకారాంత పుంలిఙ్గము "ధీమత్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| ధీమాన్ | ధీమన్తౌ | ధీమన్తః |
| హే ధీమన్ | హే ధీమన్తౌ | హే ధీమన్తః |

| | | |
|---|---|---|
| ధీమన్తమ్ | ధీమన్తౌ | ధీమతః |

N. B. మిగిలినరూపములు 'మరుత్' శబ్దమువలె నుండును.

తకారాంత పుంలిఙ్గము "మహత్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| మహాన్ | మహాన్తౌ | మహాన్తః |
| హేమహన్ | హేమహాన్తౌ | హేమహాన్తః |
| మహాన్తమ్ | మహాన్తౌ | మహాతః |

N. B. మిగిలినరూపములు 'మరుత్' శబ్దమువలె నుండును.

దకారాంత పుంలిఙ్గము "సుహృద్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| సుహృత్ | సుహృదౌ | సుహృదః |
| హేసుహృత్ | హేసుహృదౌ | హేసుహృదః |
| సుహృదమ్ | సుహృదౌ | సుహృదః |
| సుహృదా | సుహృద్భ్యామ్ | సుహృద్భిః |
| సుహృదే | సుహృద్భ్యామ్ | సుహృద్భ్యః |
| సుహృదః | సుహృద్భ్యామ్ | సుహృద్భ్యః |
| సుహృదః | సుహృదోః | సుహృదామ్ |
| సుహృది | సుహృదోః | సుహృత్సు |

### నకారాంత పుంలిఙ్గము "రాజన్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| రాజా | రాజానౌ | రాజానః |
| హే రాజన్ | హే రాజానౌ | హే రాజానః |
| రాజానమ్ | రాజానౌ | రాజ్ఞః |
| రాజ్ఞా | రాజభ్యామ్ | రాజభిః |
| రాజ్ఞే | రాజభ్యామ్ | రాజభ్యః |
| రాజ్ఞః | రాజభ్యామ్ | రాజభ్యః |
| రాజ్ఞః | రాజ్ఞోః | రాజ్ఞామ్ |
| రాజ్ఞి / రాజని | రాజ్ఞోః | రాజసు |

N. B. పక్షిరాజః మొ॥ సమాసములయందు గల రాజన్ శబ్దము 'రామ' శబ్దమువలె నుండును

### నకారాంత పుంలిఙ్గము "ఆత్మన్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| ఆత్మా | ఆత్మానౌ | ఆత్మానః |
| హే ఆత్మన్ | హే ఆత్మానౌ | హే ఆత్మానః |
| ఆత్మానమ్ | ఆత్మానౌ | ఆత్మనః |
| ఆత్మనా | ఆత్మభ్యామ్ | ఆత్మభిః |
| ఆత్మనే | ఆత్మభ్యామ్ | ఆత్మభ్యః |
| ఆత్మనః | ఆత్మభ్యామ్ | ఆత్మభ్యః |

| | | |
|---|---|---|
| ఆత్మనః | ఆత్మనోః | ఆత్మనామ్ |
| ఆత్మని | ఆత్మనోః | ఆత్మసు |

## నకారాంత పుంలిఙ్గము "కరిన్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| కరీ | కరిణౌ | కరిణః |
| హేకరిన్ | హేకరిణౌ | హేకరిణః |
| కరిణమ్ | కరణౌ | కరిణః |
| కరిణా | కరిభ్యామ్ | కరిభిః |
| కరిణే | కరిభ్యామ్ | కరిభ్యః |
| కరిణః | కరిభ్యామ్ | కరిభ్యః |
| కరిణః | కరిణోః | కరిణామ్ |
| కరిణి | కరిణోః | కరిషు |

## శకారాంత పుంలిఙ్గము "విశ్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| విట్ | విశౌ | విశః |
| హేవిట్ | హేవిశౌ | హేవిశః |
| విశమ్ | విశౌ | విశః |
| విశా | విడ్భ్యామ్ | విడ్భిః |
| విశే | విడ్భ్యామ్ | విడ్భ్యః |
| విశః | విడ్భ్యామ్ | విడ్భ్యః |

| | | |
|---|---|---|
| విశః | విశోః | విశామ్ |
| విశి | విశోః | విట్సు |

### శకారాంత పుంలిఙ్గము "తాదృశ్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| తాదృక్ | తాదృశౌ | తాదృశః |
| హే తాదృక్ | హే తాదృశౌ | హే తాదృశః |
| తాదృశమ్ | తాదృశౌ | తాదృశః |
| తాదృశా | తాదృగ్భ్యామ్ | తాదృగ్భిః |
| తాదృశే | తాదృగ్భ్యామ్ | తాదృగ్భ్యః |
| తాదృశః | తాదృగ్భ్యామ్ | తాదృగ్భ్యః |
| తాదృశః | తాదృశోః | తాదృశామ్ |
| తాదృశి | తాదృశోః | తాదృక్షు |

### షకారాంత పుంలిఙ్గము "ద్విష్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| ద్విట్ | ద్విషౌ | ద్విషః |
| హే ద్విట్ | హే ద్విషౌ | హే ద్విషః |
| ద్విషమ్ | ద్విషౌ | ద్విషః |
| ద్విషా | ద్విడ్భ్యామ్ | ద్విడ్భిః |
| ద్విషే | ద్విడ్భ్యామ్ | ద్విడ్భ్యః |

| | | |
|---|---|---|
| ద్విషః | ద్విడ్భ్యామ్ | ద్విడ్భ్యః |
| ద్విషః | ద్విషోః | ద్విషామ్ |
| ద్విషి | ద్విషోః | ద్విట్సు |

## సకారాంత పుంలిఙ్గము "వేధస్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| వేధాః | వేధసౌ | వేధసః |
| హే వేధః | హే వేధసౌ | హే వేధసః |
| వేధసమ్ | వేధసౌ | వేధసః |
| వేధసా | వేధోభ్యామ్ | వేధోభిః |
| వేధసే | వేధోభ్యామ్ | వేధోభ్యః |
| వేధసః | వేధోభ్యామ్ | వేధోభ్యః |
| వేధసః | వేధసోః | వేధసామ్ |
| వేధసి | వేధసోః | వేధస్సు |

## సకారాంత పుంలిఙ్గము "శ్రేయస్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| శ్రేయాన్ | శ్రేయాంసౌ | శ్రేయాంసః |
| హే శ్రేయన్ | హే శ్రేయాంసౌ | హే శ్రేయాంసః |
| శ్రేయాంసమ్ | శ్రేయాంసౌ | శ్రేయసః |
| శ్రేయసా | శ్రేయోభ్యామ్ | శ్రేయోభిః |
| శ్రేయసే | శ్రేయోభ్యామ్ | శ్రేయోభ్యః |

| | | |
|---|---|---|
| శ్రేయసః | శ్రేయోభ్యామ్ | శ్రేయోభ్యః |
| శ్రేయసః | శ్రేయసోః | శ్రేయసామ్ |
| శ్రేయసి | శ్రేయసోః | శ్రేయస్సు |

## సకారాంత పుంలిఙ్గము "విద్వస్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| విద్వాన్ | విద్వాంసౌ | విద్వాంసః |
| హేవిద్వన్ | హేవిద్వాంసౌ | హేవిద్వాంసః |
| విద్వాంసమ్ | విద్వాంసౌ | విదుషః |
| విదుషా | విద్వద్భ్యామ్ | విద్వద్భిః |
| విదుషే | విద్వద్భ్యామ్ | విద్వద్భ్యః |
| విదుషః | విద్వద్భ్యామ్ | విద్వద్భ్యః |
| విదుషః | విదుషోః | విదుషామ్ |
| విదుషి | విదుషోః | విద్వత్సు |

## సకారాంత పుంలిఙ్గము "పుంస్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| పుమాన్ | పుమాంసౌ | పుమాంసః |
| హేపుమన్ | హేపుమాంసౌ | హేపుమాంసః |
| పుమాంసమ్ | పుమాంసౌ | పుంసః |
| పుంసా | పుమ్భ్యామ్ | పుమ్భిః |
| పుంసే | పుమ్భ్యామ్ | పుమ్భ్యః |

| | | |
|---|---|---|
| పుంసః | పుమ్భ్యామ్ | పుమ్భ్యః |
| పుంసః | పుంసోః | పుంసామ్ |
| పుంసి | పుంసోః | పుంసు |

## హకారాంత పుంలిఙ్గము "లిహ్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| లిట్ | లిహౌ | లిహః |
| హేలిట్ | హేలిహౌ | హేలిహః |
| లిహం | లిహౌ | లిహః |
| లిహా | లిడ్భ్యామ్ | లిడ్భిః |
| లిహే | లిడ్భ్యామ్ | లిడ్భ్యః |
| లిహః | లిడ్భ్యామ్ | లిడ్భ్యః |
| లిహః | లిహోః | లిహామ్ |
| లిహి | లిహోః | లిట్సు |

# స్త్రీలిఙ్గ శబ్దములు

## ధకారాంత స్త్రీలిఙ్గము "క్షుధ్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| క్షుత్ | క్షుధౌ | క్షుధః |
| హేక్షుత్ | హేక్షుధౌ | హేక్షుధః |
| క్షుధమ్ | క్షుధౌ | క్షుధః |

| | | |
|---|---|---|
| క్షుధా | క్షుద్భ్యామ్ | క్షుద్భిః |
| క్షుధే | క్షుద్భ్యామ్ | క్షుద్భ్యః |
| క్షుధః | క్షుద్భ్యామ్ | క్షుద్భ్యః |
| క్షుధః | క్షుధోః | క్షుధామ్ |
| క్షుధి | క్షుధోః | క్షుత్సు |

పకారాంత స్త్రీలిఙ్గము ''అప్'' శబ్దము (నిత్యబహువచనము)

ఆపః, ఆపః, అపః, అద్భిః, అద్భ్యః, అద్భ్యః, అపామ్, అప్సు

భకారాంత స్త్రీలిఙ్గము ''కకుభ్'' శబ్దము దిక్కు

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| కకుప్ | కకుభౌ | కకుభః |
| హే కకుప్ | హే కకుభౌ | హే కకుభః |
| కకుభమ్ | కకుభౌ | కకుభః |
| కకుభా | కకుబ్భ్యామ్ | కకుబ్భిః |
| కకుభే | కకుబ్భ్యామ్ | కకుబ్భ్యః |
| కకుభః | కకుబ్భ్యామ్ | కకుబ్భ్యః |
| కకుభః | కకుభోః | కకుభామ్ |
| కకుభి | కకుభోః | కకుప్సు |

CamScanner

## రేఫాంత స్త్రీలిఙ్గము "గిర్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| గీః | గిరౌ | గిరః |
| హే గీః | హే గిరౌ | హే గిరః |
| గిరమ్ | గిరౌ | గిరః |
| గిరా | గీర్భ్యామ్ | గీర్భిః |
| గిరే | గీర్భ్యామ్ | గీర్భ్యః |
| గిరః | గీర్భ్యామ్ | గీర్భ్యః |
| గిరః | గిరోః | గిరామ్ |
| గిరి | గిరోః | గీర్షు |

## సకారాంత స్త్రీలిఙ్గము "భాస్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| భాః | భాసౌ | భాసః |
| హే భాః | హే భాసౌ | హే భాసః |
| భాసమ్ | భాసౌ | భాసః |
| భాసా | భాభ్యాం | భాభిః |
| భాసే | భాభ్యాం | భాభ్యః |
| భాసః | భాభ్యాం | భాభ్యః |
| భాసః | భాసోః | భాసామ్ |
| భాసి | భాసోః | భాస్సు |

## సకారాంత స్త్రీలిఙ్గము "ఆశీస్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| ఆశీః | ఆశిషౌ | ఆశిషః |
| హే ఆశీః | హే ఆశిషౌ | హే ఆశిషః |
| ఆశిషమ్ | ఆశిషౌ | ఆశిషః |
| ఆశిషా | ఆశీర్భ్యామ్ | ఆశీర్భిః |
| ఆశిషే | ఆశీర్భ్యామ్ | ఆశీర్భ్యః |
| ఆశిషః | ఆశీర్భ్యామ్ | ఆశీర్భ్యః |
| ఆశిషః | ఆశిషోః | ఆశిషామ్ |
| ఆశిషి | ఆశిషోః | ఆశీష్షు |

చెప్పు (పాదరక్ష)

## హకారాంత స్త్రీలిఙ్గము "ఉపానహ్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| ఉపానత్ | ఉపానహౌ | ఉపానహః |
| హే ఉపానత్ | హే ఉపానహౌ | హే ఉపానహః |
| ఉపానహమ్ | ఉపానహౌ | ఉపానహః |
| ఉపానహా | ఉపానద్భ్యామ్ | ఉపానద్భిః |
| ఉపానహే | ఉపానద్భ్యామ్ | ఉపానద్భ్యః |
| ఉపానహః | ఉపానద్భ్యామ్ | ఉపానద్భ్యః |
| ఉపానహః | ఉపానహోః | ఉపానహామ్ |
| ఉపానహి | ఉపానహోః | ఉపానత్సు |

CS CamScanner

N. B. మిగిలిన చ, జ, త, ద, శ, ష, హ అంతమందు గల స్త్రీలింగ శబ్దముల రూపములు అట్టి పుంలింగ హలంత రూపములను పోలియుండును.

ఉదా:— రుచ్, భుజ్, సరిత్, మృద్, దిశ్, విప్రుష్ రుట్ మొ॥

## నపుంసకలింగశబ్దములు

(నపుంసకలింగ శబ్దముల 'ప్రథమా, ద్వితీయా' విభక్తిరూపము లొకే విధముగ నుండును. తృతీయా విభక్తి మొదలు అట్టి పుంలింగ హలంతశబ్దముల రూపములను పోలియుండును.)

చకారాంత నపుంసకలింగము 'సువాచ్' శబ్దము

సువాక్ సువాచీ సువాఞ్చి

జకారాంత నపుంసకలింగము 'భాజ్' శబ్దము

భాక్ భాజీ భాఞ్జి

తకారాంత నపుంసకలింగము 'మహత్' శబ్దము

మహత్ మహతీ మహాన్తి

తకారాంత నపుంసకలింగము 'జగత్' శబ్దము

జగత్ జగతీ జగన్తి

N. B. స్వాదులు, తనాదులు, రుధాదులు, అదాదులలో ఆకారాంతములుకాని ధాతువులు, వీని శత్రంత రూపములు 'జగత్' శబ్దమువలె ఉండును.

తకారాంత నపుంసకలింగము 'దదత్' శబ్దము

| | | |
|---|---|---|
| దదత్ | దదతీ | దదతి<br>దదన్తి |

N. B. జుహోత్యాదులు, యఙ్లుగన్తములు, అభ్యస్థధాతువులు, వీని శత్రంతరూపములు 'దదత్' శబ్దమును పోలియుండును.

తకారాంత నపుంసకలింగము 'తుదత్' శబ్దము

| | | |
|---|---|---|
| తుదత్ | తుదన్తీ<br>తుదతీ | తుదన్తి |

N. B. తుదాదులు, అదాదులలోని ఆకారాంత ధాతువులు వీని శత్రంతరూపములు 'తుదత్' శబ్దమును పోలియుండును.

తకారాంత నపుంసకలింగము 'పచత్' శబ్దము

| | | |
|---|---|---|
| పచత్ | పచన్తీ | పచన్తి |

N. B. భ్వాది, దివాది, చురాది, ధాతువులు, సన్నన్తములు,

ధాతువులు వీని శత్రంతములు 'పచత్' శబ్దమును పోలియుండును.

నకారాంత నపుంసకలింగము 'కర్మన్' శబ్దము

| | | |
|---|---|---|
| కర్మ | కర్మణీ | కర్మాణి |

నకారాంత నపుంసకలింగము 'నామన్' శబ్దము

| | | |
|---|---|---|
| నామ | నామ్నీ<br>నామనీ | నామాని |

నకారాంత నపుంసకలింగము 'గుణిన్' శబ్దము

| | | |
|---|---|---|
| గుణి | గుణినీ | గుణీని |

శకారాంత నపుంసకలింగము 'తాదృశ్' శబ్దము

| | | |
|---|---|---|
| తాదృక్ | తాదృశీ | తాదృంశి |

సకారాంత నపుంసకలింగము 'మనస్' శబ్దము

| | | |
|---|---|---|
| మనః | మనసీ | మనాంసి |

సకారాంత నపుంసకలింగము 'హవిస్' శబ్దము

| | | |
|---|---|---|
| హవిః | హవిషీ | హవీంషి |

సకారాంత నపుంసకలింగము 'తస్థివస్' శబ్దము

| | | |
|---|---|---|
| తస్థివత్ | తస్థుషీ | తస్థివాంసి |

హకారాంత నపుంసకలింగము 'అంభోరుహ్' శబ్దము

| | | |
|---|---|---|
| అంభోరుట్ | అంభోరుహీ | అంభోరుంహి |

## C. సర్వనామశబ్దములు

అకారాంతము సర్వశబ్దము = అంతయు

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. | సర్వః | సర్వౌ | సర్వే |
| స్త్రీ. | సర్వా | సర్వే | సర్వాః |
| న. | సర్వమ్ | సర్వే | సర్వాణి |

—ప్రథమావిభక్తిః

N. B. సర్వనామ శబ్దములకు సంబోధన ప్రథమావిభక్తి యుండదు.

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. | సర్వమ్ | సర్వౌ | సర్వాన్ |
| స్త్రీ. | సర్వామ్ | సర్వే | సర్వాః |
| న. | సర్వమ్ | సర్వే | సర్వాణి |

—ద్వితీయావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | సర్వేణ | సర్వాభ్యామ్ | సర్వైః |
| స్త్రీ. | సర్వయా | సర్వాభ్యామ్ | సర్వాభిః |

—తృతీయావిభక్తిః

N. B. తృతీయావిభక్తి మొదలు సర్వనామ శబ్దముల నపుంసక రూపములు వాని పుంలింగరూపములనే పోలియుండును.

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | సర్వస్మై | సర్వాభ్యామ్ | సర్వేభ్యః |
| స్త్రీ. | సర్వస్యై | సర్వాభ్యామ్ | సర్వాభ్యః |

—చతుర్థీవిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | సర్వస్మాత్ | సర్వాభ్యామ్ | సర్వేభ్యః |
| స్త్రీ. | సర్వస్యాః | సర్వాభ్యామ్ | సర్వాభ్యః |

—పంచమీవిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | సర్వస్య | సర్వయోః | సర్వేషామ్ |
| స్త్రీ. | సర్వస్యాః | సర్వయోః | సర్వాసామ్ |

—షష్ఠీవిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | సర్వస్మిన్ | సర్వయోః | సర్వేషు |
| స్త్రీ. | సర్వస్యాం | సర్వయోః | సర్వాసు |

—సప్తమీవిభక్తిః

ఇట్లే విశ్వ, కతర, కతమ, ఏకతర, ఏకతమ, అన్య, అన్యతర, ఇతర, సమ, ఏక, శబ్దములు. నపుంసకలింగమున సర్వ, విశ్వ, ఏకతర, సమ శబ్దములు సర్వశబ్దమువలె నుండును. మిగిలినవి—

కతరత్ కతరే కతరాణి

ఇట్లే ద్వితీయావిభక్తియందును రూపములు. తృతీయా విభక్తి మొదలు సర్వశబ్దమువలె ఈ శబ్దమును చెప్పికొనవలయును.

అకారాంతము - పూర్వశబ్దము = పూర్వుడు

| | | |
|---|---|---|
| పూర్వః | పూర్వౌ | పూర్వే \| పూర్వాః \| |
| హేపూర్వ | హేపూర్వౌ | హేపూర్వే \| హేపూర్వాః \| |
| పూర్వమ్ | పూర్వౌ | పూర్వాన్ |
| పూర్వేణ | పూర్వాభ్యామ్ | పూర్వైః |
| పూర్వస్మై | పూర్వాభ్యామ్ | పూర్వేభ్యః |
| పూర్వస్మాత్ \| పూర్వాత్ \| | పూర్వాభ్యామ్ | పూర్వేభ్యః |
| పూర్వస్య | పూర్వయోః | పూర్వేషామ్ |
| పూర్వస్మిన్ \| పూర్వే \| | పూర్వయోః | పూర్వేషు |

N. B. ఇట్లే, పర, అపర, అవర, దక్షిణ, ఉత్తర, అధర స్వ, అంతర, శబ్దములు. ఈ శబ్దములు స్త్రీలింగమునను, నపుంసకలింగమునను సర్వశబ్దమును పోలియుండును.

## దకారాంతము - యుష్మచ్ఛబ్దము = నీవు

| | | | |
|---|---|---|---|
| ప్ర. | త్వమ్ | యువామ్ | యూయమ్ |
| ద్వి. | త్వామ్<br>త్వా* | యువామ్<br>వామ్ | యుష్మాన్<br>వః |
| తృ. | త్వయా | యువాభ్యామ్ | యుష్మాభిః |
| చ. | తుభ్యమ్<br>తే | యువాభ్యామ్<br>వామ్ | యుష్మభ్యమ్<br>వః |
| పం. | త్వత్ | యువాభ్యామ్ | యుష్మత్ |
| ష. | తవ<br>తే | యువయోః<br>వామ్ | యుష్మాకమ్<br>వః |
| స. | త్వయి | యువయోః | యుష్మాసు |

N. B. యుష్మచ్ఛబ్దరూపములు మూడు లింగములయందును సమానములు.

## దకారాంతము - అస్మచ్ఛబ్దము = నేను

| | | | |
|---|---|---|---|
| ప్ర. | అహమ్ | ఆవామ్ | వయమ్ |
| ద్వి. | మామ్<br>మా | ఆవామ్<br>నౌ | అస్మాన్<br>నః |
| తృ. | మయా | ఆవాభ్యామ్ | అస్మాభిః |

*యుష్మత్, అస్మత్ శబ్దముల యిట్టి రెండవరూపాపములను వాక్యప్రారంభమునగాని పద్యపాదారంభమున గాని ప్రయోగింపరాదు.

| | | | |
|---|---|---|---|
| చ. | మహ్యమ్ / మే | ఆవాభ్యామ్ / నౌ | అస్మభ్యమ్ / నః |
| పం. | మత్ | ఆవాభ్యామ్ | అస్మత్ |
| ష. | మమ / మే | ఆవయోః / నౌ | అస్మాకమ్ / నః |
| స. | మయి | ఆవయోః | అస్మాసు |

N. B. అస్మచ్ఛబ్దరూపములు మూఁడు లింగములయందును సమానములు.

దకారాంతము తచ్ఛబ్దము (వాఁడు, ఆమె, అది)

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. | సః | తౌ | తే |
| స్త్రీ. | సా | తే | తాః |
| న. | తత్ | తే | తాని |

—ప్రథమావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. | తం | తౌ | తాన్ |
| స్త్రీ. | తాం | తే | తాః |
| న. | తత్ | తే | తాని |

—ద్వితీయావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | తేన | తాభ్యామ్ | తైః |
| స్త్రీ. | తయా | తాభ్యామ్ | తాభిః |

—తృతీయావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | తస్మై | తాభ్యామ్ | తేభ్యః |
| స్త్రీ. | తస్యై | తాభ్యామ్ | తాభ్యః |

—చతుర్థీవిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | తస్మాత్ | తాభ్యామ్ | తేభ్యః |
| స్త్రీ. | తస్యాః | తాభ్యామ్ | తాభ్యః |

—పంచమీవిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | తస్య | తయోః | తేషామ్ |
| స్త్రీ. | తస్యాః | తయోః | తాసామ్ |

—షష్ఠీవిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | తస్మిన్ | తయోః | తేషు |
| స్త్రీ. | తస్యామ్ | తయోః | తాసు |

—సప్తమీవిభక్తిః

## మకారాంతము కిమ్ శబ్దము (ఎవడు?, ఎవతె?, ఏది?)

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. | కః | కౌ | కే |
| స్త్రీ. | కా | కే | కాః |
| న. | కిమ్ | కే | కాని |

—ప్రథమావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. | కమ్ | కౌ | కాన్ |
| స్త్రీ. | కామ్ | కే | కాః |
| న. | కిమ్ | కే | కాని |

—ద్వితీయావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | కేన | కాభ్యామ్ | కైః |
| స్త్రీ. | కయా | కాభ్యామ్ | కాభిః |

—తృతీయావిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | కస్మై | కాభ్యామ్ | కేభ్యః |
| స్త్రీ. | కస్యై | కాభ్యామ్ | కాభ్యః |

—చతుర్థీవిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | కస్మాత్ | కాభ్యామ్ | కేభ్యః |
| స్త్రీ. | కస్యాః | కాభ్యామ్ | కాభ్యః |

—పంచమీవిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. న. | కస్య | కయోః | కేషామ్ |
| స్త్రీ. | కస్యాః | కయోః | కాసామ్ |

—షష్ఠీ విభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. న. | కస్మిన్ | కయోః | కేషు |
| స్త్రీ. | కస్యామ్ | కయోః | కాసు |

—సప్తమీ విభక్తిః

N. B. కిం శబ్దమునకు అన్ని లింగములయందును అన్ని విభక్తులయందును 'చిత్' లేక 'చన' అను అవ్యయములను చేర్చిన ఒకానొక అను అర్థము నిచ్చును.

ఉదా:— కశ్చిత్ = ఒకానొకడు,
కాచిత్ = ఒకానొకతె,
కంచిత్ = ఒకానొకనిని,
కాంచిత్ = ఒకానొకతెను.

ఇట్లే తక్కిన విభక్తులయందును.

కించిత్, కించన అను శబ్దములు మాత్రము ఒకానొక అను అర్థమునేగాక కొంచెము అను నర్థమునుకూడ యిచ్చును.

## దకారాంతము యచ్ఛబ్దము (ఎవడు, ఎవతె, ఏది)

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. | యః | యౌ | యే |
| స్త్రీ. | యా | యే | యాః |
| న. | యత్ | యే | యాని |

—ప్రథమావిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం. | యమ్ | యౌ | యాన్ |
| స్త్రీ. | యామ్ | యే | యాః |
| న. | యత్ | యే | యాని |

—ద్వితీయావిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | యేన | యాభ్యామ్ | యైః |
| స్త్రీ. | యయా | యాభ్యామ్ | యాభిః |

—తృతీయావిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | యస్మై | యాభ్యామ్ | యేభ్యః |
| స్త్రీ. | యస్యై | యాభ్యామ్ | యాభ్యః |

—చతుర్థీవిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | యస్మాత్ | యాభ్యామ్ | యేభ్యః |
| స్త్రీ. | యస్యాః | యాభ్యామ్ | యాభ్యః |

—పంచమీవిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | యస్య | యయోః | యేషామ్ |
| స్త్రీ. | యస్యాః | యయోః | యాసామ్ |

—షష్ఠీవిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | యస్మిన్ | యయోః | యేషు |
| స్త్రీ. | యస్యామ్ | యయోః | యాసు |

—సప్తమీవిభక్తిః

N. B. యచ్ఛబ్దము నుపయోగించునపుడు తచ్ఛబ్దముప యోగించవలెను.

దకారాంతము ఏతచ్ఛబ్దము (వీడు, ఈమె, ఇది)

| | | | |
|---|---|---|---|
| పుం. | ఏషః | ఏతౌ | ఏతే |
| స్త్రీ. | ఏషా | ఏతే | ఏతాః |
| న. | ఏతత్ | ఏతే | ఏతాని |

—ప్రథమావిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం. | ఏతమ్ / ఏనమ్ | ఏతౌ / ఏనౌ | ఏతాన్ / ఏనాన్ |
| స్త్రీ. | ఏతామ్ / ఏనామ్ | ఏతే / ఏనే | ఏతాః / ఏనాః |
| న. | ఏతత్ | ఏతే | ఏతాని |

—ద్వితీయావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పు.న. | ఏతేన<br>ఏనేన | ఏతాభ్యామ్ | ఏతైః |
| స్త్రీ. | ఏతయా<br>ఏనయా | ఏతాభ్యామ్ | ఏతాభిః |

—తృతీయావిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | ఏతస్మై | ఏతాభ్యామ్ | ఏతేభ్యః |
| స్త్రీ. | ఏతస్యై | ఏతాభ్యామ్ | ఏతాభ్యః |

—చతుర్థీవిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | ఏతస్మాత్ | ఏతాభ్యామ్ | ఏతేభ్యః |
| స్త్రీ. | ఏతస్యాః | ఏతాభ్యామ్ | ఏతాభ్యః |

—పంచమీవిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | ఏతస్య | ఏతయోః<br>ఏనయోః | ఏతేషామ్ |
| స్త్రీ. | ఏతస్యాః | ఏతయోః<br>ఏనయోః | ఏతాసామ్ |

—షష్ఠీవిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | ఏతస్మిన్ | ఏతయోః<br>ఏనయోః | ఏతేషు |
| స్త్రీ. | ఏతస్యామ్ | ఏతయోః<br>ఏనయోః | ఏతాసు |

—సప్తమీవిభక్తిః

## మకారాంతము ఇదమ్ శబ్దము (వీడు, ఈమె, ఇది)

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. | అయమ్ | ఇమౌ | ఇమే |
| స్త్రీ. | ఇయమ్ | ఇమే | ఇమాః |
| న. | ఇదమ్ | ఇమే | ఇమాని |

—ప్రథమావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. | ఇమమ్ / ఏనమ్ | ఇమౌ / ఏనౌ | ఇమాన్ / ఏనాన్ |
| స్త్రీ. | ఇమామ్ / ఏనామ్ | ఇమే / ఏనే | ఇమాః / ఏనాః |
| న. | ఇదమ్ | ఇమే | ఇమాని |

—ద్వితీయావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. న. | అనేన / ఏనేన | ఆభ్యామ్ | ఏభిః |
| స్త్రీ. | అనయా / ఏనయా | ఆభ్యామ్ | ఆభిః |

—తృతీయావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. న. | అస్మై | ఆభ్యామ్ | ఏభ్యః |
| స్త్రీ. | అస్యై | ఆభ్యామ్ | ఆభ్యః |

—చతుర్థీవిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | ఆస్మాత్ | ఆభ్యామ్ | ఏభ్యః |
| స్త్రీ. | అస్యాః | ఆభ్యామ్ | ఆభ్యః |

—పంచమీవిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | అస్య | అనయోః<br>ఏనయోః | ఏషామ్ |
| స్త్రీ. | అస్యాః | అనయోః<br>ఏనయోః | ఆసామ్ |

—షష్ఠీవిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | అస్మిన్ | అనయోః<br>ఏనయోః | ఏషు |
| స్త్రీ. | అస్యామ్ | అనయోః<br>ఏనయోః | ఆసు |

—సప్తమీవిభక్తిః

N. B. ఇదం శబ్దముచేతగాని ఏతచ్ఛబ్దముచేతగాని ఒక వ్యక్తిని పేర్కొని అదే వ్యక్తిని మరల అదే శబ్ద శబ్దముతో పేర్కొనవలసి వచ్చినపుడు 'ఏనమ్', 'ఏనామ్' మొదలగు రెండవ రూపముల నుపయోగింతురు.

ఉదా.— ఏష : విద్యార్థీ = ఇతడు విద్యార్థి

ఏనం అధ్యాపయ = ఇతనిని చదివింపుము

## సకారాంతము – అదశ్శబ్దము = (ఇతడు, ఈమె, ఇది)

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. | అసౌ | అమూ | అమీ |
| స్త్రీ. | అసౌ | అమూ | అమూః |
| న. | అదః | అమూ | అమూని |

—ప్రథమావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. | అముమ్ | అమూ | అమూన్ |
| స్త్రీ. | అమూమ్ | అమూ | అమూః |
| న. | అదః | అమూ | అమూని |

—ద్వితీయావిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం.న. | అమునా | అమూభ్యామ్ | అమీభిః |
| స్త్రీ. | అముయా | అమూభ్యామ్ | అమూభిః |

—తృతీయావిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | అముష్మై | అమూభ్యామ్ | అమీభ్యః |
| స్త్రీ. | అముష్యై | అమూభ్యామ్ | అమూభ్యః |

—చతుర్థీవిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం.న. | అముష్మాత్ | అమూభ్యామ్ | అమీభ్యః |
| స్త్రీ. | అముష్యాః | అమూభ్యామ్ | అమూభ్యః |

—పంచమీవిభక్తిః

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం. న. | అముష్య | అముయోః | అమీషామ్ |
| స్త్రీ. | అముష్యాః | అముయోః | అమూషామ్ |

—షష్ఠీవిభక్తిః

| | | | |
|---|---|---|---|
| పుం. న. | అముష్మిన్ | అముయోః | అమీషు |
| స్త్రీ. | అముష్యామ్ | అముయోః | అమూషు |

—సప్తమీవిభక్తిః

## D. సంఖ్యావాచక శబ్దములు

### అకారాంతము ఏకశబ్దము నిత్యైకవచనము

(ఒకడు, ఒకతె, ఒకటి)

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| ఏకః | ఏకా | ఏకమ్ |
| ఏకమ్ | ఏకామ్ | ఏకమ్ । |
| *ఏకేన | ఏకయా | |
| ఏకస్మై | ఏకస్యై | |
| ఏకస్మాత్ | ఏకస్యాః | |
| ఏకస్య | ఏకస్యాః | |
| ఏకస్మిన్ | ఏకస్యామ్ | |

*నపుంసకలింగమున ఏక, ద్వి, త్రి, చతుర్, ఉభ శబ్దముల తృతీయా విభక్తి మొదలు మిగిలిన రూపములు ఆ శబ్దముల పుంలింగ రూపములను పోలియుండును.

## ఇకారాంతము ద్విశబ్దము - నిత్యద్వివచనము

(ఇద్దఱు, రెండు)

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| ద్వౌ | ద్వే | ద్వే |
| ద్వౌ | ద్వే | ద్వే |
| ద్వాభ్యామ్ | ద్వాభ్యామ్ | |
| ద్వాభ్యామ్ | ద్వాభ్యామ్ | |
| ద్వాభ్యామ్ | ద్వాభ్యామ్ | |
| ద్వయోః | ద్వయోః | |
| ద్వయోః | ద్వయోః | |

## ఇకారాంతము త్రిశబ్దము - నిత్యబహువచనము

(ముగ్గురు, మూడు)

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| త్రయః | తిస్రః | త్రీణి |
| త్రీన్ | తిస్రః | త్రీణి |
| త్రిభిః | తిసృభిః | |
| త్రిభ్యః | తిసృభ్యః | |
| త్రిభ్యః | తిసృభ్యః | |
| త్రయాణామ్ | తిసృణామ్ | |
| త్రిషు | తిసృషు | |

## రేఫాంతము చతుర్ శబ్దము - నిత్యబహువచనము
## (నలుగురు, నాలుగు)

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| చత్వారః | చతస్రః | చత్వారి |
| చతురః | చతస్రః | చత్వారి |
| చతుర్భిః | చతసృభిః | |
| చతుర్భ్యః | చతసృభ్యః | |
| చతుర్భ్యః | చతసృభ్యః | |
| చతుర్ణామ్ | చతసృణామ్ | |
| చతుర్షు | చతసృషు | |

పంచన్ శబ్దము మొదలు నవదశ శబ్దమువఱకుగల శబ్దములు మూడు లింగములందును ఒకేవిధమున నుండును. ఈ శబ్దములన్నియు నిత్యబహువచనములు.

| నకారాంతము పంచన్ శబ్దము | షకారాంతము షట్ శబ్దము |
|---|---|
| పంచ | షట్ |
| పంచ | షట్ |
| పంచభిః | షడ్భిః |
| పంచభ్యః | షడ్భ్యః |
| పంచభ్యః | షడ్భ్యః |
| పంచానామ్ | షణ్ణామ్ |
| పంచసు | షట్సు |

| నకారాంతము సప్తన్ శబ్దము | నకారాంతము అష్టన్ శబ్దము A | B |
|---|---|---|
| సప్త | అష్ట | అష్టౌ |
| సప్త | అష్ట | అష్టౌ |
| సప్తభిః | అష్టభిః | అష్టాభిః |
| సప్తభ్యః | అష్టభ్యః | అష్టాభ్యః |
| సప్తభ్యః | అష్టభ్యః | అష్టాభ్యః |
| సప్తానామ్ | అష్టానామ్ | అష్టానామ్ |
| సప్తసు | అష్టసు | అష్టాసు |

N. B. ఇట్లే నవశబ్దము మొదలు నవదశ శబ్దమువఱకుగల శబ్దముల రూపములను సప్తన్ శబ్దరూపమువలె గ్రహించునది.

## అకారాంతము ఉభశబ్దము – నిత్యద్వివచనము

(ఇద్దఱు, రెండు)

| పుం. | స్త్రీ | న. |
|---|---|---|
| ఉభౌ | ఉభే | ఉభే |
| ఉభౌ | ఉభే | ఉభే |
| ఉభాభ్యామ్ | | |
| ఉభాభ్యామ్ | | |

ఉభాభ్యామ్
ఉభయోః
ఉభయోః

అకారాంతము ఉభయశబ్దము (ద్వివచనరహితము)

| ఏ. | బ. |
|---|---|
| ఉభయః | ఉభయే |
| హేఉభయ | హేఉభయే |
| ఉభయమ్ | ఉభయాన్ |
| ఉభయేన | ఉభయైః |
| ఉభయస్మై | ఉభయేభ్యః |
| ఉభయస్మాత్ | ఉభయేభ్యః |
| ఉభయస్య | ఉభయేషామ్ |
| ఉభయస్మిన్ | ఉభయేషు |

ఈ శబ్దము స్త్రీలింగమున ఉభయీ అని గౌరీ శబ్దమువలె ఉండును. నపుంసకలింగమున ఉభయమ్ అని జ్ఞానశబ్దమువలె నుండును.

ఇకారాంతము కతిశబ్దము - నిత్యబహువచనము

(ఎందఱు?, ఎన్ని?)

కతి, కతి, కతిభిః, కతిభ్యః, కతిభ్యః, కతీనామ్, కతిషు

N. B. ఈ శబ్దముయొక్క రూపములు మూడులింగములందు నొకేవిధముగా నుండును.

# E. సంఖ్యావాచకములు I

(సంఖ్యావాచకములు Cordinals)

| | న. | స్త్రీ. | పుం. |
|---|---|---|---|
| 1. | ఏకమ్ = ఒకటి | ఏకా | ఏకః |
| 2. | ద్వే = రెండు | ద్వే | ద్వౌ |
| 3. | త్రీణి | తిస్రః | త్రయః |
| 4. | *చత్వారి | చతస్రః | చత్వారః |

5. పంచ
6. షట్
7. సప్త
8. అష్ట
9. నవ
10. దశ
11. ఏకాదశ
12. ద్వాదశ
13. త్రయోదశ
14. చతుర్దశ
15. పంచదశ
16. షోడశ
17. సప్తదశ
18. అష్టాదశ
19. నవదశ
♦ఏకోనవింశతిః (స్త్రీ) = 1 తక్కువ 20
20. వింశతిః
21. ఏకవింశతిః
22. ద్వావింశతిః

---

*ఈ పై నాలుగు శబ్దములును పుంలింగ స్త్రీలింగ నపుంసకలింగములయందు వేర్వేరు రూపములను పొందును. సంఖ్యావాచక శబ్దములలో చూడుడు. పంచ మొదలు నవదశ వఱకు గల శబ్దములు మూడు లింగముల యందును ఒకేవిధమున నుండును.

♦వింశతి శబ్దము మొదలు ఏకోన నవతి శబ్దము వఱకు స్త్రీలింగములు.

23. త్రయోవింశతిః
24. చతుర్వింశతిః
25. పంచవింశతిః
26. షడ్వింశతిః
27. సప్తవింశతిః
28. అష్టావింశతిః
29. నవవింశతిః
ఏకోనత్రింశత్ }
30. త్రింశత్
31. ఏకత్రింశత్
32. ద్వాత్రింశత్
33. త్రయస్త్రింశత్
34. చతుస్త్రింశత్
35. పంచత్రింశత్
36. షట్త్రింశత్
37. సప్తత్రింశత్
38. అష్టాత్రింశత్
39. నవత్రింశత్
ఏకోనచత్వారింశత్ }
40. చత్వారింశత్
41. ఏకచత్వారింశత్
42. ద్విచత్వారింశత్
43. త్రిచత్వారింశత్
44. చతుశ్చత్వారింశత్
45. పంచచత్వారింశత్
46. షట్చత్వారింశత్
47. సప్తచత్వారింశత్
48. అష్టచత్వారింశత్
49. నవచత్వారింశత్
ఏకోనపంచాశత్ }
50. పంచాశత్
51. ఏకపంచాశత్
52. ద్విపంచాశత్
53. త్రిపంచాశత్
54. చతుష్పంచాశత్
55. పంచపంచాశత్
56. షట్పంచాశత్
57. సప్తపంచాశత్
58. అష్టపంచాశత్
59. నవపంచాశత్
ఏకోనషష్టిః }
60. షష్టిః
61. ఏకషష్టిః
62. ద్విషష్టిః

63. త్రిషష్టిః
64. చతుష్షష్టిః
65. పంచషష్టిః
66. షట్షష్టిః
67. సప్తషష్టిః
68. అష్టషష్టిః
69. నవషష్టిః } ఏకోనసప్తతిః
70. సప్తతిః
71. ఏకసప్తతిః
72. ద్విసప్తతిః
73. త్రిసప్తతిః
74. చతుస్సప్తతిః
75. పంచసప్తతిః
76. షట్సప్తతిః
77. సప్తసప్తతిః
78. అష్టసప్తతిః
79. నవసప్తతిః } ఏకోనాశీతిః
80. అశీతిః
81. ఏకాశీతిః
82. ద్వ్యశీతిః
83. త్ర్యశీతిః
84. చతురశీతిః
85. పంచాశీతిః
86. షడశీతిః
87. సప్తాశీతిః
88. అష్టాశీతిః
89. నవాశీతిః } ఏకోననవతిః
90. నవతిః
91. ఏకనవతిః
92. ద్వినవతిః
93. త్రిణవతిః
94. చతుర్ణవతిః
95. పంచనవతిః
96. షణ్ణవతిః
97. సప్తనవతిః
98. అష్టనవతిః
99. నవనవతిః } ఏకోనశతమ్
100. శతమ్
101. ఏకోత్తరశతమ్
102. ద్వ్యుత్తరశతమ్

103. త్ర్యుత్తరశతమ్
104. చతురుత్తరశతమ్
105. పంచోత్తరశతమ్
106. షడుత్తరశతమ్
107. సప్తోత్తరశతమ్
108. అష్టోత్తరశతమ్
109. నవోత్తరశతమ్
110. దశోత్తరశతమ్
200. ద్విశతమ్
300. త్రిశతమ్
400. చతుశ్శతమ్
500. పంచశతమ్
600. షట్ఛతమ్
700. సప్తశతమ్
800. అష్టశతమ్
900. నవశతమ్
1000. సహస్రమ్
10000. అయుతమ్
100000. లక్షమ్
1000000. ప్రయుతమ్
10000000. కోటిః

1. వింశతిః, త్రింశత్, చత్వారింశత్, పంచాశత్, షష్టిః, సప్తతిః, అశీతిః, నవతిః, ఈ శబ్దములు స్త్రీలింగములు. ఇందు వింశతిః, షష్టిః, సప్తతిః, అశీతిః, నవతిః శబ్దములు అన్ని విభక్తులయందును మతిశబ్దమును పోలి యుండును. త్రింశత్ శబ్దమును చూడుడు.

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| ప్ర. | త్రింశత్ | త్రింశతౌ | త్రింశతః |
| ద్వి. | త్రింశతం | త్రింశతౌ | త్రింశతః |
| తృ. | త్రింశతా | త్రింశద్భ్యామ్ | త్రింశద్భిః |
| చ. | త్రింశతే | త్రింశద్భ్యామ్ | త్రింశద్భ్యః |
| పం. | త్రింశతః | త్రింశద్భ్యామ్ | త్రింశద్భ్యః |
| ష. | త్రింశతః | త్రింశతోః | త్రింశతామ్ |
| స. | త్రింశతి | త్రింశతోః | త్రింశత్సు |

ఇట్లే చత్వారింశత్, పంచాశత్ శబ్దములు.

2. A. ఈ 'వింశతిః' మొదలగు శబ్దములను విశేషణములనుగ వాడిన ఏకవచనముననే ఉండును.

వింశతిః బాలకాః = ఇరువదిమంది పిల్లలు.

ఇచట 'బాలకాః' అను విశేష్యము బహువచనమున నున్నను దాని విశేషణమగు 'వింశతి' శబ్దము ఏకవచనముననే వాడబడినది.

B. ఈ శబ్దములను విశేష్యముగ వాడినచో మూడు వచనములును ఉండును.

ఉదా.- ద్వే వింశతీ = రెండు ఇరవైలు
తిస్రః వింశతయః = మూడు ఇరవైలు

3. A. శత, సహస్ర, అయుత, లక్ష, ప్రయుత శబ్దములు అకారాంత నపుంసకలింగములు.. వీని రూపములు జ్ఞాన శబ్దమువలెనే ఉండును.

B. కోటి శబ్దము ఇకారాంతము. స్త్రీలింగము.

C. ఈ శబ్దములుకూడ విశేషణములుగ వాడబడినచో ఏకవచనముననే ఉండును.

ఉదా:- శతం బాలకాః = నూరుగురు పిల్లలు
సహస్రం ఫలాని = వేయి పండ్లు

D. విశేష్యములుగ వాడిన మూడు వచనములు ఉండును.

ఉదా:- ద్వే శతే = రెండు వందలు
త్రీణి సహస్రాణి = మూడు వేలు

# సంఖ్యావాచకములు II

## (పూరణార్థకములు. Ordinals)

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| ప్రథమః = మొదటి(వాడు) | ప్రథమా = మొదటి(ఆమె) | ప్రథమమ్ = మొదటి(ది) |
| ద్వితీయః = రెండవ(వాడు) | ద్వితీయా = రెండవ(యామె) | ద్వితీయమ్ = రెండవ(ది) |
| తృతీయః | తృతీయా | తృతీయమ్ |
| చతుర్థః | చతుర్థీ | చతుర్థమ్ |
| పంచమః | పంచమీ | పంచమమ్ |
| షష్ఠః | షష్ఠీ | షష్ఠమ్ |
| సప్తమః | సప్తమీ | సప్తమమ్ |
| అష్టమః | అష్టమీ | అష్టమమ్ |
| నవమః | నవమీ | నవమమ్ |
| దశమః | దశమీ | దశమమ్ |
| ఏకాదశః | ఏకాదశీ | ఏకాదశమ్ |
| ద్వాదశః | ద్వాదశీ | ద్వాదశమ్ |
| త్రయోదశః | త్రయోదశీ | త్రయోదశమ్ |
| చతుర్దశః | చతుర్దశీ | చతుర్దశమ్ |
| పంచదశః | పంచదశీ | పంచదశమ్ |
| షోడశః | షోడశీ | షోడశమ్ |
| సప్తదశః | సప్తదశీ | సప్తదశమ్ |
| అష్టాదశః | అష్టాదశీ | అష్టాదశమ్ |

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| నవదశః | నవదశీ | నవదశమ్ |
| ఏకోనవింశతితమః } | ఏకోనవింశతితమీ } | ఏకోనవింశతితమం |
| వింశతితమః | వింశతితమీ | వింశతితమమ్ |
| త్రింశత్తమః | త్రింశత్తమీ | త్రింశత్తమమ్ |
| చత్వారింశత్తమః | చత్వారింశత్తమీ | చత్వారింశత్తమం |
| పంచాశత్తమః | పంచాశత్తమీ | పంచాశత్తమమ్ |
| షష్టితమః | షష్టితమీ | షష్టితమమ్ |
| సప్తతితమః | సప్తతితమీ | సప్తతితమమ్ |
| అశీతితమః | అశీతితమీ | అశీతితమమ్ |
| నవతితమః | నవతితమీ | నవతితమమ్ |
| శతతమః | శతతమీ | శతతమమ్ |
| సహస్రతమః | సహస్రతమీ | సహస్రతమమ్ |

## సంఖ్యావాచకములు III

(సమూహార్థకములు. Collectives)

ద్వయమ్ = రెంటిటి సముదాయము

త్రయమ్ = మూడింటి ,,

చతుష్టయమ్ = నాల్గింటి ,,

పంచతయమ్ = అయిదింటి ,,

షట్కమ్ = ఆఱింటి ,, మున్నగునవి.

## F భావవాచకములు I (Abstract Nouns)

A ఈక్రింది యర్థములుగల పదములు భావవాచకములనబడును.

1. భావార్థక కృదన్తములు (భావమనగా ధాత్వర్థము)

ఉదా:- పఠనమ్
పఠితిః
పఠితమ్ } = చదువుట
పాఠః

2. భావార్థక తద్ధితములు. (భావ మనగా పదార్థముల అసాధారణ ధర్మము)

(a) కృదన్త విశేషణజన్యములు.

ఉదా:- పఠితత్వమ్ = చదువబడుట

N. B. పఠితత్వమ్, పఠుత్వమ్ మొదలగు స్థలములయం దంతటను 'త్వమ్' కు బదులు 'తా' అనియును వాడవచ్చును.

ఉదా॥ పఠితతా, పఠుతా మొ॥

కాని 'పఠితత్వమ్' అనిన నపుంసకలింగము. 'పఠితా' అనిన స్త్రీలింగము నగును.

పఠ్యమానత్వమ్ = చదువబడుచుండుట
పఠితవ్యత్వమ్ = చదువబడవలసియుండుట
పఠితృత్వమ్ = చదువువానితనము. మొ॥

(b) సాధారణ విశేషణజన్యములు

ఉదా:- మధురత్వమ్
మధురతా
మాధురీ
మధురిమా(న్)
మాధుర్యమ్
} = తియ్యదనము

(c) నామవాచకజన్యములు.

ఉదా:- మనుష్యత్వమ్=మనుష్యుని తనము
పశుత్వమ్=పశువుతనము

B (1) సాధారణముగ కర్త్రర్థమున భావార్థక కృదన్తముల యొక్కయు, కృదన్త విశేషణజన్య భావార్థక తద్ధితాన్తముల యొక్కయు 'కర్త'కు 'షష్ఠీ' విభక్తి వచ్చును.

ఉదా:- బాలస్య పఠనమ్=బాలునియొక్క చదువుట
బాలస్య పఠితృత్వమ్ = బాలునియొక్క చదువు వాని తనము

(2) కర్మార్థమున భావార్థకకృదన్తముల యొక్కయు, కృదన్త విశేషణజన్య భావార్థములయొక్కయు 'కర్త'కు 'తృతీయా' విభక్తి వచ్చును. 'కర్మ'కు 'షష్ఠీ' విభక్తి వచ్చును.

ఉదా:- 'బాలేన' 'పుస్తకస్య' పఠనమ్ = బాలునిచే 'పుస్తకము' చదువబడుట
'బాలేన' 'పుస్తకస్య' పఠితత్వమ్ = బాలునిచే 'పుస్తకము' చదువబడుట

బాలేన 'పుస్తకస్య' పఠ్యమానత్వమ్ = బాలుని చే 'పుస్తకము' చదువబడుచుండుట

బాలేన 'పుస్తకస్య' పఠితవ్యత్వమ్ = బాలుని చే 'పుస్తకము' చదువబడివలసియుండుట

N. B. ఈ పై భావవాచక శబ్దములను ప్రయోగించునపుడు తెనుగునకును సంస్కృతమునకును గల భేదమును పాఠకులు సావధానముగ గమనింపవలెను.

C సాధారణవిశేషణజన్య, నామవాచక విశేషణజన్య భావార్థక తద్ధితాంతములు వేని ధర్మములను బోధించునో అట్టి శబ్దమునకు తెనుగునవలె సంస్కృతమునను షష్ఠీ విభక్తి వచ్చును.

ఉదా :- ఫలస్య మాధుర్యమ్ = పండుయొక్క తియ్యదనము

రామస్య ధార్మికత్వమ్ = రామునియొక్క ధార్మికత్వము

D భావవాచకములు హేతుబోధకములగునపుడు 'తృతీయా' విభక్తిగాని 'పంచమీ' విభక్తిగాని వచ్చును; కాని అధికముగ పంచమీవిభక్తియే ప్రయోగింపబడుచుండును.

ఉదా :- పర్వతః వహ్నిమాన్, ధూమవత్త్వాత్ = పర్వతము అగ్నిగలది - ధూమము కలదగుటవలన.

E భావవాచకములను క్రియావిశేషణ ప్రాయముగ ప్రయోగించునపుడు తృతీయా విభక్తి వచ్చును.

ఉదా:-

(1) రామః 'ధార్మికత్వేన' ప్రసిద్ధిం గతః = రాముడు 'ధార్మికుడుగ' ప్రసిద్ధిజెందెను.

(2) అయం గ్రంథః 'పఠితవ్యత్వేన' నిర్ణీతః = ఈ గ్రంథము "చదువబడవలసినదిగ' నిర్ణయింపబడినది.

(3) అయం బాలః పఠితృత్వేన పర్యగణ్యత — ఈ బాలుడు 'చదువువాడుగ' పరిగణింపబడెను.

ఇట్లే పఠితత్వేన = చదువబడినదిగ, పఠ్యమానత్వేన = చదువబడుచున్నదిగ, మొదలగునవియును

N. B. పై భావార్థక శబ్దముల ప్రయోగము శాస్త్ర గ్రంథములయందు అధికము. సాధారణ వ్యవహారమునను అనివార్యము. కాన పాఠకులు ఈ శబ్దముల ప్రయోగములను సావధానముగ గమనింపవలెను.

## G విశేషణములు

విశేష్యములయొక్క గుణక్రియాది విశేషములను దెల్పునవి 'విశేషణములు', ఇవి (1) నామవిశేషణములు (2) క్రియావిశేషణములు అని రెండు విధములు.

10

ఉదా: 'నీలః' అశ్వః = 'నల్లని' గుఱ్ఱము (నామవిశేషణము)
'మందం' గచ్ఛతి = 'మెల్లగ' పోవుచున్నాడు.
(క్రియావిశేషణము)

క. నామవిశేషణములు (1) అనువాద్య విశేషణములు (2) విధేయ విశేషణములు అని రెండు విధములు.

ఉదా: 'నీలః' అశ్వః = నల్లని గుఱ్ఱము
(అనువాద్య విశేషణము)
అశ్వః 'నీలః' = గుఱ్ఱము నల్లనిది
(విధేయ విశేషణము)

మఱియు విశేషణములు (1) కృదంత విశేషణములు (2) తద్ధితాంత విశేషణములు (3) సాధారణ విశేషణములు అని మూడు విధములు.

ఉదా:

1. కృదంత విశేషణములు

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| ఘనపాఠీ(న్) | ఘనపాఠినీ | ఘనపాఠి |
| శాకాహారీ(న్) | శాకాహారిణీ | శాకాహారి |
| కారకః | కారికా | కారకమ్ |
| పాచకః | పాచికా | పాచకమ్ |
| నిశాచరః | నిశాచరీ | నిశాచరమ్ |
| వనేచరః | వనేచరీ | వనేచరమ్ |

ఇట్లే దూరగః, భూజః, ధర్మజ్ఞః, గృహస్థః, జలదః, భూపః, మొదలగునవి. ఇవి స్త్రీ లింగమున 'రమా' శబ్దమును, నపుంసకలింగమున 'జ్ఞాన' శబ్దమును పోలియుండును.

2. A తద్ధితాంత విశేషణములు:

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| త్వదీయః | త్వదీయా | త్వదీయమ్ |

= నీ సంబంధమైన)

ఇట్లే యుష్మదీయః = నీ మీ సంబంధమైన, భవదీయః = నీ, మీ సంబంధమైన, మదీయః = నా సంబంధమైన, అస్మదీయః, నా, మా సంబంధమైన, తదీయః = అతని, ఆమె, దాని సంబంధమైన, యదీయః = దేని సంబంధమైనదో, అదసీయః = ఏతదీయః = ఇతని, ఈమె, దీని సంబంధమైన మొదలగునవి.

B మతుప్ ప్రత్యయము:

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| బుద్ధిమాన్ | బుద్ధిమతీ | బుద్ధిమత్ |
| శ్రీమాన్ | శ్రీమతీ | శ్రీమత్ |

అ, ఆ, మ్, మ, వర్ణాంత పదములమీది 'మత్' వత్ గా మారును.

ఉదా:-

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| గుణవాన్ | గుణవతీ | గుణవత్ |

| పుం. | స్త్రీ. | న. |
| --- | --- | --- |
| కృపావాన్ | కృపావతీ | కృపావత్ |
| లక్ష్మీవాన్ | లక్ష్మీవతీ | లక్ష్మీవత్ |
| చమూవాన్ | చమూవతీ | చమూవత్ |

C ఇన్నన్తములు :

| పుం. | స్త్రీ | న. |
| --- | --- | --- |
| దండిన్ | దండినీ | దండి |
| జటిన్ | జటినీ | జటి |

D తరప్, తమప్ - ప్రత్యయములు: ఇవి క్రమముగ గుణాధిక్యమును తెలుపును.

ఉదా:-

| | | |
| --- | --- | --- |
| లఘుః = తేలికైనది | లఘుతరః = దానికంటె తేలికైన | లఘుతమః = అన్నిటికంటె తేలికైనది |
| గురుః = బరువైనది | గురుతరః = దానికంటె బరువైన | గురుతమః = అన్నిటికంటె బరువైనది |

| పుం. | స్త్రీ | న. |
| --- | --- | --- |
| లఘు తరః | లఘుతరా | లఘు తరమ్ |
| లఘు తమః | లఘు తమా | లఘు తమమ్ |

ఈ యర్థముననే మరికొన్ని ప్రత్యయములు—

| | పుం. | స్త్రీ | న. |
|---|---|---|---|
| A | లఘీయాన్ | లఘీయసీ | లఘీయః(స్) |
| | గరీయాన్ | గరీయసీ | గరీయః(స్) |
| B | లఘిష్ఠః | లఘిష్ఠా | లఘిష్ఠమ్ |
| | గరిష్ఠః | గరిష్ఠా | గరిష్ఠమ్ |

3 సాధారణ విశేషణములు :

శుక్లః, నీలః, కటుః, మధురః, మొ॥

సంస్కృతమున విశేషణములు తమ విశేష్యముల లింగ, విభక్తి, వచనములనే కలిగియుండును.*

ఉదా:-

స్థూలో గ్రంథః స్థూలా కృతిః
స్థూలం పుస్తకమ్

మరియును సంస్కృతమున విశేషణము లన్నియును నియత లింగములనియును అనియత లింగములనియును రెండు విధములు. ఇందు అనియతలింగ (విశేష్యనిఘ్న) విశేషణములు మాత్రమే పైవిధముగ తమ విశేష్యములను బట్టి మార్పుచెందును. నియతలింగ విశేషణములు మార్పుజెందవు.

ఉదా: వేదాః 'ప్రమాణమ్'. సీతా రామస్య 'కళత్రమ్'. రుక్మిణీ శ్రీకృష్ణస్య 'దారాః' మొ॥

---

*శ్లో॥ యల్లింగం యద్వచనం యా చ విభక్తిర్విశేష్యస్య।
తల్లింగం తద్వచనం సా చ విభక్తిర్విశేషణస్యాపి॥

ఖ. క్రియా విశేషణములు: ఇవి క్రియలయందలి విశేషములను దెలుపును. ఇవి నపుంసకలింగములు, నిత్యైకవచనములును.

ఉదా: 'మంద్రం' చలతి = మెల్లగా కదలుచున్నది
'శనైః' గచ్ఛతి = మెల్లగా పోవుచున్నాడు
'మధురం' కూజతి = ఇంపుగాకూయుచున్నది
'మృదు' భాషతే = మృదువుగామాటాడుచున్నాడు.
నిశ్శంకం వీక్షతే = నిస్సందేహముగ చూచుచున్నాడు.

## H అవ్యయములు

లింగవిభక్తి వచనశూన్యములు అవ్యయములు.*
ఈ క్రిందివానిని అవ్యయములుగ గుర్తింపవలయును.

1. అవ్యయీభావ సమాస రూపములు:

ఉదా: ఉపగ్రామమ్ = గ్రామ సమీపమున
మధ్యేమార్గమ్ = మార్గమధ్యమున
అనుదినమ్ = ప్రతిదినము

2. క్రియా విశేషణములు:

ఉదా: మందం గచ్ఛతి = మెల్లగపోవుచున్నాడు
మధురం గాయతి – ఇంపుగ పాడుచున్నాడు

---

*శ్లో॥ సదృశమ్ త్రిషులింగేషు సర్వాసుచ విభక్తిషు।
వచనేషుచ సర్వేషు యన్నవ్యేతి తదవ్యయమ్॥

3. కొన్ని తద్ధిత ప్రత్యయాంతములు:

a తసిల్ ప్రత్యయాంతము:-

ఉదా: మాతృతః = తల్లినుండి
పితృతః = తండ్రినుండి ॥ మొ॥

b వత్ప్రిత్యయాంతము:-

ఉదా: ధేనువత్ = ఆవువలె
కాకవత్ = కాకివలె

c శస్ప్రిత్యయాంతము:-

ఉదా: శతశః = నూరుగా
సహస్రశః = వేయిగా

4. కొన్ని కృత్ప్రిత్యయాంతములు:

a తుమున్నంతము:-

ఉదా: గంతుమ్ = పోవుటకు
పఠితుమ్ = చదువుటకు

b క్త్వా ప్రత్యయాంతము:-

ఉదా: దృష్ట్వా = చూచి
శ్రుత్వా = విని

c ల్యప్ ప్రత్యయాంతము:-

ఉదా: నిర్గత్య = వెడలి
ఆకర్ణ్య = విని

N.B. a కొన్ని అవ్యయములు తిఙన్తములవలె ఉండును.

అస్తి = ఉన్నది  అస్మి = ఉన్నాను

ఆహ = పలికెను.

b కొన్ని అవ్యయములు సుబన్తములవలె ఉండును.

శనైః = మెల్లగా

చిరం, చిరేణ, చిరాయ, చిరస్య = చాలకాలముగ

విహాయ, విహస్య = విడిచి  మొ॥

## వివిధావ్యయములు

### 1. దేశవాచకావ్యయములు

అత్ర, ఇహ = ఇచ్చట

యత్ర = ఎచ్చట

తత్ర = అచ్చట

కుత్ర, క్వ = ఎచ్చట?

ఏకత్ర = ఒకచోట

క్వచిత్, క్వచన = ఒకానొకచోట

బహుత్ర = అనేక స్థలములందు

సర్వత్ర = అంతట

పూర్వత్ర = ముందట

ఉత్తరత్ర = వెనుక

ఉభయత్ర = రెండుచోటుల

ఉపరి, ఉపరిష్టాత్ = పైన

అధః, అధస్తాత్ = క్రింద

పురః, పురస్తాత్, పురతః = ముందు

పశ్చాత్ = వెనుక

అంతః = లోపల

బహిః = బయట

అముత్ర = ఇచట

పరత్ర, అన్యత్ర = ఇంకొకచోట

అంతరా, అంతరే = మధ్య

అంతరేణ = మధ్య, విడిచి

అభితః, పరితః = చుట్టు

సమంతతః, సమంతాత్ = అంతట

ఆరాత్, సమయా = దగ్గర

దూరమ్, దూరే = దూరముగ (ప

## 2. దిగ్వాచకావ్యయములు

అతః, ఇతః = ఇచ్చటినుండి, ఎందువలన

యతః = ఎచ్చటినుండి, ఇందువలన

తతః = అచ్చటినుండి, అందువలన

కుతః = ఎక్కడనుండి?, ఎందువలన?

ఏకతః = ఒక వైపునుండి

అన్యతః = మఱియొక వైపునుండి

సర్వతః = అన్ని వైపులనుండి

అముతః = దీనినుండి

పరతః, అపరతః = మఱియొక వైపునుండి

పూర్వతః = ముందునుండి

పశ్చాత్తః, పృష్ఠతః = వెనుకనుండి

ఉత్తరః, ఉత్తరేణ = ఉత్తరపు వైపునుండి

దక్షిణతః, దక్షిణేన = దక్షిణపు వైపునుండి

ఉభయతః = ఇరువైపులనుండి

అగ్రే = ఎదుట

అగ్రతః = ఎదుటినుండి

సమక్షమ్, సమ్ముఖమ్ = ఎదుట

అభిముఖమ్ = అభిముఖముగ

పార్శ్వతః = ప్రక్కనుండి

## 3. కాలవాచకావ్యయములు

అథ=అటుపిమ్మట
అద్య=నేడు
శ్వః=రేపు
పరశ్వః=ఎల్లుండి
హ్యః=నిన్న
పరేద్యుః, పరేద్యవి } =మరునాడు
పూర్వేద్యుః=ముందుదినము
అన్యేద్యుః, ఇతరేద్యుః } -ఇంకొకదినము
సద్యః=వెంటనే
హఠాత్, అకస్మాత్ } =హఠాత్తుగా
అధునా, సంప్రతి, ఇదానీమ్ } =ఇప్పుడు
యదా=ఎప్పుడు
తదా, తదానీమ్ } = అప్పుడు
కదా = ఎప్పుడు?
సదా, సర్వదా, అనిశమ్ } = ఎల్లప్పుడు

అజస్రమ్, నిత్యమ్ } = ఎల్లప్పుడు
పురా, పూర్వమ్ } = పూర్వము
ఏకదా = ఒకప్పుడు
అన్యదా = మరియొకప్పుడు
కదాచిత్, కదాచన } =ఒకానొకప్పుడు
ఏషమః = ఈ సంవత్సరము
పరుత్ =పోయినసంవత్సరము
పరారి = అంతకుముందు సంవత్సరము
యుగపత్ = ఒక్కసారిగా
ముహుః, శశ్వత్ } = మాటిమాటికి
పునః = మరల
ఉషసి = ఉషఃకాలమున
ప్రాతః = ప్రాతఃకాలమున
సాయమ్ = సాయంకాలమున
దివా = పగటియందు
నక్తమ్ = రాత్రి
ప్రాయః, ప్రాయశః=తరచు
ప్రాయేణ = తరచు

## 4. సంఖ్యావాచకావ్యయములు A

| | |
|---|---|
| సకృత్ =ఒకమారు | షట్కృత్వః=ఆరుసార్లు |
| అసకృత్ =పలుమార్లు | సప్తకృత్వః=ఏడుసార్లు |
| ద్విః=మూడుసార్లు | అష్టకృత్వః=ఎనిమిదిసార్లు |
| త్రిః=రెండుసార్లు | నవకృత్వః=తొమ్మిదిసార్లు |
| చతుః=నాలుగుసార్లు | దశకృత్వః=పధిసార్లు |
| పంచకృత్వః*=అయిదుసార్లు | శతకృత్వః=నూరుసార్లు |

*పై పదములయందు 'కృత్వః'కుబదులు 'వారం'అనికూడ వాడవచ్చును. ఉదా:- పంచవారమ్, షడ్వారమ్, శతవారమ్ మొ॥ ఇట్లే, ఏకవారమ్, ద్వివారమ్, త్రివారమ్, చతుర్వారమ్ అనియును అగును.

## సంఖ్యావాచకావ్యయములు B

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ఏకధా | లేక | ఏకశః | = | ఒకటిగా as one |
| 2. | ద్విధా<br>ద్వేధా | ,, | ద్విశః | = | రెండుగా in two |
| 3. | త్రిధా<br>త్రేధా | ,, | త్రిశః | = | మూడుగా in three |
| 4. | చతుర్ధా | ,, | చతుశ్శః | = | నాలుగుగా into four |
| 5. | పంచధా | ,, | పంచశః | = | అయిదుగా As five |
| 6. | షడ్ధా<br>షోఢా | ,, | షట్ఛః | = | ఆరుగా As six |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 7. | సప్తధా | లేక | సప్తశః | = | ఏడుగా | |
| 8. | అష్టధా | ,, | అష్టశః | = | ఎనిమిదిగా | |
| 9. | నవధా | ,, | నవశః | = | తొమ్మిదిగా | |
| 10. | దశధా | ,, | దశశః | = | పదిగా | |
| 11. | శతధా | ,, | శతశః | = | నూరుగా | |
| 12. | సహస్రధా | ,, | సహస్రశః | = | వేయిగా | |
| 13. | సర్వథా | | | = | అన్నివిధములుగా | |

## సాధారణావ్యయములు A

ఆ(జ్)=కొంచము, మొదలు వరకు — నానా = అనేకవిధము

సామి = సగము

ఆః=(కోపద్యోతకము)ఆ — అర్ధమ్ = ,,

ధిక్ = ఛీ — అహో = కూడా

చ = కూడ (ఉన్న) — ఏవమ్ = ఇట్లు

స్వస్తి = క్షేమము — నూనమ్ = నిశ్చయము

ఉత, ఆహోస్విత్ } = కాక — తూష్ణీమ్=మౌనముగ

అలమ్ = చాలు, చాలిన

సాక్షాత్ = సాక్షాత్తుగ — కృతమ్ = చాలును

బత = అయ్యో — కిల = కదా

హన్త = అయ్యో — ఖలు = కదా

ఉద్దిశ్య = ఉద్దేశించి — మిథః = పరస్పరము

అధికృత్య = గూర్చి — అన్యోన్యమ్= ,,

అథ = అటుపిమ్మట — పరస్పరమ్= ,,

వృథా = వ్యర్థము — తిరః=అడ్డముగ

హా = హా
అహాహా=అహాహా
హి=కదా
రహసి = ఏకాంతమున
ఏకాంతే= ,,
ప్రకాశమ్=బహిరంగముగ
పృథక్=వేరుగ
స్వయం=స్వయముగ
స్వతః = ,,
కేవలమ్=కేవలము
చిరమ్ = చాలాకాలము
చిరేణ= ,,
చిరాయ= ,,
చిరాత్ = ,,
చిరస్య= ,,
దిష్ట్యా=దైవవశమున
అర్థే = కొఱకు(గ)
అర్థమ్ = ,,
కారణాత్ = ,,
కృతే = ,,
హేతోః = ,,
సహ = కూడ
సార్థమ్= ,,
సాకమ్= ,,

సమమ్=కూడ
వినా = విడిచి
అంతరేణ= ,,
అపహాయ= ,,
విహాయ = ,,
క్రమేణ = క్రమముగ
క్రమశః = ,,
తిర్యక్=అడ్డముగ
ప్రభృతి=మొదలు
ఆదాయ= ,,
ఆరభ్య = ,,
ఉచ్చైః=ఎత్తుగ
నీచైః=క్రిందుగ
తారమ్=బిగ్గరగా
మంద్రమ్=గంభీరముగా
సత్యమ్=సత్యముగ
అసత్యమ్=అసత్యముగ
మిథ్యా=మిథ్య
ఈషత్ =కొంచెము
అచిరాత్ =కొద్దికాలముగ
సుష్ఠు=చక్కగ
సహసా=వెంటనే
లఘు=తొందరగా, తేలికగా
కృచ్ఛ్రేణ=అతికష్టముగా

అపేక్షయా=కంటె

స్థానే=యుక్తము

వరమ్=శ్రేష్ఠము

కథమ్=ఎట్లు

ఇత్థమ్=ఇట్లు

తథా=అట్లు

పర్యంతమ్=వఱకు

ద్వారేణ=ద్వారా

న=లేదు, కాదు

మా=వలదు

ఈ క్రింది అవ్యయములను అవి యే పదములతో జేరునో వాని వెనుకనే ప్రయోగింపవలెను.

ఏవ=ఏ

ఇతి=అను, అని

ఇవ=వలె

చ=కూడ

అపి=కూడ

తు=అయితే

ప్రతి=కూర్చి

ను=ఆ?

వా=ఆ? కాని

నామ=అని, అనే

B

తావత్పర్యంతమ్=అంతవరకు

ఏతావత్పర్యంతమ్=ఇంతవఱకు

కియత్పర్యంతమ్=ఎంతవరకు

కుత్రాపి=ఎచ్చటను

యదా యదా=ఎప్పుడెప్పుడు

తదా తదా=అప్పుడప్పుడు

కిమపి=ఏమియును

నను=కాదా

కథంచన=ఎట్లో

కథంచిత్= ,,

కథంచిదపి=ఎట్లైనను

యథాకథంచిత్=ఎట్లో ఒకవిధముగ

యత్కించిత్=ఏదో కొంచెము

యత్రకుత్రాపి=ఏదో ఒకచోట

యదాకదాపి(చిత్)= ఎప్పుడో ఒకప్పుడు

నహి=కాదుగదా

నైవ=కానేకాదు

కిముత = ఇకనేమి!

కింపునః = ఇకనేమి!

నచేత్=కానిచో

పరంతు = కాని

కింతు = ,,

అపితు = ,,

ప్రత్యుత=పైగా

అపిచ = మరియు

కించ = ,,

కిమితి=ఏమిటని, ఎందుకని

తథైవ=అట్లే

తథావా=అట్లా

తథాహి=అట్లుగదా

తథానచేత్=అట్లుకానిచో

ఇతస్తతః=ఇటునటు

తతస్తతః=ఆ తర్వాత

అథాపి = అయినను

తథాపి = ,,

కథమివ=ఎట్లని

అత్రాంతరే=ఇంతలో

అతీవ=మిక్కిలిగ

అథకిమ్=ఔను

అథవా = అట్లుకానిపక్షమున

యద్వా= ,,

అపినామ=ఆ!

నానా=పలువు

అన్యోన్యమ్=పరస్పరము

పరస్పరమ్ = ,,

ఇతికృత్వా=అని

కించిత్=కొంచెము

తారతమ్యం=అంతరువు

తావదేవ=అంతవరకే

తావత్ పర్యంతమ్= అంతవరకు

యావత్=ఎంతవరకు

తావత్=అంతవరకు

| | |
|---|---|
| | న కేవలమ్; పరంతు |
| యత్ ; తత్ | కింతు |
| యావత్ ; తావత్ | కిముత |
| యథా; తథా | అపితు |
| యది; తర్హి | యదా; తదా |
| యద్యపి; తథాపి | న కేవలమ్; ప్రత్యుత |
| | యావత్ ; తావత్ |

N. B. పై పదములు పరస్పరము కలసివచ్చును.

## మూడవ ప్రకరణము

## విభక్త్యర్థములు

సంస్కృతమున ప్రథమాదివిభక్తులు కొన్ని ప్రత్యేకార్థముల యందును కొన్ని పదముల సంబంధమునను వచ్చును. ఆ విధానము ఈ ప్రకరణమున తెలుపఁబడును. పాఠకులు ఈ ప్రకరణమును మిక్కిలి జాగరూకతతో పరిశీలింపవలెను. విభక్తులను కారకములనియు నందురు.

### ప్రథమా విభక్తి

ఈ క్రింది యర్థములను బోధించుపదములకు ప్రథమా విభక్తి వచ్చును.

శబ్దస్వరూపమాత్ర నిర్దేశమున — కృష్ణః, శ్రీః, జ్ఞానమ్ మొ.

లింగమాత్ర నిర్దేశమున — తటః, తటీ. తటమ్ మొ.
సంఖ్యామాత్ర నిర్దేశమున - ఏకః, ద్వౌ, బహవః మొ.
పరిమాణమాత్ర నిర్దేశమున — 'ద్రోణః' వ్రీహిః=
తూమెడు ధాన్యము
సంబోధనమున — హే రామ, హే కృష్ణ మొ.

## ద్వితీయా విభక్తి

ఈ క్రింది అర్థములను బోధించు పదములకు ద్వితీయా విభక్తి వచ్చును.

I వాక్యమున కర్మను బోధించు పదమునకు

ఉదా: బాలః 'చంద్రం' ఆహ్వాయతి =
బాలుడు చంద్రుని పిలుచుచున్నాడు.
రామః 'గ్రామం' గచ్ఛతి = రాముడు
గ్రామమునుగూర్చి పోవుచున్నాఁడు.

N. B. తెలుగునవలె 'గ్రామమునకు' పోవుచున్నాడు =
'గ్రామస్య' గచ్ఛతి, అని అనరాదు.

II 'అధి' అను ఉపసర్గముతోఁగూడిన ఈ క్రింది ధాతువుల ఆధార వాచకమునకు

ఉదా: శీ:- విష్ణుః 'శేషం' అధిశేతే=విష్ణువు శేషుని
అధిష్ఠించుచున్నాడు
స్థా:- విష్ణుః 'గరుడం' అధ్యతిష్ఠత్ =విష్ణువు గరుడుని
అధిష్ఠించెను

ఆస్ :- విష్ణుః 'వైకుంఠం' అధ్యాస్తే=వైకుంఠమున నున్నాడు

వస్ :- కృష్ణః 'మధురాం' అధ్యవసత్ =కృష్ణుడు మధురనధివసించెను.

III ఈ క్రింది ఉపసర్గములతో గూడిన 'వస్' ధాతువు యొక్క ఆధారవాచకమునకు

ఉదా:-

| | | |
|---|---|---|
| ఆ :- | హరిః 'వైకుంఠం' ఆవసతి | =హరి వైకుంఠము నందున్నాడు. |
| అను:- | హరిః 'వైకుంఠం' ఉపవసతి | |
| ఉప :- | ,, అనువసతి | |

N. B. 'ఉపవసతి' అనుదానికి ఉపవాసము చేయుచున్నాడు అను అర్థమగుచో ఆధారవాచకమునకు ద్వితీయ రాదు. సప్తమి వచ్చును.

ఉదా: 'వనే' ఉపవసతి = వనమున ఉపవాసము చేయు చున్నాడు.

IV 'అభి,ని' ఈ రెండు ఉపసర్గములతో కూడిన 'విశ్' ధాతువుయొక్క ఆధారవాచకమునకు

ఉదా: దేవదత్తః 'సన్మార్గం' అభినివిశతే = దేవదత్తుడు సన్మార్గమును ప్రవేశించుచున్నాడు

V ఈ క్రింది పదములతో చేరిన పదములకు

ఉదా:-

1. అభితః:- 'కృష్ణం' అభితః = కృష్ణుని చుట్టును

2. పరితః:- 'కృష్ణం' పరితః = ,,
3. సమయా:- 'గ్రామం' సమయా = గ్రామ సమీపమున
4. నికషా:- 'గ్రామం' నికషా = ,,
5. ధిక్ :- ధిక్ 'త్వాం' = ఛీ నిన్ను
6. అంతరా:- 'త్వాం, మాం' అంతరా హరిః విద్యతే= నీ నా నడుమ హరి కలడు
7. అంతరేణ:- అంతరేణ 'హరిం' న సుఖం=హరిని విడిచిన సుఖము లేదు
8. అను:- 'జపం' అనుప్రావర్షత్ =జపము వెంట వర్షించెను. 'నదీం' అను అవసితా సేనా = నది వెంట సేన యున్నది
9. ఉభయతః:- ఉభయతః 'గ్రామం' = గ్రామమున కిరు వైపుల
10. సర్వతః:- సర్వతః 'నగరం' = నగరమంతట
11. ఉపర్యుపరి.- ఉపర్యుపరి 'భూమిం'=భూమికి కొంచెము పై భాగమున
12. అధోధః:- అధోధో భూమిం=భూమికి కొంచెము క్రింద
13. ప్రతి:- 'గ్రామం' ప్రతి = గ్రామమునుగూర్చి
14. హా:- హా 'కష్టం' = అయ్యో? కష్టము.

VI ఈ క్రింది అర్థములుగల ధాతువులను ప్రేరణార్థమునకు మార్చునపుడు వాని కర్త్రర్థమునందలి కర్తకు.

ఉదా:

1. గమనార్థక ధాతువులు

కర్త్రర్థక వాక్యము:-

'శత్రవః' స్వర్గం అగచ్ఛన్ = శత్రువులు స్వర్గమును పొందిరి.

ప్రేరణార్థక వాక్యము :-

శత్రూన్' స్వర్గం అగమయత్ = శత్రువులను స్వర్గమును పొందించెను.

N. B. ఈ క్రింది ధాతువుల కీ నియమము చెల్లదు.

నీ — నయతి భారం 'భృత్యః'
నాయయతి భారం 'భృత్యేన'
వహ్ — వహతి భారం 'భృత్యః'
వాహయతి భారం 'భృత్యేన'

కాని ప్రేరణార్థకమున ప్రేరకుడు పశుచోదకుడైనచో పై నియమము ప్రకారము ద్వితీయయే వచ్చును.

ఉదా: వాహాః రథం వహంతి.
సూతః వాహాన్ రథం వాహయతి.

2. జ్ఞానార్థక ధాతువులు

'మునయః వేదార్థం అవిదుః = మునులు వేదార్థమును తెలిసికొనిరి.

'మునీన్' వేదార్థం అవేదయత్ = మునులను వేదార్థమును తెలియపరచెను.

## 3. భక్షణార్థక ధాతువులు

'దేవాః అమృతం ఆశ్నన్ = దేవతలు అమృతమును భక్షించిరి.

'దేవాన్' అమృతం ఆశయత్ = దేవతలను అమృతమును భక్షింప జేసెను.

'బలీవర్దః' సస్యం భక్షయతి

గోపాలః 'బలీవర్దం' సస్యం భక్షయతి

N. B. ఈ క్రింది ధాతువుల కీ నియమము చెల్లదు.

ఖాద్ – 'వటుః' అన్నం ఖాదతి మాతా 'వటునా' అన్నం ఖాదయతి

అద్ – 'వటుః' అన్నం అత్తి మాతా 'వటునా' అన్నం ఆదయతి

ఇట్లే భక్షధాతువు నుపయోగించునపుడు భక్షింపబడినది. సస్యాది జీవవత్పదార్థము కానిచో పై నియమము చెల్లదు.

ఉదా: 'వటుః' అన్నం భక్షయతి మాతా 'వటునా' అన్నం భక్షయతి

## 4. శబ్దకర్మక (శబ్దము కర్మగాగల) ధాతువులు

'విధిః' వేదం అధీతవాన్ = విధి వేదమును చదివెను

'విధిం' వేదం అధ్యాపయత్ = విధిని వేదమును చదివించెను.

N. B. ఈ క్రింది ధాతువులకును పై నియమము చెల్లును.

భాషణార్థకములు. 'పుత్రః' ధర్మం భాషతే దేవదత్తః 'పుత్రం' ధర్మం భాషయతి

దృశ్ - 'భక్తః' హరింపశ్యతి పూజకః 'భక్తం' హరిం దర్శయతి

కృ - 'భృత్యః' కటం కరోతి స్వామీ 'భృత్యం' కటం కారయతి

హృ - 'భృత్యః' కటం హరతి స్వామీ 'భృత్యం' కటం హారయతి

పై రెండు (కృ, హృ) స్థలములయందును 'భృత్యేన' అనియును ఉండవచ్చును.

## 5. అకర్మక ధాతువులు

'పృథివీ' సలిలే ఆసీత్ =భూమి నీటియందున్నది.

'పృథ్వీం' సలిలే ఆసయత్ =భూమిని నీటియందుంచెను.

N. B కాని మిగిలిన ధాతువులను ప్రేరణార్థములోనికి మార్చునపుడు వాని కర్త్రర్థమునందలి కర్త తృతీయా విభక్తిలో నుండును,

ఉదా:

కర్త్రర్థక వాక్యము ప్రేరణార్థకవాక్యము

'దేవదత్తః' ఓదనం పచతి= 'దేవదత్తేన' ఓదనం

| | |
|---|---|
| దేవదత్తుడు అన్నము వండుచున్నాడు | పాచయతి=దేవదత్తుని చేత అన్నమును వండించుచున్నాడు. |

## ద్వితీయా విభక్తి – ద్వికర్మకములు

ఈ క్రింది అర్థములుగల ధాతువులను ప్రయోగించునపుడు రెండు కర్మవాచక పదములుండును. అందు ఒకదానిని 'ముఖ్య' కర్మ యనియును, మరియొక దానిని 'అముఖ్య' కర్మ లేక 'గౌణ' కర్మ యనియు నందురు.

ఉదా:

1. దుహ్ – గోపాలః 'గాం' పయః దోగ్ధి = గోపాలుడు గోవును పాలు పిండుచున్నాడు
2. యాచ్ – దరిద్రాః 'ధనికాన్' ధనం యాచన్తే= దరిద్రులు ధనికులను ధన మడుగుచున్నారు.
3. పచ్ – పాచకః 'తండులాన్' ఓదనం పచతి = వంటవాడు బియ్యమును అన్నము వండుచున్నాడు.
4. దండ్ – రాజా 'చోరాన్' శతం దండయతి = రాజు చోరులను నూరురూప్యములను దండించుచున్నాడు.
5. రుద్ – కృష్ణః 'వ్రజం గాం రుణద్ధి = కృష్ణుడు గొల్లపల్లెను గోవును అడ్డగించుచున్నాడు.

6. పృచ్ఛ్ – పథికః 'మాణవకం' పంథానం పృచ్ఛతి = పథికుడు మాణవకుని మార్గమడుగుచున్నాడు
7. చి – బాలికాః 'వృక్షాన్' పుష్పాణి చిన్వంతి = బాలికలు వృక్షములను పువ్వులు కోయుచున్నారు.
8. బ్రూ – గురుః 'శిష్యం' ధర్మం బోధయతి = గురువు శిష్యునిగూర్చి ధర్మమును బోధించుచున్నాడు.
9. శాస్ – ఆచార్యః 'శిష్యం' ధర్మం (శాస్తి) ఉపదిశతి = ఆచార్యుడు శిష్యునిగూర్చి ధర్మమును ఉపదేశించుచున్నాడు.
10. జి – రాజా 'శత్రుం' ధనం జయతి = రాజు శత్రువును ధనమును జయించుచున్నాడు.
11. మథ్ – దేవాః 'క్షీరనిధిం' సుధాం అమథ్నన్ = దేవతలు పాలసముద్రమును అమృతమును చిలికిరి.
12. ముష్ – చోరః 'దేవదత్తం' శతం అముష్ణాత్ = దొంగ దేవదత్తుని నూరురూపాయలను దొంగిలించెను.
13. నీ – గోపాలః 'గ్రామం' అజాం నయతి = గోపాలుడు గ్రామమును మేకను తోలుకొనిపోవుచున్నాడు.
14. హృ – ,, హరతి = హరించుచున్నాడు.
15. కృష్ – ,, కర్షతి = లాగుకొనిపోవుచున్నాడు.
16. వహ్ – ,, వహతి= మోయుచున్నాడు.

N, B, పై వాక్యములలో 'కొటేషన్' గుర్తుగల పదములు గౌణకర్మ వాచకములు.

## ద్వికర్మకములు – కర్మణిప్రయోగము

A పై ద్వికర్మక వాక్యములను కర్మార్థమునకు మార్చునపుడు కర్తకు తృతీయా విభక్తియు గౌణకర్మకు ప్రథమా విభక్తియు వచ్చును.

1. గోపాలేన 'గౌః' పయః దుహ్యతే = గోపాలునిచే గోవు పాలను పిండబడుచున్నది
2. దరిద్రైః 'ధనికాః' ధనం యాచ్యన్తే = దరిద్రులచే ధనికులు ధనమును యాచింపబడుచున్నారు.
3. పాచకేన 'తండులాః' ఓదనం పచ్యన్తే = వంటవానిచే బియ్యము అన్నమును(గా) వండబడుచున్నది.
4. రాజ్ఞా 'చోరాః' శతం దండ్యన్తే = రాజుచే దొంగలు నూరురూపాయలను దండింపబడుచున్నారు.
5. కృష్ణేన 'వ్రజః' గాం రుధ్యతే = కృష్ణునిచే వ్రజము గోవును అడ్డగింపబడుచున్నది.
6. పథికేన 'మాణవకః' పంథానం పృచ్ఛ్యతే = బాటసారిచే మాణవకుడు మార్గమును అడుగబడుచున్నాడు.
7. బాలికాభిః 'వృక్షాః' పుష్పాణి చీయన్తే = బాలికలచే వృక్షములు పూలను కోయబడుచున్నవి.
8. గురుణా 'శిష్యః' ధర్మం బోధ్యతే = గురువుచే శిష్యుడు ధర్మమును బోధింపబడుచున్నాడు

9. ఆచార్యేణ 'శిష్యః' ధర్మం ఉపదిశ్యతే (శిష్యతే) = ఆచార్యునిచే శిష్యుడు ధర్మమును ఉపదేశింపబడు చున్నాడు.

10. రాజ్ఞా 'శత్రవః' ధనం జీయన్తే – రాజుచే శత్రువులు ధనమును జయింపబడుచున్నారు.

11. దేవైః 'క్షీరనిధిః' సుధాం అమథ్యత = దేవతలచే పాలసముద్రము అమృతమును చిలుకబడెను.

12. చోరైః 'దేవదత్తః' శతం అముష్యత = దొంగలచే దేవదత్తుడు నూరురూపాయలను దొంగిలింపబడెను.

B కాని ఈ క్రింది ద్వికర్మకధాతువులను కర్మార్థమునకు మార్చునపుడు 'ప్రధాన కర్మ'కే ప్రథమావిభక్తి వచ్చును.

నీ – గోపాలకేన గ్రామం 'అజా' నీయతే = గోపాలకు నిచే గ్రామమునుగూర్చి మేక కొనిపోబడుచున్నది.

హృ – ... ... ... తీసికొనిపోబడుచున్నది.

కృష్ – ... ... ... లాగుకొనిపోబడుచున్నది

వహ్ – ... ... ... మోసికొనిపోబడుచున్నది.

తృతీయా విభక్తి

ఈ క్రింది అర్థములను బోధించు పదములకు తృతీయా విభక్తి వచ్చును:

1. కరణ (సాధన) వాచక పదములకు.

ఉదా: 'కుఠారేణ' కాష్ఠం ఛినత్తి = గొడ్డలితో కట్టెను కొట్టుచున్నాడు.

2. కర్త్రార్థక వాక్యమున కర్తృవాచక పదమునకు
ఉదా: 'రామేణ' రావణః అహన్యత (హతః) =
రామునిచే రావణుడు చంపబడెను.

3. హేతువాచక పదమునకు.

ఉదా:- 'పుణ్యేన' దృష్టః హరిః = పుణ్యముచేత హరి
చూడబడెను.

4. ఈ క్రింది పదములతో నన్వయించు (చేరు) పదములకు

ఉదా:

సహిత — 'సీతయా' సహితః = సీతతో కూడిన
సహ — 'సీతయా' సహ = సీతతో కూడా
వినా — 'సీతయా' వినా = సీతను విడచి
*సదృశ — 'సీతయా' సదృశీ = సీతతో సమానురాలు
సమాన — సీతయా సమానా = సీతతో సమానురాలు
తుల్య — సీతయా తుల్యా = సీతతో సమానురాలు
అలమ్ - అలం 'వాక్కలహేన = వాదులాటతో చాలును
కృతమ్ — కృతం 'భాషణేన — భాషణముతో చాలును.
కిమ్ — 'తేన' కిం = దానితో ఏమి?
కార్యమ్ — 'తేన' కార్యం నాస్తి = దానితో పని లేదు.
అర్థః — 'భవదాగమనేన' కః అర్థః భవిష్యతి =
మీ రాకచే నేమి ప్రయోజనము కలుగును.

---

*సదృశార్థక శబ్దములతో నన్వయించు పదములకు షష్ఠియు వచ్చును. ఉ॥ సీతాయాః సదృశీ (తుల్యా, సమానా, మొదలగునవి)

5. ప్రకృతి, గోత్ర, నామ మొదలగు శబ్దములకు.

ఉదా: 'ప్రకృత్యా' మృదుః = స్వభావముచేత మెత్తనివాడు.
'గోత్రేణ' గార్గ్యః = గోత్రముచేత గార్గ్యుడు.
'నామ్నా' దశరథః = పేరుచే దశరథుడు

6. ఫలప్రాప్తి సూచింపబడునపుడు 'కాల, మార్గ' వాచక శబ్దములకు.

ఉదా: 'అహ్నా' అనువాకః అధీతః = పగటితో అనువాకము చదువబడెను.
క్రోశేన అనువాకః అధీతః = క్రోశదూరములో చదువబడెను

7. ఏ అవయవముచే వికారమేర్పడునో ఆ యవయవమును తెలుపు పదమునకు.

ఉదా: 'అక్ష్ణా' కాణః = కంటిచే గ్రుడ్డివాడు.
'పాదేన' పంగుః = పాదముచే కుంటివాడు.

## చతుర్థీ విభక్తి

ఈ క్రింది అర్థములను బోధించు పదములకు చతుర్థీ విభక్తి వచ్చును.

1. దానార్థక ధాతుప్రయోగమున ప్రతిగ్రహీతృ (తీసికొనువాడు) వాచక పదమునకు.

ఉదా: 'విప్రాయ' గాం దదాతి = విప్రుని కొఱకు గోవు నిచ్చుచున్నాడు.

2. మనముచేయు పని ఎవరిని లేక దేనిని ఉద్దేశించియో అట్టివారిని లేక అట్టి దానిని తెలుపు పదమునకు—

ఉదా: దుఃఖాయ జీవతి = దుఃఖము కొఱకు జీవించుచున్నాడు.

మిత్రాయ ప్రతీక్షతే = మిత్రునికొఱకు ఎదురు చూచుచున్నాడు.

3. రుచ్ ధాతు ప్రయోగమున ప్రీతిజెందువానిని తెల్పు పదమునకు —

ఉదా: మహ్యాం ఫలాని రోచంతే = నా కొఱకు ఫలములు ఇష్టమగుచున్నవి.

4. స్పృహధాతువును ప్రయోగించునపుడు కోరబడు వస్తువును తెల్పు పదమునకు—

ఉదా: పుష్పేభ్యః స్పృహయతి = పూలకొఱకు ఆశపడుచున్నది.

5. ఈ క్రింది శబ్దములతో సంబంధించు పదములకు—

నమః— 'రామాయ' నమః = రామునికై నమస్కారము.

N. B. 'నమస్కరోతి' అను రీతిని క్రియతో 'నమః' శబ్దమును ప్రయోగించునపుడు ద్వితీయావిభక్తియే వచ్చును.

ఉదా: రామం నమస్కరోతి = రాముని నమస్కరించుచున్నాడు.

స్వస్తి— 'భవతే' స్వస్తి భవతు = నీకై మేలగుగాక.

అలమ్— 'స్నానాయ' అలమ్ = స్నానమునకై చాలును.

హితమ్— 'గోభ్యః' హితమ్ = గోవులకై హితము.

బలిః— 'కాకేభ్యః' బలిః = కాకులకై బలి

సుఖమ్— గవే సుఖమ్ = గోవుకై సుఖము.

6. తదర్థము (దానికొఱకు) అనునర్థమున

ఉదా: కుండలాయ అష్టాపదమ్ = కుండలమునకై బంగారు.

7. క్రోధ – ద్రోహ – ఈర్ష్య – అసూయ, ఈ అర్థముల నిచ్చు ధాతువులను ప్రయోగించునపుడు క్రోధాదులకు గురియగువారిని తెలుపు పదమునకు —

ఉదా: హరయే క్రుధ్యతి = హరికై కోపించుచున్నాడు.

పాండవేభ్యః ద్రుహ్యతి = పాండవులకై ద్రోహము చేయుచున్నాడు.

సుగ్రీవాయ ఈర్ష్యతి అసూయతి = సుగ్రీవునికై ఓసు లేక అసూయ చెందుచున్నాడు.

N. B. క్రుధ – ద్రుహ – ధాతువులు ఉపసర్గముతో కూడిన చో ద్వితీయా విభక్తి వచ్చును.

ఉదా: హరిం అభిక్రుధ్యతి = హరినిగూర్చి కోపించుచున్నాడు.

8. ఈ క్రింది వాక్యములను పరిశీలింపుడు.

1. 'ఫలాని ఆహర్తుం' యాతి = ఫలములను తెచ్చుటకు పోవుచున్నాడు.

2. ఫలేభ్యః యాతి = ఫలములకై పోవుచున్నాడు

పై వాక్యములలో మొదటివాక్యమునందలి 'ఆహర్తుం' తెచ్చుటకు అను తుమున్నంత పదమును తొలగించి కర్మ వాచకమగు ఫలశబ్దమునకు చతుర్థీ విభక్తిని చేర్చుటచే రెండవ వాక్యము ఏర్పడినది. కావున ఇట్టి వాక్యములలోని 'తుమున్నంత' పదములను తొలగించి వాని కర్మవాచక పదములమీద చతుర్థీ విభక్తిని వాడవచ్చును.

9. ఒక ధాతువుయొక్క తుమున్నంత పదమునకు బదులు దాని భావవాచక రూపమును చతుర్థీ విభక్తితో వాడవచ్చును.

ఉదా:

తుమున్నంతవాక్యము:

1. 'యష్టుం' యాతి=యజ్ఞము చేయుటకు పోవుచున్నాడు

2. 'భోక్తుం' ప్రతీక్షతే=తినుటకు ఎదురుచూచుచున్నాడు

3. 'స్నాతుం' అగచ్ఛత్ =స్నానము చేయుటకు పోయెను.

చతుర్థ్యంత భావవాచక వాక్యము:

1. 'యాగాయ' యాతి=యాగమునకై పోవుచున్నాడు.

2. 'భోజనాయ' ప్రతీక్షతే=భోజనమునకై ప్రతీక్షించుచున్నాడు.

3. స్నానాయ అగచ్ఛత్ =స్నానమునకై పోయెను.

10. గమనార్థక ధాతువుయొక్క కర్మవాచకమునకు—

ఉదా: 'గ్రామాయ' గచ్ఛతి = గ్రామమునకై వెడలుచున్నాడు

N. B. పై స్థలమునందు ద్వితీయయు వచ్చును.

ఉదా: 'గ్రామం' గచ్ఛతి = గ్రామమునుగూర్చి పోవుచున్నాడు.

11. అనాదరార్థమున 'మన్య' ధాతువుయొక్క కర్మకు

ఉదా: నత్వాం 'తృణాయ' మన్యే = నిన్ను గడ్డిపోచగా కూడ తలచుట లేదు.

N. B. పై స్థలమునందు ద్వితీయయు వచ్చును.

ఉదా: నత్వాం 'తృణం' మన్యే=నిన్ను గడ్డిపోచగా కూడ తలచుట లేదు.

12. ఉత్పాతములచే సూచింపబడునట్టిదానికి—

ఉదా: 'వాతాయ' కపిలా విద్యుత్=కపిలవర్ణముగల మెఱపు గాలి కొఱకు

13. క్లృప్ ధాతువును ప్రయోగించునపుడు సంపద్యమాన (ఏర్పడునది) వాచకమునకు—

ఉదా:

భక్తిః 'జ్ఞానాయ' కల్పతే=భక్తి జ్ఞానముకొఱకగుచున్నది

" " సంపద్యతే= " "

" " జాయతే= " "

14. ఆశృణోతి, ప్రతిశృణోతి అను ధాతువులను ప్రయోగించునపుడు ప్రేరణ వాచకమునకు—

ఉదా: 'విప్రాయ' గాం ప్రతిశృణోతి=విప్రునికై గోవును ఒప్పుకొనుచున్నాడు.

" " ఆశృణోతి= " "

## పంచమీ విభక్తి

ఈ క్రింది యర్థములు దేనినుండి యేర్పడునో అట్టి దానిని బోధించు పదమునకు పంచమీవిభక్తి వచ్చును.

I (1) అపాయము=విడివడుట 'గ్రామాత్' ఆయాతి = గ్రామమునుండి వచ్చుచున్నాడు

'నగరాత్' గచ్ఛతి=నగరమునుండి పోవుచున్నాడు

'వృక్షాత్' అపతత్ =వృక్షమునుండి పడెను.

'రాజ్యాత్' అపేతః = రాజ్యమునుండి తొలగినవాడు

(2) భయము—

'వ్యాఘ్రాత్' బిభేతి = వ్యాఘ్రమువలన భయపడుచున్నాడు

'చోరాత్' త్రస్యతి – దొంగవలన భయపడుచున్నాడు

(3) జుగుప్స = (ఏవగింపు)—

'పాపాత్' జుగుప్సతే = పాపమువలన ఏవగించుకొను
చున్నాడు

(4) పరాజయము—

ఉదా: 'అధ్యయనాత్' పరాజయతే – చదువుటవలన
అలసిపోవుచున్నాడు

(5) ప్రమాదము—

ఉదా: 'ధర్మాత్' ప్రమాద్యతి = ధర్మమునుండి ఏమరు
చున్నాడు

(6) గ్రహణము = (తీసికొనుట, తెలిసికొనుట)

ఉ॥ (a) రాజా 'ప్రజాభ్యః' కర మగృహ్ణాత్ = రాజు
ప్రజలనుండి పన్ను తీసికొనెను.

(b) 'గురోః' ఇమమర్థం అజానామ్ = గురువు వలన
నీ యర్థమును తెలిసికొంటిని

(7) భవనము (పుట్టుట)—

ఉ॥ (a) 'బ్రహ్మణః' ప్రజాః ప్రజాయంతే = బ్రహ్మవలన
ప్రజలు పుట్టుచున్నారు

(b) 'హిమవతః' గంగా ప్రభవతి = హిమవత్పర్వ
తమునుండి గంగ పుట్టుచున్నది

(8) రక్షణము—

ఉ॥ 'చోరాత్' రక్షతి (త్రాయతే) = చోరుని నుండి కాపాడుచున్నాడు

(9) దాగుట- కృష్ణః 'మాతుః' నిలీయతే = కృష్ణుడు తల్లినుండి దాగుచున్నాడు

(10) వారణము—

ఉ॥ 'యవేభ్యః' గాం వారయతి = యవలనుండి ఆవును వారించుచున్నాడు

(11) విరమణము

ఉ॥ 'పాపాత్' విరమతి = పాపమునుండి విరమించుచున్నాడు

II (1) అన్యార్థక శబ్దముల యవధి వాచకములకు

ఉదా: (a) 'కృష్ణాత్' అన్యః = కృష్ణునికంటె అన్యుడు

(b) ,, ఇతరః = ,, ఇతరుడు

(c) ,, పరః = ,, పరుడు

'కృష్ణాత్' ఋతే = కృష్ణుని విడిచి

(2) దిగ్వాచక శబ్దముల యవధి వాచకములకు

ఉ॥ (a) 'వనాత్' పూర్వః గ్రామః = వనమునుండి తూర్పున గ్రామము

(b) 'చైత్రాత్' పూర్వః ఫాల్గునః = చైత్రమాసము కంటె ముందు ఫాల్గున మాసము

(3) ప్రభృత్యర్థక శబ్దముల యవధి వాచకములకు

ఉ॥ 'బాల్యాత్' ప్రభృతి=బాల్యమునుండి
'బాల్యాత్' ఆరభ్య= ,,

(4) 'అంచ్' ధాతువు ఉత్తరమునగల పదముల యవధి వాచకములకు

ఉ॥ ప్రాక్ 'వనాత్' నగరీ వర్తతే=వనమునకంటె ముందు నగరము కలదు

N.B. ఇచట 'ప్రాక్' అనునది 'అంచ్' ధాతువు ఉత్తర పదముగా కలది. ఇట్లే 'ప్రత్యక్' మొ॥

(5) ఈ క్రింది శబ్దములతో సంబంధించు పదములకు

(a) ఆరాత్

ఉ॥ 'దేవాలయాత్' ఆరాత్ = దేవాలయ సమీపమున

(b) బహిః

ఉ॥ 'గ్రామాత్' బహిః = గ్రామమునకు వెలుపల

(c) ఆ (వఱకు)

ఉ॥ 'ఆముక్తేః' సంసారః అనువర్తతే = మోక్షము వఱకును సంసారము అనువర్తించుచుండును

III నియమపూర్వక విద్యాస్వీకరణమున బోధకుని తెల్పు పదమునకు—

ఉ॥ 'ఉపాధ్యాయాత్' అధీతే=ఉపాధ్యాయునినుండి చదువుకొనుచున్నాడు

IV హేతువాచక పదమునకు

ఉ॥ (a) 'జ్ఞానాత్' ముక్తిః = జ్ఞానమువలన మోక్షము

(b) 'త్వదాగమనాత్' ధన్యోఽస్మి=నీ రాకవలన ధన్యుడను

(c) పర్వతః వహ్నిమాన్, 'ధూమాత్'=పర్వతము నిప్పుకలది, ధూమము వలన

(c) నాస్తి ఘటః 'అనుపలబ్ధేః=ఘటము లేదు, కనుపించకపోవుట వలన

V ఈ క్రింది పదములను పరిశీలింపుడు.

1. 'ప్రాసాదం' ఆరూహ్య ప్రేక్షతే= మేడనెక్కి చూచుచున్నాడు

2. 'ప్రాసాదాత్' ప్రేక్షతే=మేడనుండి చూచుచున్నాడు

మొదటి వాక్యమునందలి 'ఆరుహ్య' (ఎక్కి) అను ల్యబంతపదమును తొలగిరచి, కర్మవాచక మగు 'ప్రాసాద' శబ్దమునకు పంచమీ విభక్తి చేరుటచే రెండవవాక్య మేర్పడినది.

కావున ఇట్టి వాక్యములందలి ల్యబంతములను, లేక క్త్వాంతములను తొలగించి, వాని కర్మవాచక పదముల మీాద పంచమీా విభక్తిని వాడవచ్చును.

VI (a) కాలమును మార్గమును దేనినుండి కొలుతురో, దానిని తెలుపు పదమునకు 'పంచమీ' విభక్తి వచ్చును. అట్టిదానితో కూడిన 'మార్గవాచక' శబ్దమునకు 'ప్రథమా' విభక్తి కాని 'సప్తమీ' విభక్తి కాని వచ్చును.

ఉదా॥ 'వనాత్' గ్రామః 'యోజనం = వనమునుండి గ్రామము ఆమడ

'వనాత్' గ్రామః 'యోజనే' వర్తతే=వనము నుండి గ్రామము యోజన దూరమున కలదు

(b) కాలవాచక శబ్దమునకు మాత్రము సప్తమియే వచ్చును.

ఉదా: కార్తిక్యాః ఆగ్రహాయణీ "మాసే" = కార్తీకము నుండి ఆగ్రహాయణి నెలలో

VII దూర, అంతిక శబ్దములకు

ఉదా: గ్రామస్య దూరం, 'దూరాత్' దూరేణ(వా) – గ్రామమునకు దూరమున

గ్రామస్య 'అన్తికాత్' అంతికేన(వా) – గ్రామమునకు సమీపమున

N B పై శబ్దములు విశేషణములైనచో విశేష్యముయొక్క లింగవిభక్తులే యగును.

ఉదా: 'దూరః' పంథాః — దూరమైన మార్గము.

VIII పృథక్, నా, నానా వీనితో సంబంధించిన పదములకు.

ఉదా: 'రామాత్' వినా = రాముని విడిచి
' ' పృథక్ = రామునికంటె వేరుగా
' ' నానా = ,,

IX స్తోక, అల్ప కృచ్ఛ్ర, కతిపయ శబ్దములకు.

ఉదా: 'స్తోకాత్' ముక్తః = కొద్దినుండి విడిచిపెట్టబడెను
'అల్పాత్' =
'కృచ్ఛ్రాత్' =
'కతిపయాత్' =

NB ఈ శబ్దములకు తృతీయా విభక్తియు వచ్చును.

ఉదా: 'స్తోకేన' ముక్తః. ఇట్లే అల్ప, కృచ్ఛ్ర, కతిపయ శబ్దములకును తృతీయా విభక్తి వచ్చును.

— షష్ఠీ విభక్తి —

ఈ క్రింది అర్థములను బోధించు పదములకు షష్ఠీ విభక్తి వచ్చును.

I సంబంధార్థబోధక పదములకు.

ఉదా: 'రాజ్ఞః' అశ్వః = రాజుయొక్క గుఱ్ఱము.

'బాలకస్య' పుస్తకమ్ = బాలునియొక్క పుస్తకము

II (a) హేతుశబ్ద ప్రయోగమున హేతువాచక పదమునకు

ఉదా: 'అన్నస్య' హేతోః వసతి = అన్నముయొక్క
కారణమువలన ఉంటున్నాడు

(b) సర్వనామములతోఁ గూడిన హేతు శబ్దములకు

ఉదా: కస్య 'హేతోః = ఏ కారణమున

NB: ఇచట తృతీయయు వచ్చును.

ఉదా॥ కేన 'హేతునా' వసతి

III అతస్ ప్రత్యయాంతమగు పదముతోను, ఆ యర్థము గల పదములతోను సంబంధ మున్నపుడు అవధివాచక శబ్దమునకు.

ఉదా॥ 'గ్రామస్య' దక్షిణతః = గ్రామమునకు దక్షిణమున
'దేవాలయస్య' పురః (పురస్తాత్) = దేవాలయ
మునకు ముందు

'వృక్షస్య' ఉపరి = వృక్షముయొక్క పైభాగమున

IV ఏనస్ ప్రత్యయాంత శబ్దప్రయోగమున, అవధివాచక శబ్దమునకు—

ఉదా॥ దక్షిణేన 'గ్రామస్య' దేవాలయో విద్యతే =
గ్రామమునకు దక్షిణముగా దేవాలయము కలదు

N.B: ఇచట ద్వితీయయు వచ్చును.

ఉదా॥ దక్షిణేన 'గ్రామం' దేవాలయో విద్యతే

V కృత్వోర్థ ప్రయోగమున కాలవాచక శబ్దమునకు

ఉదా॥ దేవదత్తః 'అహ్నః' పంచకృత్వః భోజనం కరోతి= దేవదత్తుడు పగలు అయిదుమార్లు భోజనము చేయుచున్నాడు.

VI కృత్ప్రత్యయ సంబంధమున కర్తృవాచక కర్మవాచక పదములకు—

ఉదా॥ 'జగతః' స్రష్టా బ్రహ్మ=జగత్తుయొక్క స్రష్ట బ్రహ్మ
జగత్ 'బ్రహ్మణః' సృష్టిః=జగత్తు బ్రహ్మయొక్క సృష్టి

VII దూర, అంతిక అను నర్థములనిచ్చు శబ్దముల సంబంధమునం దవధివాచక శబ్దములకు—

ఉదా॥ 'గ్రామస్య' దూరం = గ్రామమునకు దూరము.
'నగరస్య' అంతికం = నగరమునకు సమీపము

N.B: పంచమియు వచ్చును. గ్రామాత్ దూరం, అన్తికం

VIII వర్తమానార్థమునను, అధికరణార్థమునను కల 'క్త' ప్రత్యయాంత శబ్దముయొక్క కర్తృవాచక పదమునకు

ఉదా॥ బుద్ధః 'రాజ్ఞాం' ఇష్టః = బుద్ధుడు రాజులకు ఇష్టుడు
ఇదం 'ఏషాం' ఆసితం=ఇది వీరు కూర్చొనినది.

NB: ఈ క్రింది కృత్ప్రత్యయ స్థలములందు పై విధముగ షష్ఠీ విభక్తి రాదు.

ఉదా॥ లాదేశము* :- సృష్టిం కుర్వన్ బ్రహ్మ = సృష్టిని చేయుచున్న బ్రహ్మ

హరిం దిదృక్షుః = హరిని చూడగోరినవాడు

ఉక :- దైత్యాన్ ఘాతుకః = దైత్యులను చంపినవాడు

NB: 'లక్ష్మ్యాః' కాముకః హరిః = హరి లక్ష్మికి కాముకుడు. ఇచట షష్ఠి వచ్చినది.

అవ్యయ :- జగత్ సృష్ట్వా, జగత్తును సృష్టించి

సుఖం కర్తుం = సుఖమును కలుగజేయుటకు

క్త ప్రత్యయము :- విష్ణునా హతాః దైత్యాః = విష్ణుని చే దైత్యులు హతులైరి

క్తవత్ :- దైత్యాన్ హతవాన్ విష్ణుః = విష్ణువు దైత్యులను చంపెను

ఖలర్థ :- ఈషత్కరః ప్రపంచో హరిణా = హరిచే ప్రపంచము సులభముగ సృజింపదగినది

IX కృత్యప్రత్యయాంతములగు తవ్యత్, అనీయర్, ణ్యత్, యత్ ప్రత్యయాంత శబ్దముల కర్తృవాచకస్థధమునకు–

---

* శతృ, శానచ్, ఉ, మొదలగు ప్రత్యయములు లాదేశములు.

ఉ॥ మమ సేవ్యో హరిః = నాకు సేవ్యుడు హరి

N. B. ఈ ప్రత్యయాంత శబ్దముల కర్తకు తృతీయయు వచ్చును.

ఉ॥ మయా సేవ్యో హరిః = నాచే సేవ్యుడు హరి

X స్మరణార్థక ధాతువుల కర్మకు.

ఉ॥ రామస్య పాదపద్మయోః స్మరామి = రాముని పాదపద్మములకు(ను) స్మరింతును.

XI తృప్త్యర్థక ధాతువుల కరణ వాచక పదములకు

ఉ॥ ఫలానాం తృప్తః = ఫలములకు తృప్తినొందెను.

N. B. తృప్త్యర్థక ధాతువుల కరణవాచక పదములకు తృతీయయు వచ్చును.

ఉ॥ ఫలైః తృప్తః = ఫలముల చేత తృప్తుడైనాడు

XII నిర్ధారణార్థమున.

'ప్రాణినాం' నరః శ్రేష్ఠః = ప్రాణులలో నరుడు శ్రేష్ఠుడు.

XIII ఆశీరర్థమున ఆయుష్య, మద్ర, భద్ర, కుశల, సుఖ, హిత, అర్థ శబ్దములతో సంబంధించిన పదమునకు.

ఉ॥ 'కృష్ణస్య' ఆయుష్యం భూయాత్ = కృష్ణునకు ఆయుష్యము కలుగును గాక.

N. B. పైస్థలమునందు చతుర్థియు వచ్చును.

ఉ॥ 'కృష్ణాయ' ఆయుష్యం భూయాత్ = కృష్ణునకు ఆయుష్యము కలుగునుగాక!

## — సప్తమీ విభక్తి —

A 1. అధికరణవాచక శబ్దమునకు సప్తమి వచ్చును.

ఉదా॥ రామః 'గృహే' తిష్ఠతి = రాముడు గృహమున నున్నాడు

'మోక్షే' ఇచ్ఛా అస్తి = మోక్షమున ఇచ్ఛ గలదు

'సర్వేషు' పరమాత్మా అస్తి = అన్నింటియందును పరమాత్మ కలదు

2. సాధు, అసాధు శబ్దములను ప్రయోగించునపుడు అధికరణవాచక శబ్దములకు సప్తమి వచ్చును.

ఉదా॥ కృష్ణః మాతరి సాధుః = కృష్ణుడు తల్లి విషయమున సాధువు

కృష్ణః మాతులే అసాధుః = కృష్ణుడు మేనమామ విషయమున అసాధువు.

### B భావలక్షణము (సతిసప్తమి)

1. ఒక క్రియచే మరియొక క్రియ సూచింపబడునపుడు క్రియా సూచక విశేషణమునకును దాని విశేష్యమునకును

సప్తమి వచ్చును. ఇట్టి సప్తమ్యంత విశేషణము తన విశేష్యమునుబట్టి పుంలింగము లేక నపుంసకలింగము అయినచో దాని వెనుక 'సతి' (ద్వి.వ.సతోః, బ.వ.సత్సు) అనియును స్త్రీలింగమైనచో 'సత్యాం' (ద్వి.వ.సత్యోః. బ.వ. సతీషు) అనియును ప్రయోగింపబడును. కావుననే దీనికి 'సతిసప్తమి' యని పేరు. సాధారణముగ క్రియా సూచక విశేషణములు కృదంతములుగ నుండును.

ఉదా॥ మయి 'ఖాదతి'సః అగచ్ఛత్ = నేను తినుచుండగా వాడు వెళ్లెను

N. B సతి, సత్యాం, అను వీటిని విడిచియు పెట్టవచ్చును.

ఉదా: మయి 'ఖాదతి'సః అగచ్ఛత్ = నేను తినుచుండగా వాడు వెళ్లెను. కాని ఇచట 'ఖాదతి'ని లట్. ప్ర.పు.ఏ.వ గ భావింపరాదు. ఇది 'ఖాదత్' శబ్దముయొక్క సప్తమ్యేకవచనము. ఇట్లే అంతటను గుర్తించునది.

2. కేవలము 'ఉండగా' అనునర్థమున సతి, సత్యాం, అని మాత్రమే ప్రయోగింపబడును.

ఉదా సూర్యే 'సతి' కుతః తమః భవతి = సూర్యుడు 'ఉండగా' చీకటి ఎట్లు కలుగును?

దేవ్యాం 'సత్యాం' కుతః భయం = దేవి యుండగా ఎందుకు భయము?

N.B. ఇట్టి స్థలములయందు 'సతి' 'సత్యాం' లకు బదులు తిష్ఠతి, తిష్ఠన్త్యాం, లేక విద్యమానే, విద్యమానాయాం మొదలగునవియును ప్రయోగింపబడును. అపుడు 'తిష్ఠతి (సతి)', 'తిష్ఠన్త్యాం (సత్యాం)' అని వాటి రూపము లని యూహింపవలెను.

ఉదా॥ సూర్యే 'తిష్ఠతి సతి' కుతః తమః భవతి —
దేవ్యాం విద్యామానాయాం సత్యాం కుతః భయం-

3. సాధారణముగ ఈ క్రింది కృదంత పదములు సప్తమ్యంతములై క్రియాసూచక విశేషణము లగును.

తృచ్ - కర్ణే 'దాతరి' సతి=కర్ణుడు దాతయై యుండగా
త్వయి 'పాఠయితరి' సతి=నీవు చదివించువాడవై యుండగా

| | | |
|---|---|---|
| తవ్య | కార్యే 'కర్తవ్యే' | కార్యము |
| అనీయర్ | 'కరణీయే' | చేయబడవలసి |
| ణ్యత్, యత్ | 'కార్యే' | యుండగా. |

క్త - రామే 'గతే' సతి=రాముడు వెళ్ళగా
సీతాయాం 'గతాయాం' సత్యాం=సీత వెళ్ళగా

క్తవత్ - మయి 'గతవతి' సతి=నేను వెళ్ళగా
సోదర్యాం 'గతవత్యాం' సత్యాం=సోదరి వెళ్ళగా

శతృ - త్వయి 'పఠతి' సతి=నీవు చదువుచుండగా
గురౌ 'పాఠయతి' సతి=గురువు చదివించుచుండగా

శానచ్ - గురౌ 'విద్యమానే'—గురువు ఉండగా

రామాయణే 'పఠ్యమానే'=రామాయణము
చదువబడుచుండగా

పుస్తకేషు 'పాఠ్యమానేషు' సత్సు=పుస్తకములు
చదివింపబడుచుండగా

N. B. సతిసప్తమ్యంత పదములు పై విధముగ చేత్=చో అను సర్థమునుకూడా ఇచ్చును. ఉదా॥ తస్య సత్త్వే= వాడు ఉన్నచో, అసత్త్వే=లేనిచో, కృతే=చేయబడినచో, మొ. పై సతిస ప్తమ్యంతములకు బదులు క్రమముగ అస్తి చేత్, అక్రియత చేత్, అనియును చెప్పవచ్చును.

4. తమ విశేష్యముల లింగవచనములనుబట్టి క్రియాసూచక విశేషణముల లింగవచనములు మారును.

పుంలింగమున

ఉదా॥ ఏ. బాలే 'పఠతి' సతి=బాలుడు చదువుచుండగా

ద్వి. బాలయోః 'పఠతోః సతోః'=(ఇద్దరు)
చదువుచుండగా

బ. బాలేషు పఠత్సు సత్సు=బాలురు చదువు
చుండగా

N B: నపుంసకలింగమునను పై విధముగనే యుండును.
మిత్రే పఠతి సతి=మిత్రుడు చదువుచుండగా మొ.

స్త్రీలింగమున

ఏ. బాలికాయాం 'పఠన్త్యాం సత్యాం'=బాలిక
చదువుచుండగా

ద్వి. బాలికయోః 'పఠన్త్యోః సత్యోః'=(ఇద్దరు) బాలికలు చదువుచుండగా

బ. బాలికాసు 'పఠన్తీషు సతీషు' = బాలికలు చదువు చుండగా

ఇట్లే ఇతర కృదంతములను ఆయా లింగములలోనికి వచనములలోనికి మార్చుకొనవలయును.

5. క్రియాసూచక విశేషణములను వ్యతిరేకార్థమున ప్రయోగించునపుడు హలాది రూపములకు ముందు అకారమును, అజాది రూపములకు ముందు 'అన్' అనియును చేర్పవలెను.

ఉదా॥ బాలే అపఠితరి=బాలుడు చదువనివాడై యుండగా
త్వయి అనాగతే=నీవు రాక యుండగా

6. అనాదరార్థమున 'సతిసప్తమి'కి బదులు 'షష్ఠి'యు వచ్చును.

ఉదా॥ భార్యాయాం రుదన్త్యాం ప్రావ్రాజీత్
భార్యాయాః రుదన్త్యాః ప్రావ్రాజీత్

7. నిర్ధారణమున షష్ఠిగాని సప్తమిగాని వచ్చును.

మృగాణాం సింహః శ్రేష్ఠః=మృగములలో సింహము శ్రేష్ఠము

మృగేషు సింహః శ్రేష్ఠః=మృగములయందు సింహము శ్రేష్ఠము.

# నాల్గవ ప్రకరణము

## సంధులు

రెండు పదముల కలయిక సంధి - సంధియందు మొదటి పదముయొక్క చివరి యక్షరము రెండవ పదముయొక్క మొదటి యక్షరము కలిసి మార్పులను పొందును, ప్రకృతి ప్రత్యయములకును, ధాతు - ఉపసర్గములకును, సమాసము నందలి పదములకును సంధి నిత్యము.*

A అచ్ సంధి B విసర్గ సంధి C హల్ సంధి యని సంధులు మూడు విధములు.

### A అచ్ సంధి

1. సవర్ణదీర్ఘ సంధి —

రెండు సమానములైన అచ్చులు కలిసినచో నవి దీర్ఘముగా మారును.

A అ+అ=ఆ రామ+అర్పణమ్=రామార్పణమ్

అ+ఆ=ఆ రామ+ఆలయః=రామాలయః

ఆ+అ=ఆ మహా+అనుభావః=మహానుభావః

ఆ+ఆ=ఆ మహా+ఆశయః=మహాశయః

---

* శ్లో॥ సంధిరేకపదే నిత్యా నిత్యా ధాతూపసర్గయోః
నిత్యా సమాసే వాక్యే తు సా వివక్షామపేక్షతే॥

B ఇ + ఇ = ఈ కవి + ఇంద్రః = కవీంద్రః

ఇ + ఈ = ఈ క్షితి + ఈశ్వరః = క్షితీశ్వరః

ఈ + ఇ = ఈ మహీ + ఇంద్రః = మహీంద్రః

ఈ + ఈ = ఈ గౌరీ + ఈశః = గౌరీశః

C ఉ + ఉ = ఊ భాను + ఉదయః = భానూదయః

ఉ + ఊ = ఊ భాను + ఊష్మ = భానూష్మ

ఊ + ఉ = ఊ చమూ + ఉపేతః = చమూపేతః

ఊ + ఊ = ఊ వధూ + ఊరుః = వధూరుః

D ఋ + ఋ = ౠ పితృ + ఋణమ్ = పితౄణమ్

2. గుణసంధి —

అ, ఆ లకు ఇ, ఈ, ఉ, ఊ, ఋలు పరములైనపుడు అవి క్రమముగ ఏ. ఓ. అర్ లుగ మారును.

A అ + ఇ = ఏ గజ + ఇంద్రః = గజేంద్రః

ఆ + ఇ = ఏ మహా + ఇంద్రః = మహేంద్రః

అ + ఈ = ఏ సుర + ఈశ్వరః = సురేశ్వరః

ఆ + ఈ = ఏ రమా + ఈశః = రమేశః

B అ + ఉ = ఓ సూర్య + ఉదయః = సూర్యోదయః

ఆ + ఉ = ఓ గంగా + ఉదకమ్ = గంగోదకమ్

అ + ఊ = ఓ సముద్ర + ఊర్మిః = సముద్రోర్మిః

ఆ + ఊ = ఓ మహా + ఊర్మిః = మహోర్మిః

C అ + ఋ = అర్ దేవ + ఋషిః = దేవర్షిః
ఆ + ఋ = అర్ మహా + ఋషిః = మహర్షిః

3. వృద్ధిసంధి —

అ, ఆ లకు ఏ, ఐ, లు పరములైనపుడు అవి 'ఐ' గను ఓ, ఔలు పరములైనపుడు 'ఔ'గను మారును.

A అ + ఏ = ఐ భీష్మ + ఏకాదశీ = భీష్మైకాదశీ
ఆ + ఏ = ఐ ధరా + ఏక దేశః = ధరైక దేశః

B అ + ఐ = ఐ చిత్త + ఐకాగ్ర్యం = చిత్తైకాగ్ర్యం
ఆ + ఐ = ఐ మహా + ఐశ్వర్యమ్ = మహైశ్వర్యమ్

C అ + ఓ = ఔ వన + ఓషధిః = వనౌషధిః
ఆ + ఓ = ఔ మహా + ఓషధిః = మహౌషధిః
అ + ఔ = ఔ బాల + ఔత్సుక్యం = బాలౌత్సుక్యం
ఆ + ఔ = ఔ మాలా + ఔత్కృష్ట్యం = మాలౌత్కృష్ట్యం

4. పూర్వరూపసంధి —

ఏ, ఓల కంటె పరమైన అకారము లోపించును. ఇచట లోపించిన అకారమును గుర్తించుటకు ఈ (ఽ) గుర్తునుపయోగింతురు.

ఏ + అ = ఏ హరే + అవ = హరేఽవ
ఓ + అ = ఓ విష్ణో + అవ = విష్ణోఽవ

NB: కాని గో+అగ్రం=గోఽగ్రం, గవాగ్రం అనియును గో+ఇంద్రః = గవేంద్రః అనియును అగును.

5. యణాదేశసంధి —

ఇ, ఈ, ఉ, ఊ, ఋ లను అచ్చులు పరములైనచో అవి క్రమముగ య్, వ్, ర్ లుగా మారును.

ఇ - య్ దధి+ఓదనః = దధ్యోదనః
ఈ - య్ గౌరీ+అంఘ్రీ = గౌర్యంఘ్రీ
ఉ - వ్ మధు+అరిః = మధ్వరిః
ఊ - వ్ వధూ+అన్వేషణం = వధ్వన్వేషణం
ఋ - ర్ భ్రాతృ+ఆశ్రయః = భ్రాత్రాశ్రయః

ఇట్లే ఇతరాచ్చులు పరములైనప్పుడును ఊహించునది.

6. అయవాయావాదేశసంధి —

A అయాదేశసంధి - అచ్చు పరమైనచో పదముచివరి ఏకారము 'అయ్'గా మారును.

ఉదా: హరే+ఇహ = హరయిహ. ఇందు యకారమునకు లోపమున్ను వచ్చును. హరఇహ

B అవాదేశసంధి - అచ్చు పరమైనచో పదము చివరి ఓకారము 'అవ్' గా మారును.

ఉదా: విష్ణో+ఇహ = విష్ణవిహ - ఇందు వకారమునకు లోపమున్ను వచ్చును. విష్ణఇహ

C ఆయాదేశసంధి – అచ్చు పరమైనచో పదముచివరి ఐకారము 'ఆయ్'గా మారును.

ఉదా: దేవ్యై + అర్పయ = దేవ్యాయర్పయ. ఇచటి యకారమునకు లోపమున్ను వచ్చును.

ఉదా: దేవ్యాఅర్పయ  సై + అకః = సాయకః

D ఆవాదేశసంధి —

అచ్చు పరమైనచో పదము చివరి ఔకారము 'ఆవ్'గా మారును.

ఉదా: గురౌ + ఆగతే = గురావాగతే.

ఇచటి వకారమునకు లోపమున్ను వచ్చును.

ఉదా: గురాఆగతే  పో + అకః = పావకః

7. ప్రకృతిభావసంధి —

ఈ క్రింది సందర్భములయందు అచ్చులకు సంధి రాదు. ఇట్లు సంధి రాకుండుటను ప్రకృతిభావ సంధి యందురు.

a దూరమునుండి పిలుచునపుడు – మిత్ర + ఆగచ్ఛ = మిత్ర ఆగచ్ఛ, కృష్ణ + ఇహ = కృష్ణ ఇహ.

b ఈ, ఊ, ఏ లు చివరగల ద్వివచన రూపములకు —

ఉ॥ హరీ + ఏతౌ = హరీ ఏతౌ

విష్ణూ + ఇమౌ = విష్ణూ ఇమౌ

బాలికే + ఆసాతే = బాలికేఆసాతే

c అమీ, అమూ శబ్దములకు —

ఉ॥ అమీ + ఈశాః = అమీ ఈశాః

అమూ + ఆసాతే = అమూ ఆసాతే

d ఓకారాన్త నిపాతములకు —

ఉ॥ అహో + ఈశాః = అహో ఈశాః

8. అచ్చులకు హల్లులు పరములైనచో ఎట్టి మార్పు కలుగదు. కాని 'ఛ' కారము పరమైనచో నది 'చ్ఛ' కారముగ మారును. ఉ॥ సిత + ఛత్రం = సితచ్ఛత్రం

NB: దీర్ఘాచ్చుమీఁద నైనచో ఎట్టి మార్పు ఉండదు.

ఉ॥ లక్ష్మీ + ఛత్రం = లక్ష్మీఛత్రం.

## B విసర్గసంధి

I (a) పదము చివరి అకారముమీఁది విసర్గములకు అకారము పరమైనచో ఆ రెంటికిని కలిపి ఓకారము వచ్చును. * (అః + అ = ఓ)

ఉ॥ రామః + అత్ర = రామోఽత్ర

శివః + అర్చ్యః = శివోఽర్చ్యః

---

* ఇట్టి స్థలములయందు లోపించిన అకారమును గుర్తించుటకు ఈ (ఽ) గుర్తు నుంచుదురు. దీనిని అకారప్రశ్లేష మందురు.

(b) ఈ క్రింది అచ్చులు పరములైనచో పదము చివరి అకారముమీది విసర్గములు లోపించును.

ఆ - రామః + ఆగచ్ఛతి = రామ ఆగచ్ఛతి

ఇ - బాలః + ఇహ = బాల ఇహ

ఈ - కృష్ణః + ఈహతే = కృష్ణ ఈహతే

ఉ - నటః + ఉత్సహతే = నట ఉత్సహతే

ఊ - రామః + ఊహతే = రామ ఊహతే

ఋ - గోవిందః + ఋణమ్ = గోవింద ఋణమ్

ఏ - రామః + ఏతి = రామ ఏతి

ఐ - బాలః + ఐతిహ్యం = బాల ఐతిహ్యం

ఓ - పాచకః + ఓదనం = పాచక ఓదనమ్

ఔ - వైద్యః + ఔషధమ్ = వైద్య ఔషధమ్

(c) ఈ క్రింది హల్లులు పరములైనపుడు పదము చివరి అకారముమీది విసర్గములకు అర్ధక గపలు (ᳲ) వచ్చును. లేక విసర్గములు అట్లే యుండును. *

---

* ఈ క్రింది యుదాహరణములు ఈ నియమమునకు వ్యతిరేకములు.

భాః + కరః = భాస్కరః    వాచః + పతిః = వాచస్పతిః

అయః + కాన్తః = అయస్కాన్తః    పయః + కుంభః = పయస్కుంభః

పయః + పాత్రం = పయస్పాత్రం    అయః + కారః = అయస్కారః

నమః + కారః = నమస్కారః    పురః + కారః = పురస్కారః

తిరః + కారః = తిరస్కారః    యశః + కామః = యశస్కామః మొ॥

క - రామః + కరోతి = రామఃకరోతి - రామః కరోతి

ఖ - కృషీవలః + ఖనతి = కృషీవలఃఖనతి - కృషీవలః ఖనతి

ప - బాలః + పతతి = బాలఃపతతి - బాలః పతతి

ఫ - వృక్షః + ఫలతి = వృక్షఃఫలతి - వృక్షః ఫలతి

(d) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి అకారముమీది విసర్గములు ఆ అకారముతోకూడా ఓకారముగా మారును. (అః = ఓ) *

గ - వైశ్యః + గణయతి = వైశ్యోగణయతి

ఘ - అర్చకః + ఘంటాం = అర్చకోఘంటాం

జ - రామః + జగామ = రామోజగామ

డ - కాకః + డయతే = కాకోడయతే

ఢ - శివః + ఢక్కాం = శివోఢక్కాం

ద - దేవః + దయతే = దేవోదయతే

---

* ప్రాతః, పునః, మొదలగు అవ్యయములకు ఈ హల్లులు పరములైనచో విసర్గములకు రేఫము వచ్చును,

ఉ॥ పునః + గచ్ఛతి = పునర్గచ్ఛతి

ప్రాతః + యచ్ఛతి = ప్రాతర్యచ్ఛతి

కాని రేఫము పరమైనచో విసర్గములకు ముందుండు అచ్చులకు దీర్ఘము వచ్చును.

ఉ॥ పునః + రమతే = పునారమతే మొ.

ధ - బాలః + ధత్తే = బాలోధత్తే

న - శిష్యః + నమతి = శిష్యోనమతి

బ - శునకః + బుక్కతి = శునకోబుక్కతి

భ - శునకః + భషతి = శునకోభషతి

మ - వృద్ధః + మత్సరీ = వృద్ధోమత్సరీ

య - నృపః + యచ్ఛతి = నృపోయచ్ఛతి

ర - భేకః + రటతి = భేకోరటతి

ల - నరః + లభతే = నరోలభతే

వ - బాలః + వాంఛతి = బాలోవాంఛతి

హ - బాలః + హసతి = బాలోహసతి

N B: ఏషః, సః, అనువానికి పై హల్లులు పరములైనచో విసర్గలు లోపించును.

ఉ॥ ఏషః + గచ్ఛతి = ఏషగచ్ఛతి

సః + దదాతి = సదదాతి

(e) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి అకారముమీాది విసర్గములు 'శకార'ముగ మారును.

చ - వృక్షః + చలతి = వృక్షశ్చలతి

ఛ - సింహః + ఛాయాం = సింహశ్ఛాయాం

శ - బాలః + శేతే = బాలశ్శేతే

(f) ఈ క్రింది హల్లులు పరమైనపుడు పదము చివరి అకారముమీది విసర్గములకు 'షకార'ము వచ్చును.

ట - రామః + టీకతే = రామష్టీకతే

ష - దేవః + షడాననః = దేవష్షడాననః

(g) ఈ క్రింది హల్లులు పరములైనపుడు పదము చివరి అకారముమీది విసర్గములు 'సకార'ముగ మారును.

త - కృష్ణః + తథా = కృష్ణస్తథా

స - దేవః + సర్వత్ర = దేవస్సర్వత్ర

II (a) ఈ క్రింది అచ్చులు పరములైనచో పదముచివరి ఆకారముమీది విసర్గములు లోపించును.

అ - ఖగాః + అత్ర = ఖగా అత్ర

ఆ - బాలాః + ఆగచ్ఛన్తి = బాలా ఆగచ్ఛన్తి

ఇ - దేవాః + ఇహ = దేవా ఇహ

ఈ - నటాః + ఈప్సన్తే = నటా ఈప్సన్తే

ఉ - బాలాః + ఉత్సహన్తే = బాలా ఉత్సహన్తే

ఊ - శిష్యాః + ఊహన్తే = శిష్యా ఊహన్తే

ఋ - బాలాః + ఋద్ధిం = బాలా ఋద్ధిం

ఏ - కుమారాః + ఏభిః = కుమారా ఏభిః

ఐ - భక్తాః + ఐహికం = భక్తా ఐహికం

ఓ - పాచకాః+ఓదనం = పాచకా ఓదనం

ఔ - వైద్యాః+ఔషధం = వైద్యా ఔషధమ్

(b) ఈ క్రింది హల్లులు పరములైనపుడు పదము చివరి ఆకారముమీది విసర్గములకు అగ్గక గ్గ పలు (గ్గ) వచ్చును. లేక విసర్గములు అట్లే యుండును.

క - బాలాః+క్రీడన్తి = బాలాగ్గ క్రీడన్తి=బాలాః క్రీడన్తి

ఖ - కృషీవలాః+ఖనన్తి = కృషీవలాగ్గ ఖనన్తి — కృషీవలాః ఖనన్తి

ప - బాలాః+పఠన్తి = బాలాగ్గ పఠన్తి - బాలాః పఠన్తి

ఫ - వృక్షాః+ఫలన్తి = వృక్షాగ్గఫలన్తి వృక్షాః ఫలన్తి

(e) ఈ క్రింది హల్లులు పరమైనచో పదము చివరి ఆకారముమీాది విసర్గములు లోపించును.

గ - మేఘాః+గర్జన్తి = మేఘా గర్జన్తి

ఘ - గజాః+ఘీంకుర్వన్తి = గజా ఘీంకుర్వన్తి

జ - దేవాః+జగ్ముః = దేవా జగ్ముః

డ - ఖగాః+డయన్తే = ఖగా డయన్తే

ఢ - భిక్షుకాః+ఢక్కాం = భిక్షుకా ఢక్కాం

ద - దేవాః+దయన్తే = దేవా దయన్తే

ధ - వేధాః+ధత్తే = వేధా ధత్తే

న - శిష్యాః+నమన్తి = శిష్యా నమన్తి

బ - శునకాః + బుక్కన్తి = శునకా బుక్కన్తి

భ - శునకాః + భషన్తి = శునకా భషన్తి

మ - వృద్ధాః + మత్సరిణః = వృద్ధా మత్సరిణః

య - నృపాః + యచ్ఛన్తి - నృపాయచ్ఛన్తి

ర - భేకాః + రటన్తి = భేకా రటన్తి

ల - నరాః + లభన్తే = నరా లభన్తే

వ - బాలాః + వాంఛన్తి = బాలా వాంఛన్తి

హ - బాలాః + హసన్తి = బాలా హసన్తి

(d) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి ఆకారము మీది విసర్గములు 'శకార'ముగ మారును.

చ - వృక్షాః + చలన్తి = వృక్షాశ్చలన్తి

ఛ - బాలాః + ఛత్రాణి = బాలాశ్ఛత్రాణి

శ - బాలాః + శేరతే - బాలా శ్శేరతే

(e) ఈ క్రింది హల్లులు పరములైనపుడు పదము చివరి ఆకారముమీది విసర్గములకు "షకార"ము వచ్చును.

ట - డింభాః + టిట్టిభాః = డింభాష్టిట్టిభాః

ష - మనోహరాః + షట్పదాః = మనోహరాష్షట్పదాః

(f) ఈ క్రింది హల్లులు పరములైనపుడు పదము చివరి ఆకారముమీది విసర్గములు సకారముగ మారును.

త - దేవాః + తథ్యం = దేవాస్తథ్యం

స - మేఘాః + సర్వత్ర = మేఘాస్సర్వత్ర

III (a) ఈ క్రింది అచ్చులు పరములైనపుడు పదము చివరి ఇకారముమీది విసర్గములు రేఫముగా(ర్)మారును.

అ — హరిః + అత్ర – హరిరత్ర

ఆ — కవిః + ఆయాతి = కవిరాయాతి

ఇ — అగ్నిః + ఇహ = అగ్నిరిహ.

ఈ — హరిః + ఈహతే = హరిరీహతే

ఉ — రవిః + ఉదయతే = రవిరుదయతే

ఊ — కవిః + ఊహతే = కవిరూహతే

ఋ — కపిః + ఋచ్ఛతి = కపిర్ ఋచ్ఛతి

ఏ — ధృతిః + ఏతి = ధృతిరేతి

ఐ — కవిః + ఐతిహ్యం = కవిరైతిహ్యం

ఓ — అగ్నిః + ఓదనం = అగ్నిరోదనం

ఔ — హరిః + ఔషధం = హరిరౌషధం

(b) ఈ క్రింది హల్లులు పరములైనపుడు పదము చివరి ఇకారముమీది విసర్గములకు అర్ధకగపలు (ᳵ) వచ్చును. లేక విసర్గములు అట్లే యుండును. *

క – కవిః + కరోతి = కవిᳵ కరోతి — కవిః కరోతి

ఖ – హరిః + ఖనతి = హరిᳵ ఖనతి — హరిః ఖనతి

---

* దీనికి ఈ క్రింది యుదాహరణములు వ్యతిరేకములు

బహిః + కృతం = బహిష్కృతం ఆవిః + కృతం = ఆవిష్కృతం

నిః + ఫలం = నిష్ఫలం

సర్పిః + కుండికా = సర్పిష్కుండికా

హవిః + కుండం = హవిష్కుండం

ప - కపిః + పతతి = కపి≍ పతతి — కపిః పతతి

ఫ - నతిః + ఫలతి = నతి≍ ఫలతి — నతిః ఫలతి

(c) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి ఇకారముమీది విసర్గములకు రేఫము (ర్) వచ్చును.

గ - రుచిః + గచ్ఛతి = రుచిర్గచ్ఛతి

ఘ - విధిః + ఘటయతి = విధిర్ఘటయతి

జ - మునిః + జగామ = మునిర్జగామ

డ - కవిః + డిండిమం = కవిర్డిండిమమ్

ఢ - మునిః + ఢుండిం = మునిర్ఢుంఢిమ్

ద - హరిః + దయతే = హరిర్దయతే

ధ - కవిః + ధారయతి = కవిర్ధారయతి

న - కపిః + నయతి = కపిర్నయతి

బ - అగ్నిః + బాధతే = అగ్నిర్బాధతే

భ - రవిః + భాతి = రవిర్భాతి

మ - విధిః + మత్సరీ = విధిర్మత్సరీ

య - రవిః + యచ్ఛతి = రవిర్యచ్ఛతి

ల - హరిః + లభతే = హరిర్లభతే

వ - బుద్ధిః + వికసతి = బుద్ధిర్వికసతి

హ - రుచిః + హ్రసతి = రుచిర్హ్రసతి

N B: రేఫము పరమైనచో విసర్గమునకు ముందుండు అచ్చునకు దీర్ఘము వచ్చును.

ఉదా॥ హరిః + రమ్యః హారీరమ్యః

(d) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి ఇకారముమీది విసర్గములు 'శకార'ముగ మారును.

చ – కవిః + చర్చాం = కవిశ్చర్చాం

ఛ – రవిః + ఛత్రం = రవిశ్ఛత్రం

శ – మునిః + శేతే = మునిశ్శేతే

(e) ఈ క్రింది హల్లులు పరములైనపుడు పదము చివరి ఇకారముమీది విసర్గములకు 'షకార'ము వచ్చును.

ట — హరిః + టీకతే = హరిష్టీకతే

ష — మునిః + షణ్ముఖమ్ = మునిష్షణ్ముఖమ్.

(f) ఈ క్రింది హల్లులు పరములైనపుడు పదము చివరి ఇకారముమీది విసర్గములు 'సకార'ముగా మారును.

త – కవిః + తనోతి = కవిస్తనోతి

స – విధిః + సృజతి = విధిస్సృజతి

IV (a) అచ్చులు పరములైనపుడు పదము చివరి ఈ, ఉ, ఊ, ఏ, ఐ, ఓ, ఔల మీది విసర్గములకు రేఫము వచ్చును.

అ – లక్ష్మీః + అనుగృహ్ణాతు = లక్ష్మీరనుగృహ్ణాతు.

ఆ – గురుః + ఆయాతి = గురురాయాతి

ఇ – వధూః + ఇతి = వధూరితి

ఈ - హరేః + ఈక్షణం = హరేరీక్షణం

ఉ - హరేః + ఉత్సవః = హరేరుత్సవః

ఊ - అశ్వ్యోః + ఊఢః = అశ్వ్యోరూఢః

ఏ - గోః + ఏవ = గోరేవ

ఐ - గౌః + ఐశ్వరః = గౌరైశ్వరః

ఇట్లే మిగిలిన ఉదాహరణములను ఊహించుకొనునది.

(b) ఈ క్రింది హల్లులు పరములైనపుడు పదముచివరి ఈ, ఉ, ఊ, ఏ, ఐ, ఓ, ఔ ల మీదివిసర్గములకు అగ్గకగ్గ ప లు వచ్చును. *

క - లక్ష్మీః + కమనీయా = లక్ష్మీ ᳵ కమనీయా, లక్ష్మీః కమనీయా

ఖ - బాలైః + ఖన్యతే = బాలై ᳵ ఖన్యతే, బాలైః ఖన్యతే

ప - వధూః + పచతి = వధూ ᳶ పచతి, వధూః పచతి

ఫ - గురోః + ఫలం = గురో ᳶ ఫలం, గురోః ఫలం

ఇట్లే మిగిలిన ఉదాహరణములను ఊహించుకొనునది.

(c) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి ఈ, ఉ, ఊ, ఏ, ఐ, ఓ, ఔ ల మీది విసర్గములకు రేఫము వచ్చును.

---

* ఈ క్రింది యుదాహరణములు దీనికి వ్యతిరేకములు.

దుః + కృతం = దుష్కృతం    చతుః + కోణః = చతుష్కోణః

ధనుః + కోటిః = ధనుష్కోటిః

గ - శ్రీః + గజారూఢా = శ్రీర్గజారూఢా

ఘ - లక్ష్మీః + ఘటయతి = లక్ష్మీర్ఘటయతి

జ - గురుః + జగామ = గురుర్జగామ

డ - ముహుః + డిండిమం = ముహుర్డిండిమం

ఢ - బాలైః + ఢక్కా = బాలైర్ఢక్కా

ద - గౌః + దదాతి = గౌర్దదాతి

ధ - శిశోః + ధార్ష్ట్యం = శిశోర్ధార్ష్ట్యం

న - వధూః + నయతి = వధూర్నయతి

బ - చమూః + బాధతే = చమూర్బాధతే

భ - రవేః + భాసా = రవేర్భాసా

మ - కవేః + మనసి = కవేర్మనసి

య - సుధీః + యథా = సుధీర్యథా

ల - వధూః + లజ్జతే = వధూర్లజ్జతే

వ - ముహుః + వదతి = ముహుర్వదతి

హ - శిశుః + హసతి = శిశుర్హసతి

ఇట్లే మిగిలిన ఉదాహరణములను ఊహించుకొనునది

NB: రేఫము పరమైనచో విసర్గములకు ముందుండు అచ్చునకు దీర్ఘము వచ్చును.

ఉదా॥ శంభుః + రాజతే = శంభూరాజతే

 ప్రభుః + రమతే = ప్రభూరమతే

(d) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి ఇ, ఉ, ఊ, ఏ, ఐ, ఓ, ఔ ల మీది విసర్గములు 'శకార' ముగ మారును.

చ - గురుః + చర్చాం = గురుశ్చర్చాం

ఛ - హరేః + ఛత్రం = హరేశ్ఛత్రం

శ - గురోః + శాసనం = గురోశ్శాసనం

ఇట్లే మిగిలిన ఉదాహరణములను ఊహించుకొనునది.

(e) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి ఇ, ఉ, ఊ, ఏ, ఐ, ఓ, ఔ ల మీది విసర్గములు 'షకార' ముగ మారును.

ట - హరేః + టీకా = హరేష్టీకా

ష - గురుః + షణ్ముఖః = గురుష్షణ్ముఖః

ఇట్లే మిగిలిన ఉదాహరణములను ఊహించుకొనునది.

(f) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి ఇ, ఉ, ఊ, ఏ, ఐ, ఓ, ఔ ల మీది విసర్గములు 'సకార' ముగ మారును.

త - గురుః + తనయం = గురుస్తనయం

స - హరేః + సభా = హరేస్సభా

ఇట్లే మిగిలిన ఉదాహరణములను ఊహించుకొనునది.

## — C హల్సంధి —

I (a) అచ్చులు పరములైనచో పదము చివరి క, చ, ట, త, ప, లు క్రమముగా గ, జ, డ, ద, బ, లుగ మారును.

ఋత్విక్ + ఏషః = ఋత్విగేషః

అచ్ + ఆదిః = అజాదిః

స్వ్రామాట్ + అయమ్ = స్వ్రామాడయమ్

దివిషత్ + ఆశ్రయః = దివిషదాశ్రయః

కకుప్ + అన్తః = కకుబన్తః

(b) అచ్చులు పరములైనచో పదము చివరి హ్రస్వపూర్వక నకారమునకు ద్విత్వము వచ్చును. అనగా, మరియొక నకారము వచ్చును.

పశ్యన్ + అగచ్ఛత్ = పశ్యన్నగచ్ఛత్

వ్రజన్ + అవదత్ = వ్రజన్నవదత్

అస్మిన్ + ఏవ = అస్మిన్నేవ

NB: దీర్ఘపూర్వక నకారము ఇట్టి స్థలములయందు ఎట్టి మార్పును చెందదు —

మహాన్ + అయమ్ = మహానయమ్

(c) అచ్చులు పరములైనచో పదము చివరి మకారము ఎట్టి మార్పును చెందదు —

దైవమ్ + ఇదమ్ = దైవమిదమ్

అయమ్ + అయమ్ = అయమయమ్

II (a) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి కకారమునకు ఎట్టిమార్పు ఉండదు.

క్ + క - వాక్ + కాఠిన్యమ్ = వాక్కాఠిన్యం

ఖ - జలముక్ + ఖండః = జలముక్ఖండః

చ - వాక్ + చాతుర్యం = వాక్చాతుర్యం

ఛ - జలముక్ + ఛాయా = జలముక్ఛాయా

ట - సమ్యక్ + టీకా = సమ్యక్టీకా

త - ఋత్విక్ + తతిః = ఋత్విక్తతిః

ప - వాక్ + పాటవం = వాక్పాటవం

ఫ - ఋత్విక్ + ఫణితిః = ఋత్విక్ ఫణితిః

ష - ఋత్విక్ + షట్కం = ఋత్విక్ షట్కం

స - పయోముక్ + సంహతిః = పయోముక్సంహతిః

(b) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి కకారము 'గకార'ముగ మారును

క్ + గ - వణిక్ + గణితమ్ = వణిగ్గణితం

ఘ - సమ్యక్ + ఘటనా = సమ్యగ్ఘటనా

జ - వాక్ + జ్యోతిః = వాగ్జ్యోతిః

ఝ - తాదృక్ + ఝంకారః = తాదృగ్ఝంకారః

డ - బలిభుక్ + డయనం = బలిభుగ్డయనం

ఢ - సుత్వక్ + ఢంకా = సుత్వగ్ఢంకా

ద - వణిక్ + ద్రవ్యం = వణిగ్ద్రివ్యం

ధ - వాక్ + ధార్ష్ట్యం = వాగ్ధార్ష్ట్యం

బ - వాక్ + బాహుళ్యం = వాగ్బాహుళ్యం

భ - హుతభుక్ + భాగః = హుతభుగ్భాగః

య - కీదృక్ + యజ్ఞః = కీదృగ్యజ్ఞః

ర - ఈదృక్ + రత్నం = ఈదృగ్రత్నం

ల - జలముక్ + లక్ష్మీః = జలముగ్లక్ష్మీః

వ - భిషక్ + వరః = భిషగ్వరః

హ - ఋత్విక్ + హాసః = ఋత్విగ్హాసః *

(c) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి కకారము 'గకార'ముగాగాని 'ఙకార'ముగాగాని మారును.

క్ + న - భిషక్ + నిశ్చయః = భిషగ్నిశ్చయః, భిషఙ్నిశ్చయః

క్ + మ - వాక్ + మాధుర్యమ్ = వాగ్మాధుర్యం, వాఙ్మాధుర్యం

---

* ఇట్టి స్థలములయందు కకారముకంటె పరమైన హకారము ఘకారముగను మారును.

ఉ॥ ఋత్విక్ + హోమం = ఋత్విగ్హోమం, ఋత్విగ్ఘోమం

N B: మాత్ర, మయ, అనునవి పరములైనపుడు జకార
ముగ మాత్రమే మారును.

ఉదా॥ వాక్ + మాత్రం = వాఙ్మాత్రం
వాక్ + మయం = వాఙ్మయం

(d) పదము చివరి క కారముకంటె పరమైన శ కారము 'ఛకార'ముగ మారును.

ఉదా॥ బలిభుక్ + శకునిః = బలిభుక్ఛకునిః

III (a) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి
ట కారము ఎట్టి మార్పును చెందదు.

ట్ + క — షట్ + కర్మాణి = షట్కర్మాణి
ఖ — షట్ + ఖగాః = షట్ఖగాః
చ — త్విట్ + చయః = త్విట్చయః
ఛ — మహీరుట్ + ఛాయా = మహీరుట్ఛాయా
ట — సితత్విట్ + టంకః = సితత్విట్టంకః
త — ద్విట్ + తతిః = ద్విట్తతిః
ప — షట్ + పంచాశత్ = షట్పంచాశత్
ఫ — షట్ + ఫలాని = షట్ఫలాని
ష — షట్ + షష్టిః = షట్షష్టిః
స — ద్విట్ + సమూహాః = ద్విట్సమూహాః

(b) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి టకారము 'డకార'ముగ మారును. జశ్త్వసంధి

ట్ + గ — రత్నముట్ + గచ్ఛతి = రత్నముడ్గచ్ఛతి

ఘ — షట్ + ఘంటాః = షడ్ఘంటాః

జ — సమ్రాట్ + జయతి = సమ్రాడ్జయతి

డ — త్విట్ + డంబరః = త్విడ్డంబరః

ఢ — షట్ + ఢక్కాః = షడ్ఢక్కాః

ద — మహీరుట్ + దళాని = మహీరుడ్దళాని

ధ — సితత్విట్ + ధామ = సితత్విడ్ధామ

బ — మధులిట్ + బహుళం = మధులిడ్బహుళం

భ — ద్విట్ + భావః = ద్విడ్భావః

య — రత్నముట్ + యత్నః = రత్నముడ్యత్నః

ర — నీలత్విట్ + రత్నం = నీలత్విడ్రత్నం

వ — ద్విట్ + వరూధినీ = ద్విడ్వరూధినీ

హ — మధుద్విట్ + హేతిః = మధుద్విడ్హేతిః *

(c) నకార మకారములు పరములైనచో పదము చివరి టకారము ణకారముగ మారును.

---

* ఇట్టి స్థలములయందు టకారముకంటె పరమైన హకారము ఢకారముగను మారును.

ఉ॥ మధుద్విట్ + హేతిః = మధుద్విడ్హేతిః, మధుద్విడ్ఢేతిః

ట్ + న - మహీరుట్ + నాశః=మహీరుణ్ణాశః

మ - సితత్విట్ + మండలం=సితత్విణ్మండలం

(d) పదము చివరి టకారముకంటె పరమైన శకారము 'ఛకార'ముగ మారును.

మహీరుట్ + శీర్షం=మహీరుట్ఛీర్షం

IV (a) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి తకారము ఎట్టి మార్పును చెందదు.

త్ + క — హరిత్ + కాంతిః=హరిత్కాంతిః

ఖ — దివిషత్ + ఖేలనం=దివిషత్ఖేలనం

త — మరుత్ + తతిః=మరుత్తతిః

ప — మత్ + పద్ధతిః=మత్పద్ధతిః

ఫ — త్వత్ + ఫలాని=త్వత్ఫలాని

ష — బృహత్ + ష్ఠీవనం=బృహత్ ష్ఠీవనమ్

స — మరుత్ + సప్తకం=మరుత్సప్తకమ్

(b) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి తకారము పరమగు హల్లుయొక్క అల్పప్రాణ రూపమును (చ, జ, ట, త, ద) పొందును.—

త్ + చ — మరుత్ + చయః=మరుచ్చయః

ఛ — శాస్త్రవిత్ + ఛాత్రః=శాస్త్రవిచ్ఛాత్రః

జ — హనూమత్ + జయః=హనూమజ్జయః

ఝ — మరుత్ + ఝటితి = మరుజ్ఝటితి

ట — బృహత్ + టీకా = బృహట్టీకా

డ — ప్రియకృత్ + డోలనం = ప్రియకృడ్డోలనం

ఢ — బృహత్ + ఢక్కా = బృహడ్ఢక్కా

ద — సుహృత్ + దయా = సుహృద్దయా

ధ — దుర్హృత్ + ధార్ష్ట్యం = దుర్హృద్ధార్ష్ట్యం

ల — భగవత్ + లీలా = భగవల్లీలా

(c) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి తకారము దకారముగ మారును.

త్ + గ — మరుత్ + గతిః = మరుద్గతిః

ఘ — నదత్ + ఘంటా = నదద్ఘంటా

బ — దివిషత్ + బలం = దివిషద్బలం

భ — బృహత్ + భానుః = బృహద్భానుః

య — సోమసుత్ + యాగః = సోమసుద్యాగః

ర — శరత్ + రజనీ = శరద్రజనీ

వ — మహత్ + వనం = మహద్వనం

హ — సుహృత్ + హాసః = సుహృద్హాసః*

* ఇట్టి స్థలములయందు, తకారముకంటే పరమైన హకారము ధకారముగను మారును. ఉ॥ సుహృత్ + హాసః = సుహృద్హాసః, సుహృద్ధాసః

(d) పదము చివరి తకారముకంటె పరమైన శకారము 'ఛకార'ముగను; ఆ తకారము 'చకార'ముగను మారును.

శాస్త్రవిత్ + శాసనం = శాస్త్రవిచ్ఛాసనం

(c) నకార మకారములు పరములైనచో పదముచివరి తకారము దకారముగగాని నకారముగగాని మారును.

హనూమత్ + నాటకమ్ = హనుమద్నాటకం,
హనూమన్నాటకమ్

భాష్యకృత్ + మతమ్ = భాష్యకృద్మతమ్,
భాష్యకృన్మతమ్

N B: మాత్ర, మయ, అనునవి పరములైనచో నకారముగమాత్రమే మారును.

తత్ + మాత్రమ్ = తన్మాత్రమ్
చిత్ + మయమ్ = చిన్మయమ్

V (a) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి పకారము, ఎట్టి మార్పును చెందదు.

ప్ + క — కకుప్ + కరీ = కకుప్కరీ
ఖ — అప్ + ఖేలనం = అప్ఖేలనమ్
చ — అప్ + చయః = అప్చయః
ఛ — కకుప్ + ఛవిః = కకుప్ఛవిః
త — అప్ + తతిః = అప్తతిః

ప — అప్ + పతిః = అప్పతిః

ఫ — కకుప్ + ఫలతి = కకుప్ఫలతి

స — అప్ + సంభూతం = అప్సంభూతమ్

శ — అప్ + శైత్యమ్ = అప్శైత్యమ్ *

(b) ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి పకారము బకారముగ మారును. జశ్త్వసంధి

ప్ + గ — కకుప్ + గజః = కకుబ్గజః

ఘ — అప్ + ఘోషః = అబ్ఘోషః

జ — కకుప్ + జన్యమ్ = కకుబ్జన్యమ్

డ — అప్ + డిండీరం = అబ్డిండీరమ్

ద — కకుప్ + దశకం = కకుబ్దశకమ్

ధ — అప్ + ధారా = అబ్ధారా

న — కకుప్ + నదీ = కకుబ్నదీ

బ — అప్ + బిందుః = అబ్బిందుః

భ — అప్ + భక్షః = అబ్భక్షః

ర — కకుప్ + రాగః = కకుబ్రాగః

ల — అప్ + లవః = అబ్లవః

---

* ఇచటి శకారము ఛకారముగను మారును – అప్ఛైత్యమ్

వ — కకుప్ + వాతః = కకుబ్వాతః
హ – అప్ + హారణం = అబ్హారణమ్ *

(c) మకారము పరమైనపుడు పదము చివరి పకారము మకారముగ మారును.

అప్ + మయం = అమ్మయమ్

VI (a) కవర్గములోని అక్షరములు పరములైనచో పదము చివరి మకారము 'ఙకార'ముగ మారును:

రజ్జుమ్ + కర్షతి = రజ్జుఙ్కర్షతి
ఫలమ్ + ఖండయతి = ఫలఙ్ఖండయతి
ధనమ్ + గణయతి = ధనఙ్గణయతి
కార్యమ్ + ఘటయతి = కార్యఙ్ఘటయతి

(b) చవర్గములోని అక్షరములు పరములైనచో పదము చివరి మకారము 'ఞకార'ముగ మారును.

గామ్ + చారయతి = గాఞ్చారయతి
ఫలమ్ + ఛేదయతి = ఫలఞ్ఛేదయతి
శత్రుమ్ + జయతి = శత్రుఞ్జయతి
మిత్రమ్ + ఝటితి = మిత్రఞ్ఝటితి

(c) టవర్గములోని అక్షరములు పరములైనచో పదము చివరి మకారము ణకారముగ మారును.

---

* ఇచట హకారము భకారముగను మారును.
అబ్హారణం, అబ్భరణం

యుక్తమ్ + టిప్పణమ్ = యుక్తట్టిప్పణమ్

బాలమ్ + డోలామ్ = బాలణ్డోలామ్

దేవమ్ + ఢుండిమ్ = దేవణ్ఢుండిమ్

(d) తవర్గములోని అక్షరములు పరములైనచో పదము చివరి మకారము నకారముగ మారును.

శత్రుమ్ + తిరస్కరోతి = శత్రున్తిరస్కరోతి

మిత్రమ్ + దయతే = మిత్రన్దయతే

వస్త్రమ్ + ధత్తే = వస్త్రన్ధత్తే

దేవమ్ + నమతి = దేవన్నమతి

(e) పవర్గములోని అక్షరములు పరములైనచో పదము చివరి మకారము ఎట్టి మార్పును చెందదు.

ఫలమ్ + పతతి = ఫలమ్పతతి

క్రుద్ధమ్ + ఫణినమ్ = క్రుద్ధమ్ఫణినమ్

పశుమ్ + బధ్నాతి = పశుమ్బధ్నాతి

హరిమ్ + భజతే = హరిమ్భజతే

ఇదమ్ + మదీయమ్ = ఇదమ్మదీయమ్

NB: పై స్థలములయందంతటను పదము చివరి మకారము బిందువుగను మారును. ఉ: రజ్జుం కర్షతి మొ.

VII ఈ క్రింది హల్లులు పరములైనచో పదము చివరి నకారము క్రమముగ బిందుపూర్వక, శ, ష, స, ల, లుగా మారును.

పశూన్ + చారయతి = పశూంశ్చారయతి
విద్వాన్ + టీకతే = విద్వాంష్టీకతే
కాన్ + కాన్ = కాంస్కాన్
మహాన్ + లయః = మహాంల్లయః

## అయిదవ ప్రకరణము

## సమాసములు

A రెండు పదములుగాని అంతకంటెను ఎక్కువ పదములుగాని కలిసి ఒకేపదముగ మారి సంగ్రహముగ ఒక అర్థమును బోధించుట సమాసము. ఇట్లు సమాసమును పొందిన పదమును 'సమస్త పదము' అని యందురు. సమస్త పదముయొక్క అర్థమును వివరించు వాక్యము విగ్రహ వాక్యము.

ఉదా:— రాజ్ఞః పురుషః = రాజపురుషః = రాజుయొక్క పురుషుడు = రాజ పురుషుడు.

ఇచట 'రాజ్ఞః పురుషః' అనునది విగ్రహవాక్యము "రాజపురుషః" అనునది సమస్త పదము.

B సాధారణముగ సమాసమున చివరి పదమును విడిచి మిగిలిన పదముల విభక్తులు లోపించును. ఇట్టి సమాసములను ''లుక్''సమాసములనియందురు. ఉదా: రాజపురుషః అను సమస్త పదమున మొదటిదగు ''రాజన్'' శబ్దము యొక్క 'షష్ఠీ' విభక్తి లోపించి 'రాజ' అని ప్రాతిపదిక (శబ్దము) మాత్రమే మిగిలినది.

C (1) ఇట్లు సమాసమున విభక్తులు లోపించునపుడు రామ, హరి, శంభు, ధాతృ, గో, గౌరీ వధూ మొదలగు అజన్త శబ్దములు పై మూల రూపములతో నిలిచి యుండును.

ఉదా: రామస్య పాదౌ=రామపాదౌ
హరిణా కృతం=హరికృతం
శంభోః ప్రియం=శంభుప్రియం
ధాతుః లోకః=ధాతృలోకః
పితుః దర్శనం=పితృదర్శనం
గవే హితం=గోహితం
గౌర్యాః పతిః=గౌరీపతిః
వధ్వాః వచనం=వధూవచనం

(2) జలముక్, భిషక్, మరుత్, దివిషత్, విట్, ముట్, వేధస్, విద్వత్, రుట్, ధుక్, మున్నగు హలన్త శబ్దములును పై మూల రూపములతోనే నిలిచియుండును.

ఉదా॥ జలముచాం తతిః=జలముక్తతిః
భిషజః ప్రవరః=భిషక్ప్రవరః
మరుతాం సప్తకం=మరుత్సప్తకం
దివిషదాం కృపా=దివిషత్కృపా
రత్నముషః కథా=రత్నముట్కథా
వేధసః సభా=వేధస్సభా

N.B:- కాని రాజన్, కరిన్ మున్నగు నకారాంత శబ్దములయందుమాత్రము చివరి నకారములోపించును.

ఉదా॥ రాజ్ఞః పురుషః=రాజపురుషః
కరిణాం సమూహః=కరిసమూహః

(3) తత్, యత్, ఏతత్, యుష్మత్, అస్మత్ అను సర్వనామములు మూడులింగములయందును పై విధముగనే నిలిచియుండును.

ఉదా:—

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం-న- | తస్య | తయోః | తేషాం |
| స్త్రీ- | తస్యాః | తయోః | తాసాం |

పుస్తకం = తత్పుస్తకం

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం-న- | యస్య | యయోః | యేషాం |
| స్త్రీ- | యస్యాః | యయోః | యాసాం |

వచనం = యద్వచనం

| | ఏ. | ద్వి. | బ. |
|---|---|---|---|
| పుం–న– | ఏతస్య | ఏతయోః | ఏతేషాం |
| స్త్రీ– | ఏతస్యాః | ఏతయోః | ఏతాసాం |

} వాక్యం = ఏతద్వాక్యం

పుం.స్త్రీ.న– తవ యువయోః యుష్మాకం – దర్శనం = యుష్మద్దర్శనం

పుం.స్త్రీ.న– మయా ఆవాభ్యాం అస్మాభిః – కృతం = అస్మత్కృతం

NB: యుష్మత్, అస్మత్, శబ్దములకు ఏకవచనమున క్రమముగ 'త్వత్' అనియును 'మత్' అనియును కూడా రూపము లుండును.

ఉదా: తవ పుస్తకం = త్వత్పుస్తకం
మమ పుస్తకం = మత్పుస్తకం

D ఇట్లు సమాసమున విభక్తి లోపించిన వెనుక ఆ రెండు పదములకును సంధినియమము ననుసరించి సంధి జరుగును.

ఉదా: రామ + ఆలయః = రామాలయః
దేవ + ఇంద్రః = దేవేంద్రః
దేవ + ఐశ్వర్యం = దేవైశ్వర్యం
భిషక్ + వరః = భిషగ్వరః
దివిషత్ + ఈశ్వరః = దివిషదీశ్వరః

E కొన్ని సమాసములయందలి పదములు అనేకవిధములుగ మారును. ఉ॥ వృక్షాణాం ఛాయా=వృక్షచ్ఛాయం మొదలగునవి. వీనినిగూర్చి క్రమముగ తెలిసికొనవచ్చును.

F (1) అవ్యయీభావము (2) తత్పురుషము (3) బహువ్రీహి (4) ద్వంద్వము అని సమాసములు నాలుగు విధములు.

## 1. అవ్యయీభావ సమాసము

ఈ సమాసమున అవ్యయము పూర్వపదముగగాని ఉత్తరపదముగగాని ఉండును. అవ్యయీభావ సమాసమును పొందిన పదములు 'అవ్యయ'ములు.

A అవ్యయ పూర్వపదావ్యయీభావము –

హరౌ ఇతి=అధిహరి=హరియందు

కృష్ణస్య సమీపే=ఉపకృష్ణం=కృష్ణుని సమీపమున

గంగాయాః సమీపే=ఉపగంగం=గంగ సమీపమున

నద్యాః సమీపే=ఉపనది=నది సమీపమున

గురోః సమీపే=ఉపగురు=గురు సమీపమున

దినే దినే=ప్రతిదినం=ప్రతిదినమున

ఇట్లే ప్రతి గ్రామం, ప్రతి వీధి, ప్రతి తరు మొ.

శక్తిం అనతిక్రమ్య=యథాశక్తి=శక్తి ననుసరించి

ఇట్లే యథావిధి, యథాశాస్త్రం, మొ.

రూపస్య యోగ్యం=అనురూపం=తగిన

ఇట్లే అనుగుణం, మొ.

B అవ్యయోత్తర పదావ్యయీభావము —

శాకస్య లేశః=శాకప్రతి=కొద్ది శాకము

సూపస్య లేశః=సూపప్రతి=కొద్ది సూపము

NB: అవ్యయము లేని అవ్యయీభావములును గలవు.

ఉదా:- గంగాయాః పారే=పారే గంగం=గంగ గట్టున

ఇట్లే పారేసముద్రం మొ.

గంగాయాః మధ్యే=మధ్యే గంగం=గంగ మధ్యమున

ఇట్లే మధ్యేమార్గం, మధ్యేవనం మొ.

## 2. తత్పురుష సమాసము

ఇందు రెండవ పదము ప్రధానము. దానిని బట్టియే సమస్త పదముయొక్క లింగ వచనములుండును. ఇది A వ్యధికరణ తత్పురుషము B సమానాధికరణ తత్పురుషము అని రెండు విధములు.

### A వ్యధికరణ తత్పురుషము

ఇది ఎనిమిది విధములు.

(a) ప్రథమా తత్పురుషము:—

పూర్వః కాయస్య=పూర్వకాయః=శరీరముయొక్క పూర్వభాగము

ఉత్తరః కాయస్య=ఉత్తర కాయః=శరీరముయొక్క ఉత్తర భాగము

(b) ద్వితీయా తత్పురుషముః—

కృష్ణం శ్రితః=కృష్ణశ్రితః=కృష్ణుని ఆశ్రయించినవాడు

గ్రామం గతః=గ్రామ గతః=గ్రామమును చేరినవాడు

దుఃఖం అతీతః=దుఃఖాతీతః=దుఃఖము నతిక్రమించినవాడు

అన్నం బుభుక్షుః=అన్న బుభుక్షుః=అన్నమునుతినగోరువాడు

(c) తృతీయా తత్పురుషము:—

మాసేన పూర్వః=మాసపూర్వః=నెలచేత ముందువాడు

మాసేన అవరః=మాసావరః=నెలచేత తక్కువవాడు

పిత్రా సదృశః=పితృసదృశః=తండ్రితో సమానుడు

వాచా కలహః=వాక్కలహః=మాటతో కలహము

(d) చతుర్థీ తత్పురుషము:—

భూతేభ్యః బలిః=భూతబలిః=భూతములకొఱకు బలి

కంకణాయ సువర్ణం=కంకణ సువర్ణం=కంకణముకొఱకు సువర్ణము

(e) పంచమీ తత్పురుషము:—

చోరాత్ భయం=చోరభయం=దొంగవానివలని భయము

వ్యాఘ్రాత్ భీతః=వ్యాఘ్రభీతః=వ్యాఘ్రమువలన భీతి జెందినవాడు

సుఖాత్ అపేతః=సుఖాపేతః=సుఖమునుండి తొలగినవాడు

వృక్షాత్ పతితః=వృక్షపతితః=చెట్టునుండి పడినవాడు

(f) షష్ఠీ తత్పురుషము:—

దేవానాం పూజకః=దేవపూజకః=దేవతలకు పూజకుడు

బుద్ధేః మాంద్యం=బుద్ధిమాంద్యం=బుద్ధియొక్క మాంద్యము

NB: ఈ క్రింది రూపములను గమనింపుడు.

దన్తానాం రాజా=రాజదన్తః=దన్తములకు రాజు

హంసానాం రాజా=రాజహంసః=హంసముల రాజు

వృక్షాణాం ఛాయా=వృక్షచ్ఛాయం, చెట్ల నీడ

ఇట్లే తరుచ్ఛాయం మొదలగునవి.

సర్వేషాం మహత్తరః=సర్వమహాన్=అందరిలో గొప్పవాడు

సర్వేషాం శ్వేతతరః=సర్వశ్వేతః=అందరిలో తెల్లనివాడు

గజానాం రాజా=గజరాజః(అకారాన్తము)=గజములకు రాజు

(g) సప్తమీ తత్పురుషము:—

స్థాల్యాం పక్వం=స్థాలీపక్వం=పాత్రమున వండబడినది

ఆతపే శుష్కః=ఆతపశుష్కః=ఎండలో నెండబెట్టబడినది

(h) నఞ్ తత్పురుషము:—

న ధర్మః=అధర్మః=ధర్మము కానిది

న సత్యమ్=అసత్యం=సత్యము కానిది

న అశ్వః=అనశ్వః=గుఱ్ఱము కానిది
న+ఏకః=అనేకః, నైకః

NB: నఞ్ సమాసమున అజాది శబ్దమునకుముందు 'అన్' అని చేరును.

(i) ప్రాది సమాసము:—

ప్రకృష్టః ఆచార్యః=ప్రాచార్యః
ప్రకర్షేణ క్షాళయిత్వా=ప్రక్షాళ్య=బాగుగా కడిగి
శోభనః పురుషః=సుపురుషః=మంచి పురుషుడు
కుత్సితః రాజా=కింరాజా=కుత్సితుడైన రాజు.

B సమానాధికరణ తత్పురుషము

1) ఇది కర్మధారయ మనియు 2) ద్విగు వనియును రెండు విధములు.

(1) కర్మధారయ సమాసము:—

ఇందు రెండుపదములును సమాన విభక్త్యన్తములుగ నుండును. ఇందలి విగ్రహ వాక్యమున విశేష్య విశేషణములను కలుపు 'తత్' 'అదః' శబ్దములు అచటి విశేష్యము యొక్క లింగవచనములను పొందును.

(a) విశేషణపూర్వపద కర్మధారయము:—

పుం-ఏ. నీలశ్చ అసౌ పటశ్చ=నీలపటః=నల్లనిగుడ్డ
ద్వి. నీలౌ చ తౌ పటౌ చ=నీలపటౌ=నల్లని గుడ్డలు

బ. నీలాశ్చ తే పటాశ్చ=నీలపటాః=నల్లని గుడ్డలు

స్త్రీ-ఏ. నీలా చ సా శాటీ చ=నీలశాటీ=నల్లని గుడ్డ

ద్వి. నీలే చ తే శాట్యౌ చ=నీలశాట్యౌ=నల్లని గుడ్డలు

బ. నీలాశ్చ తాః శాట్యశ్చ=నీలశాట్యః=నల్లని గుడ్డలు

న-ఏ. నీలం చ తత్ వస్త్రం చ=నీలవస్త్రం=నల్లని వస్త్రము

ద్వి. నీలే చ తే వస్త్రే చ=నీలవస్త్రే=నల్లని వస్త్రములు

బ. నీలాని చ తాని వస్త్రాణి చ=నీలవస్త్రాణి =
నల్లని వస్త్రములు

NB: ఇట్లే అంతటను విశేష్యముయొక్క లింగవచనములను బట్టియే దాని 'విశేషణ'ముయొక్కయు 'తత్', 'అదః' శబ్దముల యొక్కయు లింగవచనములను ఊహించుకొని విగ్రహ వాక్యములను చెప్పికొనవలయును.

మరియు విశేషణము (విశేష్యనిఘ్నము) స్త్రీలింగమైనచో పుంవద్భావమును పొందును. అనగా పుంలింగ రూపమును పొందును.

ఉదా: 'సతీ' చ సా బుద్ధిశ్చ =సద్బుద్ధిః

'పఠ్యమానా' చ సా కృతిశ్చ=పఠ్యమానకృతిః

విగ్రహవాక్యమునందలి 'సతీ' 'పఠ్యమానా' అను స్త్రీలింగ విశేషణములు సమాసమున 'సత్' 'పఠ్యమాన' అని పుంలింగరూపమును పొందినవి.

(b) విశేష్య పూర్వపదకర్మధారయము:—

వైయాకరణశ్చ అసౌ ఖసూచిశ్చ=వైయాకరణఖసూచిః= ఆకసమునుచూచు వైయాకరణుడు

మీమాంసకశ్చ అసౌ దుర్దురూటశ్చ = మీమాంసక దుర్దురూటః = నాస్తికుడగు మీమాంసకుడు

(c) విశేషణోభయపద కర్మధారయము:—

స్నాతశ్చ అసౌ అనులిప్తశ్చ=స్నాతానులిప్తః = స్నాతుడు, అనులిప్తుడు

భోజ్యం చ తత్ ఉష్ణం చ = భోజ్యోష్ణమ్ = తినదగినది, వేడియైనది.

(d) ఉపమానపూర్వపద కర్మధారయము:—

ఘన ఇవ శ్యామః = ఘనశ్యామః = మేఘమువలె నల్లనివాడు.

లతా ఇవ తన్వీ = లతాతన్వీ = లతవలె సన్ననిది

ద్రాక్షా ఇవ మధురా=ద్రాక్షామధురా=ద్రాక్షవలె మధురమైనది.

(e) ఉపమానోత్తరపద కర్మధారయము (ఉపమిత సమాసము):—

పురుషః వ్యాఘ్ర ఇవ=పురుషవ్యాఘ్రః=వ్యాఘ్రమువంటి పురుషుడు.

కపిః కుంజరః ఇవ=కపికుంజరః=ఏనుగువంటి వానరము.

రాక్షసః ఋషభ ఇవ=రాక్షసర్షభః=ఎద్దువంటి రాక్షసుడు

(f) సంభావనాపూర్వపద కర్మధారయము:—

గుణ ఇతి బుద్ధిః=గుణబుద్ధిః=గుణమనెడి బుద్ధి

ఆమ్ర ఇతి వృక్షః=ఆమ్రవృక్షః=ఆమ్రమనెడి (మామిడి) చెట్టు

వింధ్య ఇతి పర్వతః=వింధ్యపర్వతః=వింధ్యమనెడి పర్వతము

(g) అవధారణాపూర్వపద కర్మధారయము (రూపక సమాసము):—

ముఖ మేవ చంద్రః=ముఖచంద్రః=ముఖమే చంద్రుడు (ముఖరూపమైన చంద్రుడు)

విద్యైవ ధనం=విద్యాధనం=విద్యయే ధనము (విద్యారూపధనము)

(h) మధ్యమపదలోపి కర్మధారయము:—
(శాకపార్థివాది సమాసము)

శాకప్రియః పార్థివః=శాకపార్థివః=శాకప్రియుడగు రాజు

దేవపూజకో బ్రాహ్మణః=దేవబ్రాహ్మణః=దేవపూజకుడగు బ్రాహ్మణుడు

## 2. ద్వి గు వు

ఇది (1) తద్ధితార్థ ద్విగువు (2) ఉత్తరపద ద్విగువు (3) సమాహార ద్విగువు, అని మూడు విధములు.

(1) తద్ధితార్థ ద్విగువు:—

షణ్ణాం మాతౄణాం అపత్యం పుమాన్ = షాణ్మాతురః = ఆర్గురు తల్లుల మగబిడ్డ

అష్టసు కపాలేషు సంస్కృతః పురోడాశః = అష్టాకపాలః = ఎనిమిది కపాలములయందు సంస్కరింపబడిన పురోడాశము

(2) ఉత్తరపద ద్విగువు:—

పంచ గావః ధనం యస్య సః = పంచగవధనః = ఐదు గోవులను ధనముగా గలవాడు

ద్వే అహనీ జాతస్య యస్య సః = ద్వ్యహ్న జాతః = పుట్టి రెండు రోజులైనవాడు

(3) సమాహార ద్విగువు:- (ఏకవద్భావి ద్విగువు)

త్రయాణాం లోకానాం సమాహారః = త్రిలోకీ = మూడు లోకముల సముదాయము

పంచానాం వటానాం సమాహారః = పంచవటీ = ఐదు మఱ్ఱి చెట్ల సముదాయము

పంచానాం పాత్రాణాం సమాహారః = పంచపాత్రమ్ = ఐదు పాత్రముల సముదాయము.

త్రయాణాం భువనానాం సమాహారః = త్రిభువనమ్ = మూడు లోకముల సముదాయము.

## 3. బహువ్రీహి సమాసము

ఇది అన్యపదార్థ ప్రధానము. అనగా మరియొక దానికి విశేషణముగ నుండును. ఉదా:- 'పీతాంబరః' కృష్ణః=పచ్చనివస్త్రముగల కృష్ణుడు. ఇచట 'పీతాంబరః' అనునది కృష్ణునకు విశేషణము. బహువ్రీహి సమాసము నందిన పదము తన విశేష్యముయొక్క లింగవచనములను బట్టి, లింగవచనములను పొందును.

పు – ఏ. పీతాంబరః కృష్ణః

ద్వి. పీతాంబరౌ వధూవరౌ

బ. పీతాంబరాః బాలాః

స్త్రీ – ఏ. పీతాంబరా నారీ

ద్వి. పీతాంబరే బాలికే

బ. పీతాంబరాః స్త్రియః

న – ఏ. పీతాంబరం మిత్రమ్

ద్వి. పీతాంబరే మిత్రే

బ. పీతాంబరాణి మిత్రాణి.

ఇంతలి విగ్రహవాక్యమున విశేష్య, విశేషణ పదములను కలుపు 'యత్' 'తత్' శబ్దములు అచటి విశేష్యము యొక్క లింగవచనముల ననుసరించి, లింగవచనములను పొందును.

ఉదా:-

పుం - ఏ. పీతం అంబరం 'యస్య సః'=పీతాంబరః

ద్వి. పీతే అంబరే 'యయోః తౌ'=పీతాంబరౌ

బ. పీతాని అంబరాణి 'యేషాం తే=పీతాంబరాః

స్త్రీ-ఏ. పీతం అంబరం 'యస్యాః సా'=పీతాంబరా

ద్వి. పీతే అంబరే 'యయోః తే'=పీతాంబరే

బ. పీతాని అంబరాణి 'యాసాం తాః' =పీతాంబరాః

న-ఏ. పీతం అంబరం 'యస్య తత్'=పీతాంబరం

ద్వి. పీతే అంబరే 'యయోః తే'=పీతాంబరే

బ. పీతాని అంబరాణి 'యేషాం తాని'=పీతాంబరాణి

A. ద్విపద బహువ్రీహి:—

(1) ద్వితీయా బహువ్రీహి:-

ప్రాప్తః ఆనందః 'యం సః'=ప్రాప్తానందః=ఎవనిని ఆనందము పొందినదో అతడు

ఆరూఢః వానరః 'యం సః'=ఆరూఢవానరః = దేనిని వానరము ఎక్కినదో అది (వృక్షము)

(2) తృతీయా బహువ్రీహి:-

ఊఢః రథః 'యేన సః'=ఊఢరథః= దేనిచే రథము వహింపబడినదో అది. (అశ్వము)

జితా సేనా 'యేన సః'=జితసేనః=ఎవనిచేత సేన జయింపబడినదో వాడు.

(3) చతుర్థీ బహువ్రీహి:—

దత్తః పశుః 'యస్మై సః'=దత్తపశుః= ఎవనికొఱకు పశువు ఇవ్వబడినదో వాడు

అర్పితం అర్ఘ్యం 'యస్మై సః'=అర్పితార్ఘ్యః=ఎవనికొఱకు అర్ఘ్యము అర్పింపబడినదో వాడు.

(4) పంచమీ బహువ్రీహి:—

ఉద్ధృతః ఓదనః' 'యస్యాః సా'=ఉద్ధృతౌదనా= దేనినుండి అన్నము తీయబడినదో అది (స్థాలి)

నిష్క్రాన్తాః జనాః 'యస్మాత్ సః' = నిర్జనః = దేనినుండి జనులు వెడలిరో అది (దేశము)

(5) షష్ఠీ బహువ్రీహి:-

నీలం అంబరం 'యస్య సః' = నీలాంబరః = ఎవనివస్త్రము నల్లనిదో వాడు

రక్తే నేత్రే 'యస్య సః' = రక్తనేత్రః = ఎవని నేత్రములు (రెండు) ఎఱ్ఱనివో వాడు.

(6) సప్తమీ బహువ్రీహి:-

వీరాః పురుషాః 'యస్మిన్ తత్ =వీరపురుషం = ఎందు వీరపురుషులుగలరో అది (నగరము)

బహూని ఫలాని 'యస్మిన్ సః' = బహుఫలః = దేనియందు
ఎక్కువ ఫలములుగలవో అది (చెట్టు)

B. క్రియావిశేషణ బహువ్రీహి.— (ఇది అవ్యయము)

నిర్గతా శంకా 'యస్మిన్' కరణి తత్ యథా భవతి తథా=
నిశ్శంకం = ఏ పనియందు సందేహము తొలగునో అట్లు
(నిశ్శంకముగ)

నిర్గతా లజ్జా యస్మిన్ కర్మణి తత్ యథా భవతి తథా =
నిర్లజ్జం = ఏ పనియందు సిగ్గు తొలగునో అట్లు
(నిర్లజ్జముగ)

ఆదరేణ సహావర్తతే యస్మిన్ కర్మణి తత్ యథా భవతి
తథా = సాదరం = సాదరముగ

C. బహుపద బహువ్రీహి:—

శ్యామం ఉజ్జ్వలం చ వపుః యస్య సః=శ్యామోజ్జ్వలవపుః=
ఎవని దేహము నల్లనిదియు, ఉజ్జ్వలమయినదియునో వాడు

శ్రీమత్ పీతం అంబరం యస్య సః=శ్రీమత్పీతాంబరః =
ఎవని వస్త్రము శోభగలదియును, పచ్చనిదియునో వాడు

D. వ్యధికరణ బహువ్రీహి:—

చక్రం పాణౌ యస్య సః = చక్రపాణిః = ఎవని హస్తము
నందు చక్రముండునో అతడు.

బాణః హస్తే యస్య సః = బాణహస్తః = ఎవనియొక్క చేతియందు బాణముండునో వాడు

E. వికార బహువ్రీహి:—

సువర్ణవికారః ఆభరణం యస్య సః = సువర్ణాభరణః = ఎవని యాభరణము బంగారముతో చేయబడినదో వాడు.

రజతవికారః ముద్రా యస్య సః = రజతముద్రః = ఎవని ముద్ర వెండితో చేయబడినదో వాడు

F. సంఘాత బహువ్రీహి:—

కేశానాం సంఘాతః చూడా యస్య సః = కేశచూడః = కేశముల సమూహము శిఖగా గలవాడు

G. అభ్యాస బహువ్రీహి:—

త్రిరావృత్తా దశ = త్రిదశాః = మూడు పదులు

ద్విః ఆవృత్తం శతం = ద్విశతం = రెండు వందలు

H. వికల్ప బహువ్రీహి:—

ద్వౌ వా త్రయః వా = ద్విత్రాః = ఇద్దరు లేక ముగ్గురు

త్రయః చత్వారో వా = త్రిచతురాః = ముగ్గురు లేక నల్గురు

పంచ వా షట్ వా = పంచషాః = ఐదుగురు లేక ఆరుగురు

I. సామీప్య బహువ్రీహి:—

దశానాం సమీపే యే సన్తి తే=ఉపదశాః=పదింటి
సమీపమును గలవారు

ఇట్లే 'ఉపైకాదశాః' మొదలగునవి.

J. దిగన్తరాళ బహువ్రీహి:—

దక్షిణస్యాశ్చ పూర్వస్యాశ్చ దిశోః యత్ అన్తరాళం సా=
దక్షిణపూర్వా=దక్షిణ, పూర్వ దిక్కుల మధ్య దేశము

K. వ్యతీహారలక్షణ బహువ్రీహి:- (ఇది అవ్యయము)

కేశేషు కేశేషు గృహీత్వా ఇదం యుద్ధం ప్రవృత్తం =
కేశాకేశి=జుట్లుజుట్లు పట్టుకొని ప్రవృత్తమైన యుద్ధము

బాహుభిః బాహుభిశ్చ ప్రహృత్య ఇదం యుద్ధం ప్రవృత్తం=
బాహూబాహవి =

ముష్టిభిః ముష్టిభిశ్చ ప్రహృత్య ఇదం యుద్ధం ప్రవృత్తం =
ముష్టీముష్టి =

ద్వౌ దండౌ యస్మిన్ ప్రహరణే తత్ =ద్విదండి=రెండు
కఱ్ఱలుగలది (యుద్ధము)

L. సహసంబంధ బహువ్రీహి:—

పుత్రేణ సహ వర్తతే ఇతి=సహపుత్రః, సపుత్రః =
పుత్రునితో గూడినవాడు

విద్యయా సహ వర్తతే ఇతి=సవిద్యః=విద్యతో గూడినవాడు

M. లుప్తమధ్యమపద బహుర్వీహి:—

కరే స్థితం ధనం యస్య సః = కరధనః = చేత డబ్బు గలవాడు

అంతర్గతాని లోమాని యస్య సః = అంతర్లోమః = లోపలి వైపుగా వెంట్రుకలు గలది

N. ఉపమాన బహుర్వీహి:—

(a) చంద్ర ఇవ ముఖం యస్యాః సా = చంద్రముఖి
= చంద్రునివంటి ముఖము గలది

పుండరీకే ఇవ అక్షిణీ యస్య సః = పుండరీకాక్షః
= పుండరీకములవంటి నేత్రములు గలవాడు

(b) చంద్రస్య కాంతిరివ కాంతిః యస్యాః సా =
చంద్రకాంతిః = చంద్రుని కాంతివంటి కాంతి గలది.
మృగస్య అక్షిణీ ఇవ అక్షిణీ యస్యాః సా=మృగాక్షీ
= లేడికండ్లవంటి కండ్లుగలది.

O. క్రియాపూర్వపద బహుర్వీహి:—

అస్తి క్షీరం యస్యాః సా=అస్తిక్షీరా=క్షీరము గలది

P. నఞ్ బహుర్వీహి:—

న విద్యతే ధనం యస్య సః = అధనః — ఎవనికి ధనము లేదో వాడు

నా _స్తి ప్రజా యస్య సః=అప్రజాః=ఎవనికి బిడ్డలు లేరో వాడు

Q. ప్రాది బహువ్రీహి:—

నిర్గతం ధనం యస్మాత్ సః = నిర్ధనః = ఎవనినుండి ధనము పోయినదో వాడు

శోభనా ప్రజా యస్య సః = సుప్రజాః = మంచి సన్తానము గలవాడు

దుష్టా మేధా యస్య సః=దుర్మేధాః=చెడ్డ మేధ గలవాడు

N B మరియును బహువ్రీహి సమాసము 1. తద్గుణసంవిజ్ఞాన బహువ్రీహి 2. అతద్గుణ సంవిజ్ఞాన బహువ్రీహి యని రెండు విధములు.

ఉదా:—

తద్గుణ సంవిజ్ఞాన బహువ్రీహి— పీతాంబరః మొ॥

అతద్గుణ సంవిజ్ఞాన బహువ్రీహి— జితసేనః మొ॥

## 4. ద్వంద్వ సమాసము

ఇది ఉభయపదార్థ ప్రధానము - అనగా ఇందలి రెండు పదముల యర్థములును ప్రధానములు. ఇందు చివరి పదముయొక్క లింగమునుబట్టి సమ_స్త పదముయొక్క లింగ ముండును. ఇది (1) ఇతరేతర యోగ ద్వంద్వము (2) సమాహార ద్వంద్వము అని రెండు విధములు.

## A ఇతరేతర యోగద్వంద్వము

1. ద్విపద ద్వంద్వము:—

రామశ్చ కృష్ణశ్చ=రామకృష్ణౌ = రామకృష్ణులు

రమా చ వాణీ చ=రమావాణ్యౌ = రమావాణులు

సుఖం చ దుఃఖం చ = సుఖదుఃఖే = సుఖదుఃఖములు

2. బహుపద ద్వంద్వము:—

రామశ్చ లక్ష్మణశ్చ భరతశ్చ శత్రుఘ్నశ్చ = రామలక్ష్మణ భరత శత్రుఘ్నాః=రామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు

ఘటశ్చ పటశ్చ కుడ్యం చ = ఘటపటకుడ్యాని = కుండ వస్త్రము, గోడ

## B సమాహార ద్వంద్వము

పాణీ చ పాదౌ చ ఏషాం సమాహారః = పాణిపాదమ్ = కాళ్లుచేతుల మొత్తము

భేర్యశ్చ పటహాశ్చ ఏషాం సమాహారః = భేరీపటహం = భేరుల పటహముల మొత్తము

హస్తినశ్చ అశ్వాశ్చ రథాశ్చ పాదాతాశ్చ = హస్త్యశ్వరథపాదాతం=ఏనుగుల, గుఱ్ఱముల, రథముల పదాతుల మొత్తము

## అలుక్సమాసము

ఈ సమాసమున విభక్తులు లోపింపవు. ఇది యారు విధములు.

ద్వితీయాలుక్సమాసము- పురం దధాతి(ఇతి) పురంధ్రీ

తృతీయాలుక్సమాసము- జనుషా అన్ధః=జనుషాన్ధః = పుట్టుకచే గ్రుడ్డివాడు

చతుర్థ్యలుక్సమాసము- ఆత్మనేపద్యతే(ఇతి)=ఆత్మనేపదం

పంచమ్యలుక్సమాసము – స్తోకాత్ ముక్తః=స్తోకాన్ముక్తః

షష్ఠ్యలుక్సమాసము – పశ్యతః హరతి(ఇతి)పశ్యతోహరః

సప్తమ్యలుక్సమాసము- సరసిజాతం _ సరసిజమ్

## — వృత్తి —

ఒక ప్రత్యేకార్థమును బోధించునది వృత్తి. ఇది 1. సమాస వృత్తి, (2) ఏకశేషవృత్తి, (3) తద్ధిత వృత్తి (4) కృద్వృత్తి, (5) సనాద్యంద ధాతువృత్తి అని ఐదు విధములు.

ఇందు సమాసవృత్తి పైన నిరూపింపబడినది.

## 2. ఏకశేష వృత్తి

ఇందు విగ్రహవాక్యములోని పదములలో ఒకటి మాత్రమే మిగిలి మిగిలినవాని అర్థమునుఁగూడా బోధించును. ఇది సరూపైకశేషమనియు, విరూపైకశేషమనియు రెండు విధములు.

(a) సరూపైకశేషము :- రామశ్చ రామశ్చ=రామౌ
రామశ్చ రామశ్చ రామశ్చ=రామాః

(b) విరూపైకశేషము:- ఇది (1) భిన్నార్థ విరూపైకశేషమనియు (2) ఏకార్థ విరూపైకశేషమనియు రెండు విధములు.

(1) భిన్నార్థ విరూపైకశేషము - మాతా చ పితా చ=పితరౌ (మాతాపితరౌ)
స్వసా చ భ్రాతా చ =భ్రాతరౌ
శివా చ శివశ్చ =శివౌ

(2) ఏకార్థ విరూపైకశేషము:- వక్రదణ్డశ్చ కుటిలదణ్డశ్చ =వక్రదణ్డౌ (కుటిలదణ్డౌ)

## 3. తద్ధిత వృత్తి

కొన్ని ప్రత్యయముల చేరికచే సుబన్త పదములు విలక్షణమగు నర్థము నిచ్చును.

రఘోః అపత్యం పుమాన్ = రాఘవః

దశరథస్య అపత్యం పుమాన్ = దాశరథిః

మమ ఇదం = మదీయం

తవ ఇదం = త్వదీయమ్.

గజానాం సమూహః=గజతా ఇట్లే జనతా, బంధుతా, గ్రామతా, మొదలగునవి.

వ్యాకరణమధీతే వేత్తి వా = వైయాకరణః

శకుంతలామధికృత్య కృతో గ్రంథః = శాకుంతలమ్

NB: సుబంతములయందు ఇట్టి తద్ధితాంతములు అనేకములు అనేక విధములుగ గలవు - పాఠకులు క్రమముగ మున్ముందు తెలిసికొనవచ్చును.

## 4. కృద్వృత్తి

క్రియలమీద కొన్ని ప్రత్యయములు చేరుటచే అవి సుబంతములుగా మారును.

కుంభం కరోతీతి — కుంభకారః

శాస్త్రం కరోతీతి — శాస్త్రకృత్

NB: సుబంతములయందు ఇట్టి కృదంతములు అనేకములు అనేక విధములుగ గలవు. వానిని అనుభవము మీాద తెలిసికొనవచ్చును.

## 5. సనాద్యంత ధాతువృత్తి

పఠితుం ఇచ్ఛతి=పిపఠిషతి = చదువగోరుచున్నాడు

పునః పునః (అతిశయేన వా) జిఘ్రతి=జాఘ్రేతి=

మొదలగునవి.

సన్ మొదలగు ఈ ప్రత్యయములు 1. సన్, 2. క్యచ్, 3. కామ్యచ్, 4. క్యఙ్, 5. క్యష్ 6. ఆచార క్విప్, 7. ణిచ్, 8. యఙ్, 9. యక్, 10. ఆయ, 11. ఈయఙ్ 12. ణిఙ్ అని పండ్రెండు - వీనినిగూర్చి మొదటి భాగమున నాల్గవ ప్రకరణమున దెలుపబడి యున్నది.

## — నిత్యసమాసము - అనిత్య సమాసము —

కుంభం కరోతి=కుంభకారః మొ॥ నిత్యసమాసములు

రాజ్ఞః పురుషః=రాజపురుషః మొదలగునవి అనిత్య సమాసములు - అనగా 'రాజపురుషః' అని కాక 'రాజ్ఞః పురుషః' అనికూడా ప్రయోగింపవచ్చును.

# ఆఱవ ప్రకరణము

## ముఖ్య సుబంత సంగ్రహము

(పై పదముల ప్రక్కన ప్రత్యేకించి లింగ - అన్త ములను చెప్పనిచో ఈ క్రింది విధముగ గుర్తింపవలెను. విసర్గములతో గూడిన అకారాంత శబ్దములు పుంలింగములు మకార హల్లు(మ్) చివరగల శబ్దములు నపుంసక లింగములు. ఆకారాంత, ఈకారాంతశబ్దములు స్త్రీలింగములు.

మిగిలిన శబ్దముల అంతములు, లింగములును ఆ పదము ప్రక్కననే వ్రాయబడును. అందు ఇ ఉ ఊ బు అచ్చులు, త్. న్. స్. మొదలగు హల్లులు అంతములను తెలుపును. పుం. స్త్రీ. న. అనునవి లింగములను దెలుపును)

### — దేవతలు —

స్వర్గః = స్వర్గము

అమరాః = దేవతలు

అసురాః = అసురులు

రాక్షసః = రాక్షసుడు

విమానః = విమానము

అప్సరాః(స్ - స్త్రీ)=అప్సరస

అగ్నిః = అగ్ని

వాయుః = వాయువు

నరకః = నరకము

వైతరణీ = వైతరణి (నది)

పాతాళమ్=పాతాళము

## — ఆ కా శ ము —

ఆకాశః = ఆకాశము
సూర్యః=సూర్యుడు
అనూరుః = అనూరువు
కిరణః = కిరణము
ప్రభా=కాంతి
ఆతపః = ఎండ
మరీచికా = ఎండమావు
అంధకారః = చీకటి
నక్షత్రమ్=నక్షత్రము
చంద్రః = చంద్రుడు
కలా=చంద్రకళ
బింబః=బింబము
ఖండమ్=తునక
చంద్రికా=వెన్నెల
కళంకః=మచ్చ
కాంతిః=కాంతి
హిమం=మంచు
హిమానీ=ఎక్కువ మంచు
మేఘః=మేఘము
గర్జితమ్=ఉఱుము
విద్యుత్ (ద్.స్త్రీ)=మెఱుపు
ఇంద్రాయుధమ్=ఇంద్రధనుస్సు
వర్షమ్=వాన
అవగ్రహః=వర్షప్రతిబంధము
ధారాసంపాతః=ధారావర్షము
శీకరః=తుంపర
కరకమ్=వడగల్లు
దుర్దినమ్=మేఘాచ్ఛాదనచే
సూర్యుడు కనుపింపని దినము
ఝంఝా=గాలివాన
చక్రవాతః=సుడిగాలి

## — ది క్కు లు —

దిశా=దిక్కు
ప్రాచీ=తూర్పు
ప్రతీచీ=పడమర
ఉదీచీ=ఉత్తరము
దక్షిణా=దక్షిణము
విదిక్ (శ్.స్త్రీ) =
విదిక్కు = మూల
అంతరాళమ్=మధ్యప్రదేశము

## — కాలము —

కాలః=కాలము

తిథిః(ఇ.స్త్రీ)=తిథి

వాసరః=రోజు

దినమ్=దినము, పగలు

ప్రభాతమ్=ఉదయము

సాయం=సాయంకాలము

త్రిసంధ్యమ్=మూడు వేళల

రాత్రిః (ఇ.స్త్రీ)=రాత్రి

అర్ధరాత్రః=నడిరేయి

మధ్యాహ్నః=మధ్యాహ్నము

యామః=జాము

కాష్ఠా=18 రెప్పపాటుల కాలము

కలా=30 కాష్ఠల కాలము

క్షణః=30 కళల కాలము

ముహూర్తః=12 క్షణముల కాలము

అహోరాత్రః=రాత్రింబవళ్ళు (30 ముహూర్తముల కాలము)

పక్షః=పక్షము

మాసః=నెల

ఋతుః(ఉ.పుం)=ఋతువు

అయనమ్=అయనము

సంవత్సరః=సంవత్సరము

ప్రళయః=ప్రళయము

వసన్తః=వసంతర్తువు

గ్రీష్మః=గ్రీష్మర్తువు

వర్షాః(ఆ.స్త్రీ.ని.బ)-వర్షర్తువు

శరద్(ద్.స్త్రీ)=శరదృతువు

హేమంతః=హేమంతర్తువు

శిశిరః=శిశిరర్తువు

ప్రతిపత్ (ద్.స్త్రీ)=పాడ్యమి

ప్రథమా = ,,

ద్వితీయా=విదియ

తృతీయా=తదియ

చతుర్థీ=చవితి

పంచమీ(ఈ.స్త్రీ)= పంచమి

షష్ఠీ ,, =షష్ఠి

సప్తమీ ,, =సప్తమి

అష్టమీ ,, =అష్టమి

నవమీ =

దశమీ =

ఏకాదశీ =

ద్వాదశీ =

| | |
|---|---|
| త్రయోదశీ = | శ్రావణః=శ్రావణము |
| చతుర్దశీ = | భాద్రపదః=భాద్రపదము |
| అమావాస్యా=అమావాస్య | ఆశ్వయుజః=ఆశ్వయుజము |
| పూర్ణిమా=పూర్ణిమ | కార్తికః=కార్తికము |
| చైత్రః=చైత్రము | మార్గశీర్షః=మార్గశీర్షము |
| వైశాఖః=వైశాఖము | పుష్యః=పుష్యము |
| జ్యేష్ఠః=జ్యేష్ఠము | మాఘః=మాఘము |
| ఆషాఢః=ఆషాఢము | ఫాల్గునః=ఫాల్గునము |

## — ధ్వని —

| | |
|---|---|
| శబ్దః, ధ్వనిః }=ధ్వని | ప్రతిధ్వనిః=ప్రతిధ్వని |
| | గానమ్=గానము |
| మర్మరః=ఎండుటాకులధ్వని | కాకలీ=సన్నని చక్కని స్వరము |
| శింజితమ్=ఆభరణములధ్వని | కలః=అవ్యక్త మధురమైన స్వరము |
| నిక్వాణః=వీణెయొక్క శబ్దము | |
| కలకలః=కలకలము | మంద్రః=గంభీరధ్వని |
| రుతమ్=కూత | తారః=అధికధ్వని |

## — జలము —

| | |
|---|---|
| సముద్రః=సముద్రము | శంఖః=శంఖము |
| తిమిః(ఇ. పుం)=తిమి | తీరమ్=గట్టు |
| తిమిగిలః=తిమింగిలము | ద్వీపః=ద్వీపము |
| మకరః= మొసలి | జలమ్=జలము |
| శుక్తిః(ఇ. స్త్రీ)=ముత్తెపుచిప్ప | తరంగః=అల |

CamScanner

కల్లోలః = పెద్దయల
ఆవర్తః = సుడి
బిందుః = బిందువు
డిండీరః = నురుగు
జలాశయః = జలాశయము
హ్రదః = మడుగు
నిపానమ్ = తొట్టి
కూపః = బావి
నేమిః(ఇ. స్త్రీ) = రాట్నము
(ఘటీయన్త్రమ్) = ఏతము
పుష్కరిణీ = కోనేరు
తటాకః = చెఱువు
కాసారః, సరసీ(ఈ స్త్రీ) = సరస్సు
పల్వలమ్ = నీటిగుంట
వాపీ(ఈ. స్త్రీ) = నడబావి
పరిఖా = అగడ్త
ఆలవాలమ్ = చెట్టుపాది
నదీ = నది
కుల్యా = కాలువ
ప్రణాలీ = నీటిగొట్టము, తూము
ఉత్తానమ్ = మెరకయైన
అగాధమ్ = లోతైన
స్రోతః(స్. న.) = ప్రవాహము

సైకతమ్ = ఇసుకతిప్ప (తిన్నె)
పంకమ్ = బురద
సేతుః(ఉ. పుం) = వంతెన, ఆనకట్ట
హల్లకమ్ = చెంగలువ
కువలయమ్ = కలువ
ఇందీవరమ్ = నల్లకలువ
కుముదమ్ – తెల్లకలువ
వారిపర్ణీ(ఈ. స్త్రీ) = నాచు
శైవాలమ్ = పాచి
కుముదినీ = కలువతీగె
నళినీ = తామరతీగె
పద్మమ్ = పద్మము
పుండరీకమ్ = తెల్లతామర పువ్వు
కోకనదమ్ = ఎఱ్ఱతామర పువ్వు
నాళః = నాళము, కాడ
మృణాళమ్ = తూడు
కందః = దుంప
కేసరః = కేసరము
బీజకోశః = తామరదుద్దు
పత్రం = ఱేకు, ఆకు
నావ్యమ్ = ఓడచే దాటదగినది
పోతః = ఓడ

# ముఖ్య సుబంత సంగ్రహము

నౌకా = నౌక
ద్రోణీ(ఈ.స్త్రీ) = దోనె
ఆతరః = ఓడకూలి
నావికః = నావికుడు
సాంయాత్రికః = ఓడవర్తకుడు
కూపకః = తెక్కెము గట్టు స్తంభము
నౌకాదండః = ఓడనడుపు గడ
అరిత్రమ్ = తెడ్డు
ధీవరః = బెస్తవాడు
జాలమ్ = వల
శణసూత్రమ్ = వలత్రాడు
మత్స్యధానీ(ఈ.స్త్రీ) = చేపల బుట్ట

బడిశమ్ = గాలము
మత్స్యః = చేప
గండకః = చిన్న చేప
శఫరీ = ఎగిరిపడు మీన
కర్కటకః = ఎండ్రకాయ
కూర్మః = తాబేలు
గోధికా = నీరుడుము
జలూకా = జలగ
క్షుద్రశంఖః = గుల్ల
జలశుక్తిః(ఇ.స్త్రీ) = కప్పచిప్ప
మండూకః = కప్ప
దుర్నామా = ఏనుగుజలగ

## — భూమి —

భూమిః(ఇ.స్త్రీ) = భూమి
ఉర్వరా = పంటపొలము
ఊషరః = చవిటి నేల
స్థలీ(ఈ.స్త్రీ) = నేల
మరుః(ఉ.పుం) = ఎడారి
శాద్వలః = పచ్చికబయలు
పంకిలః = బురదనేల
అనూపమ్ = జలముగల ప్రదేశము

సికతా = ఇసుక
మృత్తికా = మట్టి
వల్మీకమ్ = పుట్ట
నదీమాతృకః = నదీజలముచే పండునది
దేవమాతృకః = వర్షజలముచే పండునది
రంధ్రం = కన్నము
గర్తః = గుంట

## — దేశము —

లోకః=లోకము
ఆర్యావర్తః=ఆర్యావర్తము
పరిసరః=సమీపము
జనపదః=గ్రామసమూహము (తాలూకా)
గ్రామః=గ్రామము
ఆభీరపల్లీ (ఈ. స్త్రీ)= గొల్లపల్లె
శబరాలయః=బోయపల్లె
సీమా=ఎల్ల
గ్రామాంతికమ్=గ్రామ సమీపము
వేశ్మభూః (ఊ. స్త్రీ)= ఇంటి స్థలము
నగరమ్=నగరము
శాఖానగరమ్=పేట

ఆపణః=అంగడి
విపణిః(ఇ. స్త్రీ)అంగడివీథి
వీథిః=వీథి
రథ్యా=బాట
మార్గః=త్రోవ
సత్పథః=మంచిబాట
కాపథః=చెడ్డబాట
అపథమ్=చెడ్డత్రోవ
చతుష్పథమ్=నాలుగు త్రోవలు కలియుచోటు
ప్రాంతరమ్=ఎడారిత్రోవ
ఘంటాపథః=రాజమార్గము
కాంతారమ్=పోరానిత్రోవ
ప్రాకారః=కోట
గోపురమ్=నగరము (లేక) దేవాలయముయొక్క ద్వారము

## — గృహము —

గృహమ్=ఇల్లు
చతుశ్శాలమ్=నాలుగిండ్ల భవంతి
పర్ణశాలా=పర్ణశాల
చైత్యమ్=రచ్చమాను, బౌద్ధాలయము

వాజిశాలా=గుఱ్ఱపుశాల
గోష్ఠమ్=పశువులశాల
శిల్పిశాలా=శిల్పిశాల
ప్రపా=చలిపందిరి
మఠః=మఠము
గంజా=కల్లునమ్మెడిఇల్లు

| | |
|---|---|
| వాసగృహమ్=పడకటిల్లు | పక్షద్వారమ్=దిడ్డివాకిలి |
| సూతికాగృహమ్-పురుటిల్లు | వలీకమ్=ఇంటిచూరు |
| చంద్రశాలా=మేడ | ఛదిః(ష్.న)=కప్పు |
| మండపః=మండపము | ద్వారమ్=ద్వారము |
| హర్మ్యమ్=మేడ | వేదికా=అరుగు |
| ప్రాసాదః=మేడ | తోరణమ్=తోరణము |
| సౌధమ్=రాజభవనము | కవాటమ్=తలుపు |
| పటకుటీరమ్=డేరా | అర్గళమ్=గడియ |
| అంతఃపురమ్=అంతఃపురము | సోపానమ్=మెట్టు |
| అళిందః=చావడి | నిశ్రేణిః(ఇ.స్త్రీ)=నిచ్చెన |
| దేహళీ=కడప | సమ్మార్జనీ(ఈ.స్త్రీ)=చీపురుకట్ట |
| అంగణమ్=ముంగిలి | |
| భిత్తిః(ఇ.స్త్రీ)=గోడ | అవకరః=చెత్త |
| కుట్టిమః-గచ్చుచేయబడిననేల | ఉదాశ్రయః=అటక |
| అంతర్ద్వారమ్=లోపలివాకిలి | ఆవరణం=దొడ్డి |

## — గృహోపకరణములు —

| | |
|---|---|
| ఘరట్టః=తిరుగలి | కండోలః = గంప |
| ముసలమ్=రోకలి | పుటికా=పూలబుట్ట, దొప్ప |
| ఉలూఖలమ్=రోలు | |
| శూర్పమ్=చేట | కటః = చాప |
| చాలినీ=జల్లెడ | శిక్యమ్=ఉట్టి |

## — వంటసాల —

మహానసమ్ = వంటయిల్లు
ఆపూపికః = పిండివంటలను చేయువాడు(లేక)అమ్మువాడు
అధిశ్రయణీ=పొయ్యి
హసనీ=కుంపటి
అంగారః=నిప్పు
అగ్నికణః=అగ్నికణము
అలాతమ్=కొఱవి
జ్వాలా = మంట
కాష్ఠమ్ = కట్టె
భస్మ(న్.న)=బూడిద
భ్రాష్ట్రమ్=బాణలి
కన్దుః=పెనము
అలంజరః=కాగు
గళన్తికా=తొండపుచెంబు
స్థాలీ = పాత్రము
ఘటః = కుండ
శరావః = మూకుడు
ఋజీషమ్=బూరెలమూకుడు
కంసః=కంచము
పాత్రమ్=పాత్రము
దర్వీః=గరిటె, తెడ్డు

తండూః (ఊ.స్త్రీ)=కొయ్యగరిటె
శాకమ్ = కూర
పర్ణశాకమ్ = ఆకుకూర
కలంబః = కూరకాడ
ఉపస్కరః = సంబారము
చుక్రమ్ = చింతపండు
మరీచమ్ = మిరియాలు
జీరకః = జీలకఱ్ఱ
కారవీ = నల్లజీలకఱ్ఱ
ఆర్ద్రికమ్ = అల్లము
వితున్నకమ్ = కొత్తిమిరి
శుంఠీ = సొంటి
హింగు(ఉ.న) = ఇంగువ
హరిద్రా = పసుపు
సైంధవః=సైంధవ లవణము
లవణమ్=ఉప్పు
శర్కరా=చక్కెర
బృహన్మరీచః=మిరపకాయ
తైలం=నూనె
గుడం=బెల్లము

## — పాకము —

అన్నమ్=అన్నము
తేమనమ్=మజ్జిగచారు, ఊరుబిండి
ప్రణీతమ్=వండబడినకూర
సంస్కారః=తిరుగబోత
సంస్కృతమ్=సంస్కరింప
పిచ్ఛిలమ్=జిడ్డుగలది [బడినది
శోధితమ్=బాగుచేయబడినది
స్నిగ్ధమ్=చిక్కనిది
ఆపక్వమ్=గుగ్గిళ్ళు
లాజాః(బహు)=పేలాలు
సూపం=పప్పు

పృథుకః=అడుకులు
ధానాః(బహు)=బొరుగులు
అపూపః=పిండివంట
కరంభః=వేపుడుపిండి
భిస్సటా=మాడిన వంటకము
మండం=పై తేట
నిస్స్రావః=అన్నపుగంజి
యవాగూః=గంజి
ఆరనాళకమ్=కడుగునీళ్ళు
అర్పటః=అప్పడము
అతిరసః=అరిసె
లేహ్యమ్=పచ్చడి

## — ప్రాణి —

ప్రాణీ(న్.పుం)=ప్రాణి
పాపమ్=పాపము
పుణ్యమ్=పుణ్యము
ప్రీతిః(ఇ.స్త్రీ)=ప్రీతి
ఆనన్దః=ఆనన్దము
మఙ్గళమ్=మంగళము
భాగ్యమ్=భాగ్యము
కారణమ్=కారణము
ఆత్మా(న్.పుం.)=ఆత్మ-తాను

ప్రకృతిః(ఇ.స్త్రీ)=ప్రకృతి
అవస్థా=అవస్థ
సత్త్వమ్=సత్వగుణము
రజః=(స్.న)=రజోగుణము
తమః ,, =తమోగుణము
జన్మ(న్.పుం)=పుట్టుక
జాతిః(ఇ.స్త్రీ)=జాతి
వ్యక్తిః ,, =వ్యక్తి
మానసమ్=మనస్సు

## — మానవుడు —

మనుష్యః = మనుష్యుడు
పురుషః=పురుషుడు
స్త్రీ = స్త్రీ
డింభః=పిల్లవాడు
బాలః = బాలుడు
తరుణః=యువకుడు
వృద్ధః=వృద్ధుడు
దుర్బలః=బలహీనుడు
బలవాన్=(న్. పుం)=బలవంతుడు
కృశః = సన్నినివాడు
స్థూలః = లావైనవాడు
తుందిలః=పెద్దపొట్టగలవాడు
అవటీటః=చప్పిడిముక్కువాడు
హ్రస్వః = పొట్టివాడు
బధిరః= చెవిటివాడు
అంధః=గ్రుడ్డివాడు
మూకః = మూగవాడు
కుబ్జః = మఱుగుజ్జు
పంగుః = కుంటివాడు
ముండితః = బోడితలవాడు
కేకరః = మెల్లకంటివాడు
ఉన్మత్తః = పిచ్చివాడు

## — దశలు —

బాల్యమ్ = బాల్యము
యౌవనమ్ = యౌవనము
వార్ధకమ్ = ముసలితనము
జరా = ముసలితనము

## — స్త్రీ —

మహిషీ = పట్టపుదేవి
పత్నీ = భార్య
కుటుంబినీ=సంతానముగలది
కన్యా = కన్య
యువతిః(ఇ. స్త్రీ)=యువతి
సభర్తృకా=భర్తగలది
విధవా = విధవ
వయస్యా = చెలికత్తె
సైరంధ్రీ-అలంకరణచేయుస్త్రీ
వేశ్యా = వేశ్య
దూతీ = దూతి
గర్భిణీ = గర్భిణి

## — బంధువులు —

పితా, జనకః = తండ్రి

మాతా, జననీ = తల్లి

పితామహః = తండ్రికితండ్రి

పితామహీ = తండ్రికితల్లి

మాతామహః = తల్లికితండ్రి

మాతామహీ = తల్లికితల్లి

అపత్యమ్ = బిడ్డ

పుత్రః = కొడుకు

పుత్రీ = కూతురు

భ్రాతా(ఋ), సోదరః = సోదరుడు

భగినీ, సోదరీ = సోదరి

భర్తా(ఋ.పుం) = భర్త

భార్యా = భార్య

దంపతీ(ఇ.పుం.ద్వి.వ) = దంపతులు

జామాతా(ఋ.పుం) = అల్లుడు

వధూః = కోడలు

మాతులః = మేనమామ

మాతులానీ = మేనమామ భార్య

శ్వశురః = మామగారు

శ్వశ్రూః(ఊ.స్త్రీ) - అత్తగారు

పితృవ్యః = తండ్రిసోదరుడు

పితృష్వసా(ఋ.స్త్రీ) = తండ్రిసోదరి

దేవరః = బావ, మఱది

భాగినేయః = సోదరికొడుకు

భ్రాత్రీయః = సోదరుని కొడుకు

పైతృష్వస్రీయః = మేనత్త కొడుకు

ననాన్దా(ఋ.స్త్రీ) = ఆడుబిడ్డ

యాతా(ఋ.స్త్రీ) = తోడికోడలు

ప్రజావతీ = సోదరునిభార్య

పౌత్రః = కొడుకుకొడుకు

పౌత్రీ = కొడుకు కూతురు

దౌహిత్రః = కూతురి కొడుకు

దౌహిత్రీ = కూతురి కూతురు

## — వైద్యము —

నిరామయః = ఆరోగ్యవంతుడు కాసః = దగ్గు
రోగీ(న్.పుం.) = రోగి శోఫః = వాపు
ఆరోగ్యమ్ = ఆరోగ్యము పామా = గజ్జి
వైద్యః = వైద్యుడు కండూః = (ఊ.స్త్రీ) = తీట
విషవైద్యః = విషవైద్యుడు పిటకః = పొక్కు
చికిత్సా = చికిత్స, వైద్యము వ్రణః = వ్రణము
ఔషధమ్ = ఔషధము వాన్తిః(ఇ.స్త్రీ) = వాన్తి
మధు(ఉ.న) = తేనె గ్రహణీ = గ్రహణి
రోగః = రోగము కండూతిః = దురద
క్షయః = క్షయవ్యాధి జ్వరః = జ్వరము

## — శరీరాంతర్భాగములు —

మాంసమ్ = మాంసము మూత్రమ్ = మూత్రము
రక్తమ్ = రక్తము మలమ్ = మలము
హృదయమ్ = గుండె కపాలమ్ = పుఱ్ఱె
మేదః(స్.న) = మేదస్సు అస్థి(ఇ.న) = ఎముక
ఆంత్రమ్ = ప్రేగు కంకాళః = ఎముకలగూడు
లాలా = జొల్లు కశేరుకా = వెన్నెముక
దూషికా = పుసి పర్శుకా = ప్రక్క యెముక

## — అవయవములు —

శరీరమ్ = శరీరము పాదః = పాదము
అవయవః = అవయవము గుల్ఫః = చీలమండ

# ముఖ్య సుబంత సంగ్రహము

పార్ష్ణిః(ఇ.పుం)=మడమ
జంఘా=పిక్క
జాను(ఉ.న) = మోకాలు
ఊరుః(ఉ.పుం)=తొడ
వస్తిః(ఇ.స్త్రీ)=పొత్తికడుపు
కటిః ,, =పిఱుదు
ఉదరమ్=కడుపు
స్తనః= స్తనము
వక్షః(స్.న) = ఱొమ్ము
పృష్ఠమ్ = వీపు
స్కంధః=మూపు
కక్షః-చంక
పార్శ్వమ్=ప్రక్క
మధ్యః=నడుము
భుజః=భుజము
కూర్పరః=మోచెయ్యి
ప్రకోష్ఠః=ముంజేయి
హస్తః=చేయి
అంగులిః(ఇ.స్త్రీ) = వ్రేలు
కనిష్ఠికా=చిటికెనవ్రేలు
అనామికా=ఉంగరపువ్రేలు
మధ్యమా=నడిమివ్రేలు
తర్జనీ=చూపుడువ్రేలు
అంగుష్ఠః=బొటనవ్రేలు

నఖః = గోరు
గోకర్ణహస్తః=గోకర్ణహస్తము
చపేటః=చాచినఅరచేయి
ప్రసృతిః(ఇ.స్త్రీ)=పుడిసిలి
అంజలిః(ఇ.పుం)=దోసిలి
కంఠః=కంఠము
గ్రీవా=మెడ
ముఖమ్=మొగము, నోరు
నాసికా=ముక్కు
అధరః=పెదవి
చిబుకమ్=గడ్డము
కపోలః=చెక్కిలి
హనుః=చెంప
దన్తః=పన్ను
తాలు(న్.న) = దౌడ
జిహ్వా = నాలుక
ఓష్ఠః = పెదవి
సృక్వ(న్.న)=పెదవికొన
లలాటమ్=నుదురు
భ్రూః(ఊ.స్త్రీ)=కనుబొమ
కనీనికా=కంటిగ్రుడ్డు
నేత్రమ్=కన్ను
అశ్రు(ఉ.న)=కన్నీరు

అపాంగః=కనుగొన
కటాక్షః=కడగంటిచూపు
కర్ణః = చెవి
శ్మశ్రు(ఉ.స) = గడ్డము, మీసము
శీర్షమ్=తల
కేశః=వెంట్రుక
అలకః=ముంగురు(లు)
కబరీ, ధమ్మిల్లః =కొప్పు
శిఖా=శిఖ, సిగ
జటా=జడ
వేణీ = జడ
రోమ(న్.స)=రోమము

## — అలంకారము —

ఆభరణమ్=సొమ్ము
కిరీటమ్=కిరీటము
హారః=హారము
తరలః = నాయకమణి
కర్ణికా = పోగు
కుండలమ్=కుండలము
గ్రైవేయకమ్=బంగారుదండ
కటకమ్=కడియము
అంగులీయకమ్ = ఉంగరము
అంగుళిముద్రా=ముద్దుటుంగరము
కంకణమ్=మురుగు
మేఖలా=వడ్డాణము
మంజీరః=అందె
కింకిణీ=చిఱుగంట
క్షౌమమ్=నారచీర
కౌశేయమ్=పట్టుచీర
రాంకవమ్=ధావళి
దుకూలమ్=వెలిపట్టుచీర
దశా=వస్త్రపుకొన
అంచలమ్=అంచు
పటచ్చరమ్=పాతగుడ్డ
వస్త్రమ్=వస్త్రము
అంగవస్త్రమ్=అంగవస్త్రము
నిచోళః = దుప్పటి
పరిధానమ్=ధోవతి
ఉత్తరీయమ్=పైపంచ
చోళః = రవిక
అంగికా=అంగీ
చండాతకమ్=చల్లాడము

ఆప్రపదీనమ్=పావడ
వితానమ్=మేల్కట్టు, చాందిని
యవనికా = తెర
స్నానమ్ = స్నానము
తిలకమ్=నొసటిబొట్టు
కుంకుమమ్=కుంకుమపువ్వు
లాక్షా = లత్తుక
అగరుః(ఉ.న) = అగరువు
కస్తూరీ = కస్తూరి
కర్పూరమ్=కర్పూరము
చందనమ్=చందనము
లవంగమ్=లవంగము
జాతిఫలమ్=జాజికాయ
వర్ణకః=చందనాదులపూత
వాసయోగః=గంధపుబొడి
మాలా = దండ
శేఖరః = సిగదండ

## — శయనగృహము —

మంచః = మంచము
శయ్యా=పడక
కంథా=బొంత
ఉపధానమ్=తలగడ
తూలం=దూది
డోలా=ఊయెల
దీపః=దీపము
కందుకః=బంతి
పీఠమ్=పీట
వ్యజనమ్=విసనకఱ్ఱ
దర్పణమ్=అద్దము
కంకతికా=దువ్వెన
పతద్గ్రాహః=తమ్మపడిగము
ప్రకాశః=వెలుగు

## — విద్య - భాషణము —

భాషా=భాష
శబ్దః=శబ్దము
వాక్యమ్=వాక్యము
పదమ్=పదము
వేదః=వేదము
ధర్మః=ధర్మము
శిక్షా=శిక్ష
వ్యాకరణమ్=వ్యాకరణము

ఛందః(స్.న) = ఛందస్సు
నిరుక్తమ్ = నిరుక్తము
జ్యౌతిషమ్ = జ్యౌతిషము
కల్పః = కల్పము
ఇతిహాసః = ఇతిహాసము
పురాణమ్ = పురాణము
స్వరః = స్వరము
దండనీతిః(ఇ.స్త్రీ) = దండనీతి
ఆఖ్యాయికా = జరిగినకథ
కథా = కథ
స్మృతిః(ఇ.స్త్రీ) = స్మృతి
కింవదన్తీ(ఈ.స్త్రీ) = పుకారు
వార్తా = వార్త
నామధేయమ్ = పేరు
ఆహ్వానమ్ = పిలుచుట
వివాదః = వివాదము
ఉపన్యాసః = ఉపన్యాసము
ఉపోద్ఘాతః = ఉపోద్ఘాతము
శపథః = ఒట్టు
ప్రశ్నః = ప్రశ్నము
ఉత్తరమ్ = సమాధానము
సమాధానమ్ = ,,
కీర్తిః(ఇ.స్త్రీ) = కీర్తి
స్తోత్రమ్ = స్తోత్రము
ఆమ్రేడితమ్ = రెండుమూడు సార్లు పలుకుట
ఘోషణా = చాటింపు
నిందా = నింద
భర్త్సనం = బెదరించుట
విలాపః = ఏడుపు
అపలాపః = కప్పిపుచ్చుట
వాచికమ్ = చెప్పిపంపుమాట
సత్యమ్ = సత్యము
అసత్యమ్ = అసత్యము

## — బుద్ధి —

బుద్ధిః(ఇ.స్త్రీ) = బుద్ధి
మేధా = మేధ
సంకల్పః = సంకల్పము
చర్చా = చర్చ
తర్కః = తర్కము.
సందేహః = సందేహము
నిర్ణయః = నిర్ణయము
సిద్ధాంతః = సిద్ధాంతము
భ్రాంతిః(ఇ.స్త్రీ) = భ్రాంతి
అంగీకారః = అంగీకారము

జ్ఞానమ్ = జ్ఞానము
అజ్ఞానమ్ = అజ్ఞానము
మోక్షః = మోక్షము

విషయః = విషయము
ఇంద్రియమ్=ఇంద్రియము
భావః=అభిప్రాయము

## — గురుకులము —

వంశః = వంశము
బ్రహ్మచారీ(న్.పుం) = బ్రహ్మచారి
గృహస్థః = గృహస్థుడు
సన్యాసీ(న్.పుం)=సన్యాసి
పండితః = పండితుడు
కవిః(ఇ.పుం) = కవి
గురుః=గురువు
ఉపాధ్యాయః-ఉపాధ్యాయుడు
ఆచార్యః=ఆచార్యుడు
శిష్యః=శిష్యుడు
పాఠః=పాఠము
యజ్ఞః=యజ్ఞము

సభా=సభ
సభ్యః=సభలోనివాడు
ఆతిథ్యమ్=ఆతిథ్యము
అతిథిః=అతిథి
శుశ్రూషా=పరిచర్య
ఆసనం = ఆసనము
కమండలుః=కమండలువు
బృసీ = ఆసనము
పత్రం=కాగితము
లేఖనీ = కలము
లేఖా=జాబు
పుస్తకమ్, గ్రంథః } =పుస్తకము

## — వ్యాపారము —

వైశ్యః=వైశ్యుడు
ఆపణికః=వర్తకుడు
విక్రేతా(ఋ.పుం) = అమ్మువాడు
క్రేతా ,, =కొనువాడు

వాణిజ్యమ్=వర్తకము
మూల్యమ్ = వెల
మూలధనమ్=పెట్టుబడి
లాభః=లాభము
వినిమయః=మార్చుకొనుట

న్యాసః=దాచి పెట్టుట
ప్రతిదానమ్=తిరిగి యిచ్చుట
క్రయ్యమ్=అమ్మనలసినది
క్రేయం=కొనదగినది
విక్రయః=అమ్ముట
పణ్యమ్=అమ్మదగినది
ఋణమ్=ఋణము

కుసీదమ్=వడ్డి
కుసీదకః = వడ్డీవ్యాపారి
ఉత్తమర్ణః=అప్పిచ్చువాడు
అధమర్ణః=అప్పుపడినవాడు
జీవికా=జీవనము
అంకః=అంకె, గుర్తు
గణనం = లెక్కబెట్టుట

## — తూకములు —

మానమ్=తూచుట, కొలుచుట
ఉన్మానమ్=తూచుట
ప్రమాణమ్=కొలుచు (మూర మొ)
పరిమాణమ్=కొలుచు (సేరు మొ)
ఆద్యమాషః=ఐదుగురిగింజల ఎత్తుగలది

కర్షః=16 ఆద్యమాషముల ఎత్తుగలది
పలమ్=4 కర్షముల యెత్తుగలది
తులా – 100-పలములు
భారః=20 తులములు

## — కొలతలు —

నికుంచకః = సోల
కుడపః = మానిక
ప్రస్థః = కుంచము
ఆఢకః=తూము
ద్రోణః – నలుతూము

ఖారీ = పుట్టి
వాహః = ఇరువది పుట్లు
అర్ధమ్ = సగము
పాదః = నాల్గవ భాగము
భాగః = భాగము

ఆయామః = పొడవు
పరిణాహః = వెడల్పు
వితస్తిః (ఇ. స్త్రీ) = జానెడు
సరత్నిః (ఇ. స్త్రీ) = పిడికిమూర
అరత్నిః = ,, మూర
వ్యామః = బార
పౌరుషమ్ = నిలువెత్తు

## — రత్నములు —

రత్నమ్ = రత్నము
మరకతః = మరకతము
పద్మరాగః = పద్మరాగము
ముక్తా = ముత్తెము
ప్రవాళమ్ = పగడము

## — లోహములు —

సువర్ణమ్ = బంగారము
రజతమ్ = వెండి
ఆరకూటమ్ = ఇత్తడి
తామ్రమ్ = రాగి
అయః = (స. న) = ఇనుము
కాచః = గాజు
పారదః = పాదరసము
అభ్రకమ్ = అభ్రకము
సీసకమ్ = సీసము
త్రపు (ఉ. న) = తగరము
కాంస్యమ్ = కంచు

## — కృషి —

కృషిః = వ్యవసాయము
కర్షకః = రైతు
కేదారః = పొలము, ఆకుమడి
వ్రైహేయమ్ = వరిచేను
తిల్యమ్ = నువ్వుచేను
మాష్యమ్ = మినపచేను
కృష్టమ్ = దున్నినపొలము
లోష్టమ్ = మట్టిగడ్డ
తోత్రమ్ = ములుకఱ్ఱ
ఖనిత్రమ్ = త్రవ్వుకోల
లవిత్రమ్ = కొడవలి
హలమ్ = నాగేలు

శకటమ్=బండి
యుగమ్=కాడి
శమ్యా=కాడిచీల

ఈషా=ఏడికోల
సీతా=నాగేటిచాలు
ఖలమ్=కళ్ళము

## — సస్యములు —

కింశారుః=ధాన్యపుముల్లు
సస్యమంజరీ=ఎన్ను
స్తంభః=దంటు
పలాలః=ఎండుగడ్డి
కడంగరః=పొట్టు
తుషః=ఊక
శమీ=కాయధాన్యముల పొట్టు
ఆవసితమ్=నూర్చినధాన్యము
పూతమ్=తూర్పెత్తిన ధాన్యము
శమీధాన్యమ్=మినుములు మొదలగునవి
శూకధాన్యమ్=గోధుమలు మొదలగునవి
శాలిధాన్యమ్=వరి మొ॥

నీవారః=విత్తకయేపండు ధాన్యము
వ్రీహిః=వరి, వడ్లు
యవః=యవలు
కోద్రవః=ఆళ్ళు
మసూరః=చిఱుసెనగలు
ముద్గః=పెసలు
మాషః=మినుములు
ఆఢకః=కందులు
చణకః=సెనగలు
గోధూమః=గోధుమలు
కుల్మాషః=అలచందలు
సర్షపః=ఆవాలు
మాతులానీ=జనుము
తిలాః=నువ్వులు
నిష్పావః=అనుములు

## — పశువులు —

గోష్ఠమ్=పశుశాల
గవ్యమ్=గోసంబంధమైనది

గోమయమ్=ఆవుపేడ
కరీషః=పిడక (ఎండుపేడ)

క్షీరమ్=పాలు
పీయూషః=జున్నుపాలు
దధి(ఇ.న)=పెరుగు
నవనీతమ్=వెన్న
ఘృతమ్=నెయ్యి
తక్రమ్=మజ్జిగ
మస్తు(ఉ.న)=మీగడ
గోపాలః=పసులకాపరి
గోకులమ్=పశువులమంద
వృషభః=ఎద్దు
శృంగమ్=కొమ్ము
ఔక్షకమ్=ఎద్దులమంద
గవ్యా=ఆవులగుంపు
మహోక్షః=పెద్దయెద్దు
జరద్గవః=ముసలియెద్దు
తర్ణకః=చిన్నదూడ
వత్సః=దూడ
వత్సతరః=కోడె
గోపతిః=ఆబోతు
సాస్నా=గంగడోలు
శాకటః=బండిలాగుఎద్దు
హాలికః=దున్నెడిఎద్దు
శాకటికః=బండితోలువాడు
శకటమ్=బండి
ధేనుః=ఆవు
వంధ్యా=గొడ్డుటావు
పీనోధ్నీ=పెద్దపొదుగుగల యావు
ఊధః(స్.న)=పొదుగు
మేథిః(ఇ.పుం)=పశువులగట్టు కొయ్య
పశురజ్జుః(ఉ.స్త్రీ)=పసుల గట్టు త్రాడు
మంథః=కవ్వము
కుఠరః=తరికంబము
మంథనీ=పెరుగుచిలుకుకడవ
మహిషః=దున్న
మహిషీ=గేదె
అజః=మేకపోతు
అజా=మేక
ఉరణః=గొఱ్ఱె

## — వృత్తులు —

శిల్పీ(న్.పుం)=శిల్పి
మాలాకారః=పూలనుగ్రుచ్చు [వాడు
కులాలః=కుమ్మరి
లేపకః=సున్నపుగారచేయు [వాడు

తంతువాయః — సాలెవాడు దేవలః = పూజారి
సౌచికః = గుడ్డలుకుట్టువాడు శాకునికః = పక్షులవేటగాడు
చిత్రకారః = చిత్రములను వ్రాయువాడు వాగురికః = వేటకాడు [వాడు
మాంసికః = మాంసమును విక్రయించువాడు
అసిధావకః = ఆయుధములకు పదును పెట్టువాడు భృతికః = కూలివాడు
చర్మకారః = చర్మపుపని చేయువాడు భారవాహః = భారమును మోయువాడు
లోహకారః = లోహపుపని చేయువాడు నీచః = నీచుడు
భృత్యః = సేవకుడు
స్వర్ణకారః = కంసాలి వ్యాధః = బోయవాడు
శౌల్బికః - రాగిపనిచేయువాడు అఖేటః = వేట
తక్షా (న్. పుం) = వడ్రంగి కితవః = జూదగాడు
నాపితః = మంగలి సభికః = జూదమాడించువాడు
రజకః = చాకలి చోరః = దొంగవాడు
శౌండికః = కల్లమ్మువాడు చౌర్యమ్ = దొంగతనము
అజాజీవః = మేకలనుకాచువాడు లోప్త్రమ్ = దొంగిలింపబడిన సొమ్ము

## — వృత్తిసాధనములు —

వితంసః = వేటకుసాధనము వేమా (న్. పుం) = గుడ్డలనేయు తాకుపలక
ఉన్మాథః = బోను, గాలము వ్యూతిః = నేత
వాగురా = వల
రజ్జుః (ఉ. స్త్రీ) = త్రాడు సూత్రమ్ = దారము, నూలు

పుస్తమ్ = శిల్పులపని
పాంచాలికా = బొమ్మ
మంజూషా = పెట్టె
భారయష్టిః = కావడిబద్ద
శిక్యమ్ = ఉట్టి
పాదుకా = చెప్పు
కశా = కొరడా
నారాచీ = త్రాసు
శాణః = ఒరగల్లు
పత్రపరశుః (ఉ. పుం) = ఆకుటాయి
తూలికా = కుంచె
మూషా = మూస
భస్త్రా = కొలిమితిత్తి
వైధనికా = పిడిసాన
కర్తరీ = కత్తెర
క్రకచః = అంపము

ఆరా = చెప్పులుకుట్టెడు సూది
ప్రతిమా = ప్రతిమ
ఉపమా = పోలిక
తుల్యః = సమానుడు
భృతిః (ఇ. స్త్రీ) = కూలి
సురా = కల్లు
ఉపదంశః = నంజుకొనువస్తువు
ఆపానమ్ = పానగోష్ఠి
చషకమ్ = గిన్నె
ద్యూతమ్ = జూదము
పణః = పందెము
అక్షః = పాచిక
శారిఫలమ్ = జూదమాడుపలక
ప్రాణిద్యూతమ్ = కోడి పందెము మొ.

## — రాజ్యము —

క్షత్రియః = క్షత్రియుడు
రాజా (న్. పుం) = రాజు
సార్వభౌమః = సార్వభౌముడు
మండలేశ్వరః = సామంతరాజు
సమ్రాట్ (జ్. పుం) = సమ్రాట్టు

అమాత్యః = మంత్రి
ప్రాడ్వివాకః = న్యాయాధికారి
ద్వారపాలః = ద్వారపాలకుడు
అంగరక్షకః = అంగరక్షకుడు
అధికారీ (న్. పుం) = అధికారి

గోపః=అనేక గ్రామముల కధికారి
భౌరికః=సువర్ణాధికారి
నైష్కికః=ధనాధికారి
కంచుకీ(న్.పుం)=అంతః పురమున కావలివాడు
షండః=నపుంసకుడు
సేవకః=సేవకుడు
శత్రుః=శత్రువు
మిత్రమ్=స్నేహితుడు
ఉదాసీనః=తటస్థుడు
పార్ష్ణిగ్రాహః=వెన్నంటి యుండు శత్రువు
సఖ్యమ్=స్నేహము
అనువర్తనమ్=అనుసరించుట
చారః=చారుడు
ఆప్తః=ఆప్తుడు
తాన్త్రికః=శాస్త్రజ్ఞుడు
లేఖకః=లేఖకుడు
లిపిః(ఇ.స్త్రీ)=వ్రాత
దూతః=దూత
పాంథః=బాటసారి
సంధిః(ఇ.పు)=సంధి
వైరమ్=శత్రుత్వము

ప్రభావః=ప్రభావము
ఉత్సాహః=ఉత్సాహము
మన్త్రః=ఆలోచన
క్షయః=నాశము
వృద్ధిః(ఇ.స్త్రీ)=వృద్ధి
స్థానమ్=స్థానము
ప్రతాపః=ప్రతాపము
సామ(న్.న)=మంచిగా చెప్పుట
దానమ్=దానము
భేదః=వేరుజేయుట
దండః=దండించుట
పరీక్షా=పరీక్ష
విజనః=ఏకాంతప్రదేశము
రహస్యమ్=రహస్యము
విశ్వాసః=విశ్వాసము
న్యాయః=న్యాయము
మర్యాదా=హద్దు
అపరాధః=అపరాధము
బంధనమ్=కట్టుట
కరః=పన్ను
శుల్కః=సుంకము
ఉపాయనమ్=కానుక

CamScanner

ఆయతిః(ఇ.స్త్రీ) = రాబోవు కాలము
సద్యః ఫలమ్ = అప్పుడు వచ్చు ఫలము
అదృష్టమ్=అదృష్టము
సింహాసనమ్ = సింహాసనము
అధికారః = అధికారము
చామరమ్ = చామరము
ఛత్రమ్ = గొడుగు
పూర్ణకుంభః=పూర్ణకుంభము
శిబిరమ్=దండుదిగినప్రదేశము
గజః = ఏనుగు
కలభః=ఏనుగుగున్న
గజతా = గజసమూహము
కరిణీ = ఆడుయేనుగు
గండః = చెక్కిలి
మదః = మదము
కుంభః = కుంభస్థలము
అంకుశః = అంకుశము
శృంఖలమ్=ఏనుగునుకట్టు గొలుసు
ఆలానమ్=ఏనుగునుకట్టు స్తంభము
కుథః=ఏనుగుపైనకప్పుకంబళి

బృంహితమ్ = ఘీంకారము
అశ్వః = గుఱ్ఱము
జవనః=శీఘ్రముగపోవునది
అశ్వా = ఆడుగుఱ్ఱము
హేషా = సకిలింపు
ప్రోథమ్ = గుఱ్ఱపుముక్కు
ఖలీనమ్=కళ్లెము
శఫమ్ = గిట్ట
పుచ్ఛః = తోక
రథః = రథము
శిబికా = పల్లకి
డోలా = ఊయెల
చక్రమ్ = చక్రము
హస్తిపకః=ఏనుగునెక్కువాడు, మావటివాడు
సారథిః(ఇ,పుం) = సారథి
సాదీ(న్.పుం) = రౌతు
యోధః = యోధుడు
భటః = భటుడు
సైనికః=సైనికుడు
సేనానాయకః=సేనానాయకుడు
కవచమ్=కవచము
శిరస్త్రమ్=తలపాగా

పదాతిః(ఇ.పుం)=కాలిబంటు
ధనుర్ధరః = ధనుర్ధారి
అనుచరః = అనుచరుడు
అగ్రేసరః=ముందుపోవువాడు
మందగామీ(న్.పుం) = మెల్లగ నడచువాడు
జంఘాలః=శీఘ్రముగ నడచువాడు
జయ్యః = జయింపశక్యుడు
జేయః=జయింపదగినవాడు
జేతా = జయించువాడు
శూరః = శూరుడు
సేనా = సేన
సైన్యమ్=సైన్యము
సంపత్తిః(ఇ.స్త్రీ)=సంపద
ఆయుధమ్=ఆయుధము
చాపః=విల్లు
మౌర్వీ=అల్లెత్రాడు
లక్ష్యమ్=గురి
బాణః=బాణము
నారాచః=నారసము
తూణీరః=అమ్ములపొది
ఖడ్గః=ఖడ్గము
త్సరుః=పిడి
ఫలకః=కేడెము
పరశుః=గండ్రగొడ్డలి
ఛురికా=చూరకత్తి
కున్తః=ఈటె
కోటిః(ఇ.స్త్రీ) = కొన
వైతాళికః=వైతాళికుడు
వన్దీ(న్.పుం)=స్తుతిపాఠకుడు
ధూళిః(ఇ.స్త్రీ)=దుమ్ము
పతాకా=పతాక
అహమహమికా=నేను నేను అను నహంకారము
బలమ్=బలము
విక్రమః=పరాక్రమము
యుద్ధమ్=యుద్ధము
నియుద్ధమ్=బాహుయుద్ధము
సింహనాదః=సింహనాదము
బలాత్కారః=బలాత్కారము
ఛలమ్=వంచన
విజయః=విజయము
పరాజయః=పరాజయము
ప్రతీకారః=పగదీర్చుకొనుట
విద్రవః=పాఱిపోవుట
పరాజితః=ఓడింపబడినవాడు
ప్రమాపణమ్=చంపుట

మరణమ్=చావు
మృతః=చనిపోయినవాడు
చితిః(ఇ.స్త్రీ)=చితి
కబంధః=మొండెము
శ్మశానమ్=శ్మశానము
శవమ్=పీనుగు
బందీ=చెఱసాలలోనున్న వాడు
కారా=చెఱసాల
ప్రాణాః=ప్రాణములు
ఆయుః(స్.న)=ఆయుస్సు
జీవనౌషధమ్=బ్రతికించుమందు

## — పర్వతము —

పర్వతః=కొండ
హిమాలయః-హిమాలయము
వింధ్యః=వింధ్యము
శిలా=ఱాయి
శిఖరమ్=శిఖరము
తటః=కొండచరియ
కటకః=కొండనడిమిభాగము
ప్రస్థః=కొండయందు సమమైన దేశము
ప్రస్రవణమ్=కొండయూట
నిర్ఝరః=కొండవాగు
కందరః=పర్వతబిలము
గుహా=గుహ
గండశైలః=కొండనుండి జారిన పెద్ద ఱాయి
ఖనిః(ఇ.స్త్రీ)=గని
పాదాః=కొండచుట్టుగల తిప్పలు
ఉపత్యకా=పర్వతసమీపదేశము
అధిత్యకా=పర్వతపుమీది భూమి
ధాతుః=గైరికాదిధాతువు
నికుంజః=పొద

## — వనౌషధులు —

అరణ్యమ్=అడవి
మహారణ్యమ్=పెద్దయడవి
ఆరామః=తోట
వృక్షవాటికా=ఇంటిలోపలి [తోట

ఉద్యానమ్=ఉద్యానము
ప్రమదావనమ్=స్త్రీల యుద్యానము
పంక్తిః(ఇ.స్త్రీ)=వరుస
రాజిః ,, =సమూహము
వన్యా=వనసమూహము
అంకురః=మొలక
వృక్షః=చెట్టు
వానస్పత్యః=పుష్పముల ద్వారా ఫలించునది (మామిడి మొ।)
వనస్పతిః(ఇ.పుం)=పుష్పములు లేక ఫలించునది (పనస మొ॥)
ఓషధిః(ఇ.స్త్రీ)=పండుచునే నశించునది
అవంధ్యః=చక్కగ ఫలించునది
వంధ్యః=గొడ్డు చెట్టు
ఫలినః=ఫలములతో గూడిన చెట్టు
వికసితః=పూచినది
స్థాణుః=మోటు
క్షుపః=చిన్న చెట్టు

స్తంబః=ఊచ
లతా=తీగ
ఉలపః=తీగెలపొద
ఉచ్ఛ్రాయః=పొడవు
ప్రకాండః=చెట్లవ్రేళ్లకు కొమ్మలకు మధ్యగల భాగము
శాఖా=కొమ్మ
స్కంధశాఖా=పెద్దకొమ్మ
శిఫా=ఊడ
మూలమ్=మొదలు, వేళ్లు
సారః=చేవ
వల్కలమ్=నార, పట్ట
కాష్ఠమ్=కొయ్య
ఇంధనమ్=కట్టె, సమిధ
కోటరమ్=తొఱ్ఱ
మంజరీ=పూలగుత్తి
పత్రమ్=ఆకు
పల్లవః=చిగురుటాకు
విటపః=కొమ్మ
సస్యమ్=సస్యము
వృంతమ్=తొడిమ
శలాటుః=పండనికాయ
వానమ్=ఎండుకాయ
ఫలమ్=పండు

ఫలగుచ్ఛః = అత్తము

జాలకమ్ = పసరుకాయ

కలికా = చిన్న మొగ్గ

స్తబకః = గుత్తి

ముకుళః = మొగ్గ

పుష్పమ్ = పుష్పము

మకరందః = పూదేనె

పరాగః = పుప్పొడి

జంబూః(ఊ. స్త్రీ) = నేరేడు

అశ్వత్థః = రావి చెట్టు

కపిత్థః = వెలగ చెట్టు

ఉదుంబరః = అత్తి

సప్తపర్ణః = ఏడాకుల యరటి

జంబీరః = నిమ్మ

పారిజాతకః = పారిజాతము

మధూకః = ఇప్ప

పలాశః = మోదుగు

వేతసః = ప్రబ్బలి

మోచకః = మునగ

ఫేనిలః = కుంకుడు

బిల్వః = మారేడు

ప్లక్షః = జువ్వి

వటః = మఱ్ఱి

లోధ్రః = లొద్దుగ

ఆమ్రః = మామిడి

బదరీ = రేగు

బదరమ్ = రేగుపండు

శ్రీపర్ణికా = టేకు

తింత్రిణీ = చింత చెట్టు

శాల్మలిః(ఇ. పుం)=బూరుగు

చిరిబిల్వః = కానుగ

ఖదిరః = చండ్ర

ఏరణ్డః = ఆముదపుచెట్టు

శమీరః = జమ్మి

ఆమలకీ = ఉసిరిక

లకుచః = గజనిమ్మ

పనసః = పనస

నింబః = వేప

శిరీషః = దిరిసెనపు చెట్టు

చంపకః = సంపెగ చెట్టు

వకులః = పొగడ

అశోకః = అశోకము

దాడిమః = దానిమ్మ

మల్లికా = మల్లె

మాధవీ = గురువింద

మాలతీ = జాజి

కుందమ్ = మొల్ల

కురవకః = ఎఱ్ఱగోరంట

జపా=దాసనపు చెట్టు
కరవీరః=గన్నేరు
ధుత్తూరః=ఉమ్మెత్త
మాతులపుత్రకః=ఉమ్మెత్త కాయ
మాతులుంగకః=మాదీఫలపు చెట్టు
మరువకః=మరువము
అర్కపర్ణః=జిల్లేడు
అలర్కః=తెల్లజిల్లేడు
కందూరా=దురదగొండి
కటుకరోహిణీ=కటుకరోహిణి
అపామార్గః=ఉత్తరేణి
గోక్షురకః=పల్లేరు
దారుహరిద్రా=మ్రానిపసుపు
ద్రాక్షా=ద్రాక్ష
కదళీ=అరటి
కార్పాసీ=ప్రత్తిచెట్టు
గాంగేరుకీ=బీర
పటోలికా=పొట్ల
గోజిహ్వా=బెండ
తాంబూలీ=తమలపాకుతీగె
ఏలా=ఏలకులు
ముస్తకమ్=తుంగ

లవంగమ్=లవంగము
శాకమ్=కూర
మత్స్యాక్షీ=పొన్నగంటి
బింబికా=దొండ
పలాండుః=నీరుల్లి
లశునమ్=వెల్లుల్లి
కారవేల్లః=కాకర
వనకారవేల్లః=ఆగాకర
కూశ్మాండః=గుమ్మడి
ఉర్వారుః=దోస
అలాబూః(ఊ. స్త్రీ)=సొర
గోతుంబా=బుడమ
కందః=కంద
కలంబీ=తీగెబచ్చలి
దూర్వా=గఱిక
వేణుః=వెదురు
కీచకః=బొంగువెదురు
గ్రంథిః(ఇ. పుం)-వెదురుగణుపు
ఇక్షుః(ఉ. పుం)=చెఱకు
దర్భః=దర్భ
బాలతృణమ్=లేతకసువు
ఘాసః=కసువు
నారికేళః=కొబ్బరిచెట్టు
క్రముకః=పోకచెట్టు

ఖర్జూరః=ఖర్జూర వృక్షము
ఖర్జూరీ= ఈత చెట్టు
తాళః=తాడి చెట్టు
కేతకీ= మొగలి చెట్టు
వార్తాకః=వంగ
అతసీ=అగసి

## — అరణ్య మృగములు —

సింహః=సింహము
వ్యాఘ్రః=పులి
తరక్షుః(ఉ. పుం)=సివంగి
వరాహః=పంది
భల్లూకః=ఎలుగుగొడ్డు
వానరః=కోతి
ఖడ్గః=ఖడ్గమృగము
జంబుకః=నక్క
బిడాలః=పిల్లి
గాధేరః=ఉడుము
శల్యః=ఏదుపంది
శలలమ్=ఏదుపందిముల్లు
వృకః=తోడేలు
హరిణః=లేడి

## — సామాన్య గృహజీవములు —

మూషకః=ఎలుక
బాలమూషికా=చిట్టెలుక
చుచుందరీ=చుంచు
మూషికా=పందికొక్కు
సరటః=తొండ
గృహగోధికా=బల్లి
లూతా=సాలెపురుగు
చిక్రోడః=ఉడుత

## — పక్షులు —

పక్షీ(న్. పుం)=పక్షి
శ్యేనః=డేగ
ఉలూకః=గుడ్లగూబ
చాతకః=చాతకపక్షి
చటకః=పిచ్చుక
చటకా=ఆడుపిచ్చుక
కోకిలః=కోకిల
కాకః=కాకి
ద్రోణకాకః=మాలకాకి
గృధ్రః=గ్రద్ద

CS CamScanner

తిత్తిరిః=తీతువు
చకోరః=చకోరపక్షి
ఛేకః=పెంపుడుపక్షి
కపోతః=పావురము
కుక్కుటః=కోడి
శుకః=చిలుక
పికః=గోరువంక
మయూరః=నెమలి
కేకా=నెమలికూత
చంద్రకః=నెమలిపురికన్ను
శిఖా=నెమలిసిగ
పింఛమ్=పింఛము
బకః=కొంగ
చక్రవాకః=చక్రవాకము
హంసః=హంసము
వరటా=ఆడుహంస
పక్షః=రెక్క
చంచుః(ఉ.స్త్రీ)=ముక్కు
అండమ్=గ్రుడ్డు
కులాయః=గూడు
మిథునమ్=(ఆడమగ)జంట
శాబకః=శిశువు, పిల్ల
యుగళమ్=జంట
సమూహః=సమూహము
యూథమ్=మంద
సమజః=మంద
సమాజః=మనుష్యసంఘము
రాశిః(ఇ.స్త్రీ)=రాశి

## — క్రిమికీటకములు —

క్రిమిః(ఇ.పుం)=పురుగు
వృశ్చికః=తేలు
మక్షికా=ఈగ
తైలపాయికా=గబ్బిలము
మధుమక్షికా=తేనెటీగ
వనమక్షికా=అడవియీగ
చీరికా=చిమట
సర్పః=పాము
ఖద్యోతః=మిణుగురుపురుగు
శలభః=మిడుత
భృంగః=తుమ్మెద
పిపీలికా=చీమ
మశకః=దోమ
మత్కుణః=నల్లి
యూకా=పేను
ఫణా=పడగ

— పెంపుడు జంతువులు —

శునకః = కుక్క
శునీ = ఆడుకక్క
అలర్కః = పిచ్చికుక్క
విశ్వకద్రుః = వేటకుక్క
ఉష్ట్రః = ఒంటె
కరభః - ఒంటెపిల్ల
గర్దభః = గాడిద
ఖరః = కంచరగాడిద

— సర్పములు —

సర్పః = సర్పము
గోనసః = కొండచిలువ
అజగరః = పెనుబాము
డుండుభః = రెండుతలలశిఖండి
రక్తపుచ్ఛః = నల్లికిలపాము
నిర్ముక్తః = కుబుసమును విడచినపాము
ఫణా = పడగ
దంష్ట్రా = కోర
కంచుకః = కుబుసము
విషమ్ = విషము
ఆహితుండికః = పాములవాడు

— రసములు —

కషాయః=వగరు;వగరైనది
కటుః = కారము; కారముగలది.
మధురః = తియ్యనిది
తిక్తః=చేదు; చేదైన
లవణః=ఉప్పు; ఉప్పనైన
అమ్లః=పుల్లన; పుల్లనైన

NB:రసవాచక కషాయాదిపదములు కేవల రసవాచకములైనచో పుంలిఙ్గములు. లేక రసముగల వస్తువును తెలిపిన త్రిలిఙ్గములు.

## — వర్ణములు —

శుక్లః = తెలుపు; తెల్లనిది — హరితః = ఆకుపచ్చ(ని)
పాండురః = తెలుపు పచ్చ కలిసిన వర్ణము — లోహితః = ఎఱుపు, ఎఱ్ఱని
ధూసరః = కొద్ది తెలుపు(గలది) — ధూమ్రః = నలుపు ఎఱుపుగలసిన వర్ణము
నీలః = నలుపు, నల్లన — చిత్రః = చిత్రవర్ణము
పీతః = పసుపువన్నె(గల) — వర్ణః = రంగు

NB: వర్ణవాచకములగు శుక్లాదిశబ్దములు కేవల వర్ణవాచకములైనచో పుంలింగములు. లేక వర్ణముగలదానిని బోధించిన త్రిలింగములు.

## — విశేషణములు —

*ఋజుః = సాఫియైన — సరళః = సరసుడు
వక్రః = వంకఅయైన — కుటిలః = కుటిలుడు

---

*ఇందు సాధారణముగ వక్రః, సరళః మొదలగు అకారాంత శబ్దములను వక్రా సరళా అని ఆకారాంతములుగ మార్చిన స్త్రీలింగములగును. వక్రం సరళం అని మార్చిన నపుంసకలింగములగును.

ఇకారాంత ఉకారాంతశబ్దములను పుంలింగమున హరి, శంభు శబ్దముల వలెను, స్త్రీలింగమున మతి, ధేను శబ్దములవలెను నపుంసకలింగమున శుచి మృదు శబ్దములవలెను చెప్పకొనవలెను.

ఋకారాంతశబ్దములు స్త్రీలింగమున ఈకారాంతములుగ మారును.

స్వామీ, విశ్వాసీ, మొదలగు నకారాంత శబ్దములు స్వామినీ, విశ్వాసినీ అను రీతిని ఈకారాంతములుగ స్త్రీలింగమునను స్వామి, విశ్వాసి అను రీతిని (శుచిశబ్దమువలె) నపుంసకలింగమునను ఉండును.

స్థూలః = లావైన
కృశః = కృశించిన
పూర్ణః = నిండిన
హీనః = హీనమైన
దీర్ఘః = పొడవైన
హ్రస్వః = పొట్టిదైన
గురుః = గొప్పదైన, బరువైన
లఘుః = చిన్నదైన, తేలికైన
సూక్ష్మః = సూక్ష్మమైన
విశాలః = విశాలమైన
సంకుచితః = ఇరుకైన
వర్తులం = గుండ్రనైన
చతురస్రం = చతురస్రమైన
త్ర్యస్రం = త్ర్యస్రమైన
మధురః = ఇంపైన
కటుః = కఠినమైన
కఠినః = కఠినమైన
మృదుః = మెత్తని
ఉన్నతః = ఎత్తైన
నీచః = తక్కువమైన
ఉన్నతానతః = ఎత్తైవంగిన
నిశితః = వాడియైన
అధికః = అధికమైన
అల్పః = స్వల్పమైన

సమర్థః = సమర్థుడు
అసమర్థః = అసమర్థుడు
పటుః = సమర్థుడు
అలసః = అలసుడు
పర్యాప్తః = చాలిన
అపర్యాప్తః = చాలని
ప్రాజ్ఞః = ప్రాజ్ఞుడు
అజ్ఞః = జ్ఞానశూన్యుడు
సజ్జనః = సజ్జనుడు
సుజనః = ,,
దుర్జనః = దుర్జనుడు
మూర్ఖః = మూర్ఖుడు
సుఖీ(న్. పుం) = సుఖించువాడు
దుఃఖీ ,, = దుఃఖించువాడు
దయాళుః = దయాళువు
ఉత్సుకః = ఉత్సాహము కలవాడు
పురాతనః = ప్రాతది
నూతనః = క్రొత్తది
అనుగతః = తగియున్న
క్షేమంకరః = శుభములు కలుగఁజేయు(వాడు)
ధన్యః = ధన్యుడు
హృదయాళుః = సహృదయుడు

పూజ్యః = పూజ్యుడు

వదాన్యః=గొప్పదాత

ఆయుష్మాన్ (త్. పుం) = దీర్ఘాయుష్మంతుడు

శాస్త్రజ్ఞః=శాస్త్రము నెఱింగినవాడు

పరీక్షకః=పరీక్షించువాడు

సుమనాః(స్. పుం)=మంచి మనస్సుకలవాడు

విమనాః=(స్. పుం) కలత చెందిన మనస్సుకలవాడు

ప్రసిద్ధః = ప్రసిద్ధుడు

నిర్ధనః=ధనము లేనివాడు

స్వామీ(న్. పుం)=యజమానుడు

శ్రీమాన్ (త్. పుం) = శ్రీమంతుడు

దరిద్రః = దరిద్రుడు

స్వతంత్రః = స్వతంత్రుడు

పరతంత్రః=పరతంత్రుడు

జాల్మః=నీచుడు

కర్మక్షమః=పనిచేయ గలిగినవాడు

బుభుక్షితః=ఆకలిగొన్నవాడు

అద్మరః = తిండిపోతు

కుక్షింభరిః=తనపొట్ట నింపుకొనువాడు

లుబ్ధః = లుబ్ధుడు

ఉన్మాదీ(న్. పుం)=ఉన్మత్తుడు

విధేయః = విధేయుడు

మత్తః=మదించినవాడు

వినీతః=వినయముకలవాడు

అవినీతః=వినయము లేనివాడు

కాముకః = కాముకుడు

వశ్యః=వశమైనవాడు

ప్రగల్భః=ప్రజ్ఞకలవాడు

ధీరః = ధీరుడు

కాతరః=పిరికివాడు

ఆశంసితా = కోరువాడు

శ్రద్ధాళుః = శ్రద్ధకలవాడు

అపత్రపిష్ణుః=సిగ్గుకలవాడు

హింస్రః = హింసించువాడు

వర్ధిష్ణుః = వృద్ధిచెందునది

ఉత్పతిష్ణుః = ఎగయునది

నిరాకరిష్ణుః=తిరస్కరించునది

మేదురః=దట్టమైన

జ్ఞాతా(ఋ)=తెలిసికొనువాడు

వికాసీ(న్. పుం)=వికసించునది

Note :-

ఇంతకు ముందు
సరిగా scan చేయబడని
పేజీలను ఇక్కడ నుండి
ఇస్తున్నాను.

CamScanner

| నెం. | తృచ్ | క్త | ల్యుట్ | క్త్వా | ల్యప్ | సన్నన్తమ్ |
|---|---|---|---|---|---|---|
| 1. | భవితా | భూతమ్ | భవనమ్ | భూత్వా | అనుభూయ | బుభూషతి |
| 2. | ఘ్రాతా | ఘ్రాతమ్ | ఘ్రాణమ్ | ఘ్రాత్వా | ఆఘ్రాయ | జిఘ్రాసతి |
| 3. | దాతా | దత్తమ్ | దానమ్ | దత్త్వా | ప్రదాయ | దిత్సతి |
| 4. | ధ్మాతా | ధ్మాతమ్ | ధ్మానమ్ | ధ్మాత్వా | ఆధ్మాయ | దిధ్మాసతి |
| 5. | పాతా | పీతమ్ | పానమ్ | పీత్వా | నిపాయ | పిపాసతి |
| 6. | స్థాతా | స్థితమ్ | స్థానమ్ | స్థిత్వా | ప్రస్థాయ | తిష్ఠాసతి |
| 7. | జేతా | జితమ్ | జయనమ్ | జిత్వా | విజిత్య | జిగీషతి |
| 8. | క్షేతా | క్షితమ్ | క్షయణమ్ | క్షిత్వా | ప్రక్షీయ | చిక్షీషతి |
| 9. | సర్తా | సృతమ్ | సరణమ్ | సృత్వా | అభిసృత్య | సిసీర్షతి |
| 10. | స్మర్తా | స్మృతమ్ | స్మరణమ్ | స్మృత్వా | విస్మృత్య | సుస్మూర్షతే |
| 11. | తర్తా | తీర్ణం | తరణం | తీర్త్వా | వితీర్య | తితీర్షతి |
| 12. | గాతా | గీతం | గానం | గీత్వా | ప్రగాయ | జిగాసతి |
| 13. | ధ్యాతా | ధ్యాతం | ధ్యానం | ధ్యాత్వా | నిధ్యాయ | (ని)దిధ్యాసతి |
| 14. | గ్లాతా | గ్లానం | గ్లానం | గ్లాత్వా | పరిగ్లాయ | జిగ్లాసతి |
| 15. | అర్చితా | అర్చితం | అర్చనం | అర్చిత్వా | సమర్చ్య | అర్చిచిషతి |
| 16. | అటితా | అటితం | అటనం | అటిత్వా | సమట్య | అటిటిషతి |
| 17. | ఈర్ష్యితా | ఈర్ష్యితం | ఈర్ష్యణం | ఈర్ష్యిత్వా | సమీర్ష్య | ఈర్ష్యియిషతి |
| 18. | క్వణితా | క్వణితం | క్వణనం | క్వణిత్వా | నిక్వణ్య | చిక్వణిషతి |

---

తరణయోః = దాటు. 12. గై–శబ్దే = పాడు. 13. ధ్యై–చిన్తాయామ్ = ధ్యానించు. 14. గ్లై–హర్షక్షయే = వాడు. 15. అర్చ–పూజాయామ్=పూజించు. 16. అట–గతౌ = తిరుగు. 17. ఈర్ష్య–ఈర్ష్యాయామ్ = అసూయపడు. 18. క్వణ–శబ్దే = శబ్దించు.

శ్రీరస్తు.

శ్రీ వేంకటరమణాయ నమః

శ్రీ హయగ్రీవాయ నమః

# సుబన్తములు

## మొదటి ప్రకరణము

1) నామవాచకములు (Nouns), 2) సర్వనామములు (Pronouns), 3) భావవాచకములు (Abstract Nouns), 4) విశేషణములు (Adjectives), 5) అవ్యయములు (Adverbs etc.,) అని సుబంతములు అయిదు విధములు. ఇందు అవ్యయములు మాత్రము 'లింగ'విభక్తి 'వచన'శూన్యములు. తక్కినవాటికి లింగము విభక్తి వచనము ఉండును.

### I లింగము (Gender)

ఇది మూడు విధములు— 1) పుంలింగము 2) స్త్రీలింగము 3) నపుంసకలింగము.

A. 1 సాధారణముగ సంస్కృతమున చేతనములలో పురుషులను తెల్పు పదములు పుంలింగములు. స్త్రీలను తెల్పు పదములు స్త్రీలింగములు.

హల్లును గమనించి దానినిబట్టి ఆ శబ్దము ఆ అంతమని గుర్తింపవలెను. ఈ క్రింది శబ్దములను చూడుడు.

| ఏ. | ద్వి. | |
|---|---|---|
| పయోముక్ | పయోముచౌ | చకారాంతము |
| భిషక్ | భిషజౌ | జకారాంతము |
| మరుత్ | మరుతౌ | తకారాంతము |
| దివిషత్ | దివిషదౌ | దకారాంతము |
| రాజా | రాజానౌ | నకారాంతము |
| యశస్వీ | యశస్వినౌ | నకారాంతము |
| విట్ | విశౌ | శకారాంతము |
| ముట్ | ముషౌ | షకారాంతము |
| వేధాః | వేధసౌ | సకారాంతము |
| విద్వాన్ | విద్వాంసౌ | సకారాంతము |
| రుట్ | రుహౌ | హకారాంతము |
| ధుక్ | దుహౌ | హకారాంతము |

## తకారాంత పుంలిఙ్గః "మరుత్" శబ్దః

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| మరుత్ | మరుతౌ | మరుతః |
| హేమరుత్ | హేమరుతౌ | హేమరుతః |
| మరుతమ్ | మరుతౌ | మరుతః |
| మరుతా | మరుద్భ్యామ్ | మరుద్భిః |
| మరుతే | మరుద్భ్యామ్ | మరుద్భ్యః |
| మరుతః | మరుద్భ్యామ్ | మరుద్భ్యః |
| మరుతః | మరుతోః | మరుతామ్ |
| మరుతి | మరుతోః | మరుత్సు |

## తకారాంత పుంలిఙ్గము "పచత్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| పచన్ | పచన్తౌ | పచన్తః |
| హేపచన్ | హేపచన్తౌ | హేపచన్తః |
| పచన్తమ్ | పచన్తౌ | పచతః |

N. B. మిగిలినరూపములు 'మరుత్' శబ్దమువలె నుండును.

## తకారాంత పుంలిఙ్గము "ధీమత్" శబ్దము

| ఏ. | ద్వి. | బ. |
|---|---|---|
| ధీమాన్ | ధీమన్తౌ | ధీమన్తః |
| హేధీమన్ | హేధీమన్తౌ | హేధీమన్తః |

CamScanner

లోట్ —

| | | |
|---|---|---|
| జాగర్తు, జాగృతాత్ | జాగృతామ్ | జాగ్రతు |
| జాగృహి, జాగృతాత్ | జాగృతమ్ | జాగృత |
| జాగరాణి | జాగరావ | జాగరామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| జాగృయాత్ | జాగృయాతామ్ | జాగృయుః |
| జాగృయాః | జాగృయాతమ్ | జాగృయాత |
| జాగృయామ్ | జాగృయావ | జాగృయామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అజాగః | అజాగృతామ్ | అజాగరుః |
| అజాగః | అజాగృతమ్ | అజాగృత |
| అజాగరమ్ | అజాగృవ | అజాగృమ |

మృజూష్ — శుద్ధా = తుడుచు.

లట్ —

| | | |
|---|---|---|
| మార్ష్టి | మృష్టః | మృజన్తి, మార్జన్తి |
| మార్క్షి | మృష్ఠః | మృష్ఠ |
| మార్జ్మి | మృజ్వః | మృజ్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| మార్ష్టు, మృష్టాత్ | మృష్టామ్ | మృజన్తు, మార్జంతు |
| మృడ్ఢి, మృష్టాత్ | మృష్టమ్ | మృష్ట |
| మార్జాని | మార్జావ | మార్జామ |

లోట్ —

| | | |
|---|---|---|
| లేఢు, లీఢాత్ | లీఢామ్ | లిహన్తు |
| లీఢి, లీఢాత్ | లీఢమ్ | లీఢ |
| లేహాని | లేహావ | లేహామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| లిహ్యాత్ | లిహ్యాతామ్ | లిహ్యుః |
| లిహ్యాః | లిహ్యాతమ్ | లిహ్యాత |
| లిహ్యామ్ | లిహ్యావ | లిహ్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అలేట్ | అలీఢామ్ | అలిహన్ |
| అలేట్ | అలీఢమ్ | అలీఢ |
| అలేహమ్ | అలిహ్వ | అలిహ్మ |

## జుహోత్యాదులు

హు — దానాదనయోః = హోమము జేయు.

లట్ —

| | | |
|---|---|---|
| జుహోతి | జుహుతః | జుహ్వతి |
| జుహోషి. | జుహుథః | జుహుథ |
| జుహోమి | జుహువః | జుహుమః |

లోట్ —

| | | |
|---|---|---|
| జుహోతు, జుహుతాత్ | జుహుతామ్ | జుహ్వతు |
| జుహుధి, జుహుతాత్ | జుహుతమ్ | జుహుత |
| జుహవాని | జుహవావ | జుహవామ |

చినుయాః చినుయాతమ్ చినుయాత
చినుయామ్ చినుయావ చినుయామ

లఙ్ —

అచినోత్ అచినుతామ్ అచిన్వన్
అచినోః అచినుతమ్ అచినుత
అచినవమ్ అచినువ, అచిన్వ అచినుమ, అచిన్మ

వృఞ్ — వరణే = వరించు.

లట్ —

వృణోతి వృణుతః వృణ్వన్తి
వృణోషి వృణుథః వృణుథ
వృణోమి వృణువః, వృణ్వః వృణుమః, వృణ్మః

లోట్ —

వృణోతు, వృణుతాత్ వృణుతామ్ వృణ్వన్తు
వృణు, వృణుతాత్ వృణుతమ్ వృణుత
వృణవాని వృణవావ వృణవామ

విధిలిఙ్ —

వృణుయాత్ వృణుయాతామ్ వృణుయుః
వృణుయాః వృణుయాతమ్ వృణుయాత
వృణుయామ్ వృణుయావ వృణుయామ

లఙ్ —

అవృణోత్ అవృణుతామ్ అవృణ్వన్

| | | |
|---|---|---|
| ఛిన్ధి, ఛిన్తాత్ | ఛిన్తమ్ | ఛిన్త |
| ఛినదాని | ఛినదావ | ఛినదామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| ఛిన్ద్యాత్ | ఛిన్ద్యాతామ్ | ఛిన్ద్యుః |
| ఛిన్ద్యాః | ఛిన్ద్యాతమ్ | ఛిన్ద్యాత |
| ఛిన్ద్యామ్ | ఛిన్ద్యావ | ఛిన్ద్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అచ్ఛినత్ | అచ్ఛిన్తామ్ | అచ్ఛిన్దన్ |
| అచ్ఛినః, అచ్ఛినత్ | అచ్ఛిన్తమ్ | అచ్ఛిన్త |
| అచ్ఛినదమ్ | అచ్ఛిన్ద్వ | అచ్ఛిన్ద్మ |

## భిదిర్ — విదారణే = భేదించు.

లట్ —

| | | |
|---|---|---|
| భినత్తి | భిన్తః | భిన్దన్తి |
| భినత్సి | భిన్థః | భిన్థ |
| భినద్మి | భిన్ద్వః | భిన్ద్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| భినత్తు, భిన్తాత్ | భిన్తామ్ | భిన్దన్తు |
| భిన్ధి, భిన్తాత్ | భిన్తమ్ | భిన్త |
| భినదాని | భినదావ | భినదామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| భిన్ద్యాత్ | భిన్ద్యాతామ్ | భిన్ద్యుః |

డు. కృఞ్ — కరణే = చేయు.

లట్ —

| | | |
|---|---|---|
| కరోతి | కురుతః | కుర్వన్తి |
| కరోషి | కురుథః | కురుథ |
| కరోమి | కుర్వః | కుర్మః |

లోట్ —

| | | |
|---|---|---|
| కరోతు, కురుతాత్ | కురుతామ్ | కుర్వన్తు |
| కురు, కురుతాత్ | కురుతమ్ | కురుత |
| కరవాణి | కరవావ | కరవామ |

విధిలిఙ్ —

| | | |
|---|---|---|
| కుర్యాత్ | కుర్యాతామ్ | కుర్యుః |
| కుర్యాః | కుర్యాతమ్ | కుర్యాత |
| కుర్యామ్ | కుర్యావ | కుర్యామ |

లఙ్ —

| | | |
|---|---|---|
| అకరోత్ | అకురుతామ్ | అకుర్వన్ |
| అకరోః | అకురుతమ్ | అకురుత |
| అకరవమ్ | అకుర్వ | అకుర్మ |

(ఆత్మనేపదే)

లట్ —

| | | |
|---|---|---|
| కురుతే | కుర్వాతే | కుర్వతే |
| కురుషే | కుర్వాథే | కురుధ్వే |
| కుర్వే | కుర్వహే | కుర్మహే |

5) ప్రార్థనార్థక అర్హాధాతు ప్రయోగమున—

ఉదా:— అద్య పఠితు 'మర్హతి' = ఇపుడు చదువదగును

6) అస్తి, భవతి, విద్యతే అను ధాతువుల ప్రయోగమున—

ఉదా:— భోక్తు 'మన్నమస్తి' = తినుట కన్నము కలదు

స్నాతుం జలం 'విద్యతే' = స్నానము చేయుటకు నీళ్ళు కలవు

7) ఇచ్ఛార్థక ధాతుప్రయోగమున—

ఉదా:— భోక్తు 'మిచ్ఛతి' = తినగోరుచున్నాడు

8) ఆరంభార్థక ధాతుప్రయోగమున—

ఉదా:— పఠితు 'మారభతే' = చదువనారంభించుచున్నాడు

9) కాలవాచక శబ్దప్రయోగమున—

ఉదా:— గన్తుం 'సమయః' = పోవుటకు సమయము

10) పర్యాప్తము = చాలిన, సమర్థము = యోగ్యము అను నర్థముల నిచ్చు శబ్దముల ప్రయోగమున—

ఉదా:— ఆహర్తుం కః 'పర్యాప్తః' = తెచ్చుట కెవడు చాలినవాడు?

త్యక్తుం కః 'సమర్థః' = విడిచిపెట్టుటకు సమర్థు డెవడు?

నేతుం కః 'యోగ్యః' = తీసుకొనిపోవుట కెవడు యోగ్యుడు?

'పఠితవ్యే' 'పఠితవ్యాని' అను తవ్యప్రత్యయాంతముల వచనములు మారినవి.

3. ప్రేరణకర్మార్థమునను కర్మార్థమునందువలెనే పై నియమములను పాటించునది.

ఉదా:—

గ్రంథః పాఠయితవ్యః = గ్రంథము చదివింపబడదగినది

పుస్తకమ్ పాఠయితవ్యమ్ = పుస్తకము చదివింపబడదగినది

గ్రంథాః పాఠయితవ్యాః = గ్రంథములు చదివింపబడదగినవి

పుస్తకాని పాఠయితవ్యాని = పుస్తకములు చదివింపబడదగినవి

C. తవ్యాది ప్రత్యయాంతములు విశేషణములుగను వాడబడును.

ఉదా:—

పఠితవ్యే పుస్తకే = చదువబడదగిన పుస్తకమునందు

పఠితవ్యేన పుస్తకేన = చదువబడదగిన పుస్తకముచే

D. తవ్యాది ప్రత్యయాంతశబ్దములు పుంలింగమున 'రామ' శబ్దమువలెను, స్త్రీలింగమున 'రమా' శబ్దమువలెను నపుంసకలింగమున 'జ్ఞాన' శబ్దము వలెను ఉండును.

ఉదా:—

| పుం. | స్త్రీ. | న. |
|---|---|---|
| కర్తవ్యః | కర్తవ్యా | కర్తవ్యమ్ |
| కరణీయః | కరణీయా | కరణీయమ్ |
| కార్యః | కార్యా | కార్యమ్ |

N. B. మొదటి దశయందు తవ్యప్రత్యయాంత రూపములను మాత్రమే వాడుచుండుట మంచిది.

## E. వ్యతిరేకార్థక తవ్యాది ప్రత్యయాంతములు

1) తవ్యాది ప్రత్యయాంతమును 'వ్యతిరేకార్థ విధ్యర్థక' క్రియగ వాడునపుడు ముందు 'న'కారమును చేర్చవలెను.

ఉదా:—

నపఠితవ్యమ్ = చదువబడరాదు

నపాఠయితవ్యమ్ = చదివింపబడరాదు

ఇట్లే నపఠనీయమ్ - నపాఠనీయమ్ - నపాఠ్యమ్.

(2) విశేషణముగ వాడునపుడు హలాది రూపమునకు ముందు 'అ'కారమును, అజాదిరూపమునకు ముందు 'అన్' అనియును చేర్చవలెను.

## ఆఱవ ప్రకరణము

## ముఖ్య క్రియా సంగ్రహము

### 1 భావవికార వర్గము

| | |
|---|---|
| భవతి = అగు, ఉండు | పరిణమతి = పరిణమించు |
| విద్యతే = ఉండు | వివర్తతే = మారు |
| ఉద్భవతి = పుట్టు | సంపద్యతే = ఏర్పడు |
| జాయతే = పుట్టు | కల్పతే = ,, |
| ప్రరోహతి = మొలచు | వర్ధతే = పెరుగు |
| నిర్వర్తతే = పూర్తియగు | స్ఫుటతి = బ్రద్దలగు |
| సంభవతి = సంభవించు | ఉన్మీలతి = (కండ్లు) తెరచు |
| సిద్ధ్యతి = సిద్ధించు | పుష్ప్యతి = పుష్పించు |
| నిష్పద్యతే = ఏర్పడు | విజృంభతే = విజృంభించు |
| ఫలతి = పండు | వికసతి = వికసించు |
| వర్తతే = ఉండు | నిమీలతి=(కండ్లు) మూసికొను |
| వసతి = నివసించు | జీర్యతి = జీర్ణమగు |
| తిష్ఠతి = ఉండు, నిలుచుకొను | దళతి — చీలు |
| *శ్వసితి = శ్వాసించు | సీదతి = దుఃఖించు |
| జీవతి — జీవించు | కృశ్యతి = కృశించు |

N. B. పై క్రియలలో చుక్కలు (*) గలవి B వర్గమునకు జెందినవి. మిగిలినవి A వర్గమునకు జెందినవి. ఇచట ప్రతి క్రియయొక్కయు లట్ ప్ర. పు. ఏ. వ రూపము లీయబడుచున్నవి. మిగిలిన లకారముల నూహించుకొనునది.

ఉత్ప్రేక్షతే = ఉత్ప్రేక్షించు
పర్యాలోచతే = ఆలోచించు
విచారయతి = విచారించు
పృచ్ఛతి = అడుగు
సంప్రధారయతి=నిశ్చయించు
సమర్థయతి = సమర్థించు
శంకతే = శంకించు
*విశ్వసితి = విశ్వసించు, నమ్ము
నిర్ణయతి = నిర్ణయించు
అధ్యవస్యతి=నిర్ధారణ జేయు
నిర్ధారయతి = ,,
సంకల్పయతి = సంకల్పించు
ఉద్దిశతి = ఉద్దేశించు
సాక్షాత్కరోతి = సాక్షాత్తుగ జూచు
*అనుమాతి = అనుమానించు
*ఉపమాతి = పోల్చు
చింతయతి = ఆలోచించు
ధ్యాయతి = ధ్యానించు
భావయతి = భావించు

విస్మరతి = మరచు
విముహ్యతి= మోహాము జెందు
మూర్ఛతి = మూర్ఛిల్లు
ప్రమాద్యతి = ప్రమాదపడు
విమనీభవతి = కలతజెందు
*సమాదధాతి = సమాధానమునిచ్చు
*ప్రతిశృణోతి = ఒప్పుకొను (మాటనిచ్చు)
*ప్రతిజానీతే = ప్రతిజ్ఞ జేయు
అభ్యుపగచ్ఛతి ఒప్పుకొను
*అంగీకరోతి = అంగీకరించు
అనుమన్యతే = అనుమతించు
పశ్యతి = చూచు
*శృణోతి = విను
ఆకర్ణయతి = విను
జిఘ్రతి = వాసనజూచు
స్పృశతి = తాకు
ఆమృశతి = తడుము
రసయతి = ఆస్వాదించు

## 4 ధ్వని క్రియా వర్గము

నదతి = ధ్వనించు, అరచు
గర్జతి = గర్జించు

గుంజతి = అవ్యక్త మధురముగ ధ్వనించు

కూజతి = కూయు

శింజతి = మ్రోగు (ఆభరణములు)

క్వణతి = శబ్దించు (వీణ)

భషతే = మొఱుగు

హేషతే = సకిలించు

బృంహతి = ఘీంకరించు

హిక్కతి = ఎక్కిలించు

*క్షౌతి = తుమ్ము

కాసతే = దగ్గు

గాయతి = పాడు

## 5 వాక్క్రియావర్గము

వదతి=చెప్పు

భాషతే=సంభాషించు

జల్పతి=వదరు

కథయతి=చెప్పు

కీర్తయతి=కీర్తించు

ఆలపతి=ఆలపించు

శంసతి=చెప్పు

పఠతి=చదువు

చర్చయతి=చర్చించు

అధ్యాపయతి=చదివించు

శిక్షయతి=శిక్షించు

అభ్యస్యతి=అభ్యసించు

గుణయతి=పెంచు (హెచ్చువేయు)

ఆమ్రేడయతి=రెండుమూడు సార్లు పలుకు

అపభాషతే=చెడ్డగ మాటాడు

స్ఖలతి=తొట్రుపాటుజెందు

అన్యథయతి=మార్చు

శపతి=శపించు

అభిశంసతి=అభిశంసించు

వాచయతి=చదివించు

గర్హతే=గర్హించు

నిందతే=నిందించు

తర్జయతి=బెదరించు

ప్రశంసతి=ప్రశంసించు

కత్థతే=డంబములుపలుకు

శ్లాఘతే=పొగడు

వర్ణయతి=వర్ణించు

కవయతి=కవిత వ్రాయు

గుంఫతి=కూర్చు

సంక్షిపతి=సంక్షేపించు

తృప్యతి=తృప్తిజెందు
విశ్రామ్యతి=విశ్రమించు
విశ్రమతే= ,,
*ఆస్తే=ఉండు
ఉపవిశతి=కూర్చొను
నిషీదతి= ,,
తిష్ఠతి=నిలుచుకొను - ఉండు
ఉత్తిష్ఠతి=లేచు
ఉత్థాపయతి=లేపు,
*గృహ్ణాతి=గ్రహించు
*స్వీకరోతి=స్వీకరించు
త్యజతి=విడుచు
విసృజతి=విసర్జించు
ముంచతి=విడుచు
మోచయతి=విడిపించు
వర్జయతి=వర్జించు
నిషేధతి=నిషేధించు
పరిహరతి=పరిహరించు

వరతి=వరించు
*వృణోతి=వరించు
వారయతి=వారించు
ఉద్వహతి=వివాహమాడు
పరిణయతి=వివాహమాడు
ఆలింగతి=కౌగిలించుకొను
పరిష్వజతే=కౌగిలించుకొను
క్రోడీకరోతి=క్రోడీకరించు
కామయతే=ప్రేమించు
చుంబతి=ముద్దిడుకొను
అనుభవతి=అనుభవించు
రుజతి=రోగియగు
*ప్రసూతే=ప్రసవించు
జనయతి=పుట్టించు
భిషజ్యతి=చికిత్స చేయు
చికిత్సతి=చికిత్స చేయు
ఉపరమతి=చచ్చు

## 7 బ్రహ్మచేష్టావర్గము

ప్రక్షాలయతి=కడుగు
శోధయతి=శోధించు
మార్జయతి=తుడుచు

మజ్జతి=స్నానముచేయు, మునుగు
*స్నాతి=స్నానముచేయు

శుధ్యతి=శుద్ధియగు
ఆచామతి=ఆచమించు
అభివాదయతే=అభివాదన మొనర్చు
నమతి=నమస్కరించు, వంగు
*నమస్కరోతి=నమస్కరించు
అర్చతి=పూజించు
భజతి=సేవించు
సభాజయతి=గౌరవించు
పూజయతి=పూజించు
ఆరాధయతి=ఆరాధించు
మానయతి=సమ్మానించు
ఆద్రియతే=ఆదరించు
*సత్కరోతి=సత్కరించు
వరివస్యతి=సేవజేయు
శుశ్రూషతే=శుశ్రూషజేయు
పరిచరతి=పరిచర్యయొనర్చు
*ఉపాస్తే=ఉపాసించు
యజతి=యజ్ఞముజేయు
దదాతి = ఇచ్చు
యచ్ఛతి = ,,
దిశతి = ,,
వితరతి = ,,

అర్పయతి = అర్పించు
వికిరతి= వెదజల్లు
ప్రక్షిపతి = వేయు
ప్రతిక్షిపతి = వేయు
*జుహోతి=హోమముజేయు
పరివేషయతి=వడ్డించు
పూరయతి=పూరించు, నింపు
తోషయతి=సంతోషపెట్టు
దీక్షతే=దీక్షబూను
జపతి=జపించు
ఉపవసతి=ఉపవసించు
తపస్యతి=తపస్సుజేయు
పాపయతి=గోరిగించుకొను
ముండయతి= ,,
ఉపేక్షతే=ఉపేక్షించు
విరమతి=విరమించు
ఉపశామ్యతి=ఉపశమించు
ముముక్షతే=మోక్షము నందగోరు
పరివ్రజతి=సన్యసించు
బ్రహ్మీభవతి=బ్రహ్మీభావమునుపొందు

# 8 క్షత్రియచేష్టావర్గము

*పాతి=రక్షించు
రక్షతి= ,,
పాలయతి=పాలించు
గోపాయతే=కాపాడు
త్రాయతే= ,,
శిక్షయతి=శిక్షించు
దండయతి=దండించు
ఆవర్జయతి=వశీకరించు
*గృహ్ణాతి=గ్రహించు
వశీభవతి=వశమగు
స్థాపయతి=స్థాపించు
ద్రఢయతి=దృఢపరచు
భరతి=భరించు
ధరతి=ధరించు
ధారయతి=ధరింపజేయు
పోషయతి=పోషించు
ఆజ్ఞాపయతి=ఆజ్ఞాపించు
ఆదిశతి=ఆదేశించు
నిర్దిశతి=నిర్దేశించు
ప్రస్థాపయతి=బయలు దేరదీయు
ప్రేషయతి=పంపు

సేవతే=సేవించు
సందిశతి=చెప్పిపంపు
ప్రేరయతి=ప్రేరేపించు
శ్రయతి=ఆశ్రయించు
అనుసరతి=అనుసరించు
*వృణీతే=వరించు
వహతి=వహించు, మోయు
నయతి=కొనిపోవు
ప్రాపయతి=పొందించు
మందాయతే=మందగించు
ప్రతీక్షతే=ఎదురుచూచు
ప్రతిపాలయతి= ,,
సంభ్రమతి=తొందరపడు
త్వరతే=త్వరపడు
మంత్రయతే=ఆలోచించు
సన్నహ్యతి=సంసిద్ధమగు
*అధ్యాస్తే=అధిష్ఠించు
*అధిశేతే=పైనపరుండు
అధితిష్ఠతి=అధిష్ఠించు
అధివసతి=వసించు, ఉండు
అధిరోహతి=ఎక్కు
స్పందతే=కదలు

# సంస్కృత భాషాప్రవేశిక

## పుస్తక రచయిత

శ్రీ ఆకెళ్ళ చెన్నశాస్త్రి గారు
తెలుగు ఉపన్యాసకులు
శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య కళాశాల
తిరుపతి